గోడుబెల్ - గది గోడలపై దెబ్బొర్స్
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

గుంటూరు
: fb.com/vaartha Digital

Published from Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

12-2-2026 గురువారం సంపుటి: 32 సంచిక: 12 పేజీలు: 12 వెల: 6.50

## భారత మాతను అమ్మేశారు!

జనగణమనకు ముందే వందేమాతరం ఆలాపన

9లో


బుధవారం ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగిస్తున్న గవర్నర్ జస్టిస్ సయ్యద్ అబ్దుల్ నజీర్

## పునరుద్ధరణ నుంచి..
# ప్రగతి పథంవైపు

### జీరో పేదరికం లక్ష్యంగా పాలన

యేడాదికి రూ.33వేల కోట్లతో సంక్షేమ పథకాలు

63.12 లక్షల మందికి ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు

66 లక్షల మందికి పైగా విద్యార్థులకు సాయం

'అన్నదాత సుఖీభవ' ద్వారా 46.86 లక్షలమంది రైతులకు లబ్ధి

అసెంబ్లీ ఉభయ సభల ప్రసంగంలో గవర్నర్ అబ్దుల్ నజీర్

**విజయవాడ,ఫిబ్రవరి 11,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో కూటమి ప్రభుత్వం 19 నెలలుగా పునరుద్ధరణ దశ నుంచి ప్రగతి పథం వైపు పయనిస్తోందని గవర్నర్ జస్టిస్ సయ్యద్ అబ్దుల్ నజీర్ అన్నారు.విద్యా,వైద్య.సాంకేతికరంగాల్లో తమ ప్రభుత్వం అనుహ్య ఫలితాలు సాధించిందన్నారు. రూ.13.25 లక్షల కోట్లు పెట్టుబడుల కోసం 610 ఒప్పందాలపై సంతకాలు జరిగాయన్నారు.సీఐఐ సదస్సులో పెట్టుబడుల ద్వారా 16.13 లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తుంది. నిరంతర అధిక వృద్ధిరేటుపై దృష్టి సారించాం. దీర్ఘకాలిక లక్ష్యాలు స్థిరంగా ఉన్నా మారుతున్న పరిస్థితుల దృష్ట్యా సవరణలు చేసుకుంటున్నాం. మంత్రులు, >>2


బుధవారం గవర్నర్ జస్టిస్ సయ్యద్ అబ్దుల్ నజీర్ ప్రసంగ పాఠం చదువుతున్న సిఎం చంద్రబాబు

## 14న బడ్జెట్

మార్చి 7వరకు అసెంబ్లీ

బిఎసి సమావేశంలో నిర్ణయం

**సచివాలయం,ఫిబ్రవరి 11,ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ బడ్జెట్ సమావేశాలు ప్రారంభమయ్యాయి.గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ప్రసంగం అనంతరం ఆంధ్రప్రదేశ్ శాసనసభ బిజినెస్ అడ్వైజరీ (బిఏసి)బుధవారం శాసనసభాపతి అయ్యన్నపాత్రుడు అధ్యక్షతన సమావేశం జరిగింది.ఈ సమావేశంలోనే సభ ఎన్ని రోజులు నిర్వహించాలి.బడ్జెట్ ఎప్పుడు ప్రవేశపెట్టాలి.ప్రభుత్వ వ్యవహారాలు అనే అంశాలపై నిర్ణయం తీసుకున్నారు. మార్చి 7వరకు అసెంబ్లీ సమావేశాలు జరుగుతాయి. >>2



## 11.. 11..11

### వారు 11 మంది, తేదీ 11.. సభలో ఉన్నది 11 నిముషాలే

వైకాపా సభ్యులపై చలోక్తిగా స్పీకర్ అయ్యన్నపాత్రుడు

**విజయవాడ.ఫిబ్రవరి11,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ అసెంబ్లీ సమావేశాల్లో గవర్నర్ ప్రసంగం కొనసాగుతుండగా వైసిపి సభ్యులు వాకౌట్ చేసారు. 11వ తేదీ, 11 మంది, 11 నిమిషాలు ఉండి వెళ్లిపోయారుగా అని వైఎస్సార్సీపీ సభ్యులను ఉద్దేశించి స్పీకర్ అయ్యన్నపాత్రుడు చలోక్తిగా అన్నారు. అసెంబ్లీలో ఇరు సభలను ఉద్దేశించి గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రసంగం ముగిసిన అనంతరం అసెంబ్లీ లాబీలో స్పీకర్ అయ్యన్న పాత్రుడు నవ్వుతూ ఈ వ్యాఖ్యలు చేశారు.ఈ నెల 11వ తేదీన 11 మంది 11 నిమిషాలు ఉండి వెళ్లిపోయారుగా. అంతకుమించి ఎక్కువ సమయం లేరుగా? అని వ్యాఖ్యానించారు. సభ్యులు సభా సంప్రదాయాలు పాటిస్తే మంచిదని స్పీకర్ అయ్యన్నపాత్రుడు తెలిపారు. అసెంబ్లీకి సభ్యుల హాజరుపై స్పీకర్ అయ్యన్నపాత్రుడు కీలక నిర్ణయం తీసుకున్నారు. ఏపీ అసెంబ్లీ సభ్యులకు డిజిటల్ హాజరు తప్పనిసరి అని స్పీకర్ ఆదేశించారు. దాగుడు మూతలు ఇక కుదరవని, ప్రజాప్రతినిధులు తప్పనిసరిగా హాజరు కావాల్సిందేనని ఈ సందర్భంగా ఆయన స్పష్టంచేశారు. అంతేకాకుండా ఫేషియల్ రికగ్నిషన్‌తో అటెండెన్స్ రికార్డు >>2

## రైల్వే ప్రాజెక్టుల కోసం రూ.8వేల కోట్లు

తెలుగు రాష్ట్రాల మీదుగా 3 హైస్పీడ్ కారిడార్లు

**విజయవాడ,ఫిబ్రవరి11,ప్రభాతవార్తప్రతినిధి:**ఏపీలోని రైల్వేప్రాజెక్టుల కోసం కేంద్రం రూ.8 వేల కోట్లు బడ్జెట్‌లో కేటాయింపులు చేసింది.ఈ క్రమంలోనే దేశవ్యాప్తంగా ఏడు హైస్పీడ్ రైల్ల కారిడార్ ప్రతిపాదనను బడ్జెట్‌లో ప్రవేశపెట్టింది.తెలుగు రాష్ట్రాల మీదు మూడు కారిడార్లు ప్రకటించింది.ఇక హైదరాబాద్ టూ బెంగళూరు, హైదరాబాద్ టూ చెన్నై, చెన్నై బెంగళూరు కారిడార్లు ఏపీ మీదుగా వెళ్లనున్నాయి. బెంగళూరు, చెన్నై వెళ్లే కారిడార్లు అమరావతి మీదుగా వెళ్లనుండగా చెన్నైబెంగళూరు హైస్పీడ్ కారిడార్ చిత్తూరు మీదుగా వెళ్లనుంది.ఈహైస్పీడ్ రైల్ కారిడార్ల రాకతో భవిష్యత్తుల్లో ఏపీ రూపులేఖలు మారనున్నాయి. రాష్ట్ర రాజధాని అమరావతికి కనెక్టివిటీ మరింత పెరగనుంది. ఈ క్రమంలో ఏపీ సీఎం చంద్రబాబు మరో కీలక ప్రతిపాదన చేశారు. బెంగళూరు-చెన్నై హైస్పీడ్ కారిడార్‌కు సంబంధించి చిత్తూరు-తిరుపతి మధ్య 75 కిలోమీటర్ల వ్యూహాత్మక కనెక్టివిటీ ఇవ్వాలని సూచించారు. **చిత్తూరు మీదుగా బుల్లెట్ ట్రైన్:** చిత్తూరు- తిరుపతి మధ్య కనెక్టివిటీ ఇస్తే అది బెంగళూరుఅమరావతి కారిడార్‌కు ఎంతో మేలు చేస్తుందని ఇటీవల దక్షిణ మధ్య రైల్వే జన రల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవకు చంద్రబాబు సూచించారు. దీని వల్ల అమ రావతి, బెంగళూరు మధ్య కనెక్టివిటీ ఏర్పడుతుందన్నారు. దీని వల్ల బెంగళూరు అమరావతి మధ్య బుల్లెట్ రైలు అందుబాటులోకి వచ్చే అవకాశముంటుంది. చంద్రబాబు ప్రతిపాదనకు కేంద్రం కూడా ఓకే చెప్పే అవకాశముందని తెలుస్తోంది. హైదరాబాద్-చెన్నై హైస్పీడ్ కారిడార్ అమరావతి మీదుగా వెళ్లనుంది. దీంతో హైదరాబాద్ నుంచి అమరావతికి గంట లోపే చేరుకోవచ్చు. ఇక చెన్నైకు 2.55 గంటల్లోనే చేరుకోవచ్చు. ఇక హైదరాబాద్ బెంగళూరు హైస్పీడ్ రైలు కారిడార్ కూడా ఏపీ మీదుగా వెళ్లనుంది. దీని వల్ల హైదరాబాద్ నుంచి బెం గళూరు మధ్య 2గంటల్లోనే ప్రయాణాలు చేయవచ్చు. దీని వల్ల బెంగళూరు నుంచి చెన్నైకు 1.13 గంటల్లో చేరుకునే అవకాశం లభిస్తుంది. ఈ కారిడార్లు పూర్తయితే ఆయా ప్రాంతాల మధ్య బుల్లెట్ రైళ్లను తీసుకొస్తారు.





## గ్రూప్-1 మూల్యాంకనంలో అక్రమాలపై సిట్

హైకోర్టు ఆదేశం

**విజయవాడ,ఫిబ్రవరి 11,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీపీఎస్సీ గ్రూప్1 ప్రధాన పరీక్ష జవాబు పత్రాల మూల్యాంకనంలో అక్రమాలపై రాష్ట్ర హైకోర్టు కీలక ఉత్తర్వులు జారీ చేసింది. మూల్యాంకనంలో చోటు చేసుకున్న అక్రమాలను నిగ్గు తేల్చేందుకు స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్(సిట్) ఏర్పాటుకు ధర్మాసనం ఆదేశించింది. అడిషనల్ డీజీ స్థాయి అధికారితో సిట్ ఏర్పాటు చేయాలని స్పష్టం చేసింది. రాష్ట్రం వెలుపల ఉన్న ఫోరెన్సిక్ నిపుణుల సహాయం తీసుకోవాలని స్పష్టీకరించింది. ఎంపికైన అభ్యర్థుల జవాబు పత్రాలు భద్రంగా ఉన్నాయా? లేదా? వాటిని ఎవరైనా ట్యాంపర్ చేశారా? అనేది ఫోరెన్సిక్ నిపుణులతో పరిశీలించాలని న్యాయస్థానం సూచించింది. విజయ వాడలో జరిగిన మూల్యాంకనం సమయంలో ఉపయోగించిన బార్ కోడ్ >>2

# 'భూముల'బిల్లుకు కేబినెట్ ఓకే



### సిఎం చంద్రబాబు అధ్యక్షతన భేటీ

24 కీలక అంశాలకు ఆమోదం

సచివాలయం పేర్లు స్వర్ణగ్రామం, స్వర్ణవార్డులుగా మార్పు

మంత్రులు బాధ్యతగా మాట్లాడాలని సలహా

**విజయవాడ,ఫిబ్రవరి11, ప్రభాతవార్తప్రతినిధి:** సీఎం చంద్రబాబు అధ్యక్షతన సచివాలయంలో జరుగుతున్న మంత్రివర్గ సమావేశం పలు కీలక నిర్ణయాలకు ఆమోదం తెలిపింది. నీటిపారుదలశాఖలోని 7,189 నిర్వహణ పనులకు పరిపాలనా ఆమోదం తెలిపారు. భూములు బదిలీకి సంబంధించి చట్ట సవరణ ముసాయిదా బిల్లుకు క్యాబినెట్ లో ఆమోదం లభించింది. గాజువాక రెవెన్యూ గ్రామ పరిధిలో 1000 చ.గజాల వరకూ క్రమబద్ధీకరణ దరఖాస్తుల గడువును మరో 6 నెలలు పొడిగిస్తూ అనుమతించింది. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ భూములలో నివాసాలు ఏర్పరుచుకున్న అనధికార ఆక్రమణల క్రమబద్ధీకరణ దరఖాస్తుల గడువును జూలై 30వరకు అనుమతికి క్యాబినెట్ ఆమోదించింది. కృష్ణా జిల్లా గన్నవరం మండలం కేసరపల్లి గ్రామంలోని సర్వే నెం.29/8లోని 3.84 ఎకరాల భూమిని "కస్టమ్స్ (ప్రివెంటివ్) కమిషనరేట్ కార్యాలయం, నివాస గృహాల నిర్మాణం" కోసం ఉపయోగించేందుకు అనుగుణంగా గతంలో ఇచ్చిన జీవోలో మార్పు చేస్తూ కేబినేట్ నిర్ణయం తీసుకుంది. ఏలూరు జిల్లా అగిరిపల్లి మండలం తోటపల్లి గ్రామంలో 45.60 ఎకరాల ప్రభుత్వ భూమిని ఎన్ ఆర్ ఈడీసీఏపీకి కాంప్రెస్డ్ బయోగ్యాస్ ప్లాంట్ స్థాపన కోసం కేటాయించే ప్రతిపాదనకు ఆమోదించనుంది. నంద్యాల జిల్లా సంజామల మండలం నోస్సం గ్రామంలో 1500 ఎకరాలు భూమిని 250 మెగావాట్ల సౌర విద్యుత్ ప్రాజెక్ట్ కోసం ఎన్ఆర్ఈడీసీఏపీకి కేటాయించేందుకు క్యాబినెట్ ఓకే చెప్పింది.విశాఖపట్నం ఆనందపురం మండలం గుడిలోవ గ్రామంలో 18.57 ఎకరాలు ప్రభుత్వ భూమి కేటాయింపుపై మంత్రివర్గం ఆమోదం తెలిపింది.ఆంధ్రప్రదేశ్ ఏఐ లివింగ్ ల్యాబ్స్ ప్రారంభానికి, తిరుపతిలో ఏపీఎస్‌డీసీ కోసం డిజాస్టర్ రికవరీ సెంటర్ ఏర్పాటుకు మంత్రి మండలి ఆమోదం తెలపనుంది. డీఎస్‌డబ్ల్యూఎస్ (సవరణ) బిల్లు 2026ను శాసనసభలో ప్రవేశపెట్టేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చే అవకాశం ఉంది. అమరావతి మెరినా అభివృద్ధికి (పీపీపీ మోడల్) 33 సంవత్సరాల లీజు ప్రాతిపదికన, టెండర్లకు ఆహ్వానించింది. పీఎంఏవై గ్రామీణ్ 2.0లో యూనిట్‌ఖర్చు రూ.2 లక్షల 39 వేలుగా నిర్ణయించి క్యాబినెట్ అంగీకారం తెలిపింది. రామాయపట్నం పోర్ట్‌అభివృద్ధి కార్పొరేషన్ రుణ పునర్వినియోగం, రాష్ట్ర హామీ, కంఫర్ట్‌లెటర్ జారీ తదితరఅంశాలపై మంత్రివర్గం >>2


బుధవారం మీడియాతో మాట్లాడుతున్న మంత్రి దుర్గేష్

## నలుగురు మంత్రులకు మావోయిస్టుల పేరిట బెదరింపు లేఖలు

**విజయవాడ ఫిబ్రవరి 11 ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీలో నలుగురు మంత్రులకు బెదిరింపు లేఖలు వచ్చాయి. ఈ మేరకు మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. తనతో పాటు అనగాని సత్యప్రసాద్, కొల్లు రవీంద్ర, సత్యకుమార్‌కు మావోయిస్టుల పేరుతో పోస్ట్ ద్వారా ఈ లేఖలు వచ్చినట్లు చెప్పారు. అసెంబ్లీ లాబీలో మీడియాతో చిట్‌చాట్‌లో ఆయన మాట్లాడారు. మావోయిస్టుల పేరిట వచ్చిన ఈ లేఖలు చూసి కుటుంబసభ్యులు ఆందోళన చెందారు. >>2



## అంబటి మెడకు బిగిసిన మరో ఉచ్చు

### బెయిలుపై విడుదల కాకుండానే లక్కీడ్రా కేసులో పిటి వారంట్

**విజయవాడ,ఫిబ్రవరి 11,ప్రభాతవార్తప్రతినిధి:** మాజీ మంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబటి రాంబాబుకు కోర్టులో ఊరట లభించిన కొద్ది గంటల్లోనే మళ్ళీ చిక్కులు మొదలయ్యాయి. ముఖ్యమంత్రిని దూషించిన కేసులో సోమవారం, పోలీసుల విధులకు ఆటంకం కలిగించిన కేసుల్లో ఆయనకు బుధవారం సాయంత్రం బెయిల్ మంజూరైంది. అయితే, ఆయన జైలు నుంచి విడుదల కాకుండానే సత్తెనపల్లి పోలీసులు గుంటూరు సబ్ కోర్టులో మరో పీటీ వారెంట్ దాఖలు చేశారు. 2023 నాటి సంక్రాంతి లక్కీ డ్రా అవినీతి కేసులో ఆయనను విచారించాల్సి ఉందని పోలీసులు పేర్కొనడంతో ఆయన విడుదలపై సందిగ్ధత నెలకొంది. 2023 సంక్రాంతి పండుగ సందర్భంగా సత్తెనపల్లిలో వైఎస్సార్ సంక్రాంతి సంబరాల పేరుతో అంబటి రాంబాబు >>2

## శ్రీకాళహస్తికి కూడా
# కల్తీ నెయ్యి సరఫరా

### 'సిట్' నివేదికలో వెల్లడి

సుమతి ట్రేడర్స్, వినాయక ఏజెన్సీ నుంచి సరఫరా

### ఆనాడే బహిర్గతం చేసిన 'వార్త'



**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 11 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయం, కాణిపాకం,ద్వారకా తిరుమల ఆలయాలకు సంబధించి 2022-2024లో సరఫరా చేసిన నెయ్యి కల్తీ అని 'సిట్' నివేదిక సమర్పించింది. తిరుమల నెయ్యి వ్యవహారం వివాదాస్పదంగా సాగుతుండగా సిట్ సమర్పించిన నివేదికలో తిరుమలకే కాదు శ్రీకాళహస్తి ఆలయానికి సరఫరా చేసిన నెయ్యి కూడా కల్తీ అని తేల్చారు.ఈ నెయ్యి సరఫరా చేసింది.సుమతి ట్రేడర్స్, వినాయక ఏజెన్సిలని తేల్చారు. అయితే కాంట్రాక్టర్లు ముందే సమాచారం తెలుసుకున్నట్లు ఉంది. శ్రీకాళహస్తీశ్వరాలయానికి ప్రస్తుతం దేవస్థానంకు ఎస్ఎస్ఎన్ఆర్ పేరుతో సరకులతో పాటు, నెయ్యి సరఫరా చేస్తున్నారు.

**సిట్ నివేదికలో ఏముందంటే :** కల్తి నెయ్యికి సంబంధించి సిట్ అందించిన నివేదికలో ఇలా పేర్కొన్నారు. 2023'24లో నెయ్యి సరఫరాకు సంబంధించి అప్పటి శ్రీకాళహస్తి,కాణిపాకం ఆలయాల ఇటలు టెండర్లు పిలవగా దేవాదాయశాఖ నిబంధనలతో 'సుమతి ట్రేడర్స్ దక్కించుకుంది. శ్రీకాళహస్తీశ్వరాలయానికి నెయ్యి కిలో రూ.573లతో వైష్ణవి, భోలేబాబా ఆర్గానిక తిరుమల, విజయ, నందిని, >>2

# ప్రత్యర్థుల పన్నాగాలను తిప్పి కొట్టాలి

### ఎన్డీయె శాసనసభా పక్ష సమావేశంలో సిఎం చంద్రబాబు దిశానిర్దేశం

**విజయవాడ,ఫిబ్రవరి 11,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రత్యర్థుల పన్నాగాలను కూటమి పక్షాలు సంఘటితంగా తిప్పి కొట్టాలని సీఎం చంద్రబాబు అన్నారు. ఎన్డీఏ శాసనసభా పక్ష సమావేశంలో శాసనసభ్యులకు ముఖ్యమంత్రి దిశా నిర్దేశం చేశారు. సభలో ఆవు కథలు చెప్పడం మానేసి, విషయ అవగాహనతో రావాలని నిర్దేశించారు.ఎవరేం మాట్లాడుతున్నారో అన్నీ నమోదు చేసుకుంటానని చెప్పారు. 3 నుంచి 7నిమిషాల్లో స్పష్టంగా విషయం చెప్పాలని మార్గనిర్దేశం చేశారు. తనకు క్వాంటం పరిజ్ఞానం లేకపోయినా, దాని ప్రయోజనాలు బాగా తెలుసన్నారు. సాంకేతికత మార్పులను అందిపుచ్చుకుంటూ ముందుకు సాగాలని సభ్యులకు సూచించారు. రాష్ట్రంలో 1.60 లక్షల మంది క్వాంటం కోర్సులకు దరఖాస్తు చేసుకోవడం కొత్త టెక్నాలజీపై యువత ఆసక్తికి నిదర్శనమన్నారు. మద్రాస్ ఐఐటీలో క్వాంటం కోర్సుకు 2.5 లక్షల మంది దరఖాస్తులు వస్తే అందులో లక్షా 10 వేల మనవాళ్లవే ఉన్నట్లు గుర్తుచేశారు.

**రూ.54 కోట్ల లాభల్లోకి రావడం శుభపరిణామం :** రాష్ట్రంలో డబుల్ ఇంజిన్ సర్కార్ వచ్చాక లక్ష కోట్లకు పైగా విలువైన జాతీయ రహదారుల పనులు, రూ.90 వేల కోట్ల రైల్వే పనులు జరుగుతున్నట్లు వివరించారు. కేంద్ర ప్రాయోజిత కార్యక్రమాలన్నింటినీ రాష్ట్రం అందిపుచ్చుకోవాలన్నారు. గతేడాది ఇదే త్రైమాసికంలో రూ.450 కోట్ల నష్టంలో ఉన్న విశాఖ స్టీల్ ప్లాంట్ అన్నింటినీ అధిగమించి రూ.54 కోట్ల లాభల్లోకి రావడం శుభపరిణామం అన్నారు. అన్నిమతాలను గౌరవించాలని, ఎవరి విశ్వాసాలను దెబ్బతీయకూడదని సీఎం స్పష్టంచేశారు. జగన్ కు మతాలపై గౌరవం లేనందునే వైఎస్సార్సీపీ హయాంలో రామతీర్థం సహా అనేక ఆలయాలపై దాడులు జరిగిన విషయం ప్రస్తావించారు. తిరుమల సహా వీలైన ప్రతి ఆలయంలో ప్రసాదాలను కల్తీ చేశారని మండిపడ్డారు.

**ప్రతి ఒక్కరూ నిబద్ధతో లేకపోతే ఫలితాలు రావు:** విశ్వాసం పెంచుకుని శాశ్వతంగా రాజకీయాల్లో ఉండేలా కూటమి ఎమ్మెల్యేలు మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు. మనం పూర్తిగా కోలుకున్నాం అనుకోవద్దు. కానీ వ్యవస్థలను గాడిన పెట్టామని తెలిపారు. దీన్ని అంతా సానుకూలంగా తీసుకుని కష్టపడి పనిచేయాలని దిశానిర్దేశం చేశారు. నియోజకవర్గాల్లో పెండింగ్ పనులు గుర్తించి తనకు ఇస్తే ప్రాధాన్యతా క్రమంలో పూర్తి >>2

## అగ్నిమాపక సేవల ఆధునీకరణకు రూ.5వేల కోట్లు

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి నిత్యానంద రాయ్

**విజయవాడ. ఫిబ్రవరి 11, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రాలలో అగ్నిమాపక సేవల విస్తరణ మరియు ఆధునికరణ అవసరాన్ని గుర్తించి 15వ ఆర్థిక సంఘం 5 వేల కోట్ల కేటాయింపులకు సిఫార్సు చేసినట్లు కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి నిత్యానంద రాయ్ వెల్లడించారు. దేశంలో అగ్ని ప్రమాదాలు, వాటి నివారణకు ఏర్పరచిన అగ్నిమాపక భద్రత నిబంధనలపై ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అడిగిన ప్రశ్నకు మంగళవారం లోక్ సభలో కేంద్రమంత్రి సమాధానం ఇచ్చారు. అన్ని రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాల నుంచి వచ్చిన వివరాల ప్రకారం నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో అండ్ రూపొందించిన డేటా ప్రకారం 2023 ఒక్క ఏడాదిలోనే హైదరాబాదులోనే దేశంలో మొత్తం 7,054 అగ్నిప్రమాదాలు నమోదవ్వగా 6,891 మంది మరణించారు, 284 మంది గాయ పడ్డారు. అయితే, అగ్నిప్రమాదాల నివారణ, భద్రతాచార్యలు అనేవి పూర్తిగా రాష్ట్రాలకు >>2

12-Pg2exHNWMJQE 2_12-Pg2exHNWMJQE.qxd 12/Feb/26 12:11 AM Page 1



# పునరుద్ధరణ నుంచి..ప్రగతి పథంవైపు

>> కార్యదర్శులు, కలెక్టర్లతో తరచూ సమావేశాలు జరుపుతున్నాం. క్వాంటం కంప్యూటింగ్ వంటి అత్యాధునిక రంగాల్లో ఏపీ క్రమంగా అడుగులు వేస్తోంది. అంతర్జాతీయ సంస్థలు, ప్రతిభావంతులకు రాష్ట్రం నెలవుగా నిలుస్తోంది. ఏపీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో గవర్నర్ ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగిస్తూ గత చేదు అనుభవాలతో విసిగి వేశారిన ఏపీ ప్రజలు కూటమి ప్రభుత్వాన్ని ఎన్నుకున్నారని తెలిపారు. మౌలిక సదుపాయాలు, విద్యుత్, సాగునీటిపారుదల రంగాలు తీవ్ర తిరోగమనం చవి చూశాయన్నారు. సూపర్6, ఇతర సంక్షేమ పథకాలను అమలు చేస్తూ, అభివృద్ధి కార్యకలాపాలను పునఃప్రారంభించడంపై ప్రభుత్వం దృష్టి పెట్టిందన్నారు.?స్త్రీశక్తి పథకం ద్వారా మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం అందుతోందని తెలిపారు. అన్నదాత సుఖీభవ ద్వారా రూ.20 వేల చొప్పున 46.86 లక్షల మంది రైతులకు లబ్ధి చేకూరుతోందని వివరించారు. దీపం 2.0 పథకం ద్వారా 1.08 కోట్ల మంది పేద కుటుంబాలకు ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నామని పేర్కొన్నారు.

**2019నుంచి అభివృద్ధికి విఘాతం:** రాష్ట్ర విభజన తర్వాత ఏపీ ఎన్నో కీలక మార్పులు, పరిణామాలు చవిచూశాయి. పరిమిత వనరులు ఉన్నప్పటికీ దీర్ఘకాలిక అభివృద్ధికి నాటి ప్రభుత్వం కృషి చేసింది. 2019లో జరిగిన ప్రభుత్వ మార్పు ఈ పురోగతికి విఘాతం కలిగించింది. తర్వాత వ్యవస్థాగత పాలనా వైఫల్యాలు తలెత్తాయి. రాష్ట్ర అభివృద్ధి స్తంభించింది. ఆర్థిక ఒత్తిడి తీవ్రమైంది, వ్యవస్థలు విధ్వంసమయ్యాయి, శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించి అరాచకత్వం ప్రబలింది. గత ప్రభుత్వంలో సెక్షన్ 22ఏ దుర్వినియోగం ద్వారా ఏకపక్ష ఆంక్షలు విధించారు" అని గవర్నర్ అన్నారు. ప్రజా సంక్షేమం అనే కోణంలోనే.. ప్రభుత్వం ప్రతీ నిర్ణయాన్ని తీసుకుంటోందని గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ పేర్కొన్నారు. రాష్ట్ర విభజన తర్వాత ఏపీ ఎన్నో కీలక మార్పులు, పరిణామాలు చవిచూశాయని గుర్తు చేసారు. పరిమిత వనరులు ఉన్నప్పటికీ దీర్ఘకాలిక అభివృద్ధికి నాటి ప్రభుత్వం కృషి చేసిందని వివరించారు. ఏడాదికి రూ.33వేల కోట్లతో సూపర్ సిక్స్ సహా ఇతర డీబీటీ



బుధవారం శాసనసభలో డిసి ఎం పవన్, మంత్రి పయ్యావుల కేశవ్

కార్యక్రమాలు అమలు చేస్తోందన్నారు. 63.12 లక్షల మందికి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల ద్వారా ప్రయోజనం చేకూరుతోందన్నారు. ప్రభుత్వ లక్ష్యాలను.. సాధించిన విజయాలను గవర్నర్ తన ప్రసంగంలో ప్రస్తావించారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ఖిసూపర్ సిక్స్ఖి హామీలను నెరవేర్చడంపై దృష్టి సారించామని, క్రమంగా పాలనను పునరుజ్జీవనం నుంచి ఉన్నత స్థాయికి తీసుకెళ్లామని గవర్నర్ తెలిపారు. 2047 నాటికి అభివృద్ధి చెందిన భారత్ అనే జాతీయ ఆకాంక్షలకు అనుగుణంగా, రాష్ట్రాన్ని ఖిసంపన్న, ఆరోగ్యకరమైన, సంతోషకరమైనఖిదిగా తీర్చిదిద్దడమే లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ పరివర్తన యజ్ఞంలో ప్రతి పౌరుడూ భాగస్వామి కావాలని ఆయన పిలుపునిచ్చారు. మన బలంపై విశ్వాసంతో, ఐక్య లక్ష్యంతో ఏపీ ముందుకు సాగుతోందని, ప్రతి పౌరుడూ గౌరవంగా, అవకాశాలతో జీవించే భవిష్యత్తుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.

**పోలవరం ప్రాజెక్ట్ వేగవంతం:** రాష్ట్ర నీటిపారుదల వ్యవస్థకు వెన్నెముక వంటి పోలవరం ప్రాజెక్టును 2027, జూన్ లోపు పూర్తి చేయాలనే దృఢ సంకల్పంతో ప్రభుత్వం దీనికి అత్యున్నత ప్రాధాన్యత ఇస్తోందని గవర్నర్ తెలిపారు. దీనిని ఆధారంగా చేసుకొని, కరువు పీడిత ప్రాంతాలకు త్వరితగతిన జలాలను అందించాలని హంద్రీనీవా సుజల స్రవంతిఖి పనులను వేగవంతం చేసినట్లు వివరించారు. గోదావరి జలాలను పోలవరం నుంచి వంశధార, ఆపై దక్షిణ నదీ వ్యవస్థలకు అనుసంధానించడానికి నల్లమల సాగర్ఖి సహా నదుల అనుసంధాన కార్యక్రమాలు చేపడుతున్నాయన్నారు. "విధానాలు, వ్యవస్థలు, వ్యయప్రాధాన్యతలలో కీలక సవరణలు చేశాం. దీర్ఘకాలిక దార్శనికతతో కూడిన పూర్తిస్థాయి బడ్జెట్ సమర్పించాం. 7 శ్వేతపత్రాల విడుదల ద్వారా పారదర్శకతకు పెద్దపీట వేశాం. సంపదను సృష్టించే ప్రగతి చక్రాన్ని నిర్మించడమే లక్ష్యంగా సంక్షేమాన్ని అభివృద్ధితో సమతుల్యం చేయడానికి 10 సూత్రాలు రూపొందించాం. స్వర్ణాంధ్ర విజన్ ఒక స్పష్టమైన ఆర్థిక మార్గాన్ని నిర్దేశించిందని వివరించారు. 2047 నాటికి రూ.308 లక్షల కోట్ల ఆర్థిక వ్యవస్థ నిర్మాణం, రూ.55 లక్షల తలసరి ఆదాయం సాధించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకెళ్తుంది" అని తెలిపారు.

**స్వర్ణాంధ్ర విజన్ 2047తో ప్రభుత్వం అడుగులు ముందుకు వేస్తోంది:** "అసతోమా సద్గమయా!, తమసోమా జ్యోతిర్గమయా !. మృత్యోర్మా అమృతంగమయా ! అన్నది లోకోక్తిగా తీసుకుంటే గత తప్పిదాలను సరిదిద్దుకునే స్ఫూర్తితో ముందుకు వెళ్తున్నామన్నారు.అభివృద్ధితో సంక్షేమాన్ని సమతుల్యం చేస్తూ 10 సూత్రాలు అమలు చేస్తున్నామన్నారు.అమరావతి భవిష్యత్తును నాశనం చేసే ఉద్దేశంతో గత ప్రభుత్వం 3 రాజధానుల ప్రతిపాదనను శ్వేతపత్రాల ద్వారా కూటమి ప్రభుత్వం ఎండగట్టిందని గవర్నర్ అన్నారు. "మెగా డీఎస్సీ ద్వారా 15,941 ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేశాం. శాంతిభద్రతల పరిరక్షణకు 5,757 కానిస్టేబుల్ పోస్టులు భర్తీ చేశాం. పేదరికం లేని సమాజం కోసం పీ4 విధానం తీసుకొచ్చి లక్ష మందికి పైగా మార్గదర్శులు 10.30 లక్షల బంగారు కుటుంబాలను దత్తత తీసుకున్నాం. స్వర్ణాంధ్ర విజన్ 2047 కింద అందరికీ ఇళ్లు ఉండాలని సంకల్పించాం. మాదక ద్రవ్య రహిత రాష్ట్రంగా మార్చే దిశగా గణనీయ పురోగతి సాధించాం. ఏపీ ప్రభుత్వం సమగ్ర జనాభా నిర్వహణ విధానం ప్రవేశపెట్టిందని గవర్నర్ అబ్దుల్ నజీర్ వెల్లడించారు. దీర్ఘకాలిక స్థిరత్వాన్ని నిర్ధారింపచేస్తూ ఈ దార్శనికతను ఆచరణలో పెడుతున్నామన్నారు.

**25 కంటే ఎక్కువ నూతన విధానాలు**

"క్వాంటం టెక్నాలజీ ద్వారా అమరావతి గ్లోబల్ హబ్‌గా మార్చేందుకు సంకల్పించింది. 16 ఏళ్లలోపు పిల్లలకు సోషల్ మీడియా నియంత్రణపై చట్టపరమైన విధివిధానాలు పరిశీలిస్తున్నాం. ఏపీ జీఎస్‌డీపీ రూ.15.91 లక్ష కోట్ల నుంచి రూ.17.62 లక్షల కోట్లకు పెరిగింది. దాదాపు 10.75 శాతం నామమాత్రపు వృద్ధి నమోదు చేసింది. 2027 గోదావరి పుష్కరాల కోసం సన్నాహాలు ప్రారంభమయ్యాయి. కూటమి ప్రభుత్వం 25 కంటే ఎక్కువ నూతన విధానాలను ఆవిష్కరించింది. ట్రూడౌన్ విధానం ఫలితంగా యూనిట్‌కు 13 పైసల విద్యుత్ ఛార్జీ తగ్గింది" అని అన్నారు. గవర్నర్ ప్రసంగం అనంతరం సభ రేపటికి వాయిదా పడింది.

ఇక సమావేశాల ప్రారంభానికి ముందు అసెంబ్లీకి వచ్చిన ఏపీ గవర్నర్ జస్టిస్ సయ్యద్ అబ్దుల్ నశీర్‌కు ఘనస్వాగతం లభించింది.సీఎం చంద్రబాబునాయుడు, డీసీఎం పవన్ కల్యాణ్,మంత్రి లోకేష్ ఆయన పుష్పగుచ్ఛాలు అందజేసారు. శాసనసభ స్పీకరు అయ్యన్న పాత్రులు, శాసనమండలి చైర్మన్ మోషేన్‌రాజులు ఆయన సాదారంగా సభలోకి తీసుకుని వెళ్ళారు. పోడియంపై ఆశీస్సులను చేసారు.అసెంబ్లీ లాబీలో డీసీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేష్‌లు పరస్పరం ఆలింగనం చేస్తున్నారు.సభలో పక్కపక్కనే ఉన్న సీఎం చంద్రబాబు,డీసీఎం పవన్ కల్యాణ్ పలు అంశాలపై మాట్లాడుకున్నారు.తరువాత పవన్ ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్ పక్కకు వెళ్ళి కూర్చున్నారు.గవర్నర్ ప్రసంగాన్ని వారు ఆద్యంతం శ్రద్ధగా విన్నారు.

## అసెంబ్లీలో కొద్దిసేపు ఉద్రిక్తత

### ప్రధాన ప్రతిపక్ష హోదా కోసం డిమాండ్ చేస్తూ వైసిపి సభ్యుల నిరసన, వాకౌట్

**విజయవాడ.ఫిబ్రవరి11,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల తొలిరోజు బుధవారం ఉద్రిక్తత నెలకొంది. ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రసంగం ప్రారంభం కాగానే వైసిపి సభ్యులు నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వ తీరుకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ సభ నుంచి వాకౌట్ చేశారు. ఎపిలో శాంతిభద్రతలు కాపాడాలని నినాదాలు చేశారు. ప్రధాన ప్రతిపక్ష హోదా ఇవ్వాలని డిమాండ్ చేశారు. సభ్యుల హక్కులను కాపాడాలని, నిరుద్యోగ భృతి ఇవ్వాలని, మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వెంటనే రద్దు చేయాలని డిమాండ్లు చేశారు. వైసిపి సభ్యుల ఆందోళన, నినాదాల మధ్యే గవర్నర్ ప్రసంగం కొనసాగింది. ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగించారు. ఈనెల 14 న బడ్జెట్ ప్రవేశ పెట్టే అవకాశం ఉంది. నెలరోజుల పాటు అసెంబ్లీ సమావేశాలు జరిగే అవకాశం ఉంది. ఏపీ అసెంబ్లీ సమావేశాలు మొదలైన కాసేపటికే వైఎస్సార్ సీపీ సభ్యులు సభ లేచి నిలబడి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేసారు.వారిని సమన్వయం పాటించాలని స్పీకరు అయ్యన్న పాత్రుడు కోరారు. ఈ క్రమంలో వారు సభను నుంచి వెళ్లిపోయారు. పభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలుచేస్తూ సభ నుంచి వాకౌట్ చేశారు. వైఎస్సార్ సీపీ చాంబర్ నుంచి సభకు వచ్చిన మాజీ సీఎం జగన్ పార్టీ సభ్యులతో కలిసి మెడికల్ కాలేజీలో ప్రైవేటీకరణ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో శాంతి భద్రతలను కాపాడాలని నినాదాలు చేసుకుంటూ అసెంబ్లీలోకి వచ్చిన వైసీపీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు కొంత సమయానికే సభ వాకౌట్ చేశారు.

## మాజీ సీఎం జగన్‌ను కలిసిన ఎంఎల్‌సీ దువ్వాడ

**విజయవాడ, ఫిబ్రవరి11,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో శ్రీకాకుళం జిల్లాకు చెందిన వైఎస్సార్సీపీ బహిష్కృత ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ భవిష్యత్ రాజకీయంపై చర్చ జరుగుతున్న నేపథ్యంలో ఆయన బుధవారం ఉన్నట్లుండి అసెంబ్లీ కు హాజరై.. పార్టీ అధినేత వైఎస్ జగన్‌ను కలిశారు.అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల తొలిరోజు గవర్నర్ ప్రసంగానికి హాజరైన జగన్, వైఎస్సార్సీపీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అనంతరం బయటికి వచ్చేశారు. ఆ సమయంలోనే లాబీల్లో జగన్.. దువ్వాడను పిలిపించారు. దీంతో దువ్వాడ జగన్ కాళ్లకు మొక్కారు. వీరిద్దరూ అలా మాట్లాడుకుంటూనే అసెంబ్లీ బయటికి వచ్చేశారు. ఈ సందర్భంగా జగన్ దువ్వాడ మధ్య ఆసక్తికర సంభాషణ చోటు చేసుకుంది. ఏం చేద్దామనుకుంటున్నావ్ శ్రీనివాస్ అంటూ జగన్ ఆప్యాయంగా దువ్వాడను అడిగారు. దీనికి సమాధానంగా తమ జిల్లాలో ధర్మాన సోదరులతో ఉన్న వివాదాలను ప్రస్తావించారు. వారి వల్లే తనను సస్పెండ్ చేసినట్లు గుర్తుచేశారు. ఇందులో తన తప్పేమీ లేదన్నారు. దీంతో కాసేపు వాటిని విన్న జగన్.. ఆ తర్వాత తనను వచ్చి కలవాలని చెప్పి అక్కడి నుంచి వెళ్లిపోయారు.అసెంబ్లీ బయట దువ్వాడ శ్రీనివాస్ మీడియా ప్రతినిధులతో కాసేపు చిట్ చాట్ చేశారు. ఇందులో జగన్ తిరిగి పార్టీలోకి తీసుకుని వచ్చే ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం ఇవ్వకపోతే, స్వతంత్రంగానే పోటీ చేసి తన బలం చూపిస్తానని వెల్లడించారు. అప్పటివరకూ మండలిలో తన వాణి వినిపిస్తానన్నారు. త్వరలో పార్టీ అధినేత జగన్‌ను కలిసి అన్ని విషయాలు వివరిస్తానని దువ్వాడ చెప్పుకొచ్చారు. తిరుమల లడ్డూ వ్యవహారంలో తాను భక్తుడివైపే మాట్లాడతానని చెప్పారు. అలాగే మెడికల్ కాలేజీల్ని పీపీపీ విధానంలో నిర్మించాల్సిన అవసరం లేదని వ్యాఖ్యానించారు.

## అగ్నిమాపక సేవల ఆధునీకరణకు 5వేల కోట్లు

>> సంబంధించిన అంశం అని, విధానపరమైన విషయాలలో సలహాలు, మద్దతు ఇవ్వడం వరకే కేంద్ర ప్రభుత్వం పాత్ర పోషిస్తుందని అని కేంద్రమంత్రి స్పష్టం చేశారు.అగ్నిప్రమాదాల నివారణకు ముందస్తుగా తీసుకుంటున్న చర్యలు, ముఖ్యంగా ఆసుపత్రులు, వాణిజ్య సముదాయాలు, పారిశ్రామిక యూనిట్లలో అగ్నిమాపక భద్రత నిబంధనలపై జరిగిన సమీక్ష వివరాలు కోరుతూ ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ప్రత్యేకంగా అడిగిన ప్రశ్నకు కేంద్రమంత్రి వివరంగా సమాధానం ఇచ్చారు.

## ప్రత్యర్థుల పన్నాగాలను తిప్పి కొట్టాలి

>> చేద్దామని తెలిపారు. ప్రతి ఒక్కరూ నిబద్ధతో లేకపోతే ఫలితాలు రావని అన్నారు. నాడు ఎన్నికల్లో చెప్పిన అన్ని పథకాలు ఇస్తున్నామంటే కేంద్రం ఎంతో సహకారం అందిస్తోందని అన్నారు. కేంద్రం అమరావతి, పోలవరానికి నిధులు ఇవ్వకపోయి ఉంటే నేడు ఈ ప్రాజెక్టులు ప్రారంభం అయ్యేవి కాదని తెలిపారు. 2027 జూన్ నాటికి పోలవరం ప్రాజెక్టు పూర్తి చేసి జాతికి అంకిత చేస్తున్నామంటే కారణం కేంద్ర సాయమేనన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ విషయంలో కేంద్ర సాయంతో నిలబెట్టామన్నారు. కేంద్ర సాయంతో మొదటి సారి రూ.54 కోట్ల లాభాలను విశాఖ స్టీల్ ప్లాంట్ సాధించింది. 20 నెలలుగా కొనసాగుతున్న కూటమి ఐక్యతను కాపాడుకోవాలని కిందిస్థాయిలోనూ ఇదే ఐక్యత ఉండాలని ఆకాంక్షి ంచారు. జిల్లా స్థాయిలో 3 పార్టీల ఎంపీలు, ఎమ్మెల్యేలు ఉమ్మడి సమావేశాలు నిర్వ హిస్తూ, అందరం ఒక్కటే అనే భావనతో మెలిగేలా చూసుకోవాలి అన్నారు.

## నలుగురు మంత్రులకు మావోయిస్టుల పేరిట బెదరింపు లేఖలు

>> వ్యక్తిగతంగా శాఖాపరంగా ఎక్కడా ఎలాంటి తప్పులు లేవు. మావోయిస్టుల లేఖలు ఇలా ఉండవు. ఎవరో ఉద్దేశపూర్వకంగానే ఇలా రాసి ఉంటారు అని అన్నారు. మావోయిస్టుల లేఖలు ఇలా ఉండవన్నారు.అరకును అభివృద్ధి చేస్తుంటే మావోయిస్టులు తప్పుపట్టారంటే నమ్మలేం.బెదిరింపు లేఖను ట్రాక్ చేస్తున్నామన్నారు.దీనిపై తుళ్లూరు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు మంత్రి దుర్గేష్ కార్యాలయ అధికారులు తెలిపారు.

ప్రతి పల్లె పండుగను గమనిస్తూ. గ్రామీణ జీవన విధానాలు, సంస్కృతులను గుర్తిస్తూ పర్యాటక రంగ అభివృద్ధి దృక్పదంతో ముందుకు వెళ్తున్నారు.అందుకే చారిత్రక ప్రాధాన్యతతో పాటు.,గ్రామీణ ఆచారవ్యవహారాల అందరికి తెలిసే విధంగా ఉత్సవాలు నిర్వహిస్తున్నా మన్నారు.కళలు, సాహిత్యం మన సంస్కృతికి జీవన రేఖలని.. చెట్టు వేర్లు వంటివని.. ఇవి ఎంత బలంగా ఉంటే మన సమాజం అంత బలంగా ఉంటుందని పేర్కొన్నారు. సృజనాత్మకతకు ప్రోత్సాహం అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పలు కార్యక్రమాలను అమలు చేస్తోందని చెప్పారు. స్థానిక పర్యా టకాన్ని, సంస్కృతిని, కళలు, సంప్రదాయాలను ఎప్పుడూ కాపాడుకోవాలని ముఖ్యమంత్రి చెబుతుం టారని పేర్కొన్నారు. డీసీఎం పవన్ కల్యాణ్‌కు చారిత్రకంశాలను వెలుగులోకి తీసుకుని రమ్మంటున్నారన్నారు.

## 14న బడ్జెట్

>> ఈసారి సమావేశాలను 17రోజులపాటు నిర్వహించాలని నిర్ణయించారు.ఫిబ్రవరి 12న తీర్మానం పై చర్చ ప్రారంభం కానుండా,ఫిబ్రవరి 13న ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ చర్చకు సమాధానం ఇస్తారు.ఈ సమావేశాల్లో అత్యంత కీలకమైన 2026-27ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన వార్షిక బడ్జెట్‌ను ఫిబ్రవరి 14న ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్ సభలో ప్రవేశపెట్టనున్నారు.అదే రోజున వ్యవసాయ శాఖమంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ప్రత్యేక వ్యవసాయ బడ్జెట్‌ను సమర్పిస్తారు. దాదాపు 4వారాల పాటు ఈ సమావేశాలు జరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది.15,16తేదీల్లో శివరాత్రి,ఆ మరుసటి రోజు శెలవు ప్రకటించారు.17,18తేదీల్లో బడ్జెట్ పైన చర్చ జరగనుంది. 18న బడ్జెట్‌పై ఆర్థిక మంత్రి సమాధానం ఇవ్వనున్నారు.మొత్తం అసెంబ్లీ పనిదినాలు 11,12,13,14,17, 18,19, 20,21,22 అసెంబ్లీ కి సెలవు, 23,24,25,26 అసెంబ్లీ పనిదినాలు,ఫిబ్రవరి 28 మార్చి 1 అసెంబ్లీకి సెలవు,మార్చి 2,3,4,5,6,7 తేదీల్లో కొనసాగుతుంది. మార్చి 5,6,7 తేదీల్లో ఎమ్మెల్యేలకు క్రీడా పోటీలు అసెంబ్లీలో మొత్తం 6బిల్లులు ప్రభుత్వం



బుధవారం అసెంబ్లీ హాల్లో స్పీకర్ అయ్యన్నపాత్రుడు అధ్యక్షతన జరిగిన బిఏసి సమావేశం

ప్రవేశపెట్టనుంది.సభ ప్రతిరోజూ ఉదయం 9నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు సమావేశమవుతుంది.ప్రశ్నోత్తరాల సమయం ఉదయం 10గంటలకు ముగుస్తుంది.కాగా వరుసగా 8రోజులపాటు బడ్జెట్ పద్దుల పై చర్చించి కేటాయింపులు ప్రాధాన్యతలు వివరించాలని నిర్ణయం తీసుకున్నారు. ఈ సమావేశాల్లో ప్రభుత్వం 6ఆర్డినెన్స్‌లకు ఆమోదం తెలపనుంది.తర్వాత ప్రతి రోజూ జీరో అవర్ ఉంటుంది.గ్రాంట్ల డిమాండ్లపై చర్చలు 8రోజులపాటు జరుగుతాయి. ప్రస్తుతం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమం తోపాటుగా ప్రతిష్టాత్మక కార్యక్రమాలు గురించి సభా వేదికగా ప్రజలకు వివరించాలని భావిస్తున్నారు. ప్రభుత్వం పైన వస్తున్న విమర్శలకు అసెంబ్లీ నుంచే స్పష్టత ఇవ్వనున్నారు. మెడికల్ కాలేజీ లతో సహా రుషికొండ పైన సభలో చర్చించే అవకాశం ఉందని తెలుస్తుంది.దీంతో ఈసారి సమావేశాలు మరింత ఆసక్తికరంగా మారే అవకాశం కనిపిస్తుంది.

## శ్రీకాళహస్తికి కూడా కల్తీ నెయ్యి సరఫరా

>> సంఘం బ్రాండ్లలో ఏదైనా సరఫరా చేస్తామంటూ టెండర్లలో పేర్కొన్నారు.అయితే మొదట కొంత మేరకు తిరుమల నెయ్యిని అందించగా అత్యధికంగా 'వైష్ణవి' నెయ్యి సరఫరా చేసారు.

**నాడు వార్త ఏం చెప్పిందంటే..** 'శివయ్యకు వాసన లేని నెయ్యి' సరఫరా అంటూ 2024 సెప్టెంబర్ 23 తేది వార్త దినపత్రికలో వార్త ప్రచురితమైంది.శ్రీకాళహస్తీశ్వరాలయంలో ప్రసాదాల తయారి, పరివార దేవతలు,స్వామి అమ్మవార్ల గర్భగుడి వద్ద వెలిగించే దీపాలతో మసిబారుతుందని వాసన లేదని పేర్కొంది.అయితే నాడు అధికారులు కానీ అప్పటి పాలకులు కానీ పట్టంచుకోలేదు.అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఆ నెయ్యి సరఫరాకు పాలకులు ససేమిరా! అన్నారు. నెలకు 7 టన్నుల నెయ్యి(500 డబ్బాలు) కొనుగోలు చేసారు.ఈ నెయ్యి డబ్బాలపై ఎలాంటి వివరాలు లేకుండా సరఫరా చేసారు. అయితే దేవాదాయశాఖ నిబంధనల మేరకు మరే ఇతర ఏజెన్సీలకు అర్హత దక్కదు. దాంతో సుమతి ట్రేడర్స్, వినాయక ఏజెన్సీల ఇష్టారాజ్యంగా మారింది. వారు ఆడిందే ఆట పాడిందే పాటగా సాగింది. అయితే ఈ సరఫరా దారులు ఎవరి వాటాలు వారికి గుట్టుచప్పుడు లేకుండా అందించటం వల్ల ఎవ్వరూ పట్టించుకోరు. సరకులు వచ్చాయా? దిగుమతి చెసుకున్నామా? అన్నట్లు మారింది.

**ఏజెన్సీ పేరు మార్పుతో:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి సంబంధించి నాడు నెయ్యిసరఫరాలో కల్తీ జరిగిందని సిట్ విచారణలో తేలింది.అయితే ఈ సమాచారం బహుశా ముందుగానే పసిగట్టారో ఏమో కానీ ప్రస్తుతం శ్రీకాళహస్తీశ్వరాలయానికి ఎస్ ఎస్ ఎన్ ఆర్ పేరుతో సరఫరా జరుగుతుంది.మరి గతంలో జరిగిన అవకతవకలపై ఏం చర్యలు అనేది ప్రశ్నార్థంగా మారింది.

## 'భూముల' బిల్లుకు కేబినెట్ ఓకే

>> చర్చించింది. ఎన్నికల ఓటర్ల జాబితా ప్రచురణకు ఏడాదికి 4 అర్హత తేదీలను కల్పించేందుకు సవరణ బిల్లుకు కేబినెట్ ఆమోదించింది. యాగంటి పీఎస్పీ (1000 ఎండబ్ల్యూ), రాజుపాలెం పీఎస్పీ (800 ఎండబ్ల్యూ) ప్రాజెక్టులను ఏపీ జెన్కో స్వతంత్రంగా అమలు చేయడానికి ప్రతిపాదనకు ఆమోదం తెలిపింది. ఏపి ట్రాన్స్ కోలో కడప జోన్ పరిపాలన కోసం అసిస్టెంట్ సెక్రటరీ పోస్టు సృష్టి ప్రతిపాదనకు ఆమోదం తెలపింది. సుజ్లాన్‌యాక్సిస్ సంస్థల అభ్యర్థన మేరకు పునరుత్పాదక విద్యుత్ ప్రాజెక్టుల అమలు గడువును మరో 2 సంవత్సరాలు పొడిగిస్తూ మంత్రివర్గం నిర్ణయించింది.ఇక మంత్రి మండలి సందర్భంగా చంద్రబాబు నాయుడు మంత్రులు, అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో మంత్రుల పనితీరు, ప్రవర్తనపై ఆయన స్పష్టమైన మార్గదర్శకాలు ఇచ్చారు. మంత్రులందరూ ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు తప్పనిసరిగా అసెంబ్లీలో ఉండాలని, మధ్యాహ్నం 2 గంటల తర్వాత తమ పేషీల్లో ఉండి ఎమ్మెల్యేల సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. అసెంబ్లీలో ఆవు కథలు చెప్పవద్దని, సమాధానాలు క్లుప్తంగా, అర్థమయ్యేలా ఉండాలని మంత్రులకు చెప్పారు. మాట్లాడే ప్రతి మాట బాధ్యతగా ఉండాలని హెచ్చరించారు. శైలంలో భక్తులపట్ల పోలీసుల తీరుపైనా సీఎం స్పందించారు. పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించారన్నారు. క్యూలైన్‌లో ఇబ్బందిపడుతున్న పెద్దవాళ్లను బయటకు తీసుకొస్తున్న సమయంలో వారిని వేరేదారిలో తీసుకెళ్తున్నట్లు భక్తులు భావించారని హోంమంత్రి అనిత వివరించారు. అటువంటప్పుడు పోలీసులు ముందే అనౌన్స్ చేస్తే బాగుండేది కదా అన్న సీఎం చంద్రబాబు విషయాన్ని భక్తులకు అర్థమయ్యే రీతిలో మైక్‌లో చెప్పి ఉంటే బాగుండేదని అభిప్రాయపడ్డారు. జలజీవన్ మిషన్ కింద ఏపీకి 12వేల కోట్ల రూపాయలు విడుదలకు కేంద్రం అంగీకరించిందని చంద్రబాబు వెల్లడించారు. జలజీవన్ పనులు 3ఏళ్లలో పూర్తి చేయాల్సి ఉంటుందని అన్నారు. జిల్లాల్లో జరుగుతున్న ప్రాజెక్టులను నిర్దిష్ట సమయంలో పూర్తి చేసే విధంగా ఇంఛార్జ్ మంత్రులు చూడాలని దిశానిర్దేశం చేశారు.

## అవిశ్వాస తీర్మానం నోటీసులో లోపాలు

### తిరస్కరణకు గురయ్యే అవకాశం, అనుమతిస్తే, మార్చి 9న చర్చ?

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11:** లోక్‌సభ స్పీకర్ ఓం ప్రకాశ్ బిర్లాపై కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రతిపక్షాలు ఇచ్చిన అవిశ్వాస తీర్మానంలో లోపాలున్నట్లు సెక్రటేరియట్ అధికారులు గుర్తించారు. ఇదే విషయాన్ని స్పీకర్ దృష్టికి తీసుకెళ్లినట్లు అధికార వర్గాలు తెలిపాయి. లోపాలు సవరించి మళ్లీ నోటీసులు ఇవ్వాల్సి ఉంది. లేదంటే ఆ తీర్మానం తిరస్కరణకు గురయ్యే అవకాశముందని సంబంధిత వర్గాలు చెబుతున్నాయి. అవిశ్వాస తీర్మానంలోని లోపాలు సరిదిద్ది అందజేస్తే, ఆ తీర్మానంపై మార్చి 9న అంటే రెండో విడత బడ్జెట్ సమావేశాలు ప్రారంభంలో చర్చకు అనుమతించే అవకాశముందని సమాచారం. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాను తొలగించాలని కోరుతూ దేశంలోని ప్రతిపక్ష పార్టీలు అవిశ్వాస నోటీసును సమర్పించాయి. లోక్‌సభలో కాంగ్రెస్ డిప్యూటీ లీడర్ గౌరవ్ గొగోయ్ రాజ్యాంగంలోని ఆర్టికల్ 94(సి) కింద ఈ తీర్మానాన్ని ప్రవేశపెట్టారు.

దీనికి 118 మంది ఎంపీల సంతకాలు ఉన్నాయి. బడ్జెట్ సమావేశాల్లో పాలకపక్షానికి అనుకూలంగా వ్యవహరించారని, ప్రతిపక్ష సభ్యులను మాట్లాడనివ్వలేదని వారు ఆయనపై ఆరోపణలు చేశారు. ఇదిలా ఉండగా, అవిశ్వాస తీర్మానంపై చర్చించి నిర్ణయం తీసుకునే వరకు బిర్లా సభా కార్యకలాపాలకు హాజరు కానని మంగళవారం స్పీకర్ స్పష్టం చేసిన విషయం తెలిసిందే.

## 11.. 11..11

>> కానుందని స్పీకర్ వివరించారు. అంతేకాకుండా అసెంబ్లీ రిజిస్టర్‌లో ఎమ్మెల్యేలు చేసే సంతకాలు చెల్లవని స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఆదేశాలతో తాజాగా బులెటిన్ జారీ అయింది. సభలోకి రాకుండానే వైఎస్సార్సీపీ ఎమ్మెల్యేలు సంతకాలను పెట్టి వెళ్లిపోతున్నందున ఈ నిర్ణయం తీసుకున్నట్లు స్పీకర్ తెలియజేశారు. ఎమ్మెల్యేలు అసెంబ్లీకి వచ్చి తమకు కేటాయించిన సీట్లలో కూర్చుంటేనే వారి హాజరును గుర్తించేలా డిజిటల్ అటెండెన్స్ విధానాన్ని ఈరోజు నుంచి ప్రారంభం కానున్న బడ్జెట్ సమావేశాల్లో అమ లు చేసేందుకు ఏపీ శాసనవ్యవస్థ అన్ని ఏర్పాట్లను పూర్తి చేసింది.

## గ్రూప్-1 మూల్యాంకనంలో అక్రమాలపై సిట్

>>లు, అసలు ఓఎంఆర్ షీట్లలోని వివరాలు ఒకదానికొకటి సరిపోలుతున్నాయా? లేదా? అనే విషయాన్ని పరిశీలించాలని హైకోర్టు ఆదేశించింది. ఇప్పటికే ఎంపికై ఉద్యోగాలు చేస్తున్న అభ్యర్థులు.. దర్యాప్తును ప్రభావితం చేసే అవకాశమున్నందున వారందరినీ అప్రాధాన్య పోస్టులకు బదిలీ చేయాలని సీఎస్‌కు ఆదేశాలు జారీ చేసింది. మార్చి 16లోగా నివేదిక సమర్పించాలని సిట్‌ను ఆదేశించింది. ఈ కేసుకు సంబంధించి అనుబంధ పిటిషన్లను పరిష్కరించిన హైకోర్టు ప్రధాన వ్యాజ్యాలపై విచారణను వాయిదా వేసింది.

## అంబటి మెడకు బిగిసిన మరో ఉచ్చు

>> భారీ ఎత్తున లక్కీ డ్రా నిర్వహించారు. వంద రూపాయల టికెట్ పెట్టి కార్లు, బైకులు బహుమతులుగా ప్రకటిస్తూ కోట్లాది రూపాయల వసూళ్లకు పాల్పడ్డారని అప్పట్లో ఆరోపణలు వచ్చాయి. ఈ లాటరీ నిర్వహణకు ఎటువంటి అనుమతులు లేవని, సచివాలయ వలంటీర్ల ద్వారా బలవంతంగా టికెట్లు అమ్ముతూ అవినీతికి పాల్పడ్డారని జనసేన నేత గాదె వెంకటేశ్వర రావు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు అప్పట్లో కేసు నమోదు చేయక పోవడంతో ఆయన కోర్టును ఆశ్రయించగా, న్యాయస్థానం ఆదేశాల మేరకు అంబటిపై కేసు నమోదైంది. గత మూడు రోజులుగా అంబటి రాంబాబు చుట్టూ పోలీసులు పాత కేసులతో ఉచ్చు బిగిస్తున్నారు. గతేడాది మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ చేసిన ఆందోళనలో పోలీసులపై దురుసుగా ప్రవర్తించారనే కేసులో ఇప్పటికే ఆయనపై పీటీ వారెంట్ అమలైంది. ఆ కేసులో బెయిల్ రాగా, ఇప్పుడు రెండేళ్ల క్రితం నాటి లక్కీ డ్రా కేసును పోలీసులు తెరపైకి తెచ్చారు. అంబటి రాంబాబును గురువారం కోర్టులో హాజరుపరచాలని న్యాయమూర్తి ఆదేశించడంతో, పోలీసులు ఆయనను మళ్ళీ కస్టడీలోకి తీసుకునే అవకాశం ఉంది.

## వారం - వర్జ్యం

12-02-2026, గురువారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
మాఘమాసం, ఉత్తరాయణం
శిశిర ఋతువు, కృష్ణపక్షం, ధనిష్ఠ కార్తె
దశమి మ.12.20
జ్యేష్ఠ మ.1.40
వర్జ్యం : రా.3.11-4.57
దు.ఉ.10.27-11.13, మ.3.05-3.51
శుభసమయం:ఉ.5.30-6.30,సా.5.30-6.00
రాహుకాలం - మ.1.30-3.00

## వార్తాఫలం

**మేషం:** వృత్తి, ఉద్యోగాల విషయంలో గానీ, కుటుంబ వ్యవహారాలలోగానీ మానసికంగా శ్రమిస్తారు.క్రయ విక్రయాలలో లాభాలు.

**వృషభం:** అనతి కాలంలో ప్రారంభించ బోయే వ్యాపారాల నిమిత్తం, నిర్వహించ వలసిన శుభ కార్యాల నిమిత్తం వనరులు సమకూర్చుంటారు.

**మిథునం:** మిత్రవర్గంలోనికి కొత్తవారికి చోటు కల్పించకండి. పెట్టుబడుల విషయంలో జాగ్రత్త అవసరం.

**కర్కాటకం:** రావలసిన బిల్స్, క్లైమ్స్ కొంత జాప్యం మీద చేతికందివస్తాయి. సభలలో చురుకుగా పాల్గొంటారు.

**సింహం:** అన్ని కార్యక్రమాలు విజయవంతం కావాలనే దృఢ సంకల్పంతో మీరు అడుగులు ముందుకు వేస్తారు.

**కన్య :** ఓర్పు, సహనాలు కలిగి ఉండటం చెప్పదగినది. వ్యవహారాలలో తొందరపాటు వద్దు.కోర్టు వ్యవహారాలు వాయిదాలలో ఉంటాయి.

**తుల :** ఇతరులకు మాట ఇచ్చే ముందు మీ పరిధులను పరిగణలోనికి తీసుకోండి. వాహనాలు కొనుగోలు చేస్తారు.

**వృశ్చికం:** ప్రత్యర్థులు సమస్యలను సృష్టించిన అధిగమిస్తారు. వత్తిడికి లోనవుతారు. సోదరుల కలయిక.

**ధనుస్సు:** మీ మనోభావాలను వ్యక్తపరచకుండా ఎదుటివారు చెప్పేది ఆసాంతం వినండి.వాహన సౌలభ్యం.

**మకరం:** తొందరపాటు తనం, దుడుకుతనం చోటుచేసుకుంటాయి. క్రయ విక్రయాలలో స్వల్పలాభాలు.

**కుంభం:** కొద్దిపాటి ఒడిదుడుకులు మినహా ఈ రోజు సాఫీగా సాగుతుంది.కళా, సినిమా రంగాలవారికి ప్రోత్సాహకరంగా ఉంటుంది.

**మీనం:** రాజకీయ, పారిశ్రామిక రంగాల వారికి యోగదాయకంగా ఉంటుంది. ఆకస్మిక ప్రయాణాలు లాభిస్తాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

12-02Pg3exHMNWJQETP 3 G O_12-02Pg3exHMNWJQETP.qxd 12/Feb/26 12:12 AM Page 1





# తిరుపతిలో నకిలీ ఐపిఎస్ అరెస్ట్

**తిరుపతి,ఫిబ్రవరి 11 ప్రభాతవార్త ప్రతినిధి:** ఉద్యోగాలుపేరుతో ఐపిఎస్ అధికారినంటూ నిరుద్యోగులను మోసంచేసిన నకిలీ ఐపిఎస్‌ను తిరుపతి అలిపిరి పోలీసులు అరెస్ట్ చేశారు. అమాయకులను దోచుకుంటున్న ఒక ఘరానా మోసగాడిని పట్టుకోవడంతో సంచలనం కలిగించింది. ఢిల్లీలోని నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ (ఎన్ఐఎ) లో ఐపిఎస్ అధికారి పేరుతో కె. సురేష్ కుమార్ అనే సూర్య ఎట్టకేలకు పోలీసులకు చిక్కాడు. నిందితుడు సురేష్ కుమార్ తనను తాను ఉన్నతాధికారిగా పరిచయం చేసుకుంటూ ప్రజలను నమ్మించేవాడు. ఈ క్రమంలో ఒక రాపిడో డ్రైవర్‌కు ఎర వేశాడు. ఆదాయపన్ను శాఖలో మంచి ఉద్యోగం ఇప్పిస్తానని, తనకు ఉన్నతాధికారులతో సన్నిహిత సంబంధాలు ఉన్నాయని నమ్మబలికాడు. నమ్మిన డ్రైవర్ ఉద్యోగం కోసం 1.50 లక్షల రూపాయలును సురేష్‌కు అందించాడు. డబ్బులు తీసుకున్న తర్వాత నిందితుడు ముఖం చాటేయడంతో అనుమానం వచ్చిన బాధితుడు అలిపిరి పోలీసులను ఆశ్రయించాడు. రంగంలోకి దిగిన అలిపిరి సిఐ పివిఎస్ రామకిశోర్ సిబ్బంది సాంకేతిక ఆధారాలతో నిందితుడిని గుర్తించి, కటకటాల్లోకి నెట్టారు. ప్రభుత్వ ఉద్యోగాల పేరుతో ఎవరైనా డబ్బులు అడిగితే నమ్మవద్దని, నకిలీ గుర్తింపు కార్డులతో మోసం చేసే వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. మోసానికి గురైతే వెంటనే 1930 నంబర్‌కు కాల్ చేయాలని విజ్ఞప్తి చేశారు.

# నలుగురు స్మగ్లర్లు అరెస్ట్

## - నీళ్లట్యాంకర్, 72 ఎర్రచందనం దుంగలు స్వాధీనం



**తిరుపతి,ఫిబ్రవరి 11ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుపతి శేషాచలం అటవీప్రాంతం నుండి అక్రమంగా ఎర్రచందనం దుంగలను తరలిస్తున్న నలుగురు స్మగ్లర్లను సినిమా ఫక్కీలో తిరుపతి జిల్లా టాస్క్‌ఫోర్స్ విభాగం పోలీసులు పట్టుకున్నారు. నీళ్లట్యాంకర్ తరహాలో ఎర్రచందనం దుంగలు అక్రమంగా రవాణాచేస్తూ ట్రాక్టర్‌ను, 72ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నారు. ఈ వివరాలను బుధవారం సాయంత్రం తిరుపతి జిల్లా ఎస్పీ, టాస్క్‌ఫోర్స్ చీఫ్ లంకెల సుబ్బరాయుడు మీడియాప్రతినిధులకు తిరుపతిలో వివరించారు. పట్టుబడిన దుంగలు, ట్రాక్టర్ విలువ 1.65 కోట్ల రూపాయలు ఉంటుందన్నారు. ఇద్దరు అంతరాష్ట్ర ఎర్రచందన స్మగ్లర్లతోబాటు మరో ఇద్దరు చిత్తూరు జిల్లా వాసులు అరెస్ట్‌చేశామన్నారు. అన్నమయ్య జిల్లా సుండుపల్లి మండలం పించా ప్రాజెక్ట్ సమీపంలో అక్కడ ఒక ట్రాక్టర్ ఆపిఉంచారు. కొందరు ఎర్ర చందనం దుంగలు లోడ్ చేస్తుండగా. టాస్క్ ఫోర్సు పోలీసు లు వారిని వెంబడించి నలుగురిని పట్టుకోగలిగారు. ఈ కేసును ఛేదించడంలో ప్రతిభ కనబరిచిన తిరుపతి టాస్క్‌ఫోర్సు సిబ్బందిని టాస్క్ ఫోర్సు చీఫ్ సుబ్బారాయుడు అభినందించారు. సమావేశంలో టాస్క్ ఫోర్సు ఎస్పీ పి. శ్రీనివాస్, పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# శ్రీసిటీలో డైకిన్ రెచీ ఇండియా నూతన ప్లాంటు నిర్మాణానికి భూమిపూజ

**సత్యవేడు, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త:** శ్రీసిటీలో డైకిన్-రెచీ ఇండియా ప్రైవేటు లిమిటెడ్ నూతన పరిశ్రమ నిర్మాణానికి బుధవారం భూమిపూజ నిర్వహించారు. జపాన్‌కి చెందిన డైకిన్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ అనుబంధ సంస్థ డైకిన్ ఎయిర్ కండీషనింగ్ ఇండియా ప్రైవేటు లిమిటెడ్, తైవాన్‌కు చెందిన రెచీ ప్రెసీషన్ కంపెనీ లిమిటెడ్‌సంయుక్త భాగస్వామ్యంతో ఏర్పాటవుతున్న డైకిన్-రెచీ కంపెనీలో ఏసీల విడి భాగాల(రోటరీ కంప్రెసర్లు) ఉత్పత్తి చేస్తారు. నూతన ప్లాంటు భూమిపూజ కార్యక్రమంలో డైకిన్ ఇండియా చైర్మన్, మేనే జింగ్ డైరెక్టర్ కన్వల్‌జీత్ బావా, డైకిన్-రెచీ ఇండియా డైరెక్టర్ సెకిదా నయోటో సహా పలువురు పరిశ్రమ ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జావా మాట్లాడుతూ ప్రధాని మేక్ ఇన్ ఇండియా ఫర్ వరల్డ్ లక్ష్యా నికి అనుగుణంగా డైకిన్ లోకలైజేషన్ ప్రయాణంలో ఇది మైలురాయిగా నిలుస్తుందని పేర్కొన్నారు.

# ఇడి రంగప్రవేశంతో తేలనున్న 'కల్తీ' పాపం



**తిరుమల,ఫిబ్రవరి 11 ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల లడ్డూప్రసాదాల తయారీకి రసాయనాలు కలిపిన నూనె, ఇతర శాఖాహారపదార్థాలతో కల్తీచేసిన నెయ్యిని సరఫరా చేశారని తేల్చిన సిబిఐ సిట్ అధికారులు నివేదికలతో అవినీతిని నిగ్గు తేల్చేందుకు ఇప్పుడు ఇడి రంగంలోకి దిగింది. ఇడి అధికారులు విజయవాడ, తిరుపతి ప్రధాన కేంద్రంగా చేతిలో ఉన్న నివేదికలు, ఆధారాలతో మరింత లోతుగా కీలక వ్యక్తులను దర్యాప్తు చేసేందుకు సిద్ధమయ్యారు. ఈ వ్యవహారంలో 237కోట్ల రూపాయలు వరకు అవినీతి జరిగిందనేది సిట్ అందించిన నివేదిక. ఇందులో ఎవరెవరి పాత్ర ఉంది, ఎంత మొత్తంలో ఎవరెవరి నుండి ఎవరికి చేరిందనే పూర్తి ఆధారాలతో ఇడి తేల్చితే అసలు దోషులు ఎవరనేది వెలుగుచూడనుందనేది టిటిడిలో గుప్పుమంటోంది. ఇప్పటికే ఏడాదిన్నర కాలంలో సిబిఐ సిట్ అధికారులు క్షేత్రస్థాయిలో అన్ని కోణాల్లో కీలక విచారణ చేపట్టి లడ్డూప్రసాదాల కల్తీనెయ్యి వాడకంపై పాత్రధారులను 36మందిని గుర్తించింది. ఇందులో 11మంది టిటిడి అధికారులే కావడం ఆశ్చర్యం కలిగిస్తోంది. ఈ కేసులో మరో ప్రధాన సూత్రధారి ,టిటిడి ఎఫ్ఎసిఎఒ ఓ.బాలాజీ పాత్ర కూడా ఉందని సిట్ అందించిన నివేదిక. ఆయన ఇప్పటికే దీర్ఘకాలిక సెలవు పెట్టేశారు. ప్రభుత్వం చర్యలు తీసుకోకముందే ఆయనకు సెలవు మంజూరు చేసిన అధికారులెవరనేది ఇప్పుడు సంచలనమే. ఆయన దేశం తప్పించుకోకుండా చూడాలని రాజకీయ వర్గాలు హెచ్చరించాయి. గత టిటిడి బోర్డు పెద్దలు, గత అధికారుల పనితీరుపై పలురకాల ఆరోపణలు, విమర్శల నేపధ్యంలో వారందరినీ ఇడి పిలిచి సమగ్ర దర్యాప్తు చేయనున్నారనేది గుప్పుమంటోంది. ఇదే జరిగితే అరెస్టుల వరకు కూడా ఇడి వెనుకంజవేయదనేది గుప్పుమంటోంది. లడ్డూల తయారీకి ఐదుమంది కాంట్రాక్టర్లు టెండర్లలో దక్కించుకున్న ఒప్పందం ప్రకారం సరఫరా చేయాల్సిన నాణ్యతప్రమాణాలతో నెయ్యికి బదులు నాసిరకంగా, జంతువుల కొవ్వునూనె కలిపారనేది తేల్చిన సిబిఐ. దేవుని లడ్డూల తయారీలో కల్తీనెయ్యితో గత వైసిపి ప్రభుత్వం, అప్పటి టిటిడి బోర్డు పెద్దలు, టిటిడి అధికారులు అపవిత్రం చేశారనే విమర్శలు చెలరేగాయి. లడ్డూల తయారీలో కల్తీ నెయ్యి ఘటనపై టెండర్లు కేటాయించినప్పటినుండి నెయ్యి సరఫరా చేసిన రోజుల వరకు సమగ్రంగా దర్యాప్తు చేపట్టారు. ఇంకా ఈ అవినీతి మరకల్లో అసలు దోషులు ఎవరనేది రాబడుతున్నారు. కీలకంగా మారిన ఈ కేసులో రానున్న రోజుల్లో ఎలాంటి సంచనాలు ఉండబోతోందనేది గుబులు రేకెత్తిస్తోంది..ఇదిలా ఉండగా లడ్డూల తయారీకి సంబంధించి అవసరమైన నెయ్యిసరఫరాలో 2019వ సంవత్సరం నుండి 2024వరకు భారీగా కుట్రలు జరిగాయనేది సిఐబి సిట్ అధికారులు కూడా నిగ్గుతేల్చారు. అప్పట్లో కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం ఉత్తరప్రదేశ్ ఉత్తరాఖండ్ రూర్కే బోలేబాబాడైరీ కంపెనీ నెయ్యిసరఫరా చేసేందుకు 2022లో కూడా సిద్ధమైంది. అయితే టిటిడికి నెయ్యి సరఫరాచేసే డైరీ నుండి కిలోకు 25 రూపాయలు కమీషన్ తీసుకున్నారనేదిఆధారాలు.

**భారీగా లబ్ధి పొందిందెవరో వెలుగులోకి?**

# రహదారి భద్రత, నేర నియంత్రణకు విజయనగరంలో ఆకస్మిక తనిఖీలు



**విజయనగరం, ఫిబ్రవరి 11 ( ప్రభాతవార్త ప్రతినిధి ) :** విజయనగరంలో పోలీసులు విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఇదే క్రమంలో బుధవారం కూడా ముందుగా గుర్తించిన 140 ప్రాంతాల్లో సాయంత్రం 4 గంటల నుండి 7 గంటల వరకు ఆకస్మికంగా వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలను ఎస్పీ దామోదర్ స్వయంగా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ మాట్లాడుతూ విజయనగరంలో వాహన తనిఖీలు చేపట్టేందుకు 140 ప్రాంతాలను గుర్తించి, ఆ యా ప్రాంతాల్లో ఆకస్మిక తనిఖీలు చేపట్టామన్నారు. ఈ తనిఖీల్లో సుమారు వెయ్యి మంది పోలీసు అధికారులు, సిబ్బందిని వినియోగించామన్నారు . ఈ తనిఖీల్లో వాహన పత్రాలు సక్రమంగా ఉన్నవి, లేనిది గుర్తించి, రికార్డులు సక్రమంగా లేని వాహనాలను సీజ్ చేస్తామన్నారు. అదే విధంగా నిబంధనలకు విరుద్ధంగా సైలన్సర్లను మార్పులు చేసి, శబ్ద కాలుష్యానికి కారణమవుతున్న వాహనాలను కూడా సీజ్ చేస్తామన్నారు. మైనరు డ్రైవింగు, హెల్మెట్ ధరించకుండా ద్విచక్ర వాహనాలు నడిపిన వారిపైన కేసులు నమోదు చేస్తామని ఆయన స్పష్టం చేశారు. వాహన తనిఖీల్లో ప్రజలకు రహదారి భద్రత పట్ల కూడా అవగాహన కల్పించి, హెల్మెట్ ధారణ ఎంత ప్రయోజనకరమో వాహనదారులకు వివరించామన్నారు. రహదారి భద్రతకు ప్రాధాన్యత కల్పిస్తూ మద్యం సేవించి వాహనాలు నడిపిన వారికి జైలుశిక్ష విధించే విధంగా చర్యలు చేపట్టామన్నారు. ప్రమాదాలు జరగకుండా లైన్ డిపార్టుమెంట్స్ సహకారంతో రహదారుల ప్రక్కన ఉన్న మొక్కలను తొలగిస్తున్నామని, ప్రమాదాలకు కారణమవుతున్న రహదారులను గుర్తించి, ఆయా డిపార్టుమెంట్స్ దృష్టికి తీసుకొనివెళ్ళి, మరమ్మత్తులు చేపట్టే విధంగా చర్యలు చేపడుతున్నామన్నారు. రహదారి భద్రత నియమాలు పాటించిన, హెల్మెట్ దరించిన వాహనదారులను ఎస్పీ అభినందించారు. ఈ తనిఖీల్లో అదనపు ఎస్పీ పి.సౌమ్యలత, డిఎస్పీలు ఆర్.గోవిందరావు, జి. భవ్య రెడ్డి, ఎస్.రాఘవులు, డిపిడిసి డిఎస్పీ వీరకుమార్, పలువురు సిఐలు, ఆర్లు, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# మేల్‌ఛాట్‌వస్త్రం 'అవినీతి' మరకలెవరివి?

## -కొనుగోళ్లలో భారీ స్కామ్ - విచారణ ఎప్పటికో!

**తిరుమల,పిబ్రవరి 11ప్రభాతవార్తప్రతినిధి:** పవిత్రతను కాపాడుతూ పుణ్యక్షేత్ర ఖ్యాతిని మరింత ఇనుమడింపజేసేందుకు సేవకులుగా పనిచేయాల్సిన కొందరు స్వార్ధపరులు దేవునిపేరుతో భారీగా అక్రమాలకు పాల్పడ్డారనే ఆరోపణలు ఇంకా గుప్పుమంటున్నాయి. ఇటీవల కాలంలో ఏకంగా వేంకటేశ్వరస్వామి ఆదాయానికి గండికొట్టి భారీ మొత్తంలో మేల్‌ఛాట్ వస్త్రాల కొనుగోళ్ళలో అవినీతికి పాల్పడ్డారనే దుమారం రేగింది. ఈ అవినీతి మరకలు ఎవరికి అంటుకుంటుందనే చర్చ జరుగుతున్నా దానిపై సమగ్ర దర్యాప్తు కేవలం ఆరోపణలకే పరిమితమైందనేది భక్తుల్లో చర్చ. మేల్‌ఛాట్‌వస్త్రాల కొనుగోళ్ళలోనూ అక్రమాలకు పాల్పడిన ఘనులెవరనేది తేల్చాల్సిన అంశంలోనూ టిటిడి పాలకమండలి, అధికారులు ఉదాసీనంగా ఉంటున్నారనే విమర్శలు లేకపోలేదు. భారీగా అవినీతికి పాల్పడిన గత ధర్మకర్తలమండలిలో పెద్దలెవరు? పాలుపంచుకున్న అధికారులెవరనేది ఇప్పుడు టిటిడి వర్గాల్లో దుమారం రేగింది. ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం ప్రముఖులు శ్రీవారి దర్శనార్థం తిరుమలకు వచ్చిన సందర్భంలో వారికి మర్యాదపూర్వక స్వాగతం పలికి పుష్పగుచ్చాలు, దుశ్శాలువలతో సన్మానించడం పరిపాటి. ఈ శాలువలు ఖరీదు మార్కెట్లో నాణ్యమైనవి కూడా 300-350రూపాయలు లోపే ఉంటుంది. అయితే ఈ శాలువలను గత టిటిడి బోర్డులోని పెద్దలు, ప్రొక్యూర్‌మెంట్‌సెల్ కమిటీలోని అధికారులు ఏకంగా నాలుగురెట్లు పెంచి 1,300రూపాయలు వెచ్చించి కొనుగోలుచేశారనేది తాజాగా తేలిన విషయం. ఇలా గత ఐదేళ్ళలో ఏటా కోట్లరూపాయల్లో అవినీతికి పాల్పడ్డారనేది ప్రస్తుతం టిటిడి ధర్మకర్తలమండలి చైర్మన్ బిఆర్‌నాయుడు,అధికారులు వెల్లడించిన సమాచారం. ఇదేగాక ఇంకా టిటిడి అవసరాలకు, తిరుమలలో నైవేద్యాలు తయారీ, లడ్డూప్రసాదాల తయారీకి అవసరమైన ముడిసరుకులు భారీ మొత్తంలో నాణ్యత ఉన్నవి కూడా టెండర్‌ద్వారా కొనుగోలుచేస్తారు. ఈ టెండర్లలో ఏమేరకు వ్యాపారులతో ధరలు ఖరారుచేశారనే అంశంపై కూడా ఆరాతీస్తున్నారు. టిటిడి కొనుగోలు విభాగంలో అవకతవకలకు పాల్పడినట్లు ఆరోపణలు వచ్చాయని, దీనిపై అవినీతి నిరోధకశాఖ(ఏసిబి)తో సమగ్ర విచారణ జరపాలని నిర్ణయం తీసుకోవడం సంచలనమే. మరీ ధార్మికసంస్థ టిటిడిలో అక్రమాలు, అవినీతిని కనిపెట్టి దేవుని సొమ్ముదుబారా కాకుండా చూడాల్సిన బాధ్యత నిఘాభద్రత విభాగంపై కూడా ఉంది.

టిటిడి బోర్డుకు సంబంధించి కొందరు సభ్యులు, మార్కెటింగ్ విభాగం జిఎం నుండి సూపరింటెండెంట్ స్థాయి అధికారి వరకు కొనుగోళ్ళపై సుదీర్ఘంగా చర్చించి నిధులు మంజూరుచేస్తారు. అలాంటిది గత టిటిడి బోర్డులో భారీమొత్తంలో కొనుగోళ్ళలో అవినీతికి పాల్పడేలా ప్రోత్సహించిందెవరనేది కూడా ఇప్పుడు ఏసిబి విచారణలో వెల్లడికానుంది.

# కూతురే కొడుకై తండ్రికి తలకొరివి

**వడమాలపేట, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త:** పున్నామ నరకం నుంచి రక్షించేవాడే పుత్రుడు అన్న పాతకాలపు నమ్మకాలను పటాపంచలు చేస్తూ కన్నతండ్రిపైప్రేమను చాటుకుంది ఒక కూతురు. కన్న కొడుకు లేకపోయినా, తనే ఒక కొడుకుగా తండ్రి అంత్యక్రియలు నిర్వహించి అందరిని కంటతడి పెట్టించింది. వివరాలు ఇలా... తిరుపతి జిల్లా వడమాలపేట మండలం వడమాల గ్రామానికి చెందిన సానంబట్ల మునిశేఖర్ వృత్తిరీత్యా ఉపాధ్యాయుడు, ఆయనకు భార్య సంధ్య లక్ష్మి, ఇద్దరు కుమార్తెలు మునసౌమ్య, హిమజ ఉన్నారు. ఎంతో మంది విద్యార్థుల భవిష్యత్‌ని తీర్చిదిద్దిన ఆ గురువు గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం కన్నుమూశారు. సాధారణంగా హిందూ సాంప్రదాయం ప్రకారం తండ్రికి తలకొరివి కుమారుడు పెడతాడు. కానీ ఆ ఇంట్లో కుమారులు లేరు. ఈ తరుణంలో పెద్ద కుమార్తె సౌమ్య సంప్రదాయం కంటే ప్రేమే మిన్న అని చాటిచెబుతూ తండ్రిగ అంతిమ యాత్రలో అన్ని తానై వ్యవహరించింది.

బుధవారం శ్మశాన వాటికలో హిందూ సాంప్రదాయాల ప్రకారం తండ్రి చితికి తలకొరివి పెట్టి, తన తండ్రి ఆత్మకు శాంతి చేకూర్చింది. ఆడ పిల్లలంటే కేవలం బాధ్యత మాత్రమే కాదు, కడవరకఉ తోడుండే బలం అని ఆమె లోకానికి చాటి చెప్పింది.

# స్వచ్ఛాంధ్ర సాధనకు కలసికట్టుగా కృషిచేయాలి : పట్టాభి

**విజయవాడ, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త :** రాష్ట్రంలో పారిశుద్య కార్యక్రమాలు సక్రమంగా అమలు చేసి స్వచ్ఛాంధ్ర సాధనకు అధికారులు, ప్రజలు కలిసికట్టుగా కృషిచేయాలని స్వచ్ఛాంధ్ర కార్పోరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభి పిలుపునిచ్చారు. అమరావతిలోని కార్పోరేషన్ కార్యాలయం నుండి బుధవారం గుంటూరు, అనంతపురం రీజియన్‌లోని మున్సిపల్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈసందర్భంగా పట్టాభి మాట్లాడుతూ గత ఏడాది స్వచ్ఛాసర్వేక్షణ్‌లో జరిగిన లోపాలను సరిదిద్ది ఈసారి మెరుగైన ఫలితాలు సాధించేందుకు అధికారులు కృషిచేయాలని కోరారు. మరో నెలరోజుల్లో జాతీయస్థాయిలో స్వచ్ఛసర్వేక్షణ్ బృందాలు మన రాష్ట్రానికి రానున్నాయని, ఈసారి మంచి ర్యాంకులు సాధించాలనే లక్ష్యంతో ముందుగానే పారిశుద్యం, వ్యర్థాల నిర్వహణ పనులను సమీక్షిస్తున్నట్లు తెలిపారు. వ్యర్థాలను వేరు చేయటం, పబ్లిక్‌టాయ్‌లెట్స్ నిర్వహణా, నాలాల క్లీనింగ్, పాఠశాలలు, పార్కులు, పర్యాటక ప్రాంతాల శుభ్రతపై దృష్టిసారించాలన్నారు. గత ఏడాది నెగెటివ్ మార్కుల కారణంగా ర్యాంకులు తగ్గిపోయాయని, ఈసారి వాటిని అధిగమించాలన్నారు. గతంలో నెగెటివ్ మార్కులు వచ్చిన అంశాలపై ప్రత్యేక దృష్టిపెట్టాలని అధికారులకు సూచించారు. కాలువల్లో చెత్తపేరుకుపోవటం, డ్రైనేజీల్లో మురుగునీటి నిలిచిపోవటం, ఐఈసి, సిబీ కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టిపెట్టాలన్నారు. ప్రజలను బాగస్వాములను చేసేవిధంగా ఐఈసి, సిబీ కార్యక్రమాలను ఏఐఐఎల్ఎస్‌జీ, వాష్ ఏజన్సీలు నిర్వహిస్తున్నామన్నారు. సిటిజన్ ఫీడ్‌బ్యాక్‌కు మార్కులను 500 నుండి 1000కి పెంచారని ప్రజల నుండి మంచి ఫీడ్‌బ్యాక్ వచ్చేలా పనిచేయాలని పట్టాభి ఆదేశించారు. పబ్లిక్ టాయ్‌లెట్స్‌కు నిధుల సమస్య లేదని, కొత్తవి నిర్మించటానికి నిధులు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు పాఠశాలలు, ప్రయివేటు ప్రదేశాల్లో మహిళలు, వికలాంగులకు ప్రత్యేకంగా వారికి కావాల్సిన సౌకర్యాలు ఉండేలా చూడాలన్నారు.



మున్సిపల్ అధికారులతో వీడియో సమావేశంలో మాట్లాడుతున్న స్వచ్ఛాంధ్రకార్పోరేషన్ చైర్మన్ పట్టాభి

# దుబాయ్ సదస్సుకు పేటశ్రీ



**తిరుపతి,ఫిబ్రవరి 11ప్రభాతవార్తప్రతినిధి:** యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లోని దుబాయ్‌లో 15,16తేదీల్లో జరిగే ఎస్‌పిజె స్కూల్ ఆఫ్ గ్లోబల్ మేనేజ్‌మెంట్ అంతర్జాతీయ సదస్సుకు తిరుపతి నుండి విశ్రాంత ఆచార్య పేటశ్రీకి ఆహ్వానం అందింది. ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ ఆన్ ఇంటర్ డిసిప్లైనరీ రీసెర్చి గ్లోబల్ డెవలప్‌మెంట్ (2026)సదస్సు జరగనుంది. ఈ అంతర్జాతీయ సదస్సుకు "ఫర్‌ఫార్మింగ్ ఆఫ్ తిరుమల బ్రహ్మోత్సవమ్స్ ఎపి ఇండియా"అనే అంశంపై పరిశోధనపత్రాన్ని సమర్పిస్తారు. ఆచార్య పేటశ్రీ ఇదివరకే తిరుపతి గంగజాతర, తిరువీధులు, కోనేటిరాయని కథలు, తిరుపతి కథలు వంటి తిరుపతికి సంబంధించిన పుస్తకాలను ప్రచురించారు. ఈయన గతంలో ఆస్ట్రేలియా, చైనా, ఇండోనేషియా,

భూటాన్, థాయ్‌లాండ్, వియత్నాం, శ్రీలంక వంటి దేశాల్లోని అంతర్జాతీయ సదుసల్లో పాల్గొని పరిశోధనావ్యాసాలు సమర్పించారు.

# తిరుమల సమాచారం

## మకరవాహనంపై కపిలేశ్వరుడు అభయం



**తిరుమల, ఫిబ్రవరి 11ప్రభాత వార్త ప్రతినిధి:** తిరుమల తిరుపతి దేవస్థానానికి అనుబంధంగా ఉన్న తిరుపతిలోని ప్రముఖ శైవాలయం కపిలేశ్వరస్వామికి జరుగుతున్న వార్షిక బ్రహ్మోత్సవాల్లో బుధవారం రాత్రి శేషవాహనంపై భక్తులకు అభయమిచ్చాడు. తన శిరస్సుపై పరమేశ్వరుడు శేషుని పడగలు గొడుగూగా వహించి పూజలందుకుంటున్నారు. ఉదయం బ్రహ్మోత్సవాల్లో సోమస్కంధమూర్తిగా కామాక్షి అమ్మవారితో కలసి మకరవాహనంపై ఊరేగారు. ఉదయం నిత్యకైంకార్యలు పూర్తిచేసుకున్న తరువాత స్వామివారు ఆలయ పురవీధుల్లో ఊరేగడంతో భక్తులు కర్పూర హారతులిచ్చి మొక్కులు తీర్చుకున్నారు. మకరం గంగాదేవికి నిత్యవాహనం. మకరం జీవప్రకృతికి ఉదాహరణ. భగవంతుని ఆశ్రయించినంత వరకు జీవుడు నీటిలో మొసలిలా బలపరాక్రమంతో జీవించవచ్చును. మధ్యాహ్నం సోమస్కంధమూర్తి, కామాక్షి అమ్మవారికి వేడుకగా విశేష స్నపనతిరుమంజనం నిర్వహించారు.

## వెంకన్న ఆశీస్సులతో అందరికీ శుభాలు కలగాలి



**తిరుమల,ఫిబ్రవరి11ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో దేశంలోని ప్రజలందరికీ మంచిజరగాలని ,కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు హిందూ ధర్మపరిరక్షణ జరగాలని ఆధ్యాత్మిక నాయకురాలు సాధ్విరితంబర తెలిపారు. దేవదేవుని దర్శనం బాగా జరిగిందని, ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు. బుధవారం ఉదయం విఐపి బ్రేక్‌లో సాధ్విరితంబర, హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ శ్యామ్‌సుందర్ వేర్వేరుగా శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. వేదపండితులువేదాశీర్వచనం చేశారు. టిటిడి అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## ఆసుపత్రి నూతన భవనాలను గడువులోపు పూర్తిచేయాలి

### దేవాతామూర్తుల ఫోటోలు ఏర్పాటు : టిటిడి జెఇఒ డాక్టర్ శరత్



**తిరుమల,ఫిబ్రవరి 11ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతిలో నిర్మాణంలో ఉన్న పద్మావతీ చిన్నపిల్లల ఆసుపత్రి భవనాలను నిర్ధిష్ట గడువులోపు పూర్తిచేయాలని టిటిడి జెఇఒ డాక్టర్ ఎ. శరత్ అధికారులను ఆదేశించారు. టిటిడి సాంకేతిక సలహాదారుడు ఆర్. కొండల రావుతో కలిసి నిర్మాణంలోని భవనాన్ని బుధవారం మధ్యాహ్నం జెఇఒ తనిఖీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పద్మావతి చిన్నపిల్లల ఆసుపత్రి నూతన భవనాన్ని నిర్ధిష్ట సమయంలోపు పూర్తి చేయాలని అధికారులకు స్పష్టం చేశారు. నూతన భవన నిర్మాణ పనులు అసంపూర్తిగా జరుగుతుండడంపై ఆయన సంబంధించిన అధికారులపై అసహనం చెందారు. పనులు వేగవంతం చేయాలని ,ఆసుపత్రి పరిసరాలు చుట్టూ పచ్చదనం, ఆసుపత్రి లోపల ధైవభక్తి, మనోధైర్యం నింపేలా దేవాతామూర్తుల ఫోటోలను,సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఆసుపత్రి భవనానికి అవసరమైన ఎలక్ట్రికల్ తదితర మౌళిక సదుపాయాల పరికరాల ఎంపికలో మరింత నాణ్యమైన వస్తువులను ఉపయోగించాలని జెఇఒ సూచనలు చేశారు. .ఈ కార్యక్రమంలో టిటిడి సిఇ టి.వి. సత్యనారాయణ, ఆసుపత్రి డైరెక్టర్ డాక్టర్ ఎన్. శ్రీనాథ్ రెడ్డి, ఆర్ ఎంవో డాక్టర్ భరత్, ఎస్.ఇలు వేంకటేశ్వర్లు, మనోహరం,సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవి తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతిలో 12.70 ఎకరాల్లో ఫైవ్ స్టార్ డీలక్స్ రిసార్ట్

## - స్థలం పరిశీలించిన కలెక్టర్, పర్యాటకశాఖ



**తిరుపతి,ఫిబ్రవరి 11ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతి జిల్లా వడమాలపేట మండలం ఎస్.వి.పురం గ్రామ పరిధిలో సుమారు 12.70 ఎకరాల్లో ఫైవ్ స్టార్ డీలక్స్ రిసార్ట్ నిర్మాణం చేపడుతున్నారు. సుమారు 150 నుండి 200 కోట్ల రూపాయలు వ్యయంతో నిర్మించనున్న ఈ రిసార్ట్‌లో డీలక్స్ గదులు, సూట్స్, కాటేజీలు, విల్లాలు కలిపి మొత్తం 149 గదులు ఏర్పాటు చేయనున్నారు. బుధవారం ఈ ప్రాజెక్టులను రాష్ట్ర పర్యాటకశాఖ రీజినల్ డైరెక్టర్ డాక్టర్ ఆర్. రమణ ప్రసాద్, తిరుపతి జిల్లా పర్యాటక ,సాంస్కృతిక శాఖ అధికారి ఎం. జనార్దన్ రెడ్డి , బెంగాల్ అల్టిమేట్ రిసార్ట్స్ ఎల్ఎల్‌పీ సంస్థ అధీకృత ప్రతినిధి ప్రదీప్త కుమార్ మొహపాత్ర తో కలసి తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ సలిజామల వెంకటేశ్వర్ స్థలాన్ని ప్రత్యక్షంగా పరిశీలించి భూసరిహద్దులను గుర్తించారు. తిరుపతి జిల్లాలో పర్యాటక రంగ అభివృద్ధికి మరో కీలక ప్రాజెక్టుకు శ్రీకారం పడింది. ఈ ప్రాజెక్టు ద్వారా రెస్టారెంట్లు, బ్యాంక్వెట్, కాన్ఫరెన్స్ హాళ్లు, స్పా, వెల్‌నెస్ సదుపాయాలు, ఇండోర్,అవుట్‌డోర్ వినోద కార్యకలాపాలు వంటి ఆధునిక వసతులు అందుబాటులోకి రానున్నాయి. ఈ ప్రాజెక్టు ద్వారా ప్రత్యక్షంగా సుమారు 250 మందికి, పరోక్షంగా సుమారు వందమందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. ఇలాంటి ప్రాజెక్టులు దేశీయ, విదేశీ పర్యాటకులను మరింత ఆకర్షిస్తాయని కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ తెలిపారు. ఈ రిసార్ట్ నిర్మాణం ద్వారా స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు ప్రాంతీయ ఆర్థికాభివృద్ధికి దోహదపడుతుందని పేర్కొన్నారు. రెండు సంవత్సరాల్లో రిసార్ట్ నిర్మాణాన్ని పూర్తిచేసి అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేస్తామన్నారు.

# రాష్ట్ర పాలన కాదు ఇది రాక్షస పాలన : భూమన కరుణాకర్‌రెడ్డి



**పలమనేరు, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సాగుతున్నది రాష్ట్ర పాలన కాదు రాక్షస పాలన అని టిటిడి మాజీ చైర్మన్ భూమన కరుణాకరరెడ్డి అన్నారు. బుధవారం చిత్తూరు జిల్లా పలమనేరు లోని వైసిపి కార్యాలయంలో జరిగిన నియోజక వర్గం స్థాయి సమన్వయ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తన రాక్షస పాలనతో రాష్ట్రాన్ని అతలా కుతలం చేస్తున్నారని ఆరోపించారు. తాను చేస్తున్న తప్పులను నిలదీస్తే ప్రతిపక్ష నాయకులపై తప్పుడు కేసులు నమోదు చేయించి జైలుకు పంపుతున్నారని విమర్శించారు. చివరకు కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల వెంకటేశ్వరుని కూడా వదలడం లేదని తిరుమల లడ్డూలో జంతువుల కొవ్వు కల్తీ జరిగిందని తప్పుడు ప్రచారం చేస్తున్నారని తెలిపారు. సాక్షాత్తు సుప్రీం కోర్టు ఆదేశాలతో సిబిఐ దర్యాప్తు చేసి కల్తీ జరగులేదని తేల్చిందని అలాగే ముఖ్యమంత్రి స్వయంగా వేసిన సిట్ దర్యాప్తు కూడా కల్తీ లేదని క్లీన్ చిట్ ఇచ్చిందని ఆరోపించారు. ఐతే ముఖ్యమంత్రి, నుండి ఉప ముఖ్యమంత్రి, కూటమి నాయకులు మాత్రం కల్తీ నెయ్యి పాపం జగన్‌దేనని తప్పుడు ప్రచారాలు మానడంలేదని విమర్శించారు. చేసిన పాపం ఊరికే పోదని ఎప్పుడో ఒకప్పుడు అనుభవించక తప్పదని హెచ్చరించారు. పలమనేరు మాజీ ఎమ్మెల్యే వెంకటేగౌడ మాట్లాడుతూ ఎమ్మెల్యే అమరనాథరెడ్డి తనపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని ఆరోపించారు. తాను 2019లో ఒకే కండువా కప్పుకొని వైసిపి తరపున 35 వేల మెజార్టీతో గెలిస్తే అమరనాథరెడ్డి 2024 ఎన్నికల్లో మూడు కండువాలు కప్పుకొని తప్పుడు వాగ్దానాలతో కేవలం 25 వేల మెజార్టీతో గెలిచారని ఎద్దేవా చేశారు. ఎమ్మెల్యే నుండి ఆయన అనుచరులు అందిన మేరకు దోచుకోవడం, దాచుకోవడమే పనిగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. సాక్షాత్తు ఎమ్మెల్యే పిఎ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎదురుగా విద్యానగర్ పాఠశాల ముందు ప్రభుత్వ స్థలం కబ్జా చేస్తూ అడ్డంగా దొరికి పోయారని ఆరోపించారు. ఈ విషయంపై మున్సిపల్ కమీషఫర్ ఆర్డీఓ, తహసీల్దార్‌కు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదన్నారు. చివరకు జిల్లా కలెక్టర్ జోక్యంతో స్థలం కబ్జా కాకుండా ఆపామని తెలిపారు.

వార్త

వచ్చినవాడు మిత్రుడైనా, శత్రువైనా చిరుదరహాసంతో స్వాగతం పలకడం ఉత్తమ లక్షణం.

-జాన్‌సావంత్

# అమలు చేయలేని చట్టాలెందుకు?

చేసింది చెప్పుకోవడం సులభం. కానీ చెప్పింది చేయడం మాత్రం ఎంతో కష్టతరం. అలా హామీలిచ్చి ఆ తర్వాత మాట మార్చిన నేతలెందరో కాలగర్భంలో కలిసిపోయారు. కేవలం కొందరు మాత్రమే ఇచ్చిన మాటను నిలబెట్టుకొని ప్రజల హృదయాల్లో స్థానం సంపాదించుకొని చిరస్థాయిగా నిలిచిపోతారు. అందుకే మాట ఇచ్చే ముందు అన్ని కోణాల్లో ఆలోచించి ఆచరణయోగ్యమా కాదా, అందుకు తగిన వనరులున్నాయా? తదితర అంశాలన్నీ క్షుణ్ణంగా పరిశీలించుకొని మాట ఇవ్వాలి. బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన విషయంలో పాలకులు మాట నిలబెట్టుకోలేకపోతున్నారు. చట్టాల మీద చట్టాలు చేస్తున్నారు. అధికారుల మీద అధికారులను నియమిస్తున్నారు. అవేమీ ఆశించిన ప్రయోజనాలు చేకూర్చడం లేదు. అందుకు కారణం అమలులో చిత్తశుద్ధి లేకపోవడమే. చట్టాలు చేసేటప్పుడు నిబంధనలు విధించేటప్పుడు ఉన్నశ్రద్ధ ఆచరణకు వచ్చేసరికి ఉండడం లేదు. అందుకే ఈ వ్యవస్థ అంతగా పెరిగిపోతున్నది. మొన్న మహబూబ్‌నగర్ జిల్లాలో పదుల సంఖ్యలో బాలకార్మికులకు వెట్టిచాకిరి నుంచివిముక్తి కల్పించారు. దేశవ్యాప్తంగా కూడా అనేక రాష్ట్రాల్లో ఎంతోమంది బాలకార్మికులు ఈ కూపంలో మగ్గిపోతున్నారు. స్వాతంత్య్రం వచ్చినప్పటి నుంచి బాలకార్మిక వ్యవస్థను రూపుమాపేందుకు ప్రయత్నాలు జరుగుతూనే ఉన్నాయి. కొంతమేరకు ఫలితాలుకూడా సాధించారు. కానీ మొన్నటి కరోనా రక్కసి విజృంభణ తర్వాత ఈవ్యవస్థ మరింతగా పెరిగిపోయింది. దేశవ్యాప్తంగా కోట్లాది మంది విద్యార్థులు మరీ నిరుపేదల పిల్లలు బడిబాట మానేసి కార్మికుల అవతారం ఎత్తారు.అధికార లెక్కల ప్రకారమే కరోనా కాలం తర్వాత దాదాపు కోటి మందికిపైగా బాలబాలికలు చదువులకు స్వస్తి చెప్పి వ్యవసాయరంగంలోనూ, లేక పారిశ్రామిక రంగంలోనూ స్థానిక పరిస్థితులకు అనుగుణంగా ఏదో ఒక పనుల్లో చేరిపోయారు. ఆ తర్వాత పాఠశాలలు తెరిచినా ప్రభుత్వం బడిబాట కార్యక్రమాలు ఏర్పాటు చేసినా ఆ వైపు రాలేదనే చెప్పొచ్చు. దీంతో బాలకార్మిక వ్యవస్థ మళ్లీ పెరిగిపోయింది. ఫలితంగా ఆటపాటలు, చదువు సంధ్యలతో ఆనందంగా గడపాల్సిన ఎంతోమంది బాలల జీవితాలు కళ్లముందే బుగ్గిపాలవుతు న్నాయి. పాత చట్టాలకు మరింత పదునుపెట్టి చట్టాలు తీసుకువచ్చామని,ఎన్నిసార్లు నేతలు ప్రకటిస్తున్నా శతకోటి దరిద్రాలకు అనంతకోటి ఉపాయాలన్నట్లు ఏదో ఒక మార్గంలో, ఏదో ఒకరూపంలో ఈ వ్యవస్థ కొనసాగుతూనే ఉన్నది. అన్నింటి కంటే ప్రధానంగా ఈ కూపం నుంచి బయటకు వచ్చిన బాలకార్మికులకు ప్రత్యామ్నాయఏర్పాట్లు చేయడంలో పాలకులు విఫలమవుతున్నారు. క్షేత్రస్థాయిలో జరుగుతున్న వాస్తవాలను పరిగణనలోకి తీసుకొని నిర్దిష్ట చర్యలవైపు అడుగులు వేయలేకపోతున్నారు. ఇది ఎన్నో ఏళ్ల నుంచి జరుగుతున్నా చాలామందిఅధికారులకు తెలిసినా పాలకులను నమ్మించేందుకు కాగి తాల మీద ఏదో రాసుకొని కాలంగడుపుతున్నారు. ఇక మనరాజ్యాంగ నిర్మాతలు కూడా ఈవిషయంలోప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. రాజ్యాంగంలోని 24వ అధికరణ బాలకార్మిక వ్యవస్థను సమూలంగా వ్యతిరేకిస్తున్నది. పధ్నాలుగు సంవత్సరాల వయసుగల పిల్లలను వ్యక్తులు కానీ, సంస్థలుకానీ, పనిలో పెట్టుకోకూడదనిఉద్దేశిస్తున్నది. రాజ్యాంగంలోని 39వ (ఇ)అధికరణ కూడా ఇదే విషయాన్ని స్పష్టంగా పేర్కొంటున్నది. లేత వయసులో ఉన్న పిల్లలను వారి వయసుకు మించిన పనుల్లో పెట్టకూడదని రాజ్యాంగ నిబంధనలు స్పష్టంచేస్తున్నాయి.తల్లిదండ్రులు తమ ఆర్థిక అవసరాల నిమిత్తం పిల్లలను వయసుకు మించినపనుల్లో నియమించరాదని రాజ్యాంగ నిబంధనలుఘోషిస్తున్నాయి. అయినా ఆచరణకు వచ్చేసరికి అది కాగితాలకే మిగిలిపోతున్నాయి. బయటకు తీసుకువచ్చామని,వారికి పునరావాసం కల్పించామని చెప్పుకుంటున్నా ఆ పిల్లల్లో అధిక శాతం తమతమ పాతపనుల్లోకే చేరిపోతున్నారు. కోట్లాది రూపాయలు వ్యయం చేసినా,ఆశించిన ఫలితాలుదక్కడం లేదు. ఇందుకు ప్రధాన కారణాలు, కారకులు ఎవరు అనే విషయంలోకి పాలకులు పోవడం లేదేమోననిపిస్తున్నది. తల్లిదండ్రులే తమ పిల్లలను నాలుగు డబ్బుల కోసం ఇలాంటిపనుల్లో చేర్పిస్తున్నారనే వాదనను కూడా తోసిపుచ్చలేం.పాలకులు మనసుపెట్టి ఆలోచిస్తే యధార్థమేందో వారికితెలుస్తుంది.లేత వయసులో చదువు సంధ్యలతో ఆడుతూ పాడుతూ కళ్లముందు ఉండాల్సిన పిల్లలు ఎక్కడో కన్పించని ప్రాంతాలకు పనికోసం పంపుతున్న ఆతల్లిదండ్రులు ఎంతటి మానసిక క్షోభకు గురవుతుంటారో వేరే చెప్పక్కర్లేదు.ఏతల్లిదండ్రులు తమ పిల్లలను మనస్ఫూర్తిగా ఆ వయసులో పంపరనేది వాస్తవం. అయినా పేగుతెంచుకొని పుట్టిన కన్నబిడ్డలను పదిరాళ్లకోసం పరాయి పంచకు పంపడానికి కారణం కేవలం ఆర్థికపరిస్థితేననేది సత్యం. ఆ పిల్లలు చేయరాని, చేయలేని, చేయకూడని పనులెన్నో చేస్తూ ఇంకెన్నో బాధలు అనుభవి స్తున్నారనే విషయం కూడా తల్లిదండ్రులకు తెలియంది కాదు. అయినా వారి ఆర్థికపరిస్థితులు వారిని నోరు విప్పనీయడం లేదు. తల్లిదండ్రులకు దూరమై, వారి ప్రేమవాత్సల్యంకోసం ఆ పసి హృదయాలు ఎంత వేదన పడుతుంటాయో చెప్పడానికి మాటలు దొరకవు.ఇందుకు కేవలం వారిని పట్టిపీడిస్తున్న దరిద్రమే ఏకైకకారణం. ఆకోణంలో ఆలోచిస్తే ఈ సమస్యకు కొంతవరకైనా పరిష్కారం దొరు కుతుంది. అంతేకానీ మూలాలను వదిలిపెట్టి చట్టాలు తెచ్చుకున్నా, సమావేశాలు,సమీక్షలు చేస్తున్నామంటూ లక్ష్యాలు సాధించామనిప్రకటించుకోవడం మనల్ని మనం మోసం చేసుకోవడమే.

మనిషి ఉన్నతస్థితి అతడు సాధించిన అసాధారణ విజయాలను బట్టిగాక అతని రోజువారీ ప్రవర్తనను బట్టి అంచనా వేయవలసి ఉంటుంది.



పాస్కల్

మనిషికి మనసును మించిన మహాశత్రువు వేరొకరు లేరు. అందుకే మనస్సును జయిస్తే ప్రపంచాన్ని జయించవచ్చును.



గురునానక్

# ప్రజావాక్కు



## మంచి ముందడుగు

రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన బాధితులకు సహాయం చేయడానికి ప్రజలను ప్రోత్సహించే ఉద్దేశంతో తెలంగాణ ప్రభుత్వం రాహ్‌వీర్ పథకంను ప్రారంభించింది. ఈ పథకం ద్వారా ప్రమాదబాధితులను రక్షించేందుకు ముందుకు వచ్చే వ్యక్తులను రాహ్‌వీర్గా గుర్తించి, వారి మానవతా సేవలకు గౌరవం చెల్లించనుంది. ఈ పథకం కింద బాధితులకు సహాయం చేసిన వారికి రూ. 25,000 నగదు ప్రోత్సాహకంతో పాటుప్రశంసా పత్రం అందజేయబడుతుంది. ప్రాణాలను కాపాడడంలో మంచి సమారిటన్ల పాత్రఎంతముఖ్యమో ఈపథకం స్పష్టంగా తెలియజేస్తుంది. రోడ్డు ప్రమాద బాధితులకు సహాయం చేయడంలో భయంలేదా సంకోచంలేకుండా, సహాయకులకు పూర్తి చట్టపరమైన రక్షణ కల్పిస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చింది.

- నిమ్మగడ్డ కృష్ణ, హైదరాబాద్

## కల్తీ మందులు

వ్యవసాయ రంగంలో కల్తీ పురుగు మందుల వాడకం రైతులకు పెను శాపంగా మారింది. దేశవ్యాప్తంగా సాగు వ్యయం పెరుగుతున్నతరుణంలో, నాణ్యత లేని మరియు నకిలీ మందులవల్ల రైతులు ఆర్థికంగా భారీగా నష్టపోతున్నారు. పంటలను తెగుళ్లనుండి రక్షించుకోవడానికి అధిక ధరలు వెచ్చించి మందులు కొనుగోలు చేస్తున్నప్పటికీ, అవి ఆశించిన ఫలితాలను ఇవ్వకపోగా, పంటను మరింత దెబ్బతీస్తున్నాయి. కల్తీమందుల ప్రభావంవల్ల పంట దిగుబడి తగ్గడమేకాకుండా, భూసారంకూడా దెబ్బతింటోంది. కల్తీ పురుగు మందుల వెనుక ఉన్న అక్రమ వ్యాపారాలు రైతుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుంటున్నాయి. తక్కువ ధరకు వస్తాయని లేదా ఆకర్షణీయమైన ప్రకటనలు చూసి రైతులు వీటిని కొనుగోలు చేస్తున్నారు.

- సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

## డిజిటల్ నేరస్తులు

ఈమధ్యన సైబర్ నేరగాళ్లు బ్యాంక్ ఖాతాల్లోకి జొరబడి కొంత సొమ్మును విడతల వారీగా స్థంభింప చేస్తున్నారు. ఆడబ్బుఎక్కడికీ పోదు.కాకపోతే సైబర్‌నేరాలకు సంబంధించిన డిపార్టుమెంటు వారు పరిశీలించి విడుదల చేస్తేనే కాని ఖాతాదారునికి చెల్లింపబడదని బ్యాంక్ వారు సమాధానమిస్తున్నారు. ఇలాఎన్నినెలలు కాలాయాపనచేయాలి.

- ఆర్. మూర్తి, సికింద్రాబాద్

## చమురు కొనుగోలు ఆపేసిందా?

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆదేశాలకు భారత్ లోబడి చమురుకొనుగోలును రష్యానుంచితగ్గించిందా లేక ఆపేసిందా? ఈ సందర్భంగా వాణిజ్య మంత్రి పీయూష్ గోయల్‌ను అడిగితే, నాకు తెలియదు విదేశాంగ మంత్రి ఎస్‌జయశంకర్ సారుకే తెలుసునేమొనని అన్నారట. ఈయనేమో వాణిజ్య మంత్రికే ఎరుక అని అన్నారుట. రష్యానుంచి చమురుకొనుగోలు నిలిపివేస్తేనే సుంకాలు తగ్గించాము. లేకుంటే సుంకాలు యధావిధిగా కొనసాగిస్తామని అమెరికా నొక్కివక్కాణించింది. భారత్ మాత్రం అమెరికాకు బానిసైన వెనుజూలా దేశం నుంచి చమురు దిగుమతి చేసుకోవాలని భారత్‌కు ఆంక్షలువిధించింది. రష్యా నుండి చమురు దిగుమతి చేసుకున్నప్పటి నుండి భారత్ రష్యా స్నేహబంధం మరింత బలపడింది.

- ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

## మౌలిక వసతులు కల్పించాలి

ఒప్పందాలాన్నింటికి అమ్మలాంటిదిగా చెపుతున్న భారత్ యూరోపియన్ యూనియన్ ఒప్పందంలో కొన్ని భారత్ రైతాంగానికి ముప్పులున్నాయి. అవి హిమాలయ పర్వత శ్రేణుల్లో పండే ఆపిల్ అని గుర్తుపెట్టుకోవాలి. అంత మాత్రమే కాదు పాల ఉత్పత్తులు కూడా ప్రమాదంలో పడే అవకాశం ఉంది. తద్వారా అమూల్ లాంటి సహకార సంఘాలు కూడా ప్రమాదంలో పడే అవకాశం ఉంది. ప్రభుత్వం నుండి నిర్థిష్టమైన ప్రకటన కరవు అయినా నేపథ్యంలో భారతదేశానికి ఆహార పదార్థాల సరఫరా దిగుమతులు తగ్గితే గ్రామీణాఆర్థికవ్యవస్థ కుప్పకూలే ప్రమాదం ఉంది. అందువల్ల ప్రభుత్వం ఏమి చేయాలి. రైతులకు క్రెడిట్ సౌకర్యం పెంచాలి. అంతమాత్రమే కాదు సబ్సిడీలు కూడా అందించాలి. మౌలిక వసతులు కల్పన చేయాలి.

- భారత అవినాష్, జనగామ

## డేటా భద్రతకు ముప్పు!

దేశంలో ప్రభుత్వ,ప్రైవేటుసేవలకు ఆధార్ తప్పనిసరి గుర్తింపు పత్రంగా మారడంతో, దీని వినియోగం విశిష్ట స్థాయికి చేరుకుంది. ఈవిస్తృత వినియోగమే ఆధార్‌ను అత్యంత శక్తిమంతమైన సాధనంగా మార్చింది. అదేసమయంలో, ఇదికోట్ల మంది భారతీయుల సున్నితమైన వ్యక్తిగత సమాచారాన్ని కలిగి ఉన్న అతిపెద్ద డేటాబేస్‌గా మారింది. దీంతో, ఈడేటా ఎంత సురక్షితం? అనే ప్రశ్నబలంగా వినిపిస్తోంది. స్కానింగ్‌ల రూపంలో ఆధార్‌ను నిర్లక్ష్యంగా సేకరించి నిల్వ చేయడం డేటా భద్రతకు తీవ్ర ముప్పుగా మారుతోంది.

-కె.రామారావు, నల్గొండ

మనవి | ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్


(e-mail: editpage@vaartha.com)

# ప్రమాణాలు లేని ఫలితాలు ప్రమాదకరం!

తరగతి గదిలో సరదాగా సుహృద్భావ వాతావరణం నెలకొనాలి. ఫలితాలు తేవడం ఉపాధ్యాయులకు కష్టమైన పనికాదు. వాటిపైనే ఆధారపడి గ్రేడింగ్ ఇవ్వాలనుకుంటే అది పూర్తిగా అసంబద్ధమైన విషయం. ప్రమాణాలు పెంచే దిశగా ప్రభుత్వం ఆలోచన చేయాలి. విద్యావేత్తలతో సంప్రదింపులు జరిపి సలహాలు సూచనలు తీసుకోవాలి. కేవలం ఫలితాలు ముఖ్యం అనుకుంటే అది అజ్ఞానమే అవుతుంది. అందుకేనేమో తరగతి పరీక్షల్లో సఫలమైన చాలామంది నిజజీవిత పరీక్షలో మాత్రం విఫలం కావడం గమనార్హం. అందుకు బాధ్యత మన విద్యా వ్యవస్థదే. దానిని నడిపిస్తున్న మన అధికారులదే. మనం నేర్పే విద్య సమాజానికి పనికొచ్చే పౌరులను, జీవితంలో సమస్యలను ఎదుర్కొని సాగిపోయే వ్యక్తులను తయారు చేయాలి.

శ్రీ శ్రీ కుమార్

పిల్లవాడికి మొదటి గురువు తల్లి. చిన్న చిన్న విషయాలను ఎన్నింటినో నేర్పుతుంది. తర్వాత స్థానం తండ్రి ఆక్రమిస్తాడు. చేయదగినవి చేయకూడని పనులు తండ్రి శిక్షణలో పిల్లవాడు నేర్చుకుంటాడు. తన వయసు పిల్లలు దొరికితే వారి నుండి అనేకం నేర్చుకుంటాడు. ఇక బడికి పోవడం మొదలుపెడితే అక్కడ గురువు చెప్పేది అతడికి వేదం. గురువు మాట, గురువు ప్రవర్తన విద్యార్థి మానసిక వ్యవ స్థపై బలమైన ముద్ర వేస్తాయి. చిన్న స్థాయి నుండి కూడా గురువు మీద గురి ఎక్కువగా ఉంటుంది. అతడిని ఆదర్శంగా తన రోల్‌మోడల్‌గా భావిస్తాడు. ప్రతి తరగతిలో అతడు రాసిన పరీక్షలు అతడి నిజ జీవితానికి బాటలు వేస్తాయి. అవి అతడి భవిష్యత్తును నిర్ణయిస్తాయి. భారత దేశంలో కోటిమందికి పైగా ఉపాధ్యాయులు పనిచేస్తున్నారు. 25 కోట్ల మంది విద్యార్థులు ప్రభుత్వ ప్రైవేటు రంగాల్లో చదువు నేర్చుకుంటున్నారు. అదే విధంగా రాష్ట్రంలోనూ దాదాపు 17 లక్షల మంది విద్యార్థులున్నారు. వారందరికీ సరి యైన విద్య అందుతున్నదా అనేది మన ముందున్న ప్రశ్న. ప్రీ ప్రైమరీ, అంగన్వాడి, ప్రాథమిక, ప్రాథమికోన్నత, సెకం డరీ పాఠశాలలు ఉండగా మరో ప్రక్క గిరిజన ప్రాంతాల్లో గిరిజన విద్యా వికాసకేంద్రాలు, ఆశ్రమ పాఠశాలలు, పేద విద్యార్థుల కోసం వివిధ యాజమాన్యాల కింద గురుకులాలు నడుస్తున్నాయి. ఇవన్నీ పాఠశాల విద్య కిందకే వస్తాయి. ఇంతకాలం ఇంటర్మీడియట్ విద్య కోసం ఒక ప్రత్యేక బోర్డు నడుస్తున్నది. కానీ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల తీసుకున్న నిర్ణ యంలో భాగంగా ఇంటర్మీడియట్ విద్య పాఠశాల విద్యలో విలీనం కానున్నది. అంటే ఒకటి నుండి ఇంటర్ వరకు పాఠ శాల విద్యగా పరిగణించబడుతుంది. ఇది పూర్తిగా కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన విద్యా విధానానికి అనుగు ణంగా తీసుకున్న నిర్ణయం. ఒకప్రక్క నూతన విద్యా విధానాన్ని ఈ రాష్ట్రం అమలు చేయబోవడం లేదంటూనే మరో పక్క దాని మార్గదర్శకాలను అమలు చేయడం ద్వంద్వనీతి అవుతుంది. విద్యార్థి మొదటి తరగతి నుండి పదవ తరగతి ఇంటర్మీడియట్ వరకు నెలకుఒకసారి, త్రైమాసిక, అర్ధవార్షిక పరీక్షలతో పాటుగా వార్షిక పరీక్షలు రాస్తాడు. అతడురాసిన విషయాన్ని బట్టి మార్కులు సాధిస్తాడు. ఈ అభ్యసనా సామర్థ్యాలు కేవలం అతడు సాధించిన మార్కుల బట్టి నిర్ణయించలేము. ఎందుకంటే దానికి చాలా అంశాలు కారకాలుగా కారణాలుగా ఉంటాయి. విద్యార్థి గృహ వాతావరణం ముఖ్యంగా తల్లిదండ్రుల ఆర్థిక, సామాజిక అక్షరాస్యత నేప థ్యాలు అతడిని బాగా ప్రభావితం చేస్తాయి. పాఠశాలలో చేరిన తర్వాత అక్కడి వాతావరణం కూడా విద్యార్థి మన సుపై ప్రభావం చూపుతుంది. బడిలో కనీస సౌకర్యాలు తరగతి గది, బెంచీలు, టాయిలెట్స్, మంచినీటి వసతి, క్రీడా ప్రాంగణం వారి చదువు పట్ల ఆసక్తి పెంచుతుంది. ముఖ్యంగా అతడిని ఒక తల్లిలాగా తండ్రిలాగా అనునయి స్తూ అభినందిస్తూ ప్రోత్సహిస్తూ అక్కున చేర్చుకునే గురువులకు బాగాదగ్గరవుతారు. అది అతడి అభివృద్ధికి దోహద పడుతుంది. పాతకాలంలో గురువులు తాము పని చేసే ఊరిలోనే నివసిస్తూ గ్రామస్తుల సహకారంతో పాఠశాలను అభివృద్ధి చేస్తూ ఊరికి అండదండగా ఉండేవారు. మారిన కాలమాన పరిస్థితుల్లో ఉపాధ్యాయుల పరిస్థితి అందుకు పూర్తి భిన్నంగా ఉంది. గ్రామీణ ప్రాంత విద్యార్థులు కొన్ని సబ్జెక్టులలో వెనుకబాటుకు ఉపాధ్యాయుల కొరతే ప్రబల కారణం. వారుపై తరగతులకు చేరుతున్న ఆసబ్జెక్టులలో పట్టణ విద్యార్థులతో పోటీ పడలేకపోవడం సహజమే. మరి ఇలాంటి చోట్ల 100 ఫలితాలు రావాలని పెర్ఫార్మెన్స్ ప్రాతిపదికన టీచర్లకు గ్రేడింగ్ అమలు జరిపితే దానికి ఉపాధ్యాయులు ఎలా కారణమవుతారు? అందుకు ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించవలసి



ఉంటుంది. తనబాధ్యత నిర్వర్తించకుండా ప్రభుత్వం కేవలం ఉపాధ్యాయులనే బాధ్యులు చేస్తామనడం నిర్హేతుకం, అశాస్త్రీయం. విద్యార్థుల మానసిక స్థాయిలు కూడా పరిగణనలోనికి తీసుకోవాలి. మొదటగా విద్యార్థులలో ప్రమాణాలు పెంపొందించే దిశగా చర్యలుచేపట్టాలి. ఇటీవల జరిగిన అధ్యయనంలో ఐదవ తరగతి విద్యార్థికి రెండవ తరగతి స్థాయి అభ్యసన సామర్థ్యాలు, 8వ తరగతి చదువుతున్న వారికి ఐదవ తరగతి స్థాయి అభ్యసనా సామర్థ్యాలు ఉన్నట్లు తేలింది. ప్రభుత్వం అధికారులు వీటిని పరిశీలించిలోపం ఎక్కడ ఉన్నదో గ్రహించి చర్యలు చేపట్టాలి. ముఖ హాజరుతో పాఠశాల ముఖచిత్రం మారదుకదా! దానివల్లఒరిగిందేమిటి? హాజరుపై ఉన్న శ్రద్ధ బోధనపై కొరబడుతుంది. తరగతిగది ఒత్తిడికి దూరంగా ప్రశాంతమైన వాతావరణంలో నడవాలి. మన విద్యాశాఖలో పర్యవేక్షణ లోపంచాలా ఉంది. ఆసక్తి, అనుభవమున్న టీచర్లను ఫార్మాట్లు నింపడానికి, పై అధికారులకు ఎప్పటికప్పుడు సమాచారం పంపడానికి వినియోగిస్తే పాఠశాలల్లో ప్రమా ణాలు ఎట్లా పెరుగుతాయి? వారికి బోధనేతర పనులు అప్పగిస్తే బోధన చతికిలబడుతుంది. బోధనా అంశాలలో బోధనా పద్ధతులలో వచ్చే నూతన పోకడలలో ఉపాధ్యాయులకు శిక్షణ నివ్వాలి. అది కూడా తరగతులకు నష్టం జరగకుండా మాత్రమే. ప్రభుత్వానికి ఫలితాలు కావాలా? ప్రమాణాలు కావాలా?ప్రమాణాలతో కూడిన ఫలితాలు కావాలా? గత కొన్నిఏళ్లుగా ఫలితాలు పదవ తరగతి స్థాయిలో చాలా బాగా వస్తున్నాయి. నేటి రోజుల్లో 10వ తరగతి ఫెయిల్ కావడం చాలాకష్టం. కానీ పదవతరగతిలో ఉత్తీర్ణులై ఇంటర్మీడియట్ పరీక్షల్లో విద్యార్థులు పాస్ కాలేకపోతున్నారు. ప్రమాణాలు లేని ఫలితాలు ప్రమాదకరం. మన రాష్ట్రంలో అనేక కళాశాలల్లో ప్రయోగశాలలుండవు. ఉన్నా దాని లోని పరికరాలనుఉపయోగించరు. అందుకే విద్యార్థులు తర్వాత కాలంలో వృత్తి విద్యాకోర్సుల్లో చేరినప్పుడు వారి బాధలు వర్ణనాతీతం. ఫలితాలగూర్చి ఉపాధ్యాయులపై ఒత్తిడి చేస్తే బోధన దారి తప్పుతుంది. సంవత్సరం పొడవునా బోధించినప్పటికీ ఆశించిన ఫలితాలు రావనే భయం ఉన్నవారు ఇతర మార్గాలకై అన్వేషిస్తారు. ఏడాది మొత్తం కష్టపడిన దానికంటే పరీక్ష రోజు 'కాసేపు కష్టపడితే' ఉపాధ్యాయుడు ప్రభుత్వం ఆశించే ఫలితాల కంటే మిన్నగా తెప్పించగలుగుతాడు. కానీ ప్రమాణాలు ఎలా పెరుగుతాయి? మెడమీద కత్తి పెడితే జరిగేది బోధన కాదు, అభ్యసనం కాదు. ఫలితాలు ఆకాశంలో ప్రమాణాలు పాతాళంలో ఉంటాయి. చిన్నతరగతుల నుండే లేని ప్రమాణాలు ఒకేసారి పదవ తరగతిలోను లేక ఇంటర్మీడియట్ స్థాయిలోను అకస్మాత్తుగా ఎలా వస్తాయి? ప్రమాణాలతో కూడిన ఫలితాలు రావాలంటే అందుకు కొంత సమయం అవసరం. అది ఆరో తరగతినుండి ప్రారంభమైతే ఆ రెండింటిని జమిలిగా సాధిం చవచ్చు. అంతేకానీ ఫలితాలైనా ప్రమాణాలైనా తెల్లారేసరికి ఆకాశంనుండి ఊడిపడవనీ మన అధికారులు ఏనాడు గ్రహి స్తారో? పరీక్షలంటే విద్యార్థికి భయం కలుగకూడదు. పరీక్షనాడు జరిగే ఒక చిన్న సంఘటన విద్యార్థి జీవితాన్ని మొత్తాన్ని మార్చకూడదు. పరీక్షలు కూడా ఏదో ఒక మూడు గం టలు జరిపి విద్యార్థి స్థాయిని భవిష్యత్తును నిర్ణయించడం సరికాదు. అది ఒక నిరంతర ప్రక్రియగా సాగాలి. ఫిబ్రవరి మాసం ప్రవేశించింది. ఇళ్లలో వార్షిక పరీక్షల దృష్ట్యా గంభీరమైన వాతావరణం నెలకొనడం సహజమే. పరీక్షలు, మార్కులు, ర్యాంకుల పేరుతో తల్లిదండ్రులు ఉపాధ్యాయులు విద్యార్థులను తీవ్రమైన మానసిక ఒత్తిడికి గురి చేస్తున్నారు. పరీక్ష ముఖ్యమే కానీ జీవితం అంతకంటే ముఖ్యమని అం దరూ గుర్తెరగాలి. పరీక్షను సరదాగా రాసినవాడు జీవితాన్ని కూడా ఒక ఆటలాగా ఎదుర్కొంటాడు. ఒడిదుడుకులకు భయపడడు. విద్యాభ్యాసం ఆహ్లాదకర వాతావరణంలో జరగాలి. అసలు విద్యార్థులు ఎంతమంది సంతోషంగా బడికి వెళ్తున్నారు? తరగతి గదిలో సరదాగా సుహృద్భావ వాతావరణం నెలకొనాలి. ఫలితాలు తేవడం ఉపాధ్యాయులకు కష్ట మైన పనికాదు. వాటిపైనే ఆధారపడి గ్రేడింగ్ ఇవ్వాలనుకుంటే అది పూర్తిగా అసంబద్ధమైన విషయం. ప్రమాణాలు పెంచే దిశగా ప్రభుత్వం ఆలోచనచేయాలి. విద్యావేత్తలతో సంప్రదింపులు జరిపి సలహాలు సూచనలు తీసుకోవాలి. కేవలం ఫలితాలు ముఖ్యం అనుకుంటే అది అజ్ఞానమే అవుతుంది. అందుకేనేమో తరగతి పరీక్షల్లో సఫలమైన చాలామంది నిజజీవిత పరీక్షలో మాత్రం విఫలం కావడం గమనార్హం. అందుకు బాధ్యత మన విద్యా వ్యవస్థదే. దానిని నడిపిస్తున్న మన అధికారులదే. మనం నేర్పే విద్య సమాజానికి పనికొచ్చే పౌరులను, జీవితంలో సమస్యలను ఎదుర్కొని సాగిపోయే వ్యక్తులను తయారు చేయాలి. •

# సంపూర్ణ ఆరోగ్యమే నిజమైన సంపద

ఎం.దామోదర్

మనిషి ఆరోగ్యంగా ఉండాలను కోవడం తప్పు కాదు. శ్రీమంతుడిగా, గౌరవంగా, సుఖసంతోషాలతో జీవించాలనుకోవడం కూడా దురాశ కాదు. ఇవన్నీ ప్రతి పౌరుడి సహజమైన ఆకాంక్షలే, ప్రాథమిక హక్కులే. కానీ ఈ లక్ష్యాలు నిజమవ్వాలంటే ముందుగా మన జీవనశైలిపై మనకే నియంత్రణ ఉండాలి. ఈరోజుల్లో చాలామంది విజయం అంటే డబ్బు, హోదా, అధికారమేనని భావిస్తున్నారు. కానీ ఆరోగ్యం లేకపోతే ఆ విజయం కూడా భారమే. శరీరం, మనస్సు రెండూ సమతుల్యంలో ఉన్నప్పుడే మనిషి నిజమైన ఆనందాన్ని అనుభవించగలడు. అందుకే చిత్తశుద్ధి, సంకల్పబలం, క్రమశిక్షణతో కూడిన మంచి జీవనశైలిని అవలంబిస్తే ఆరోగ్యం, సంపద, సంతోషం మన వెంటనే నడుస్తాయి. ఏ మంచి కార్యమైనా, ఏ అద్భుతమైన విజయమైనా రాత్రికి రాత్రే సాధ్యం కాదు. ఓర్పు, స్థిరత్వం, నిరంతర ప్రయత్నం అవసరం. లాభనష్టాలు, కష్టసుఖాలు సహజం. వాటిని గుండెధైర్యంతో ఎదుర్కొంటూ ముందుకు సాగేవాడే జీవితంలో గెలుస్తాడు. అలాంటి జీవన విధానమే మనిషిని అంతిమ విజేతగా నిలబెడుతుంది. అదే పరిపూర్ణ జీవితానికి బాటలు వేస్తుంది. నేటి మనిషి జీవనశైలిలో ఆరోగ్య అలవాట్ల కంటే అనారోగ్యకరమైన ఆహారపు అలవాట్లే ఎక్కువయ్యాయి. ఫాస్ట్‌ఫుడ్, అధిక కొవ్వులు, చక్కెరతో నిండిన ఆహారం, సమయానికి భోజనం చేయకపోవడం వంటి అలవాట్లు మనశరీరాన్ని నెమ్మదిగా దెబ్బతీస్తున్నాయి. ఫలితంగా ఊబకాయం, మధుమేహం, అధిక రక్తపోటు, గుండెజబ్బులు, కాలేయ సమస్యలు విపరీతంగా పెరుగుతున్నాయి. మనిషి అనారోగ్యంతో బాధపడినప్పుడే ఆరోగ్యం విలువ తెలుస్తోంది. అప్పటికి చాలా ఆలస్యమై ఉంటుంది. దేశవ్యాప్తంగా 45ఏళ్లలోపు వ్యక్తుల మరణాలకు సుమారు 42శాతం మేర జీవనశైలి లోపాలే కారణమని అఖిల భారత వైద్య విజ్ఞాన సంస్థ (ఎయిమ్స్) అధ్యయనం చెబుతోంది. ధూమపానం, మద్యం సేవనం ప్రధాన రిస్క్ ఫ్యాక్టర్లుగా మొదటిస్థానాల్లో ఉన్నాయి. అంతేకాదు, ఏ వ్యసనాలు లేకపోయినా శారీరక కదలికలు లేకపోవడం, ఎక్కువసేపు ఒకేచోట కూర్చోవడం, అధిక స్క్రీన్‌టైం కూడా ప్రాణాంతక రోగాలకు దారితీస్తోంది. ఐటీరంగంలో పనిచేసే యువత రోజుకు 10నుంచి12 గంటలు కంప్యూటర్ల ముందు కూర్చునే పరిస్థితి. దీనివల్ల వెన్నుముక సమస్యలు, మెడనొప్పులు, కండరాల బలహీనత పెరుగుతున్నాయి. మరోవైపు ఫ్యాట్ లివర్ లాంటి సమస్యలు నిశ్శబ్ద హంతకుల్లా వ్యాపిస్తున్నాయి. దాదాపు మూడోవంతు భారతీయులకు ఈ సమస్య ఉన్నట్టు అంచనాలు చెబుతున్నాయి. ఇవన్నీ మనకు ఒకే సందేశం ఇస్తున్నాయి మన జీవనశైలి మారకపోతే మనభవిష్యత్తు ప్రమాదంలో పడుతుంది. వ్యసనాల బారినపడి ఎవరైనా మరణిస్తే, అది ఆవ్యక్తి ఒక్కరి నష్టం కాదు. అతని కుటుంబానికి చేసిన ఘోరమైన నమ్మకద్రోహం. చెట్టు కూలితే పిట్టలు ఎలా అల్లాడిపోతాయో, అలాగే ఆ కుటుంబం అంతా బాధపడుతుంది. అందుకే ముందే జాగ్రత్త పడటం అవసరం. పెద్దలు చెప్పినట్లే ఆరోగ్యం చేజారితే కీర్తి, ధనం, గౌరవం ఏదీ మనిషికి ఆనందాన్ని ఇవ్వదు. ఈ ఆధునిక ప్రపంచంలో ఏకార్యం సాధించాలన్నా ముందుగా కావలసింది ఆరోగ్యం. నిజంగా ఆరోగ్యంగా ఉన్నవాడే అసలైన ధనవంతుడు. ప్రతి మనిషిలో ఏదోఒక ప్రతిభ ఉంటుంది. ప్రతి జీవితానికి ఓ అర్థం, ఓప్రయోజనం ఉంటుంది. జీవితంలో అన్నీ కోల్పోయినా ఒక్కటి మాత్రం మిగిలే ఉంటుంది భవిష్యత్తు. దానిని తీర్చిదిద్దుకోవడం మన చేతుల్లోనేఉంది. మంచి ఆహారం, క్రమమైన వ్యాయామం, తగిన నిద్ర, సానుకూల ఆలోచనలు, కుటుంబంతో గడిపే నాణ్యమైన సమయం ఇవన్నీమంచి జీవనశైలిలో భాగాలు. అలాగే టైం మేనేజ్మెంట్ కంటే ముఖ్యమైనది సెల్ఫ్ మేనేజ్మెంట్. మనల్ని మనం నియంత్రించుకున్నప్పుడే కాలాన్ని సద్వినియోగం చేసుకోగలం. ప్రతి ఒక్కరూ టైం బిలియనీర్లే. కానీ ఆ కాలాన్ని ఎలా వినియోగిస్తున్నామన్నదే ముఖ్యం. ఆరోగ్యం, వికాసం, ఆర్థిక విజయం కోసం కాలాన్ని సరైనదిశలో పెట్టుబడిపెట్టినప్పుడే జీవితం అర్థవంతమవుతుంది. మనిషి కలకాలం జీవిస్తానన్నట్టు శ్రమించాలి, ఈరోజే మరణిస్తానన్నట్టు జీవించాలి. అంటే భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని పనిచేయాలి, కానీ ఈక్షణాన్ని పూర్తిగా ఆస్వాదించాలి. సుఖదుఃఖాల మేళవింపే జీవితం అని గ్రహించాలి. ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి, బంధాల్ని నిలబెట్టుకోవాలి. ఈ గొలుసు కట్టుతోనే మనిషి జీవితానికి సార్థకత వస్తుంది. •

# ప్రశ్నార్థకంగా మారుతున్న ప్లాస్టిక్ నియంత్రణ

చిలగాని జనార్ధన్

ప్లాస్టిక్ నియంత్రణ ప్రశ్నార్థకంగా మారింది. ఇది ప్రపంచానికే పెనుముప్పుగా మారింది. ప్రధానంగా మన భారత దేశంలో విచ్చలవిడిగా ప్లాస్టిక్‌ను వినియోగిస్తున్నారు. వాటర్ బాటిల్స్, అహార పదార్థాలు, నిత్యావసర సరకులకు విచ్చలవిడిగా వినియోగిస్తున్నారు. ప్లాస్టిక్స్ వల్ల క్యాన్సర్, గుండె జబ్బు, మెదడు, తదితర వ్యాధులకు గురౌతున్నట్లు వైద్య నిపుణులు హెచ్చరిస్తోన్నా చెవికెక్కడం లేదు. మన దేశంలో రోజుకు రెండు కోట్ల సింగిల్ యూస్ ప్లాస్టిక్ బాటిల్స్ రీసైక్లిన్ అవుతున్నట్లు లెక్కలు చెబుతుండగా..లెక్కించలేనంతగా భూమి, జలాషయాల్లో ప్లాస్టిక్ కూరుకపోవడం, జంతూ జీవరాశులపై తీవ్ర ప్రభావం పడడం ఆందోళనకు గురి చేస్తుంది. కుగ్రామంలో సైతం వాటర్ బాటిల్స్ దర్శనమిస్తున్నాయి. పల్లె, పట్నం తేడా లేకుండా అన్ని ప్రాంతాల్లో వాటర్ బాటల్స్, ప్లాస్టిక్‌ను విరివిగా వినియోగిస్తున్నారు. కిరాణా, షాపింగ్, బస్టాండ్, హోటల్స్ ఇలా ఏ దుకాణం ముందు చూసినా వాటర్ బాటిల్స్ వందల సంఖ్యలో ప్రదర్శిస్తున్నారు. ఆయా స్టాళ్ల ముందు గుట్టలు గుట్టలుగా వాటర్ బాటల్స్‌ను ప్రదర్శిస్తున్నారు. అవి ఎండకు ఎండుతూ, వర్షానికి తడుస్తూ ఉంటాయి. వాస్తవానికి 25 డిగ్రీల కంటే తక్కువగా ఉష్ణోగ్రత ఉన్న సురక్షిత ప్రాంతాల్లో వాటర్ బాటిల్స్‌ను నిల్వ ఉంచాలనే నిబంధనలను దుకాణాదారులు తుంగలో తొక్కుతున్నారు. సరైన ల్యాబ్‌లు లేకుండా, నీటి నాణ్యతా ప్రమాణాలు లేకుండానే ఆయా కంపెనీలు ప్యాకెడ్ వాటర్ ప్లాంట్లు నిర్వహిస్తున్నట్లు విమర్శలున్నాయి. దాహార్తితో వచ్చే ప్రయాణీకులు, ఇతరులు వీటిని వినియోగిస్తూ, వ్యాధులను కొని తెచ్చుకుంటున్నారు. పీల్చే గాలి సైతం కలుషితమౌతుంది. వాయువులో ప్లాస్టిక్ రేణులున్నట్లు ఇటీవల కాలంలో వెల్లడి కావడం ఆందోళనకు గురి చేస్తుంది. తాగే ప్లాస్టిక్ బాటిల్‌లో సైతం నానో ప్లాస్టిక్ ఉన్నట్లు శాస్త్రవేత్తలు గుర్తించారు. ఇవి రక్తనాళాల్లో పేరుకపోయి గుండె జబ్బులు, క్యాన్సర్‌లాంటి వ్యాధులకు కారణమోతున్నట్లు స్పష్టమోతుంది. మైక్రో ప్లాస్టిక్ మెదడుకు కూడా హాని చేస్తున్నట్లు అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. ఇందులో నలుగు వందల రకాల హానికలిగించే కారకాలున్నట్లు శాస్త్రవేత్తలు చెబుతున్నారు. కేంద్ర ప్రభుత్వం ప్యాకేజ్డ్ డ్రింకింగ్ వాటర్‌ను హై రిస్క్ కేటగిరీలో చేర్చినప్పటికీ ఫలితం లేకుండాపోయింది. అనేక నిబంధనలున్నప్పటికీ వాటిని పాటించేలా చర్యలు తీసుకోవాల్సిన అధికారులు సిబ్బంది కరువయ్యారు. ప్రతీ సంవత్సరం వాటర్ బాటిల్ కంపెనీలను తనిఖీ చేయాల్సి ఉంటుంది. అవసరమైతే నిర్వాహ



కులపై చర్యలు తీసుకోవాల్సి ఉండగా ఎక్కడా కార్యాచరణలో పెట్టడం లేదు. స్వచ్ఛమైన తాగునీటి సరఫరాకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వివిధ పథకాల పేరుతో యేటా వేలాది కోట్ల రూపాయలు ఖర్చుచేస్తున్నాయి. అయినప్పటికీ ఫలితాలను ఇవ్వడం లేదు. గ్రామ, పట్టణాల్లో నల్లా నీటిని సరఫరా చేస్తున్నా వాటిని ప్రజలు తాగడం లేదు. గతంలో తెలంగాణలో కార్పోరేషన్ ద్వారా అప్పులు చేసి మిషన్ భగీరథ పథకాన్ని చేపట్టారు. రాష్ట్రంలో 57లక్షల కుటుంబాలకు తలసరి వంద లీటర్ల తాగునీటిని సరఫరా చేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. 25 శాతం ప్రజలు కూడా ఈ నల్లా నీటిని వినియోగించడం లేదంటే అతియోశక్తి లేదు. గ్రామాలు, పట్టణాల్లో తాగునీటి కోసం ఆరో ప్లాంట్లను ఆశ్రయిస్తున్నారు. గ్రామానికి ఒటి రెండు చొప్పున రివర్స్ ఆస్మాసిస్ (ఆర్‌వో) ప్లాంట్లు నిరంతరం పని చేస్తున్నాయి. కొన్నిచోట్ల స్వచ్ఛంద సంస్థలు, మరికొన్ని చోట్ల పంచాయతీలూ నిర్వహిస్తున్నాయి. బబుల్(క్యాన్)కు రూ. ఐదు నుండి 20 వరకు వసూలు చేస్తున్నాయి. ఆశ్చర్యకరమేమంటే.. ప్రభుత్వ కార్యాలయాలు, అధికారిక, అనధికారిక కార్యక్రమాల్లో సైతం ఆర్‌వో ప్లాంట్ల నీటిని వినియోగిస్తున్నారు. సభలు, సమావేశాల్లో వాటర్ బాటిల్స్‌నే వినియోగిస్తున్నారు. అయితే ఈ నీరు ఎంత వరకు సురక్షితమనేది ప్రశ్నార్థకమే. ఫిల్టర్స్‌ద్వారా ఆరోగ్యాన్నిచ్చే ఖనిజాలు సైతం వేరు చేయడం, ఈ నీటిని దీర్ఘకాలికంగా వాడడం వల్ల అనారోగ్య పాలౌతున్నట్లు వైద్య నిపుణులు చెబుతున్నారు. కాల్షియం, మెగ్నీషియం లాంటి ఖనిజాలు ఈ నీటిలో లేకపోవడంతో కీళ్లు, గుండె సంబంధిత వ్యాధుల బారిన పడుతున్నట్లు తెలుస్తుంది. రక్తహీనతతో పాటు వ్యాధి నిరోధక శక్తి సైతం కోల్పోతున్నట్లు వైద్య నిపుణులు చెబుతున్నారు. వాటర్‌ప్లాంట్ల ప్రమాణాలు, నిబంధనలు, ల్యాబ్ తదితర అంశాలతో పాటు అనుమతుల జారీ లాంటి అంశాల్లో సంబంధిత అధికారులు నిర్లక్ష్యం వహించడం వల్ల ప్రజలు ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారు. పంచాయతీరాజ్, మున్సిపల్ శాఖలతో పాటు ప్రజారోగ్య పరిధిలోని ఫుడ్ సేఫ్టీ విభాగం కూడా తీవ్ర నిర్లక్ష్యం వహిస్తోంది. వాటర్ పాంట్ల తనిఖీలు, అనుమతుల విషయంలో సంబంధిత అధికారుల పాత్ర నామమాత్రంగానే ఉంటుంది. ఫుడ్ సేఫ్టీ అధికారులు క్షేత్ర స్థాయిలో అన్ని పరిశీలించాకే అనుమతులు ఇవ్వాలి. పంచాయతీరాజ్ శాఖలో నీటి నాణ్యతను పరిశీలించే ప్రత్యేక విభాగం గతంలో ఉండేది. ప్రస్తుతం ఎత్తేశారు. దీంతో విచ్చలవిడిగా అనారోగ్యాన్నిచ్చే వాటర్ ప్లాంట్లు వెలుస్తున్నాయి. జిల్లా కేంద్రాల్లో అక్కడక్కడ ఫుడ్ సేఫ్టీ ధికారులున్నా కలెక్టర్లు, ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేకుండా పోయింది. అధికారులు, ప్రజా ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు ఇలా అన్ని వర్గాల వారు తాగునీటిపై ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. •

## శివరాత్రి బ్రహ్మోత్సవాలపై ఆలయ సిబ్బందితో

# సమీక్ష సమావేశం

**గుంటూరు ఈస్ట్ క్రైమ్, జనవరి 11,ప్రభాతవార్త:** పెదకాకాని శ్రీ మల్లేశ్వర స్వామి వారి దేవస్థానం నందు మహాశివరాత్రి ప్రముఖంగా చర్చించారు. శ్రీ స్వామివారికి జరుగు సేవలు, కళ్యాణము, రథోత్సవము, తెప్పోత్సవము తదితర అంశాలపై ఆలయ అర్చక



బ్రహ్మోత్సవాలకు సంబంధించి ఏర్పాట్లపై ఆలయ ఉప కమిషనర్, కార్యనిర్వహణాధికారి గోగినేని లీలా కుమార్ బుధవారం మధ్యాహ్నం కార్యాలయం నందు సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించినారు. మహా శివరాత్రి పర్వదినం రోజున భక్తులకు ఏటువంటి అసౌకర్యం కలగకుండా చేయవలసిన ఏర్పాట్లపై స్వాములకు తగు సూచనలు చేసినారు. విధుల నందు నిర్లక్ష్యంగా ప్రవర్తించిన సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకొనుట జరుగునని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఆలయ స్థానాచార్యులు, ప్రధాన అర్చక స్వామి, ఉప ప్రధాన అర్చక స్వాములు, అర్చకులు, వేద పండితులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## గొలుసు దొంగ అరెస్టు




**అమరావతి,ఫిబ్రవరి11,ప్రభాతవార్త :** మండల పరిధిలోని వైకుంఠపురం వద్ద మహిళ మెడలో నుంచి 16 గ్రాముల బంగారు గొలుసు లాక్కెళ్లిన నిందితుడిని పోలీసులు అరెస్టు చేశారు. హెల్మెట్ ధరించి బైక్‌పై పారిపోతున్న ముద్దాయిని ముత్తాయపాలెం క్రాస్ రోడ్డు వద్ద ఎస్ఐ శ్రీనివాసరావు బృందం వాహన తనిఖీల్లో పట్టుకుంది. విచారణలో నిందితుడు నేరాన్ని అంగీకరించడంతో కేసు నమోదు చేసి, గొలుసును స్వాధీనం చేసుకున్నారు.

# గుంటూరు వార్త

## ఎన్టీఆర్ విగ్రహానికి చంద్రబాబు నివాళి

**తుళ్ళూరు,ఫిబ్రవరి 11,ప్రభాతవార్త :** రాజధాని అమరావతి పరిధిలోని తుళ్ళూరు మండలం వెంకటపాలెం వద్ద ఎన్టీఆర్ విగ్రహానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నివాళులర్పించారు. బుధవారం నుంచి అసెంబ్లీ సమావేశాలు జరగనున్న నేపథ్యంలో చంద్రబాబు తన నివాసం నుంచి వెలగపూడిలోని సచివాలయానికి వెళ్తూ మార్గమధ్యలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అసెంబ్లీ సమావేశాలు సందర్భంలో ఎన్టీఆర్ విగ్రహానికి




నివాళులర్పించడం ఆనవాయితీగా ఉంది. ఎన్టీఆర్‌కు నివాళులర్పించిన వారిలో మంత్రులు పి.నారాయణ, అచ్చెన్నాయుడు, టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు,ఎమ్మెల్యేలు తెనాలి శ్రావణ్‌కుమార్,భాష్యం ప్రవీణ్,బూర్ల రామాంజనేయులు తదితరులు ఉన్నారు.

## ఆర్టీసి బస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన కలెక్టర్

**గుంటూరు,ఫిబ్రవరి 11, ప్రభాతవార్త ప్రతినిధి:** గుంటూరు ఆర్.టి.సి బస్ స్టేషన్ లో కనీస అవసరాలు మెరుగుపరచాలని జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా అధికారులను ఆదేశించారు. ఆర్.టి.సి బస్ స్టేషన్ ను కలెక్టర్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రభుత్వం ఐ.వి.ఆర్.ఎస్ ద్వారా నిర్వహిస్తున్న పబ్లిక్



పాజిటివ్ పర్సెప్షన్ స్థాయిలో ప్రజల సంతృప్తి స్థాయి ఆశాజనకంగా లేకపోవడంపై జిల్లా కలెక్టర్ తనిఖీలు చేపట్టారు. మరుగుదొడ్లు, తాగునీటి ప్రదేశాలు, దుకాణాలు వద్ద నేరుగా వెళ్లి టీ, వాటర్ బాటిల్స్ తదితర అన్ని రకాల సామాగ్రి క్రయవిక్రయాలు తనిఖీ చేశారు. ప్రయాణీకులతో ముఖాముఖి మాట్లాడారు. మరుగుదొడ్లు, తాగునీటి ప్రదేశాల్లో పరిశుభ్రత పట్ల ప్రశ్నించారు. బస్ స్టేషన్ లోన, బయట పరిశుభ్రమైన వాతావరణం ఉండాలని, తాగు నీటి ప్రదేశాలు వద్ద ఆహ్లాదకరంగా ఉండాలని స్పష్టం చేశారు. తాగు నీటి ప్రదేశాలు వద్ద మంచి వాతావరణం లేకపోతే పరిశుద్ధమైన నీటిని సరఫరా చేసినా ప్రజల్లో విశ్వాసం కలగదన్నారు. తాగు నీటి ప్రదేశాలు, మరుగుదొడ్లను ప్రతి రోజూ పక్కాగా పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు.

**శివరాత్రికి ఏర్పాట్లు పక్కాగా చేయాలి**

బుధవారం గుంటూరు కలెక్టరేట్‌లో మహాశివరాత్రి పర్వదినం ఏర్పాట్ల పై కలెక్టర్ సమీక్ష



నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చేబ్రోలు లోని శ్రీ బాల కోటేశ్వర స్వామి దేవస్థానం, పెదకాని లోని శ్రీ భ్రమరాంబా మల్లేశ్వర స్వామి దేవస్థానంతో పాటు అన్ని శివాలయాల వద్ద గత సంవత్సరం శివరాత్రి పర్వదినం రోజు వచ్చిన భక్తుల సంఖ్యకి రెండింతల అదనంగా అంచనాలతో అవసరమైన ఏర్పాట్లు చేయాలన్నారు. భక్తుల భద్రత, రక్షణే ప్రాధాన్యతగా ఏర్పాట్లు చేయాలన్నారు. పోలీస్ శాఖ సూచన మేరకు భక్తుల రద్దీకి అనుగుణంగా క్యూ లైన్లు, భారీకేడ్లు, సీసీ కెమెరాలు, దేవాదాయశాఖ అధికారులు ఏర్పాటు చేయాలన్నారు.

## మంత్రి కందుల దుర్గేష్‌ను కలిసిన మిర్చి యార్డ్ వైస్ చైర్మన్ మల్లిక

**మంగళగిరి, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:** ఈ నెల 20 వ తేదీన గుంటూరు లో మిర్చి యార్డ్ వైస్ చైర్మన్ గా బిట్ర మల్లిక జనసేన పదవి బాధ్యతలు స్వీకరించబడుచున్న నేపథ్యంలో గుంటూరు జిల్లా ఇంచార్జ్ అయిన రాష్ట్ర సినిమా టోగ్రఫీ, పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ ను కలిసి ప్రమాణ స్వీకారానికి ఆహ్వానించటం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న జనసేన సీనియర్ మంగళగిరి నియోజకవర్గ నాయకులు కంకణాల శంకర్, గుగ్గిల సురేశ్, అజయ్, త్రిపుర శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు



## శివరాత్రి మహోత్సవాలకు

# ఏర్పాట్లు పూర్తి

**గుంటూరు ఈస్ట్ క్రైమ్, ఫిబ్రవరి 11,ప్రభాతవార్త:** శ్రీ మల్లేశ్వర స్వామి వారి దేవస్థానము, పెదకానిలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవములు ఫిబ్రవరి 12 వ తేది నుండి 19వ తేది వరకు జరుగుతాయని దేవాలయ ఉప కమీషనరు మరియు కార్యనిర్వహణాధికారి గోగినేని లీలాకుమార్





తెలిపారు. 15వ తేది మహాశివరాత్రి పర్వదినమున రాత్రి 10.30 నిముషాల నుండి లింగోద్భవ ఏకాదశ ద్రవ్యములతో విశేషముగా ఏకాదశ రుద్రాభిషేకము రాత్రి 12.00 లనుండి గజవాహనముపై ఎదుర్కోలోత్సవము, రాత్రి 2.00 ల నుండి శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ మల్లేశ్వరస్వామి వారి దివ్య కళ్యాణోత్సవము అత్యంత వైభవముగా జరుగుతుందని తెలిపారు. తదుపరి 17 సాయంత్రము 5.00 లకు శ్రీ స్వామి, అమ్మవార్ల రథోత్సవము,18 వ తేదిన దేవస్థాన ఉత్తర భాగమున మంచి నీటి చెరువు నందు శ్రీ స్వామి, అమ్మవార్లకు తెప్పోత్సవము నిర్వహించబడునని దేవస్థాన ఉపకమీషనరు మరియు కార్యనిర్వహణాధికారి గోగినేని లీలాకుమార్ తెలిపినారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవములలో భాగముగా మెదటి రోజు గురువారము శ్రీమల్లేశ్వరస్వామి సమేత శ్రీ భ్రమరాంబ అమ్మవారిని పెండ్లి కుమారునిగా, పెండ్లి కుమార్తెగా భక్తులను అనుగ్రహించెదరు. రాష్ట్రనలుమూలల నుండి దేవాలయమునకు వచ్చు భక్తులకు ఉచిత అన్న ప్రసాద వితరణకు తగు ఏర్పాటు చేయుట జరిగినదని ఆలయ ఉపకమీషనరు తెలిపారు. బ్రహ్మోత్సవములలో భాగముగా గురువారము ఉదయం 5.00 లకు సుప్రభాత సేవ, పంచహారతులు. 8.00 లకు స్వామి వారికి మహన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, సాయంత్రం 4.00 లకు



విఘ్నేశ్వరపూజ, పుణ్యాహవచనము, పంచగవ్యప్రాశన, దీక్షధారణ, త్రిశూలపూజ, అంకురారోపణ, వాస్తుపూజ, శైవాగ్ని ప్రతిష్ఠాపన జరుగునని రాత్రి 10.30 లకు ధ్వజారోహణ, ఆలయ బలిహరణ, సంతానముద్దలు పెట్టునని దేవస్థాన స్థానాచార్యులు పొత్తూరి సాంబశివరావు, ప్రధాన అర్ స్వామి పొత్తూరి లక్ష్మీనారాయణ వరప్రసాదు తెలిపారు. సాంస్కృతిక కార్యక్రమములలో భాగముగా గురువారము సాయంకాలము 6.00 లకు ఓ. రమేష్ బాబు, తెనాలి వారిచే భక్తిరంజని, నటరాజ నృత్య నిలయం, విజయవాడ వారిచే కూచిపూడి నృత్యము, ఉల్లంగుల బ్రహ్మం, పెదకాని వారిచే గయోపాఖ్యానం నాటకం నుండి యుద్ధం సీను, యేపసూరి వెంకట్రావు, నిడబ్రోలు వారిచే బాలనాగమ్మ నాటకం నుండి ఫకీరు మరియు సంగు సీను సాంస్కృతిక కార్యక్రమములు జరుగునని తెలిపారు. 13వ తేదీన శుక్రవారము శ్రీ భ్రమరాంబ అమ్మవారు శ్రీ వనదుర్గాదేవిగా భక్తులను అనుగ్రహించెదరని తెలిపినారు. అత్యంత వైభవోపేతముగా మహాశివరాత్రి బ్రహ్మోత్సవముల నిర్వహించుటకు ప్రత్యేక ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మహాశివరాత్రి బ్రహ్మోత్సవములలో అధిక సంఖ్యలో భక్తులు దేవస్థానమునకు విచ్ సి శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ మల్లేశ్వరస్వామి వారి కృపకు ప్రాతులు కావలసినదిగా దేవస్థాన ఉపకమీషనరు గోగినేని లీలాకుమార్ తెలిపారు. శివరాత్రి బ్రహ్మోత్సవములకు ఏర్పాట్లు ఆర్.డి.ఓ. సమీక్ష గుంటూరు రెవిన్యూ డివిజినల్ ఆఫీసరు కె.శ్రీనివాసరావు గారు ఆలయ ఉపకమీషనరు గోగినేని లీలాకుమార్, పెదకాని తాహశీల్దారు గార్లతో కలిసి దేవస్థాన కళ్యాణ మండపము నందు వివిధ శాఖల అధికారులతో శివరాత్రి ఏర్పాట్లపై ప్రత్యేక సమావేశము నిర్వహించినారు. భక్తులకు ఏ విధమైన అసౌకర్యము కలుగకుండ అన్ని శాఖల నుండి ఒక్కరిచొప్పున ప్రత్యేక కమాండ్ కంట్రోలు రూము ఏర్పాటు చేయవలసినదిగా సూచించినారు. ఆలయములో క్యూలైనులు పరిశీలించి అధికారులకు తగు సూచనలు చేసినట్లు ఆలయ ఉపకమీషనరు తెలిపారు.

## నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు

### నగర కమిషనర్ మయూర్ అశోక్

**గుంటూరు కార్పొరేషన్, ఫిబ్రవరి 11 ( ప్రభాతవార్త ) :** గుంటూరు నగరంలో కార్పొరేషన్ టౌన్ ప్లాన్ విభాగం నుంచి అనుమతి పొందిన ప్లాన్ ప్రకారం మాత్రమే భవన నిర్మాణాలు జరగాలని నగర కమిషనర్ కే మయూరి అశోక్ స్పష్టం చేశారు. జిఎంసి నుంచి అనుమతి పొందిన ప్లాన్ నిబంధనలకు విరుద్ధంగా భూలో అంతస్తుల భవన నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బుధవారం ఇన్నర్ రింగ్ రోడ్డు, అమరావతి రోడ్డు, ప్రశాంతి నగర్, నెహ్రూ నగర్ తదితర ప్రాంతాల్లో



విస్తృతంగా పర్యటించి నగరంలో నిర్మాణంలో ఉన్న భవన నిర్మాణాలతో పాటు పలు అభివృద్ధి పనులను తనిఖీ చేశారు. ఇన్నర్ రింగ్ రోడ్ లో ప్లాన్ నిబంధనలకు విరుద్ధంగా చేపడుతున్న భవన నిర్మాణాన్ని పరిశీలించి సంబంధిత ఏరియా అధికారి రామకృష్ణ కు షో కాస్ నోటీస్ జారీ చేయాలని సిటీ ప్లానర్ ను ఆదేశించారు. వార్డు సచివాలయాల వారీగా జరుగుతున్న భవన నిర్మాణాలకు సంబంధించి ప్లాన్ నిబంధనలకు అనుగుణంగా జరుగుతున్నాయా లేదా ప్లానింగ్ కార్యదర్శులు పర్యవేక్షణ చేపట్టాలన్నారు. నిర్దేశిత నిబంధనలకు అనుకూలంగా నిర్మాణాలు జరిగేలా చూడాలని ఆదేశించారు. బహుళ అంతస్తుల భవన నిర్మాణాలకు సంబంధించి నెట్ బ్యాక్ లు, ర్యాంపులు, గ్రీనరీ కేటాయింపు, డ్రైనేజీ కనెక్షన్ వంటి నిబంధనలు పాటిస్తేనే ఆక్యుపెన్సి సర్టిఫికెట్ జారీ చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. అలానే ప్లానింగ్ కార్యదర్శులు ఎల్ఆర్ఎస్, బిపిఎస్ దరఖాస్తులు త్వరగా క్లియర్ చేయాలని ఆదేశాలు జారీ చేశారు. నెహ్రూ నగర్ రైల్వే ట్రాక్ వద్ద డ్రైన్ నిర్మాణ పనులకు సంబంధించి ప్రభావితమయ్యే తెల్ల యజమానులకు ప్రభుత్వ లేఅవుట్లలో స్థలాలు కేటాయించాలని సిటీ ప్లానర్ ని ఆదేశించారు. డొంక రోడ్డు మూడు వంతెనల వద్ద డ్రైన్ ను పరిశీలించి వర్షపు నీరు నిలవకుండా, ముంపుకు గురికాకుండా శాశ్వత పరిష్కారం చేపట్టనున్నట్టు తెలిపారు. అదేవిధంగా డొంక రోడ్ నుంచి వసంత రాయపురం, శారద కాలనీ వరకు రోడ్డు విస్తరణ పనులకు సంబంధించి పూర్తి నివేదిక సమర్పించాలని సిటీ ప్లానర్ కు సూచించారు. ప్రజారోగ్య కార్యదర్శులు,అధికారులతో మాట్లాడుతూ ఇంటి వద్ద వ్యర్థాల సేకరణ సమయంలోనే తడి పొడి చెత్తగా విభజించేలా అవగాహన కల్పించాలన్నారు. క్లస్టర్ హోమ్ కంపోస్టును ప్రోత్సహించాలని, అదేవిధంగా సచివాలయాల పరిధిలో నూరు శాతం పన్ను వసూలు చేసేలా అడ్మిన్ రెవెన్యూ ఇన్స్పెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. ఈ పర్యటనలో సిటీ ప్లానర్ రాంబాబు, డిసిపి సూరజ్ కుమార్, ఏసీపీలు, టీటీడీవోలు, బిల్డింగ్ ఇన్స్పెక్టర్లు, సచివాలయాల కార్యదర్శులు పాల్గొన్నారు...

అన్న క్యాంటీన్ ల వద్ద వినియోగించని వస్తువులను తొలగించండి... నగర పరిధిలో ఉన్న అన్న క్యాంటీన్ ల వద్ద ఉపయోగించకుండా నిరుపయోగంగా ఉన్న వస్తువులను, పరికరాలను తొలగించాలని నగర కమిషనర్ కే మయూర్ అశోక్ ఆదేశించారు. అన్నా క్యాంటీన్ ల వద్ద పరిశుభ్రత వాతావరణం కలిగించేలా శుభ్రంగా ఉంచాలని సూచించారు. బుధవారం అమరావతి రోడ్ లోని ఐడి హాస్పిటల్ వద్ద అన్నా క్యాంటీన్ పరిశీలించి ఆహారం తీసుకుంటన్న వారితో మాట్లాడి నిర్వాహకులకు ఆదేశాలు జారీ చేశారు. అన్నా క్యాంటీన్ పరిశుభ్రతకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు. ఆహార సరఫరా లో ఎటువంటి లోపాలు ఉన్న క్యూఆర్ కోడ్ ద్వారా పడుతున్న సమస్యలను వివరించవచ్చని కమిషనర్ స్పష్టం చేశారు.

## లాకర్ మింగిన లక్షల బంగారం

# అర్బన్ పోలీసు స్టేషన్‌లో ఉందంతం

**పొన్నూరు, ఫిబ్రవరి 11,ప్రభాతవార్త:** పట్టణ పోలీస్ స్టేషన్‌లో బంగారాన్ని లాకర్ మింగేసిన సంఘటన చోటు చేసుకుంది. వివిధ కేసుల్లో రికవరీ చేసిన సుమారు 150గ్రాముల బంగారాన్ని ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పట్టణ పోలీస్ స్టేషన్‌లో భద్ర పరిచారు. ఈ బంగారం ప్రస్తుతం ఏమైపోయిందో స్టేషన్ అధికారులకే అంతుబట్టని సమస్యగా మారింది. ఇంటి దొంగను ఈశ్వరుడైనా పట్టలేడు అన్న ఆర్యోక్తి ఇక్కడ మరోసారి రుజువైంది. ఇటీవల బదిలీపై వెళ్ళిపోయిన




అధికారి ఈ బంగారు తాలూకు లాకర్‌ను, అందుకు సంబంధించిన రికార్డులను స్టేషన్ అధికారులకు అప్పజెప్పి వెళ్ళినట్లుగా తెలుస్తుంది. అయితే ఈ బంగారం లాకర్‌లో లేకపోవడం వల్ల అసలు దొంగ ఎవరు అనేది ప్రశ్నార్థకంగా మారింది. ఈ విషయమై తెనాలి డిఎస్పీ జనార్ధనరావు బుధవారం స్టేషన్‌ను సందర్శించి లాకరును పరిశీలించి అధికారులను విచారణ చేసినట్లుగా తెలుస్తోంది. అయితే ఈ బంగారానికి సంబంధించిన కేసు కోర్టు పరిధిలో ఉంది. ఇప్పుడు ఏ క్షణంలోనైనా బంగారాన్ని అప్పగించాల్సి వస్తే ప్రస్తుతం ఉన్న ధర ప్రకారం రూ.20లక్షల పైమాటే. ఈ సొమ్ము ఎవరు అప్పజెప్పాల్సి వస్తుందనేది ఇంటి గుట్టు పెరుమాళ్ళకే ఎరుక. విచారణ జరిపిన డిఎస్పీ వివరాలు విలేకర్లకు చెప్పేందుకు అయిష్టత కనబరిచారు.

## హజ్ యాత్రికులకు ప్రత్యేక వ్యాక్సినేషన్

**గుంటూరు ఈస్ట్‌క్రైమ్, జనవరి 11,ప్రభాతవార్త:** హజ్ యాత్రకులకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల సదుపాయాలు కల్పిస్తోందని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనార్టీస్ కమిటీ చైర్మన్ నసీర్




అన్నారు. హజ్ యాత్రికుల కోసం బుధవారం స్థానిక గుంటూరు ప్రభుత్వ సమగ్ర వైద్యశాలలో వ్యాక్సిలేషన్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే నసీర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కోసం అన్ని రకాల సదుపాయాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. హజ్ యాత్రికులకు ఒక్కొక్కరికి లక్ష రూపాయలు అందించేందుకు చర్యలు తీసుకున్నామన్నారు. వ్యాక్సినేషన్ ద్వారా యాత్రికుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని తెలిపారు. ఈ వ్యాక్సినేషన్ కార్యక్రమం గురువారం కూడా నిర్వహిస్తామని ఇంకా ఎవరైనా వ్యాక్సినేషన్ చేయించుకొని వారు ఉంటే సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. భద్రత రవాణా సదుపాయాలు పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రతి ఒక్కరిపై అల్లహ్ కృప ఉండాలని ఆకాంక్షించారు. హజ్ యాత్రికుల కోసం రాబోయే సంవత్సరం గన్నవరం ఎయిర్ పోర్టు నుంచి ప్రయాణ సౌకర్యాలు కల్పించ బోతున్నామని వెల్లడించారు. కార్యక్రమంలో హజ్ కమిటీ చైర్మన్ హసన్ బాషా, సభ్యులు జిజిహెచ్ సూపరింటెండెంట్ యశస్వీ రమణ, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## అసెంబ్లీ సమావేశాల బందోబస్తు ఏర్పాట్లు పరిశీలించిన ఎస్పీ

**గుంటూరు క్రైమ్, ఫిబ్రవరి11,ప్రభాతవార్త:** వెలగపూడి సచివాలయంలో బుధవారం నుండి ప్రారంభమైన అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో ఏర్పాటు చేసిన భద్రతా ఏర్పాట్లను గుంటూరు రేంజ్ ఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠీ, ఇంటెలిజెన్స్ ఎస్పీ ఆరిఫ్ హఫీజ్, లతో కలిసి గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ క్షేత్ర స్థాయిలో పర్యటించి సమీక్షించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, బందోబస్తుకు నియమించబడిన అధికారులు, చేసిన చెక్‌పోస్టుల వద్ద క్షుణ్ణ తనిఖీలు, డ్రోన్ గస్తీ ద్వారా పర్యవేక్షణను బలోపేతం చేయాలని, సీసీ కెమెరాల పర్యవేక్షణ నిరంతరం కొనసాగాలని ఎస్పీ గారు ఆదేశించారు. అసెంబ్లీ గేట్-4, జెడ్ జంక్షన్, బస్ బే, ప్రధాన ప్రవేశ ద్వారాల వద్ద విధులు నిర్వహించే సిబ్బంది అత్యంత అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద కార్యకలాపాలు గమనించిన వెంటనే పోలీస్ కంట్రోల్ రూమ్‌కు లేదా నేరుగా ఎస్పీకి సమాచారం అందించాలని





సిబ్బంది అత్యంత అప్రమత్తంగా విధులు నిర్వర్తించాలని ఆదేశించారు. అసెంబ్లీ సమావేశాలకు హాజరయ్యే ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మీడియా ప్రతినిధులు,సందర్శకులు ప్రవేశించే గేట్లు 1, 2, 3, 4లను పరిశీలించి, సంబంధిత అనుమతులు కలిగిన వారిని ఆయా గేట్ల ద్వారా మాత్రమే అనుమతించాలని, అందరితో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని సూచించారు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర వీఐపీల వాహనాలను కేటాయించిన పార్కింగ్ ప్రాంతాల్లోనే నిలిపేలా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అసెంబ్లీకి వచ్చే మార్గాలలో ట్రాఫిక్ నిరంతరాయంగా, సాఫీగా ఉండేలా చూడాలని, రోడ్లపై అనవసర పార్కింగ్ లేకుండా చర్యలు తీసుకోవాలని తుళ్లూరు ట్రాఫిక్ సీఐ కోటేశ్వరరావుకి సూచించారు. సచివాలయం, అసెంబ్లీ పరిసర ప్రాంతాల్లో ఏర్పాటు సూచించారు. సభకు హాజరయ్యే సభ్యుల భద్రతను దృష్టిలో ఉంచుకుని ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు సమాచార సేకరణ కోసం అన్ని జిల్లాల స్పెషల్ బ్రాంచ్ సిబ్బందిని వివిధ ప్రాంతాల్లో నియమించినట్లు ఎస్పీ తెలిపారు. అసెంబ్లీ సమావేశాలను వీక్షించేందుకు నిర్దిష్ట సంఖ్యలో సామాన్య ప్రజలు విద్యార్థులకు గేట్-3 ద్వారా ప్రవేశం కల్పిస్తున్న నేపథ్యంలో, సందర్శకులకు జారీ చేసే కొత్త "డిజిటల్ పాస్" విధానం సక్రమంగా అమలవుతోందా లేదా అన్న విషయాన్ని కూడా ఎస్పీ సమీక్షించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (లాఆర్డర్) ఏ.టి.వి. రవికుమార్, అదనపు ఎస్పీ (ఏ.ఆర్.) ఏ. హనుమంతు, తుళ్లూరు డీఎస్పీ మురళీకృష్ణ, ఎస్బీ డీఎస్పీ శ్రీనివాసులు, ఎస్బీ సీఐ అలహరి శ్రీనివాస్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఏఎన్‌యు దూరవిద్య పరీక్షలకు

# 7స్క్వాడ్ బృందాలు

### - పరీక్షల కోఆర్డినేటర్ ఆచార్య రామచంద్రన్


**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, ఫిబ్రవరి11, ప్రభాతవార్త:** ఏఎన్‌యు దూరవిద్య 3వ విడత పరీక్షలకు 7స్క్వాడ్ బృందాలను నియమించినట్లు పరీక్షల కోఆర్డినేటర్ ఆచార్య డి.రామచంద్రన్ తెలిపారు. పరీక్షలు సజావుగా జరిగేందుకు ఈ బృందాలను ఏర్పాటుచేశామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ బృందాలు పరీక్షా కేంద్రాలను తనిఖీ చేస్తున్నాయన్నారు. తూర్పుగోదావరి జిల్లాలో 9మంది విద్యార్థులపై మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదు చేసినట్లు వివరించారు. పగడ్బందీగా పరీక్షల నిర్వహణ చేస్తున్నట్లు పేర్కొన్నారు. పరీక్షా కేంద్రాలలో పరిశీలకులు ఇచ్చిన సమాచారం ఆధారంగా ప్రత్యేక నిఘా ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నామని రామచంద్రన్ తెలిపారు. పరీక్షల నిర్వహణలో ఎవరూ కూడా నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దని సూచించారు. రానున్న రోజుల్లో పరీక్షల నిర్వహణకు నూతన సంస్కరణలు తీసుకొస్తామని ఆయన స్పష్టం చేశారు.



## సబ్ కలెక్టర్‌గా ఎంపికైన కనపాల రాజా మాథ్యుకు

# ఘన సన్మానం

**గుంటూరు కల్చరల్,ఫిబ్రవరి 11,ప్రభాతవార్త :** స్థానిక అడవితక్కెళ్ళపాడులోని డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ కాలనీలోని కనపాల రాజా మాథ్యు గ్రూప్ వన్ పరీక్షల్లో విజయం సాధించి సబ్ కలెక్టర్‌గా ఎంపికైన సందర్భంగా ఆకాంక్షించారు .ఆంధ్రక్రైస్తవ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ కనపాల జోసఫ్ మాట్లాడుతూ తన అన్న రోశయ్య కుమార్తు సబ్ కలెక్టర్‌గా విజయం సాధించినందుకు ఎంతగానో అభినందించారు. తనను



మోడల్ అసోసియేషన్ ఆఫ్ దళిత ఎంప్లాయిస్ ఏపి "మేడ్" ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం జరిగింది. ఈ సందర్భంగా మేడ్ రాష్ట్ర అధ్యక్షులు మురికిపూడి దేవపాల్ మాట్లాడుతూ దళిత సామాజిక వర్గంలో పుట్టి పేదరికంలో ఉండి ఎంతో కష్టపడి చదివి రాష్ట్రస్థాయిలో ఉన్నత ర్యాంక్ సాధించి సబ్ కలెక్టర్‌గా ఎంపికవ్వడం చాలా గొప్ప విషయమన్నారు. గుంటూరు నగర అధ్యక్షులు రావలె నల్లయ్య మాట్లాడుతూ అణగారిన వర్గాల వారి సంక్షేమానికి పాటుపడుతూ భవిష్యత్ తరాలకు మార్గదర్శిగా నిలవాలని అభినందించిన వారికి కనపాల రాజా మాథ్యు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఎస్సీ మానిటర్ కమిటీ సభ్యులు చిలువూరి విజయ్ పెరికలపూడి రమేష్, వినుకొండ బాబు, చింతపల్లి రాజగోపాల్ బిరుదు బాబు, షేక్ అసిఫా, గాజులవర్తి అమర్‌చంద్, పల్లిపోగు దేవరాజు, పొన్నేకంటి కుమార్, కనపాల రాజా మాథ్యు తల్లిదండ్రులు రోశయ్య, సంధ్యారాణి, స్నేహితులు తమ్మిశెట్టి అశోక్, యర్రంశెట్టి నాగజ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# పల్నాడు జిల్లా వార్త



## కోటప్పకొండ తిరుణాళ్ల నిర్వహణపై గుంటూరు రేంజ్ ఐజీ సమీక్ష

### ట్రాఫిక్ నిబంధనలు, పోలీసు శాఖ విధులు ఐజికి వివరించిన ఎస్పీ

నరసరావుపేట క్రైమ్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త ::ఈ నెల 15 న జరగనున్న కోటప్పకొండకు వచ్చే భక్తులు ప్రశాంత వాతావరణంలో శ్రీత్రికోటేశ్వరున్ని దర్శించుకునేలా విధులు నిర్వర్తించాలని ఆ విధంగా చర్యలు తీసుకోవాలని గుంటూరు రేంజ్ ఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి పల్నాడు పోలీసులను ఆదేశించారు. కోటప్పకొండ తిరునాళ్ళ ఉత్సవాలకు సంభించిన వివరాలను గుంటూరు ఐజి కార్యాలయంలో బుధవారం జరిగిన సమీక్ష సమావేశంలో ఐజీ సర్వ శ్రేష్ఠ త్రిపాఠికి పల్నాడు జిల్లా ఎస్.పి బి కృష్ణారావు రూట్ మ్యాప్ ద్వారా వివరించారు.ఈ సందర్భంగా ఐజీ పోలీసు సిబ్బందికి





పలు సూచనలు చేశారు.తిరునాళ్ళ ఘనంగా నిర్వహించడానికి చేయవలసిన అన్ని ఏర్పాట్ల గురించి పోలీస్ అధికారులతో సమీక్షలు నిర్వహించి,పటిష్ఠ ప్రణాళిక రూపొందించాలని తెలిపారు. దర్శనానికి విచ్చేసే భక్తులకు ట్రాఫిక్ అంతరాయం కలుగకుండా ఎక్కడపడితే అక్కడ వాహనాలు రోడ్ల పై నిలపకుండా జాగ్రత్తలు తీసుకోవాలని వాహనాలను పార్కింగ్ కొరకు కేటాయించిన నిర్ణీత ప్రదేశాలలో నిలుపుకునేలా దిశా నిర్దేశం చేయాలన్నారు. వాహనాల పార్కింగ్ ప్రదేశాల వద్ద,ప్రభల ప్రదర్శన ప్రాంతాల్లో, ముఖ్యంగా దేవుని దర్శించుకునే సమయంలో జన సందోహం స్తంభించకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు.మునుపెన్నడూ లేని విధంగా ఎక్కడ ట్రాఫిక్ సమస్యలు ఉత్పన్నమవకుండా పోలీస్ అధికారులు మరియు సిబ్బంది విధులు నిర్వర్తించాలని ఆదేశించారు.సిబ్బందికి కమ్యూనికేషన్ సెట్లు ఇవ్వడం జరుగుతుందని ఎక్కడ ఏ సమస్య ఎదురైనా వెంటనే సెక్టార్ ఇంఛార్జ్ కు తెలిపి,ఆ సమస్య సత్వరమే పరిష్కారం అయ్యేలా చూడాలన్నారు. రాష్ట్ర పండుగ హోదా కలిగిన కోటప్పకొండ తిరునాళ్ళకు తెలుగు రాష్ట్రాల నుండే కాకుండా ఇతర రాష్ట్రాల నుండి భక్తులు లక్షలాదిగా రానున్న నేపథ్యంలో పోలీస్ శాఖ తరపున తీసుకోవాల్సిన అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. నరసరావుపేట, చిలకలూరిపేట, సంతమాగులూరు వైపు నుండి కోటప్పకొండకు వచ్చే మార్గాల గురించి పార్కింగ్ స్థలాల ఏర్పాటు గురించి ఐజీ తెలుసుకున్నారు. ప్రధాన కూడళ్లలో డ్రోన్ల ద్వారా పర్యవేక్షణ జరుగుతుందని,కంట్రోల్ రూమ్ ఏర్పాటు, బందోబస్తుకు హాజరు అయ్యే సిబ్బందికి వసతి ఏర్పాట్ల గురించి ఎస్.పి ఐజికి వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్.పి జెవి సంతోష్, నరసరావుపేట ఇంచార్జ్ డి.ఎస్.పి ఎం.హనుమంతరావు, సిఐలు ఎస్సైలు పాల్గొన్నారు.

## టాన్సిల్స్ ఆపరేషన్ సమయంలో 12 ఏళ్ల బాలుడి మృతి

నరసరావుపేట క్రైమ్, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త :: నరసరావుపేటలోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో టాన్సిల్స్ ఆపరేషన్ సమయంలో 12 ఏళ్ల బాలుడు మృతి చెందిన ఘటన స్థానికంగా తీవ్ర ఆందోళన రేకెత్తించింది. వైద్య నిర్లక్ష్యం కారణంగా తమ బిడ్డ చనిపోయాడని బంధువులు ఆరోపిస్తూ పోలీసులకు ఫిర్యాదు చేశారు. అచ్చంపేట మండలం ఓర్వకల్లు గ్రామానికి చెందిన కె. సంతోష్ కుమార్ (12) కు ముక్కులో కండరాలు పెరగడం (టాన్సిల్స్) సమస్య



ఉంది. దీంతో బుధవారం ఉదయం 9:30 గంటలకు సత్తెనపల్లి రోడ్‌లోని ఇఎన్టీ స్పెషలిస్ట్ డాక్టర్ రామ్మోహన్ రెడ్డి సంతోష్‌ను నరసరావుపేటలోని చెరుకూరి హాస్పిటల్‌కు తీసుకువెళ్లి ఆపరేషన్ (టాన్సిలెక్టమీ) చేపట్టారని స్థానికులు తెలిపారు .ఆపరేషన్ కోసం మత్తుమందు (అనస్థీషియా) ఇచ్చిన వెంటనే బాలుడికి స్ట్రోక్ వచ్చి ప్రాణాలు కోల్పోయాడని తెలిసింది. అయితే సరైన జాగ్రత్తలు తీసుకోకపోవడం, అనుభవం లేకపోవడం వల్ల ఈ విషాదం సంభవించిందని మృతుడి తండ్రి రాంబాబు, బంధువులు ఆరోపిస్తున్నారు. బాధిత కుటుంబం ఫిర్యాదు మేరకు స్థానిక పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. ఆసుపత్రి రికార్డులు, వైద్యుల అర్హతలు, ఆపరేషన్ సమయంలో తీసుకున్న జాగ్రత్తలపై సమాచారం సేకరిస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటన ప్రైవేట్ వైద్య సంస్థల్లో శస్త్రచికిత్సల సమయంలో పాటించాల్సిన ప్రోటోకాల్స్, అనస్థీషియా నిపుణుల లభ్యత, అత్యవసర పరిస్థితులకు సంసిద్ధతపై తీవ్ర చర్చలు రేకెత్తించింది. చిన్నపాటి ఆపరేషన్లలో కూడా ప్రాణ ప్రమాదం ఎదురవుతుందన్న భయం రోగుల మధ్య పెరుగుతోంది. పల్నాడు జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారులు ఈ ఘటనపై స్పందించి, ఆసుపత్రి లైసెన్సు, వైద్యుల అర్హతలను పరిశీలించాలని బాధిత కుటుంబ సభ్యులు డిమాండ్ చేస్తున్నారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం తగిన సహాయం అందించాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## నేడు శ్రీ అభయ ఆంజనేయస్వామి తిరునాళ్ల



నకరికల్లు,ఫిబ్రవరి 11 ప్రభాతవార్త :: స్థానిక వినుకొండ రోడ్డులో వేంచేసియున్న శ్రీ అభయ ఆంజనేయస్వామి 28వ వార్షికోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ అర్చకులు పరుచూరి ఉదయ్ కిషోర్ తెలిపారు. తిరునాళ్ల సందర్భంగా స్వామివారికి వివిధ రకాల విశేష పూజలు, అలంకరణలు జరుగుతాయన్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని కనులారా దర్శించి తీర్థప్రసాదాలు స్వీకరించాలని కోరారు. తిరునాళ్ళ మహోత్సవంలో సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రభల ఏర్పాటు చేశారని తెలిపారు. ఆలయానికి విద్యుత్ అలంకరణ ఏర్పాటు చేశామన్నారు. ప్రతి ఏడది సాంప్రదాయంగా నిర్వహించే తిరునాళ్ల మహోత్సవాలను విజయవంతం చేయాలని కోరారు.రాత్రికి ఆలయ ఆవరణలో భజనలు, కోలాట ప్రదర్శనలు జరుగుతాయన్నారు.

## త్రికోటేశ్వరుని ఆలయ హుండీ లెక్కింపు

నరసరావుపేట,ఫిబ్రవరి 11 ప్రభాతవార్త ::ప్రముఖ శైవ క్షేత్రం కోటప్పకొండ త్రికోటేశ్వరుని దేవస్థానంలో బుధవారం హుండీలను లెక్కించారు ఆలయ కార్యనిర్వ హణాధికారి డి.చంద్రశేఖరరావు, ఆధ్వర్యంలో తనిఖీ అధికారి పి.సైదమ్మ



భాయ్ పర్యవేక్షణలో హుండీ లెక్కింపు జరిగింది.హుండీల ద్వారా రూ 58.77 లక్షలు,అన్నదాన హుండీ ద్వారా రూ 1.20 లక్షలు (82 రోజులకు) వెండి 106 గ్రాములు, బంగారం 2 గ్రాములు 900 మిల్లీ గ్రాములు, విదేశీ కరెన్సీ 40 అమెరికన్ డాలర్లు, 100 కెనడా డాలర్లు, 5 యూరోప్ యూరో, 20 నేపాల్ నగదు వచ్చినట్లు డి.చంద్రశేఖరరావు తెలిపారు. కార్యక్రమంలో యల్లమంద బ్యాంకు మేనేజర్, దేవస్థానం పర్యవేక్షకులు చల్లా శ్రీనివాస్ ఆలయ సిబ్బంది, సేవక బృందాలు పాల్గొన్నారు.

## మంత్రి లోకేష్ కి కృతజ్ఞతలు తెలిపిన టీఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడు కూరపాటి



నరసరావుపేట, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త: : రాష్ట్రంలోని విద్యార్థులకు రూ. 1200 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేసినందుకు పల్నాడు జిల్లా టీఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు కూరపాటి హనుమంతరావు బుధవారంవిద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయడంతో పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు పెద్దఎత్తున ఉపశమనం కలిగిందన్నారు. తద్వారా వేలాది మంది విద్యార్థులు చదువును మధ్యలోనే ఆపేయాల్సిన పరిస్థితి నుంచి బయటపడ్డారని పేర్కొన్నారు. ముఖ్యంగా వృత్తి విద్య, డిగ్రీ, పీజీ చదువుతున్న విద్యార్థులకు ఈ నిర్ణయం భవిష్యత్తుపై నమ్మకాన్ని, భరోసాను కల్పించిందని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచే విద్యకు అత్యున్నత ప్రాధాన్యం ఇస్తూ, ఇచ్చిన హామీ ప్రకారం ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల ఒక నిదర్శనమని కూరపాటి వ్యాఖ్యానించారు. రాబోయే రోజుల్లో కూడా విద్యారంగానికి మరిన్ని సంస్కరణలు, మద్దతు అందిస్తారని ఆకాంక్షి ంచారు.

## మహాశివరాత్రి తిరునాళ్ల ఉత్సవానికి రండి: డా. గోపిరెడ్డికి ఆహ్వానం

నరసరావుపేట, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త : మహాశివరాత్రి పండుగను పురస్కరించుకుని ఈనెల 15వ తేదీన కోటప్పకొండ తిరునాళ్ల మహోత్సవానికి రావాలని పల్నాడు జిల్లా వైసీపీ వర్కింగ్ ప్రెసిడెంట్



డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి నిర్వాహకులు ఆహ్వాన పత్రం అందజేశారు.బుధవారం రాష్ట్ర కృష్ణ బలిజ సంఘం మాజీ చైర్మన్ కోలా భవాని మణికంఠ ఆహ్వాన పత్రికను అందజేసి ఆలయానికి ఆయనను ఘనంగా సత్కరించారు . మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ కృష్ణ బలిజ సామాజిక వర్గం నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలను అభినందించారు. శివరాత్రి పర్వదినం రోజున కోటప్పకొండ వద్ద జరిగే తిరుణాల మహోత్సవంలో సేవా కార్యక్రమాలను నిర్వహించడం సంతోషమన్నారు . ఈ కార్యక్రమంలో నరసరావుపేట కృష్ణ బలిజ సంఘం అన్నదాన సత్రం కమిటీ అధ్యక్షులు అన్నం మస్తానయ్య, రాష్ట్ర మరియు నరసరావుపేట కృష్ణ బలిజ సంఘం నాయకులు పలువురు పాల్గొన్నారు.

## సమిష్టి కృషితో కోటప్పకొండ తిరుణాళ్లను విజయవంతం చేద్దాం: ఎమ్మెల్యే

నరసరావుపేట,ఫిబ్రవరి 11 ప్రభాతవార్త ::మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని నిర్వహించనున్న కోటప్పకొండ తిరుణాళ్ళ మహోత్సవాన్ని విజయవంతం చేసేందుకు అధికారులు, ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు సమిష్టిగా పనిచేయాలని శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు



పిలుపునిచ్చారు. రెండు తెలుగు రాష్ట్రాల నుంచి సుమారు 20 నుండి 25 లక్షల మంది భక్తులు హాజరుకానున్న నేపథ్యంలో విస్తృత ఏర్పాట్లు చేపడుతున్నామని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా కోటప్పకొండ దిగువ భాగంలోని శివుని విగ్రహం వద్ద నుంచి చిలకలూరిపేట రోడ్డువరకు నిర్వహిస్తున్న మెగా సానిటేషన్ డ్రైవ్ కార్యక్రమాన్ని బుధవారం ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు గారు ప్రారంభించారు. తిరుణాళ్ళకు వచ్చే భక్తులకు పరిశుభ్రమైన వాతావరణం కల్పించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టామని చెప్పారు. భక్తుల సౌకర్యార్థం తాగునీరు, పారిశుద్ధం, ట్రాఫిక్ నియంత్రణ, భద్రత వంటి అంశాలపై ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. తిరుణాళ్ళ కు ఎలాంటి అవాంతరాలు లేకుండా ప్రశాంతంగా జరగేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు కోరారు. కార్యక్రమంలో కూటమి నాయకులు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ప్రజ్ఞా వికాసం పరీక్ష ప్రశ్నపత్రాలు ఆవిష్కరణ

నరసరావుపేట, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త 10 వ తరగతి విద్యార్థులకు పరీక్షల పట్ల భయం పోగొట్టెందుకు ఎస్ఎఫ్ఐ,యుటిఎఫ్ ఆధ్వర్యంలో ప్రచురించిన ప్రజ్ఞా వికాసం పరీక్ష ప్రశ్న పత్రాలను ఈశ్వర్ ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ షేక్.మీరావలి ఎస్ఎఫ్ఐ నాయకులతో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మీరావలి



మాట్లాడుతూ నిత్యం విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ఎస్ఎఫ్ఐపోరాటాలు నిర్వహిస్తూనే 10 తరగతి విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలు అంటే భయం పోగొట్టేందుకు, విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు ప్రజ్ఞా వికాసం పరీక్షలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఇటువంటి ప్రతిభ పరీక్ష వల్ల విద్యార్థులకు పరీక్షల పట్ల భయం ఆందోళన పోగొట్టడం కోసం ప్రజ్ఞా వికాసం పరీక్షలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఏపూరి గోపాలరావు, ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ కోట సాయికుమార్ మాట్లాడుతూ నూతనంగా పబ్లిక్ పరీక్షలు రాయబోతున్న పదవ తరగతి విద్యార్థుల కోసం పరీక్షలకు ముందుగా విద్యార్థులు ఒత్తిడి జయించేందుకు సామజిక బాధ్యతతో ప్రతి ఏడాది ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్రజ్ఞ వికాసం పరీక్ష నిర్వహిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో ఈశ్వర్ ఇంజనీరింగ్ కళాశాల సెక్రటరీ కారస్పాండెంట్ షేక్.కరీం మొహిద్దీన్,మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ షేక్ మస్తాన్ షరీఫ్, ఎస్ఎఫ్ఐ నరసరావుపేట పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఆనంద్, శ్రావణ్, వి శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ జామ్ లేకుండా జాగ్రత్తలు తీసుకోండి: సిపిఎం నాయకులు

రొంపిచర్ల, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త : కోటప్పకొండ తిరునాళ్ల సందర్భంగా కోటప్పకొండకు వెళ్లి వచ్చే మార్గంలో ట్రాఫిక్ జామ్ లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరుతూ సిపిఎం నాయకులు బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఏ సందర్భంగా సిపిఎం నాయకులు



డి. శివకుమారి, షేక్. శిలార్ మాసూద్ మాట్లాడుతూ కోటప్పకొండ తిరునాళ్ళ సందర్భంగా త్రికోటేశ్వర స్వామిని దర్శించుకోవడానికి రాష్ట్ర వ్యాప్తంగా భక్తులు ఉదయం నుంచి మరునాడు తెల్లవారే వరకు వచ్చి దర్శించుకుని వెళుతూ ఉంటారన్నారు. మున్సిపల్, పోలీస్ అధికారులు, ఆర్టీసీ అధికారులు అర్ధరాత్రి వరకు సౌకర్యాలు ఏర్పాట్లు బాగానే ఉంటున్నాయన్నారు. ఉదయం నుంచి పనిలో ఉన్న సిబ్బంది అర్ధరాత్రి తర్వాత నిరసించి పోవడంతో తొందరగా ఇళ్లకు చేరాలని ఉద్దేశంతో భక్తులు ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘించడం వలన ట్రాఫిక్ విపరీతంగా పెరిగి కదిలే పరిస్థితి లేక అర్ధరాత్రి తర్వాత పూర్తిగా ట్రాఫిక్ నిలిచిపోతున్న పరిస్థితి ఉందన్నారు. దీనివల్ల ఆర్టీసీ బస్సుల్లో, ద్విచక్ర వాహనాల మీద, ప్రైవేటు వాహనాల్లో వెళ్లే భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. దీని నివారణకు సిబ్బందిని మూడు షిప్టులుగా ఏర్పాటు చేసి షిఫ్ట్ వారీగా సిబ్బందిని కేటాయిస్తే ఇటువంటి పరిస్థితులను నివారించ వచ్చని సూచించామన్నారు.

## ఉత్సాహంగా టెక్ స్ప్రెడ్ - 2కె26 స్టేట్ ఫెస్ట్

నరసరావుపేట, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త ::కేశానుపల్లి గ్రామంలోని ఎంఎం ఉమెన్స్ ఇంజనీరింగ్ కళాశాలలో టెక్ స్ప్రెడ్ - 2కె26 స్టేట్ లెవల్ టెక్నికల్, కల్చరల్ స్పోర్ట్స్ ఫెస్ట్ ఉత్సాహంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జేఎన్‌టీయూ నరసరావుపేట ప్రిన్సిపాల్ సిహెచ్. శ్రీనివాసరావు, అమెరికాలోని సవ్వి సాఫ్ట్వేర్ సొల్యూషన్స్ సంస్థ అధ్యక్షులు వెంకట్ మద్దినేని హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు.



పరిశ్రమల్లో జరుగుతున్న ఏఐ విప్లవం గురించి వివరించి, భవిష్యత్తులో ఉద్యోగ అవకాశాల కోసం విద్యార్థులు సరికొత్త నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా విశ్వవిద్యాలయం కొత్త పాఠ్య ప్రణాళికలను రూపొందిస్తున్నట్లు తెలిపారు. కళాశాల చైర్మన్ మేదరమెట్ల శేషగిరిరావు మాట్లాడుతూ, ప్రస్తుత కీలక సమయంలో లైఫ్ స్కిల్స్ మరియు టెక్నికల్ స్కిల్స్ రెండూ తప్పనిసరిగా అభివృద్ధి చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని పలు కళాశాలల నుంచి సుమారు 1000 మంది విద్యార్థులు పాల్గొని పేపర్ ప్రెజెంటేషన్, పోస్టర్ ప్రెజెంటేషన్, షార్ట్ ఫిల్మ్, జనరల్ క్విజ్ వంటి సాంకేతిక కార్యక్రమాల్లో ప్రతిభ కనబరిచారు. సాంస్కృతిక కార్యక్రమాలుగా సోలో, గ్రూప్ డ్యాన్స్‌లు మరియు ఫ్యాషన్ షో నిర్వహించారు. క్రీడా పోటీల్లో కబడ్డీ, త్రోబాల్, టెన్నికోయిట్, చెస్, షాట్‌పుట్ పోటీలు జరిగాయి. మ్యూజికల్ నైట్‌లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. వివిధ పోటీల్లో విజయం సాధించిన వారికి నగదు బహుమతులు మరియు మోమెంటోలను ముఖ్య అతిథులు అందజేశారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి విద్యార్థికి సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ దరువూరి శ్రావ్య, ప్రిన్సిపాల్ డాక్టర్ సాదినేని రామారావు, వైస్ ప్రిన్సిపాల్ జె. రవిశంకర్, సిహెచ్. నవీన్, ఎం. శివపార్వతి, విద్యార్థులు పాల్గొన్నారు.

## మహాశివరాత్రికి ముస్తాబవుతున్న దైద అమరలింగేశ్వరస్వామి ఆలయం



గురజాల, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త : మహా శివరాత్రి పర్వదినానికి మండలంలోని దైద బిలం వద్ద గల శ్రీగంగా పార్వతి సమేత అమర లింగేశ్వరస్వామి దేవస్థానం ముస్తాబవుతోంది. శాసన సభ్యుడు యరపతినేని శ్రీనివాసరావు గతంలో అధికారులు సమీక్షా సమావేశం పలు సూచనలు చేశారు. బిలం లోపల విద్యుత్ దీపాలతో శోభాయామానంగా తీర్చిదిద్దారు. భక్తుల కోసం ప్రత్యేక కారు, బైకు పార్కింగ్ ఏర్పాట్లు చేశారు. ఈవో పూర్ణచంద్రరావు, దేవస్థాన చైర్మన్ వెంపటి సాంబశివరావు ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు.

**ఏర్పాట్లను పరిశీలించిన దేవాదాయ శాఖ ఉప కమిషనర్ శ్రీనివాసరావు**

ఆలయంలో జరుగుతున్న ఏర్పాట్లను బుధవారం దేవాదాయ శాఖ ఉప కమిషనర్ శ్రీనివాసరావు పరిశీలించారు. కూలైన్లు, భక్తులకు తాగునీరు, పారిశుధ్యం, పార్కింగ్ తదితర అంశాలపై అధికారులకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా అధికారులు ఆయన్ను దుశ్శాలువలతో సన్మానించి జ్ఞాపికను అందించారు.

## వినుకొండ మునిసిపల్ కమిషనర్‌గా శివరామ్ ప్రసాద్ బాధ్యతల స్వీకారం



వినుకొండ,ఫిబ్రవరి11,ప్రభాతవార్త: వినుకొండ మున్సిపల్ కమిషనర్‌గా కె.శివరామ్ ప్రసాద్ నూతనంగా బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కార్యాలయ అధికారులు,సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## పెద్దవరం పాఠశాలలో జాతీయ ఆవిష్కర్తల దినోత్సవం

నూజెండ్ల,ఫిబ్రవరి11,ప్రభాతవార్త: మండలంలోని పెద్దవరం గ్రామ పాఠశాలలో జాతీయ ఆవిష్కర్తల దినోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. హెచ్ఎం ఘంటా నాగేశ్వరరావు మాట్లాడుతూ




బల్బును కనిపెట్టి ప్రపంచానికి వెలుగునిచ్చిన థామస్ అల్వా ఎడిసన్ జయంతి సందర్భంగా ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 11ను జాతీయ ఆవిష్కర్తల దినోత్సవంగా జరుపుకుంటామని తెలియజేశారు. భారతీయ ఆవిష్కర్తలు వారి ఆవిష్కరణలను విద్యార్థులకు వివరించారు. థామస్ అల్వా ఎడిసన్,అబ్దుల్ కలాం,సర్ సివి రామన్ చిత్రపటాలకు పూలమాలలతో నివాళులర్పించారు. విద్యార్థులు తయారుచేసిన మోడల్స్ ప్రదర్శించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు కొండలరావు ఖాజా మునీర్,విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలి: రాచమడుగు

మాచర్ల, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త: విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని శ్రీవాసవీ సేవా సంఘం అధ్యక్షులు రాచమడుగు వెంకటేశ్వర్లు ఆకాంక్షించారు. వాసవీ సేవా సంఘం ఆధ్వర్యంలో స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న 235 మంది విద్యార్థినులకు విద్యా ఉపకరణాలను బుధవారం పంపిణీ చేశారు. విద్యార్థినులకు పరీక్షల సమయంలో ఉపయోగపడే విధంగా ప్యాడ్లు, పెన్నులు, జామెంట్రీ బాక్సులు, నోట్‌బుక్స్ తదితర సామగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా వెంకటేశ్వ ర్లు మాట్లాడుతూ విద్యార్థులు క్రమ శిక్షణతో చదివి




తమ లక్ష్యాలను సాధించాలన్నారు. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు ఉన్నత విద్యే భవిష్యత్తుకు మార్గదర్శకమన్నారు. విద్య జీవితాన్ని మార్చగల శక్తిమంతమైన సాధనమని పేర్కొన్నారు. రాబోయే పది పరీక్షల్లో విద్యార్థులు ధైర్యంగా హాజరై మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షిచారు. పేద, వెనుకబడిన వర్గాల విద్యార్థులకు సహాయ సహకారాలు అందించడం తమ సంఘం లక్ష్యమని వెంకటేశ్వర్లు తెలిపారు. విద్యార్థులు సేవాసంఘం సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీవాసవీ సేవా సంఘం ప్రధాన కార్యదర్శి గోళ్ల వెంకట బాల జనార్ధనరావు, కోశాధికారి వెంకట నాగేశ్వరరావు, ఉపాధ్యక్షులు ఓబులశెట్టి నాసరయ్య, పాఠశాల హెచ్ఎం అడ్డగాళ్ల ఉషరాణి, ఉపాధ్యాయులు పోలా మల్లికార్జునరావు, కృష్ణారెడ్డి, శ్రీలత, వీరకుమారి, శివపార్వతి, రహిమూన్ తదితరులు పాల్గొన్నారు.

## రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలను సందర్శించిన ఉన్నతాధికారులు

విజయపురిసౌత్, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త: పల్నాడు జిల్లా కలెక్టరు కృతికా శుక్లా ఆదేశాల మేరకు గురజాల రెవెన్యూ డివిజన్ అధికారి మురళీకృష్ణ, మాచర్ల మండల రెవెన్యూ అధికారి కిరణ్‌కుమార్, ఆంధ్ర రీజనల్ డిప్యూటీ సెక్రటరీ రఘునాథ్ ఏపీఆర్‌జేసీ కళాశాలను బుధవారం సందర్శించారు. విద్యార్థుల మధ్య జరిగిన అవాంఛనీయ సంఘటనకు సంబంధించిన వివిధ అంశాలపై ప్రిన్సిపల్



సరోజినిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం విలేకరుల సమావేశంలో ఆర్డీవో మురళీకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు రెండు గ్రూపుల మధ్య జరిగిన గొడవలో రాళ్లు రువ్వుకున్నారని, ఆ సమయంలో మరికొంత మంది విద్యార్థులు పరుగులు తీసే క్రమంలో విద్యార్థులకు గాయాలయ్యాయన్నారు. వారికి చికిత్స అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ముందుగా గాయపడిన వారికి వద్దకు స్వయంగా వెళ్లి విద్యార్థులు రాళ్లు రువ్వుకోవడానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో సోదరభావంతో కలిసి మెలగి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. మరికొన్ని రోజుల్లో ఇంటర్ పరీక్షలు సమీపిస్తున్న తరుణంలో ఇలా జరగడం బాధాకరమన్నారు. విద్యార్థులు ఇవేమీ పట్టించుకోకుండా తమ చదువులపై శ్రద్ధ వహించి ఉత్తీర్ణత సాధించాలన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకూడదని, విద్యార్థుల భవిష్యత్తు బాగుండాలని ఉత్తేజాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో విజయపురిసౌత్ ఏఎస్సై సోమయ్య, సిబ్బంది, వీఆర్వో రవికుమార్, వీఆర్ఏ రవి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఏపీఆర్‌జేసీని సందర్శించిన తహశీల్దారు, ఎస్సై

విజయపురిసౌత్, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త: నాగార్జునసాగర్ ఏపీఆర్‌జేసీలో సోమవారం రాత్రి విద్యార్థుల మధ్య జరిగిన ఘర్షణపై ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మాచర్ల తహశీల్దారు కిరణ్‌కుమార్, విజయపురిసౌత్ ఎస్సై అశోక్ సిబ్బందితో కలిసి ఏపీఆర్‌జేసీని సందర్శించారు. విద్యార్థులతో ముఖాముఖిగా మాట్లాడి ఘటనకు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కళాశాలలో క్షేత్రస్థాయి పర్యటన చేసి విద్యార్థుల నుంచి పలు వివరాలు సేకరించారు. గాయాలపాలైన



విద్యార్థులతో వారు ప్రత్యేకంగా మాట్లాడి ధైర్యంగా ఉండాలన్నారు. దాడి జరగడానికి గల కారణాలను తెలుసుకున్నారు. అనంతరం కళాశాల ప్రిన్సిపల్ నూతక్కి సరోజిని, అధ్యాపకులను విచారించారు. కళాశాలలో దాదాపు 12.45 గంటల వరకు ఉండి బస చేసి, విద్యార్థులకు మనోధైర్యం కల్పించారు. విద్యార్థులు ఏకాగ్రతతో పరీక్షలకు సన్నద్ధం కావాలని సూచించారు. కళాశాలలో విద్యార్థులందరికీ పోలీసు రక్షణ కల్పిస్తున్నామని విద్యార్థులు ధైర్యంగా ఉండాలన్నారు. వారి వెంట ఆర్ఐ అనిల్‌కుమార్, వీఆర్వో రవికుమార్, రెవెన్యూ, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# పల్నాడు జిల్లా వార్త



## ‘రాజీ మార్గమే, రాజ మార్గం ’

సత్తెనపల్లి, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త: సత్తెనపల్లి పట్టణంలోని, అగ్రికల్చర్ మార్కెటింగ్ యార్డ్ ప్రాంగణంలో ఉన్న సీనియర్ సివిల్ జడ్జి కోర్ట్ హాల్లో న్యాయమూర్తి వి. విజయ్ కుమార్ రెడ్డి



ఆధ్వర్యంలో మార్చి నెల 14 వ తేదిన జరిగే జాతీయ లోక్ అదాలత్ లో రాజీ చేయదగిన సెక్షన్లు సత్తెనపల్లి న్యాయస్థానం పరిధిలో ఉన్న అన్ని పోలీస్ స్టేషన్లో ఎన్ని ఉన్నాయి అని అన్ని స్టేషన్ల ఎస్. హెచ్. ఓ, లతో బుధవారం సాయంత్రం సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు వి. విజయ్ కుమార్ రెడ్డి, థౌషిద్ హుస్సేన్, జె. సుజన్ కుమార్ లు మరియు అన్ని స్టేషన్ల ఎస్. హెచ్. ఓ లు పాల్గొన్నారు. ఎక్కువ కేసులు రాజీ అయ్యేలాచూడాలి అని పలు సూచనలు ఇచ్చారు.

## మంత్రి లోకేష్‌ను కలిసిన పల్నాడు జిల్లా టిడిపి నేతలు



సత్తెనపల్లి, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త: రాష్ట్ర ఐటీ మరియు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ను పల్నాడు జిల్లా పార్టీ నేతలు మర్యాద పూర్వకంగా కలిశారు. కార్యక్రమం పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ మాజీ ఉపాధ్యక్షులు సయ్యద్ పెద కరిముల్లా, సత్తెనపల్లి మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ అతుకూరినాగేశ్వరావు, (చినబాబు) తదితరులు పాల్గొన్నారు.

## ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల... విద్యార్థుల ఆనంద హేల

సత్తెనపల్లి, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త: రాష్ట్రంలోని విద్యార్థులకు మంత్రి నారా లోకేష్ తీపి కబురు అందించారు రూ. 1200 కోట్లు ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేస్తూ కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది ఈ మేరకు బకాయిలు విడుదల చేస్తూ ఆర్థిక శాఖ మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది బుధవారం సత్తనపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ సూచనతో టిఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో మంత్రి నారా లోకేష్ చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మున్సిపల్ చైర్మన్, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎలినేడి రామస్వామి మరియు రాష్ట్ర పార్టీ కార్యదర్శి చౌటా శ్రీనివాసరావు, పట్టణ పార్టీ అధ్యక్షులు మస్తాన్ వలి



పాల్గొన్నారు . ఈ సందర్భంగా రామస్వామి మాట్లాడుతూ ఈ నిధులు డిగ్రీ, ఇంజినీరింగ్, పాలిటెక్నిక్, ఐటీఐ, మెడికల్, నర్సింగ్, ఫార్మసీ తదితర వృత్తి విద్యా కోర్సులు చదువుతున్న అర్హత కలిగిన విద్యార్థుల ఖాతాల్లో నేరుగా జమ చేయబడతాయని విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తమ చదువును కొనసాగించేందుకు ఈ నిర్ణయం ఎంతో దాహదపడుతుందని తెలిపారు. ఈ సందర్భంగా చౌట శ్రీనివాసరావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి విద్యారంగానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ, “విద్యే అభివృద్ధికి మూలం” అనే నినాదంతో ముందుకు సాగుతుందని పేర్కొన్నారు. పట్టణ పార్టీ అధ్యక్షులు మస్తాన్ వలి మాట్లాడుతూ ఫీజు రీయింబర్స్ మెంట్ విడుదలతో లక్షలాది మంది విద్యార్థులు, వారి కుటుంబాలు ఆర్థికంగా ఊరట పొందనున్నారని “విద్యార్థుల భవిష్యత్తే రాష్ట్ర భవిష్యత్తు అని ఒక్క విద్యార్థి కూడా ఆర్థిక కారణాలతో చదువును మధ్యలో వదిలిపెట్టకూడదనే ఉద్దేశంతో కూటమి ప్రభుత్వం ఈ నిధులను విడుదల చేసినట్టు తెలిపారు. జిల్లా పార్టీ నాయకులు పెద్దింటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఈ నిర్ణయం వల్ల ప్రైవేట్ కాలేజీల ఆర్థిక కష్టాలు తీరడమే కాకుండా ఫ్యాకల్టీకి జీతాలు పెంపులు కూడా సక్రమంగా జరిగే అవకాశం ఉంటుందని నాణ్యమైన విద్యను అందరికీ అందుతుందని తెలిపారు సత్తనపల్లి నియోజకవర్గ టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు గొల్లపల్లి వీరాంజనేయులు మాట్లాడుతూ ఈ చర్య రాష్ట్ర విద్యారంగాన్ని మరింత బలోపేతం చేస్తుందని, యువతలో ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుందని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ అధికార ప్రతినిధి బక్కా షారోన్ కుమార్, సభ్యులు వసంత్, బి. విజయ్, వెంకట సాయి,జోరిగే శ్రీను, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రెంటపాళ్లలో జిల్లా వ్యవసాయశాఖాధికారి ఆకస్మిక సందర్శన

సత్తెనపల్లి, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:పల్నాడు జిల్లా వ్యవసాయ అధికారి ఎం జగ్గారావు సత్తెనపల్లి మండలంలోని రెంటపాళ్ల గ్రామంలో ఆకస్మిక సందర్శన చేసి రైతు సేవా కేంద్రం లో వ్యవసాయ శాఖ ద్వారా రైతులకు ప్రస్తుతం అందిస్తున్న సేవలు పరిశీలించటం జరిగినది. ఈ సందర్భనలో జిల్లా వ్యవసాయ అధికారి వారు మాట్లాడుతూ ప్రతి రైతు మీ గ్రామాల్లోనే రైతు సేవా



కేంద్రాలను సంప్రదించి ఫార్మర్ రిజిస్టర్ యాప్ నందు రైతుల యొక్క వివరాలను నమోదు చేసుకోవాలని తెలియజేశారు. వారికి ఒక యూనిక్ ఐడి కేటాయింపు జరుగును అని తెలియజేశారు. యూనిక్ ఐడి పొందడం ద్వారా రైతులకు పిఎం కిసాన్ ఆర్థిక సహాయం ఇతర పంటల భీమా మరియు ఇతర వ్యవసాయ పథకాలకు సంబంధించిన లబ్ధి చేకూరుతుందని తెలియజేశారు. పంట సాగులో ప్రధానమైన సస్యరక్షణ మందుల పిచికారికి ప్రభుత్వం రూపొందించిన ఉబరైజేషన్ ఆఫ్ కిసాన్ డ్రోన్ యాప్ అత్యంత ఉపయోగకరం కానుంది. రైతుల డ్రోన్ల ద్వారా మందులు పిచికారి చేసుకొనుటకు ఈ యాప్ తో అవకాశం లభిస్తుంది. సెల్ ఫోన్లు క్యాబ్ లు, బైక్లు బుక్ చేసుకున్నట్లే రైతులు డ్రోన్ సేవలను బుక్ చేసుకునే విధానాన్ని ప్రభుత్వం అమలులోకి తీసుకు. సెల్ ఫోన్ నందు ప్లే స్టోర్ లోకి వెళ్లి ఉబెరైజేషన్ ఆఫ్ కిసాన్ డ్రోన్ అనే యాప్ డౌన్లోడ్ చేసుకుని కిసాన్ డ్రోన్ సేవలను పొందవచ్చని తెలియజేశారు. తద్వారా కూలీల సమస్యను అధిగమించటం, సమయం, ఖర్చు ఆదా కలిసి వస్తుందని తెలియ జేశారు.రబీ సీజన్లో సాగు చేస్తునటువంటి శనగ, మొక్కజొన్న మరియు వరి, మిగిలిన పంటలను రైతు సేవ కేంద్రం సిబ్బంది ద్వారా పంట నమోదు చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సత్తెనపల్లి మండల వ్యవసాయ అధికారి బి సుబ్బారెడ్డి గారు, మక్కపాటి రామచంద్రయ్య గారు మాజీ మార్కెట్ యార్డు ఛైర్మన్, సత్తెనపల్లి, చెన్నమల్లు మోహన్ బాబు డి సి ఛైర్మన్, రెంటపాళ్ల, గ్రామ వ్యవసాయ సహాయకులు ప్రశాంత్ పాల్గొన్నారు.


## సత్తెనపల్లి ఏపీ ఎన్జీవో భవన్‌లో కార్యవర్గ సమావేశం

సత్తెనపల్లి, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త: సత్తెనపల్లి ఏపీ ఎన్జీవో భవన్‌లో సత్తెనపల్లి తాలూకా యూనిట్ అధ్యక్షులు పెండం మణి రావు ఆధ్వర్యంలో కార్యవర్గ సమావేశం నిర్వహించడం జరిగింది.




భారతదేశ వ్యాప్తంగా కేంద్ర కార్మిక సంఘాలు మరియు ఉద్యోగ సంఘాలు ఇచ్చిన పిలుపు మేరకు ఫిబ్రవరి 12 న జాతీయ సార్వత్రిక సమ్మె జరుగుతున్న విషయం మనందరికీ తెలిసిందే. అలాగే అఖిల భారత రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమాఖ్య ఈ సమ్మెకు మద్దతు ప్రకటించి, అనుబంధ సంఘాలన్నీ సంఘీభావం తెలియజేయాలని పిలుపు ఇవ్వడం జరిగింది . సత్తెనపల్లి తాలూకా యూనిట్ కార్యదర్శి ఎస్ అంబేద్కర్, ఉపాధ్యక్షులు ఎస్కె ఇబ్రహీం, ట్రెజరర్ పి చందు, జాయింట్ సెక్రెటరీ పి. నటరాజ్, ఇబ్రహీం, చందు, బి కొండలరావు, తదితరులు పాల్గొన్నారు.

## రాజాపేట, గోపాలంవారిపాలెంలో ‘పొలం పిలుస్తోంది’



చిలకలూరిపేట, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త: చిలకలూరిపేట మండలం లోని రాజాపేట, గోపాలంవారిపాలెంలో వ్యవసాయ శాఖ పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన డాక్టర్ ఎం నగేష్ గారు నరసరావుపేట డాట్ సెంటర్ కోఆర్డినేటర్ రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ పంట ఏదైనా పంట కాల అనంతరం, వాటి యొక్క కట్టెలను పొలంలోనే తగల బెట్టినట్లయితే భూమిలో ఉన్న పోషకాలు, సూక్ష్మజీవులు మరియు ఆర్గానిక్ కార్బన్ తగ్గిపోతాయని అలాగాకుండా పత్తి కట్టెను తగల పెట్టకుండా షెడర్ యంత్రంతో సన్న ముక్కలు చేసుకుని డికంపోజర్ ఏ మరియు డీకంపోజర్ బి లను కేజీ చొప్పున 200లీటర్ నీళ్లల్లో కలుపుకొని తైవాన్స్ స్ప్రే యర్ తో ఆ ముక్కల మీద పిచికారి చేసుకొని గొర్రుతో నేలలో కలుపుకోవాలని అలాగే శనగ పంట నుర్పిడి తరువాత ప్రత్తి పంటలో లాగానే చేసుకొని రోటోవేటర్ వేసుకున్నాట్లయితే, ఈ కట్టె కుళ్ళి దానిలోని పోషకాలు భూమిలోనికి చేరి తరువాత పంటకు బాగా ఉపయోగపడతాయని అంతేకాక భూ, భౌతిక మరియు సూక్ష్మ జీవులు బాగా అభివృద్ధి చెంది నేల బాగా సారవంతమవుతుందని తెలిపారు. మండల వ్యవసాయ అధికారిని సరిత,వ్యవసాయ విస్తరణ అధికారి ఎస్. ప్రవీణ్, గ్రామ వ్యవసాయ సహాయకుడు మల్లికార్జున మరియు ఆ గ్రామ రైతులు పాల్గొన్నారు.

## కళా రంగానికి పుట్టిల్లు చిలకలూరిపేట: ప్రత్తిపాటి

చిలకలూరిపేట, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త: నాటకాలకు నంది అవార్డులు ఇవ్వాలన్న ఆలోచన చేసి, నాటకరంగాన్ని, కళాకారుల్ని ప్రోత్సహించే దిశగా నిర్ణయం తీసుకున్న ప్రజా నాయకుడు చంద్రబాబు అని, అదే విధంగా కందుకూరి కళారత్న పురస్కారాల ప్రదానం కూడా టీడీపీ ప్రభుత్వంలోనే ప్రారంభించడం జరిగిందని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు.గుంటూరులోని శ్రీ వేంకటేశ్వర విజ్ఞానమందిరంలో గత ఐదు రోజులుగా నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా – ఢిల్లీ వేదిక వారి సారథ్యంలో, తెలుగు నాటక పరిషత్తుల సమ్మేళన సంఘం – యడ్లపాడు ఆధ్వర్యంలో భారత్ రంగ్ అంతర్జాతీయ నాటక మహోత్సవానికి ప్రత్తిపాటి ముఖ్య





అతిథిగా హాజరయ్యారు. ఢిల్లీ నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా, యడ్లపాడు వేదిక సంయుక్త ఆధ్వర్యంలో ఉత్సవాలు చివర రోజు సందర్భంగా భారీ కళా ప్రదర్శన ర్యాలీ విజ్ఞాన మందిరం పరిసర ప్రధాన వీధుల్లో వందలాది మంది కళాకారులు, విద్యార్థులతో కలిసి ప్రత్తిపాటి ఉత్సాహంగా పాల్గొన్నారు. ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక పోటీలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయని ప్రత్తిపాటి






తెలిపారు. వివిధ పాఠశాలలు, కళాశాలలు, అకాడమీలకు చెందిన విద్యార్థినులు ప్రదర్శించిన నృత్యాలు భారతీయ సంస్కృతికి అద్దం పట్టాయి.నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా విభాగం ఏపీలో ఏర్పాటయ్యేలా ముఖ్యమంత్రితో మాట్లాడతాం నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా విభాగం రాష్ట్రంలో ఏర్పాటు చేసే ఆలోచన చేయాలని, ఈ అంశాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి, ప్రభుత్వ సహకారంతో ఈ విభాగానికి కొంత స్థలం, సొంత భవనం మంజూరయ్యేలా చూస్తానని ప్రత్తిపాటి ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. రాష్ట్ర నాటక అకాడమీ సంస్థ చైర్మన్ గుమ్మడి గోపాల కృష్ణ తలుచుకుంటే, ఈ ఆలోచన వెంటనే కార్యరూపం దాల్చుతుందని ప్రత్తిపాటి చెప్పారు. కళా రంగానికి పుట్టినిల్లు చిలకలూరిపేట అని, ఆ ప్రాంతంలో ఇప్పటికీ నాటకాలు, కళలకు లభిస్తున్నఆదరణ రాష్ట్రంలో మరెక్కడా ఉండదని ప్రత్తిపాటి చెప్పారు. కళాకారులు వినూత్న ఆలోచనలతో తమ ప్రదర్శనల్ని ప్రజలకు చేరువ చేయాలి సోషల్ మీడియా ప్రభావంతో నాటక రంగం పట్ల నానాటికీ ప్రజల్లో ఆదరణ తగ్గుతోందని, మారుతున్న కాలానికి అనుగుణంగా కళాకారులు కూడా వినూత్న ఆలోచనలతో తమ ప్రదర్శనల్ని ప్రజలకు చేరువ చేయాలని ప్రత్తిపాటి సూచించారు. కేంద్ర ప్రభుత్వం ఈ కార్యక్రమానికి కొంత ఆర్థిక సహాయం చేసిందని, కానీ ఆ నిధులు సరిపోక, ముత్తవరపు సురేశ్ బాబు తన సొంత నిధులతో ఈ కార్యక్రమం విజయవంతానికి చేయూత అందించారని ప్రత్తిపాటి పేర్కొన్నారు. అంతర్జాతీయ నాటక సమాజాన్ని ఏపీకి తీసుకురావడంలో తెలుగు నాటక పరిషత్తుల సమ్మేళన సంఘం అధ్యక్షులు ముత్తవరపు సురేశ్ బాబు ఎంతో కృషి చేశారని, విదేశీ కళాకారుల్ని రాష్ట్రానికి తీసుకొచ్చి, అంతర్జాతీయ స్థాయిలో ఏపీ ఖ్యాతి పెంచారని, ఇందుకోసం ఆయన 6 నెలలుగా శ్రమిస్తున్నారని ప్రత్తిపాటి ప్రశంసించారు. సురేశ్ బాబు నాటకాలపై మక్కువతో తన కుటుంబంతో కూడా ఎక్కువ సమయం గడపలేకపోతున్నారని ప్రత్తిపాటి తెలిపారు. ఈ కార్యక్రమంలో వేదికపై గుమ్మడి గోపాలకృష్ణ, డాక్టర్ ముత్తవరపు సురేష్ బాబు, కందిమల్ల సాంబశివరావు, టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, పాండురంగారావు, దండా గోపి, వివిధ కాలపరిషత్ నిర్వాహకులు, కళాకారులు, తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం మైనారిటీల సంక్షేమమే ధ్యేయం: మున్సిపల్ చైర్మన్ రఫాని

చిలకలూరిపేట, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త: పట్టణంలోని ముస్లిం మైనారిటీల సామాజిక, సాంస్కృతిక అవసరాల కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని చిలకలూరిపేట మున్సిపల్ చైర్మన్ రఫాని స్పష్టం చేశారు. బుధవారం స్థానిక మున్సిపల్ కౌన్సిల్ హాల్లో ముస్లిం నాయకులు, సభ్యులు, వార్డు స్థాయి ప్రజాప్రతినిధులు, ముస్లిం మైనారిటీ నాయకులతో ఆయన “ఆత్మీయ సమావేశం“ నిర్వహించారు.కమ్యూనిటీ హాళ్ల అభివృద్ధిపై చ ర్చముఖ్యంగా పట్టణంలోని మద్దీ నగర్ రహమత్ నగర్ ఆనుకుని ఉన్న ముస్లిం మైనారిటీ కమిటీ హాల్, అలాగే సుభాన్ నగర్ లోని కమ్యూనిటీ హాల్ అభివృద్ధిపై ఈ సమావేశంలో



సుదీర్ఘంగా చర్చించారు. ఈ రెండు హాళ్ల ఆధునీకరణకు, మౌలిక సదుపాయాల కల్పనకు తీసుకోవాల్సిన చర్యల గురించి నాయకుల నుంచి సలహాలను స్వీకరించారు..ఎమ్మెల్యే ప్రత్తిపాటి చొరవతో నిధులు ఈ సందర్భంగా చైర్మన్ రఫాని మాట్లాడుతూ.. ముస్లిం సోదరుల చిరకాల కోరిక మేరకు కమ్యూనిటీ హాళ్ల అభివృద్ధికి ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు ప్రత్యేక చొరవ తీసుకుని నిధులు మంజూరు చేయించారని తెలిపారు. మైనారిటీల పట్ల ఎమ్మెల్యేకు ఉన్న ప్రత్యేక గౌరవానికి ఇది నిదర్శనమని, ఈ నిధులతో హాళ్లను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతామని ఆయన పేర్కొన్నారు. పాల్గొన్న ప్రముఖులు అంజిమన్ కమిటీ బాధ్యులు, వివిధ వార్డులకు చెందిన ముస్లిం మైనారిటీ కౌన్సిలర్లు, పార్టీ నాయకులు మరియు పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

## ఒయాసిస్ ఆధ్వర్యంలో గాయకుడు అభిషేక్‌కు ఘనసత్కారం

చిలకలూరిపేట, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త: ఒయాసిస్ వెల్ఫర్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో రీరి హాస్పిటల్ 6వ లైన్ పండరీపురం నందు గాయకుడు అభిషేక్‌కు అభినందన సభ ఏర్పాటు చేసి



ఆయనను ఘనంగా సన్మానించారు. గత 20 సంవత్సరాలుగా ఒయాసిస్ కార్యక్రమాలతో తన గానం తోటి అలరించుతున్న అభిషేక్‌ను సభ్యులందరూ అభినందించి ఇంక ముందు కూడా కార్యక్రమాల్లో పాల్గొనాలని చెప్పారు ఉచిత సహస్ర లేడీస్ టైలరింగ్ సెంటర్ లో ఆరు నెలలు ఉచిత టైలరింగ్ నేర్పించి సర్టిఫికెట్ ఇచ్చి వారి కుటుంబాలు ఆర్థికంగా బలపడాలని కుట్టు మిషన్లు ఇచ్చాము 15 మంది న్యూ మెంబెర్స్ చేరారు వారు కూడా సేవా కార్యక్రమం లో పాల్గొనాలని చెప్పారు. ఈ కార్యక్రమం లోడాక్టర్. కె జయమ్మ, అధ్యక్షురాలుఒయాసిస్ సెక్రటరీ కరణం. విజయలక్ష్మి, ఎండి కరీమా , డాక్టర్. పి ప్రఫుల్లాదేవి,పి రమాదేవి కందిమళ్ల నారాయణమూర్తి,శ్రీనివాసరావు గార్లు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలే ప్రకృతి వ్యవసాయానికి ముందుండాలి :

### జెండర్ స్టేట్ కన్సల్టెంట్ అరుణ


యడ్లపాడు, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త : రాష్ట్రంలో ప్రతి మహిళ ప్రకృతి వ్యవసాయం వైపు అడుగులు వేయాలని జెండర్ స్టేట్ కన్సల్టెంట్ అరుణ పిలుపునిచ్చారు. మండలం పరిధిలోని ఉన్నవ గ్రామంలో మహిళా రైతు కోటేశ్వరమ్మ ప్రకృతి వ్యవసాయ క్షేత్రంలో బుధవారం నిర్వహించిన అవగాహన సమావేశంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమానికి కోఆర్డినేటర్ ప్రశాంతి, పల్నాడు జిల్లా ప్రకృతి వ్యవసాయ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ కె అమల కుమారి హాజరయ్యారు. అరుణ



మాట్లాడుతూ కుటుంబాల ఆర్థిక స్వావలంబనలో మహిళల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. మహిళలు వ్యవసాయంలో ముందుండి పనిచేస్తే పెట్టుబడి ఖర్చులు తగ్గడంతో పాటు కుటుంబ ఆదాయం పెరుగుతుందని చెప్పారు. మహిళా సంఘాల ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయం చేపట్టడం ద్వారా వనరులను సామూహికంగా సమకూర్చుకోవచ్చని, సమయం మరియు శ్రమ ఆదా అవుతాయని వివరించారు. కోఆర్డినేటర్ ప్రశాంతి మాట్లాడుతూ రసాయన రహిత పద్ధతుల్లో పండించిన ఆహారం వల్ల కుటుంబాల ఆరోగ్యం మెరుగుపడుతుందని, వైద్య ఖర్చులు గణనీయంగా తగ్గుతాయని తెలిపారు. గోపాలపురం గ్రామంలో మహిళా సంఘాలతో కలిసి రోల్ ప్లే నిర్వహించి, ప్రకృతి వ్యవసాయం చేయకపోతే కలిగే నష్టాలపై అవగాహన కల్పించారు.జిల్లా ప్రాజెక్టు మేనేజర్ కె అమల కుమారి మాట్లాడుతూ ప్రతి మహిళ పెరటి తోటలు ఏర్పాటు చేసి ప్రకృతి పద్ధతులు అనుసరిస్తే ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ సాధ్యమవుతుందని అన్నారు. ప్రకృతి వ్యవసాయం భూమి సారాన్ని పెంచడమే కాకుండా పర్యావరణ పరిరక్షణకు దోహదపడుతుందని, నీటి వినియోగాన్ని తగ్గిస్తుందని వివరించారు. అనంతరం కోటేశ్వరమ్మ తన క్షేత్రంలో 15 రకాల అంతర పంటలు సాగు చేస్తున్న విధానాన్ని వివరించారు. ఈ విధానంతో సంవత్సరం మొత్తం నిరంతర ఆదాయం పొందుతున్నట్టు తెలిపారు. చీడపీడల ఉధృతి తక్కువగా ఉండటం వల్ల పెట్టుబడి ఖర్చులు పూర్తిగా తగ్గినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో స్టేట్ రిసోర్స్ పర్సన్స్ మన్విత, హేమ, జిల్లా అదనపు ప్రాజెక్ట్ మేనేజర్ ప్రేమ్ రాజు, సౌజన్యలక్ష్మి, నందకుమార్, సైదయ్య, అప్పలరాజు, మేరీ, భవాని రాజు, మహిళా సంఘాల సభ్యులు మరియు రైతులు పాల్గొన్నారు.

## సింహాచలం దేవాలయంలో రెడ్డిరాజుల శాసనాలు

యడ్లపాడు, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త : సింహాచలం దేవాలయాన్ని దర్శించి కొండవీటి రెడ్డి రాజుల శాసనాలను పరిశీలించడం జరిగింది కొండవీడు అభివృద్ధి కమిటీ కన్వీనర్ కల్లి శివారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా అయన వివరిస్తూ కొండవీటి రెడ్డి రాజులలో సుప్రసిద్ధుడు ఓటమి ఎరుగని ధీరుడు అనవేమారెడ్డి తన తూర్పు దేశ దండయాత్రలో అనేక దుర్గాలను జయిస్తూ మహేంద్రగిరి వరకు చేరి మార్గమధ్యంలో కొండపల్లి, నిడదవోలు(నిరవద్యపురము), రాజమహేంద్రవరం, ఉండి రాజుల రాజధాని, మత్స్య వంశస్థులు, సింహాచలం, మహేందర్ గిరి వరకు వెళ్లి మార్గమధ్యంలో ద్రాక్షారామ మాణిక్యాంబ భీమేశ్వర స్వామి వారికి అనేక కానుకలు కట్నాలు, అదేవిధంగా చుట్టూ దేవాలయం చుట్టూ ప్రాకారము, నేలమాలి గలు, గోపురాలను నిర్మించి దేవరకు ఎన్నో కానుకలను సమర్పించాడు.



అదేవిధంగా సింహాచల నరసింహనాథుని కూడా అనేక దానధర్మాలు చేసి సింహాచలం దేవాలయంలో “అనేవేమనగర“ అనే మండపాన్ని నిర్మించి పెక్కు దానాలను స్వామివారి నిత్య నైవేద్యాలకు నిత్య కళ్యాణానికి బహు విధాల దానాలు సమర్పించాడు. వాటిని తెలిపే శాసనాలు ఈ సింహాచలం దేవాలయంలో ఉన్నాయి. సింహాచలం దేవాలయంలో కొండవీటి రెడ్డి రాజుల యొక్క ఉపరాజధాని రాజమహేంద్రవరం రాజ్యాన్ని పాలించిన కాటయ వేమారెడ్డి,వీరభద్రారెడ్డి,వేమారెడ్లు వారి దండయాత్ర కటకం (ఒరిస్సా) వరకు కూడా దండయాత్రలు చేసి పోట్నూరు, చిలక సరస్సు వద్ద జేయస్తంభాలను నాటి కటకం వరకు వెళ్లి కటకాన్ని ఆక్రమించి ఒరిస్సా పాలకుడు నాలుగవ భానుదేవుని ఓడించి సంపదలను కొల్లగొట్టి అనేక మాణిమాణిక్యాలను, సంపదలను కొల్లగొట్టి సైన్యాధిపతి లేదా ప్రధానమంత్రి కాటయవేముడు కొండవీడులో కుమారగిరికి సమర్పించాడు.ఇవన్నీ కూడా తన గోపవరం శాసనంలో తెలియజేస్తున్నాయి. కుమారగిరి,కాటయ వేమారెడ్డి , పెద్దకోమటి వేమారెడ్డి. ఇది వారి యొక్క సాహితీ మరియు కళా పోషణకు, సాహిత్యాభిలాషకు, వాళ్ళ సాహితీ ప్రతిభకు అర్థం పడుతున్నాయి. ఈరోజు నేను సింహాచల దేవాలయం దర్శించి వారు జారీ చేసిన శాసనాలను పరిశీలించి కొండవీడుకోట అభివృద్ధి కమిటీ కన్వీనర్ గా ఇక్కడకు వచ్చి ఎంతో ఆనందించి వారు చేసిన కార్యక్రమాలు అన్నిటి కూడా శాసనాల ద్వారా పరిశీలించడం జరిగిందన్నారు.

## దీన్ దయాల్ ఉపాధ్యాయ సమర్పణ దివాస్‌లో పాల్గొన్న చిలకలూరిపేట బిజెపి నాయకులు

చిలకలూరిపేట, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త: నరసరావుపేట బీజేపీ పార్టీ కార్యాలయంలో జరిగిన పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ సమర్పణ దివాస్ కార్యక్రమంలో పాల్గొన్న చిలకలూరిపేట బిజెపి నాయకులు జనతా వారధి కన్వీనర్ మరియు పల్నాడు జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు మల్లెల శివ



నాగేశ్వరరావు, పల్నాడు జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు నెల్లూరి ఈశ్వర్ రంజిత్ బీజేపీ యూవ మోర్చ రాష్ట్ర సోషల్ మీడియా ఇంచార్జి వంకాయలపాటి వంశీధర్ జిల్లా కార్యవర్గ సభ్యులు వరికూటి నాగేశ్వరావు చిలకలూరిపేట పట్టణ ప్రధాన కార్యదర్శి సింగరేసు పోలయ్య నాదెండ్ల మండల కన్వినర్ నల్లమోతు మాధవరావు తదితరులు ఈ కార్యక్రమం లొ పాల్గొన్నారు

## ప్రజా సంతోషమే డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ పరమావధి : బాలాజి

చిలకలూరిపేట, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త: గొప్ప పాలకుడు ఎప్పుడూ ప్రజల సంతోషంలోనే తన సంతోషాన్ని వెతుక్కుంటారన్న చాణక్య నీతికి నిలువెత్తు నిదర్శనంగా ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నిలుస్తున్నారని జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కోకన్వీనర్ పెంటెల బాలాజీ కొనియాడారు.బుధవారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో బాలాజి మాట్లాడుతూ ప్రజాసేవే



పరమావధిగా తలుస్తూ ...నిత్యం ప్రజల సమస్యలు తీరుస్తూ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రజల హృదయాల్లో నిలిచిపోతున్నారని చెప్పారు. తన దృష్టికి వచ్చిన సమస్యలకు పరిష్కారం చూపుతూ, అభాగ్యులకు అండగా అపన్న హస్తం అందిస్తూ రాజకీయాల్లో కొత్త చరిత్ర సృష్టిస్తున్నారని వివరించారు. ఎవరికి ఏ కష్టం వచ్చినా అండగా.. జనసేన పార్టీ సేవకు మారోపేరుగా ఉండాలని పవన్ కళ్యాణ్ భావిస్తారని, గతం నుంచి ప్రజలకు ఏ కష్టం వచ్చినా తానున్నానంటూ అండగా నిలుస్తున్నారని బాలాజి చెప్పారు. గతంలో కూడా పవన్ కళ్యాణ్ అధికారంలో లేకపోయినా ప్రజల కోసం ముందుకు వచ్చి అనాధ పిల్లల సంరక్షణ, విద్య, వైద్యం, రహదారులు వంటి అంశాలపై తన వంతు సహాయాన్ని అందించారని గుర్తు చేశారు. మాటలకే పరిమితం కాకుండా చేతల్లో చూపించే నాయకత్వమే ఆయన ప్రత్యేకత అని పేర్కొన్నారు, పవన్ కళ్యాణ్ తన దృష్టికి వచ్చిన ప్రతి సమస్యకు తక్షణ పరిష్కారం చూపుతూ, అభాగ్యులకు అండగా నిలుస్తూ రాజకీయాల్లో కొత్త చరిత్ర సృష్టిస్తున్నారని, పదవిని బాధ్యతగా భావిస్తూ ఆయన చేస్తున్న కృషి ఆదర్శనీయమన్నారు.

## బార్ కౌన్సిల్ ఎన్నికల్లో పోలింగ్ అధికారిగా మార్కురావు



సత్తెనపల్లి, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త: రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 13వ తేదీన జరిగే ఎపి బార్‌కౌన్సిల్ ఎన్నికలకు సత్తెనపల్లి పోలింగ్ కేంద్రానికి పోలీసు అధికారికంగా సీనియర్ న్యాయవాది గుజ్జర్లమూడి మార్కురావు నియమితులయ్యారు. సహాయ సిబ్బందిగా బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు చిన్నం మణిబాబు, కార్యదర్శి షేక్ జాని ఖాజావలి వ్యవహరిస్తారని తెలిపారు. ఈమేరకు సత్తెనపల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గంగూరి అజయ్‌మార్ ప్రకటన విడుదల చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 23 మంది బార్ కౌన్సిల్ సభ్యులకు గాను 143 మంది అభ్యర్థులు పోటీలో నడుస్తున్నారన్నారు అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని బార్ అసోసియేషన్‌లో ఈనెల 13న ఎన్నికలు జరగనున్నాయని తెలిపారు.

బాపట్ల జిల్లా వార్త



## ప్రభుత్వ వైద్యశాలలో మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభం



రేపల్లె, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలలో బుధవారం మినరల్ వాటర్ ప్లాంట్,వాషింగ్ మిషన్‌లను రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరుడు రేపల్లె నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు అనగాని శివప్రసాద్,దాత అన్నం మురళీ,కెనరా బ్యాంకు మేనేజరు భార్గవ్,హెచ్‌డీఎస్ కమిటీ తరపున డాక్టర్ ముమ్ములనేని రమేష్‌లు ప్రారంభించారు.ప్రభుత్వ వైద్యశాలలోని రోగుల కోసం బ్లూస్టార్ మినరల్ వాటర్ ఆర్‌ఓ ప్లాంట్ ఏర్పాటైంది.10 కిలోల సామర్థ్యం కలిగిన ఎల్‌జి వాషింగ్ మిషన్‌ను ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా దాతలను రేపల్లె ప్రభుత్వ వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ పృథ్వీ గణేష్ ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో వైద్యులు,వైద్య సిబ్బంది,కూటమి పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## ప్రతిభావంతుల అభ్యున్నతికి కృషి చేయాలి



రేపల్లె, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త: విభిన్న ప్రతిభావంతుల అభ్యున్నతి కోసం కృషి చేయాలని ఎక్సలెన్స్ లెర్నింగ్ ఫౌండర్,సిఇఓ డాక్టర్ జినో ఆరుషి అన్నారు.బుధవారం పట్టణంలోని భవిత కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన విభిన్న ప్రతిభావంతులు,వారి తల్లిదండ్రులతో సమావేశమయ్యారు.వైకల్య సమస్య శరీరానికి మాత్రమేనని మనసుకు కాదని చెప్పారు.వీరిని ఉన్నత స్థాయికి తీసుకువెళ్లాలని ఆయన సూచించారు.జిల్లా స్థాయిలో విభిన్న ప్రతిభావంతులకు జరిగిన చిత్రలేఖనం పోటీలలో విజయం సాధించిన హేమశ్రీని అభినందించారు.ఈ కార్యక్రమంలో సహిత విద్య జిల్లా కో ఆర్డినేటర్ ఎం.జ్యోత్స్న,రిసోర్స్ పర్సన్స్ సుఖన్య,ఎన్.అనూరాధ,సిబ్బంది సీతామహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల ఆరోగ్యానికి ప్రభుత్వం పెద్దపీట

నగరం, ఫిబ్రవరి11,ప్రభాతవార్త: ప్రజల ఆరోగ్యానికి లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని టీడీపీ నాయకులు అనగాని శివప్రసాద్ అన్నారు. స్థానిక మండల పరిధిలోని కారంకివారిపాలెంలో ఆరోగ్యకేంద్ర భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం



ప్రజల ఆరోగ్యానికి పెద్దపీట వేస్తుందని, గ్రామాలలోఆరోగ్యకేంద్రాలు,రోడ్లు,జల జీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటికి త్రాగునీరు అందిచడమే లక్ష్యంగా ప్రభుత్వాలు పనిచేస్తున్నాయన్నారు.ప్రభుత్వం అధికారంలోకి వచ్చినానాటి నుండి ప్రజా సంక్షేమమే ధ్యేయంగా అడుగులు వేస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కృష్ణ పశ్చిమ డెల్టా ప్రాజెక్టు కమిటి చైర్మన్ పంతాని మురళి,రేపల్లె నియోజకవర్గ జనసేన పీఒసి మత్తి భాస్కర్,ఎంపీడీవో బొర్రా శ్రీనివాసరావు, తహశీల్దార్ నాంచారయ్య, మాజీ ఎంపీపీ విచారపు వీరయ్య,లుక్కా గుడారంకయ్య, పిన్నిబోయిన చింతారావు, నాయకులు ,అధికారులు,ప్రజలు తదితరులు పాల్గోన్నారు.

## కష్టాల్లో ఉన్నవారికి నేనున్నా..

### భరోసా ఇచ్చిన కలెక్టర్ వినోద్ కుమార్

కర్లపాలెం, ఫిబ్రవరి 11,ప్రభాతవార్త: పేదరికం,కష్టాల్లో ఉన్నవారికి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, ఏ సమస్య



వచ్చినా నేరుగా తన దృష్టికి తీసుకురావచ్చని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ భరోసానిచ్చారు. బుధవారం కర్లపాలెం మండలం చింతాయపాలెం పంచాయతీ రాజ్యలక్ష్మి సమీపంలో నివాసం ఉంటున్న యానాది కుటుంబాలను ఆయన సందర్శించారు. ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన నిరుపేద నక్కా నాగేశ్వరరావు కుటుంబాన్ని కలెక్టర్ పరామర్శించి, వారి దీనస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చేపల వేట, ఎలుకలు పడుతూ రోజుకు రూ.300 నుంచి రూ.400 సంపాదిస్తూ కుటుంబాన్ని పోషించే నాగేశ్వరరావు మృతితో ఆ కుటుంబం వీధిన పడిందన్నారు.తండ్రి మరణంతో విలపిస్తున్న కుమారుడు నాగేంద్రబాబును, ఇతర కుటుంబ సభ్యులను ఓదార్చారు. నాగేశ్వరరావుకు గుండెపోటు వచ్చిన సమయంలో సరైన రవాణా

-గుండెపోటుతో మృతి చెందిన నాగేశ్వరరావు కుటుంబానికి పరామర్శ
-యానాది కాలనీలో పర్యటన.. తక్షణ సాయం అందజేత
-నివాస స్థలాలు, గృహాలు మంజూరు చేయాలని అధికారులకు ఆదేశం

సౌకర్యం లేక ద్విచక్ర వాహనంపై ఆసుపత్రికి తరలించాల్సి వచ్చిన వైనాన్ని కుటుంబ సభ్యులు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. చదువుకుంటున్న కుమారుడికి, భార్యకు అండగా ఉంటామని ఆయన హామీ ఇచ్చారు.నిత్యవసర సరుకులు, ఒక బస్తా బియ్యం, కూరగాయలు,దుప్పట్లు, దుప్పట్లు, రగ్గులు, కిచెన్ కిట్లు,తాత్కాలిక నివాసం కోసం టార్పాలిన్ పట్టలను కలెక్టర్ స్వయంగా పంపిణీ చేశారు. అంతేకాకుండా, అక్కడ నివసిస్తున్న మరో నాలుగు యానాది కుటుంబాలకు కూడా కిచెన్ కిట్లు, దుప్పట్లు, పట్టలను అందజేశారు. నాగేశ్వరరావు మరణ ధ్రువీకరణ పత్రాన్ని అక్కడికక్కడే కుటుంబ సభ్యులకు అందించారు. బాధితురాలికి తక్షణమే వితంతు పింఛన్ మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు. కాల్వ గట్టుపై గుడిసెల్లో నివసిస్తున్న ఈ కుటుంబాలకు శాశ్వత పరిష్కారం చూపేలా నివాస స్థలాలు, పక్కా గృహాలు మంజూరు చేయాలని సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలోఆర్డీఓ పి. గ్లోరియా, జిల్లా ఎస్టీ సంక్షేమ శాఖ అధికారి అబ్బులు, తహసీల్దార్ శ్రీదేవి .ఇతర రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## చేనేత పరిశ్రమ సంక్షేమానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి : బాలాజీ

భట్టిప్రోలు(రేపల్లె),ఫిబ్రవరి11, ప్రభాతవార్త: సమస్యలతో సతమతమవుతున్న చేనేత రంగం సంక్షేమానికి శాశ్వతమైన చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చేనేత కార్మిక సంఘం(ఎఐటియుసి) సహాయ కార్యదర్శి గొట్టుముక్కల బాలాజీ గుర్తుచేశారు. బుధవారం భట్టిప్రోలులోని చేనేతవాడలలో పర్యటించి ఈ నెల 22వ తేదీ మంగళగిరిలో నిర్వహించే చేనేత గర్జన కార్యక్రమానికి సంబంధించిన గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బాలాజీ మాట్లాడుతూ చేనేతల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చేనేత సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో మంగళగిరి నేతన్న సర్కిల్ వద్ద నిర్వహించే చేనేత గర్జన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలన్నారు. మంగళగిరి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయం గాలిగోపురం వద్ద నుంచి నూతన సర్కిల్ వరకు ప్రదర్శన నిర్వహిస్తామని చెప్పారు. చేనేత కార్మికులు,సహకార సంఘాలు,మాస్టర్ వీవర్స్,వ స్త్ర విక్రయదారులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో చేనేత కార్మికులకు ఇచ్చిన హామీలను పాలకులు నెరవేర్చాలన్నారు. సహకార సంఘాలలో నిల్వ ఉన్న చేనేత వస్త్రాలను ఆప్కో ద్వారా కొనుగోలు




చేయించాలన్నారు. నేత కార్మికులకు నెలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సౌకర్యాన్ని అమలులోకి తేవాలని ఆయన కోరారు. చేనేత మహాగర్జన ఐక్య కార్యాచరణ కమిటీ నాయకుడు మురుగుడు సత్యనారాయణ మాట్లాడుతూ నేతన్న భరోసా పథకం ద్వారా మగ్గం ఉన్న ప్రతి ఒక్కరితో పాటు చేనేత ఉత్పత్తుల వారికి రూ.25 వేలు వంతున మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. చేనేత కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నిర్వహించే చేనేత గర్జన కార క్రమానికి చేనేత కార్మికులు భారీగా మంగళగిరికి తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బట్టు నాగమల్లేశ్వరరావు, కనకదుర్గమ్మ, సంగాబత్తుల గోపాలరావు, చేనేత కార్మికులు పాల్గొన్నారు.

## సేవా కార్యక్రమాలలో స్వచ్ఛంద సంస్థలు చురుకుగా పాల్గొనాలి

రేపల్లె, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త: ప్రజా సేవా కార్యక్రమాలలో స్వచ్ఛంద సంస్థలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరుడు రేపల్లె నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ



సీనియర్ నాయకుడు అనగాని శివప్రసాద్ అన్నారు. బుధవారం రేపల్లె ప్రభుత్వ వైద్యశాల కమిటీ హాలులో 50 మంది క్షయ రోగులకు చీరాల వాడరేవు ప్రాంతానికి చెందిన రామానంద ట్రస్ట్ సమకూర్చిన పౌష్టికాహార కిట్స్‌ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అనగాని శివప్రసాద్ మాట్లాడుతూ సేవా కార్యక్రమాలకు సంబంధించి శ్రీ రామానంద సరస్వతి స్వామీజీ ఆశీస్సులు ఉండటం సంతోషమన్నారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ల ఆధ్వర్యంలో జరుగుతున్న సేవా కార క్రమాలు అభినందనీయమని శివప్రసాద్ తెలిపారు. రేపల్లె ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఛైర్మన్ డాక్టర్ వసంతం వీరరాఘవయ్య మాట్లాడుతూ ప్రతి నెలలో రామానంద ట్రస్ట్ ఆధ్వర్యంలో రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా క్షయ రోగులకు పౌష్టికాహారం అందజేస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఐఎంఎ అధ్యక్షుడు డాక్టర్ ఎన్.బి.రాజేంద్రప్రసాద్, హాస్పిటల్ డెవలప్‌మెంట్ కమిటీ సభ్యుడు డాక్టర్ ముమ్మలనేని రమేష్, వేణు, కె.డబ్ల్యూడి ఛైర్మన్ పంతాని మురళీధరరావు, మత్తి భాస్కరరావు, గుర్రం మురహరిరావు, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మేకా రామకృష్ణ, వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ పృథ్వీ గణేష్, డాక్టర్ చైతన్య, ఎన్‌టిఇపి అడిషనల్ డిఎంహెచ్‌వో డాక్టర్ సోమలా నాయక్, డిపిసి ప్రపుల్లత, పిపిఎం కార్తీక్, ఎస్‌టిఎస్ జి.వెంకటేశ్వరరావు, హెచ్ఎస్ జి.చక్రధర్, టిబిహెచ్‌వి శ్రీధర్, గాలిబ్, అన్నపూర్ణ, కరీముల్లా, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## గోవాడలో శివరాత్రి ఉత్సవాలకు పటిష్ఠ భద్రత

-భక్తులకు ఇబ్బంది కలగకుండా ఏర్పాట్లు చేయాలి
-మహిళలు, వృద్ధులకు ప్రత్యేక క్యూలైన్లు
-సీసీ కెమెరాలు, డ్రోన్లతో నిఘా
జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్

బాపట్ల. ఫిబ్రవరి 11. ప్రభాతవార్త: మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని అమర్తలూరు మండలం గోవాడలోని ప్రసిద్ధ శ్రీ బాల కోటేశ్వర స్వామి క్షేత్రానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని బాపట్ల జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఆదేశించారు. బుధవారం ఆయన గోవాడ ఆలయాన్ని సందర్శించి, క్షేత్ర పరిసరాలను, క్యూలైన్లను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించి



పలు సూచనలు చేశారు. భక్తుల సౌకర్యమే పరమావధి అని అన్నారు. ఈ నెల 14 నుండి 18 వరకు జరిగే శివరాత్రి ఉత్సవాలకు సుమారు 1.5 లక్షల మంది భక్తులు తరలివచ్చే అవకాశం ఉందన్నారు. మహిళలు, వృద్ధులు, విభిన్న ప్రతిభావంతుల కోసం ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. 13వ తేదీ సాయంత్రం లోపు బారికేడ్లు, లైటింగ్ వంటి అన్ని సౌకర్యాలు పూర్తి కావాలని ఆదేశించారు. వాహనాల రద్దీని దృష్టిలో ఉంచుకుని ద్విచక్ర, నాలుగు చక్రాల వాహనాలు మరియు ఆర్టీసీ బస్సులకు విడివిడిగా పార్కింగ్ ఏర్పాటు చేయాలన్నారు. ఆలయ పరిసరాల్లో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఆధునిక సాంకేతికతను వినియోగిస్తున్నామన్నారు. 2 నుండి 5 కిలోమీటర్ల మేర నిఘా ఉంచే డ్రోన్లను, అదనపు సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. భక్తులకు ఎప్పటికప్పుడు సమాచారం అందించేందుకు పబ్లిక్ అడ్రస్ సిస్టమ్, దారి చూపే సైన్ బోర్డులు అందుబాటులో ఉంచాలన్నారు. ఆధ్యాత్మికత ఉట్టిపడేలా ఉత్స వాలుశివరాత్రి ఉత్స వాల్లో సాంస్కృతిక కార్యక్రమాలు ఆధ్యాత్మికతను ప్రతిబింబించేలా ఉండాలి. ఎక్కడా అశ్లీలతకు తావుండకూడదు అని హెచ్చరించారు. అత్యవసర వైద్య సేవల కోసం హెల్త్ సెంటర్లు, అంబులెన్సులను సిద్ధంగా ఉంచాలని వైద్య శాఖను ఆదేశించారు. వాహనదారులు అతివేగంగా ప్రయాణించి ప్రమాదాల బారిన పడకూడదని, హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని జిల్లా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ పర్యటనలో ఎస్పీతో పాటు రేపల్లె డీఎస్పీ శ్రీనివాసరావు, ఆర్డీఓ రామలక్ష్మి, దేవాదాయ అసిస్టెంట్ కమిషనర్ నాగయ్య, ఆలయ చైర్మన్ రమేష్, ఈఓ విఠల్ శ్రీనివాస్ వర్మ, స్థానిక సర్పంచ్ మరియు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు అనగాని శంకుస్థాపన

రేపల్లె, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త: రేపల్లె నియోజకవర్గ ప్రజల సంక్షేమాన్ని మంత్రివర్యులు అనగాని సత్యప్రసాద్ కోరుకుంటున్నారని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు అనగాని శివప్రసాద్ చెప్పారు. మండలంలోని గుడ్డికాయలంకలో జలజీవన్ మిషన్ పథకం నిధులతో వాటర్ ట్యాంకు నిర్మాణానికి రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరుడు, రేపల్లె నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు అనగాని శివప్రసాద్ బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతూ రేపల్లె నియోజకవర్గ అభివృద్ధికి అవసరమైన నిధులను మంత్రి అనగాని సత్యప్రసాద్ మంజూరు చేయిస్తున్నారని వెల్లడించారు. గుడ్డికాయలంకలో గోకులం షెడ్‌ను అనగాని శివప్రసాద్ ప్రారంభించారు. రేపల్లె మండలంలోని కారుమూరు, పెనుమూడి గ్రామాలలో వాటర్ ట్యాంక్‌ల నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో కెడబ్ల్యూడి ప్రాజెక్టు కమిటీ ఛైర్మన్ పంతాని మురళీధరరావు, రేపల్లె నియోజకవర్గం జనసేన పిఒసి మత్తి భాస్కర్, తహశీల్దార్ ఎం.శ్రీనివాసరావు, రేపల్లె మండల జనసేన పార్టీ అధ్యక్షుడు రేపల్లె జానకీ రామయ్య, యరగళ్ళ శ్రీనివాసరావు, యరగళ్ళ వీరయ్య, దాసరి ముని సుబ్బారావు, ప్రజలు పాల్గొన్నారు.

## ఘంటసాల సంగీత సేవలు చిరస్మరణీయం

రేపల్లె, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త: తెలుగు సినీ సంగీతంలో ఘంటసాల వెంకటేశ్వరరావు అందించిన సేవలు చిరస్మరణీయమని రేపల్లె రసాలయ కళాసమితి కార్యదర్శి కోడె గౌరీశంకర్ అన్నారు. బుధవారం పట్టణంలోని శ్రీ రామకృష్ణ విద్యానిలయంలో ఘంటసాల వెంకటేశ్వరరావు 52వ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఘంటసాలకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కోడె గౌరీశంకర్ మాట్లాడుతూ ప్రపంచంలోనే ఘంటసాల స్వర



మాధుర్యం, భావప్రకటన, పద స్పష్టత వంటి లక్షణాలు తెలుగు సంగీతానికి గుర్తింపుతెచ్చాయన్నారు. ప్రతి ఒక్కరి మనసును హత్తుకునేలా ఘంటసాల ఆలపించిన పాటలు ఆణిముత్యాలని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కె.జగన్మోహనరావు, కె.నటరాజ్, పివికె సాంబశివరావు, అన్నవరపు శ్రీనివాసరావు, టి.మల్లికార్జునరావు, వి.మస్తాన్‌రావు, ఉపాధ్యాయులు మౌనిక, రమాదేవి, కవిత, సుజని, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు అందుబాటులో ఆధార్ సేవలు



భట్టిప్రోలు(రేపల్లె), ఫిబ్రవరి 11, ప్రభాతవార్త: భట్టిప్రోలు పంచాయతీ పరిధిలోని అద్దేపల్లి సచివాలయంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆధార్ సెంటరు నుంచి ప్రజలు సేవలు పొందవచ్చని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా చెప్పారు. బుధవారం ఆయన మాట్లాడుతూ వేమూరు నియోజకవర్గ శాసనసభ్యుడు నక్కా ఆనందబాబు ద్వారా బాపట్ల జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్ళగా ఆధార్ కేంద్రాన్ని మంజూరు చేశారని వివరించారు. భట్టిప్రోలు, పరిసర మండలాల ప్రజలు అద్దేపల్లి సచివాలయంలోని ఆధార్ సెంటర్ ద్వారా సేవలు పొందవచ్చు నన్నారు. ఆధార్‌లోని మార్పులు, చేర్పులు, బయోమెట్రిక్ అప్డేట్ తదితర సేవలను వినియోగించుకోవాలని సాయిబాబా కోరారు.

## దేవుణ్ణి అడ్డం పెట్టుకుని రాజకీయాలు చేయవద్దు



నిజాంపట్నం, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త: దేవుణ్ణి అడ్డంపెట్టుకుని రాజకీయాలు చేయటం కూటమి ప్రభుత్వం మానుకోవాలని వైకాపా రాష్ట్ర కార్యదర్శి వై మదన్‌మోహన్ గౌడ్ అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ తిరుపతి లడ్డూలో జంతువుల కొవ్వు కలవలేదని నివేదిక వచ్చిన తర్వాత హిందువుల మనోభావాలు దెబ్బతినేలా తప్పుడు ప్రచారాలు చేయటం తగదన్నారు. తమ ప్రభుత్వ హాయంలో ఎవరికీ కాంట్రాక్టు ఇవ్వలేదన్నారు. కూటమి ప్రభుత్వం అసత్య ప్రచారాలు ఆపి ప్రజల కోసం పనిచేయాలన్నారు.

## ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

చెరుకుపల్లి, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త : ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ కొడాలి పాపారావు, శ్రీమతి రాజారత్నం దంపతుల జ్ఞాపకార్థం ఈనెల 18, 19 తేదీల్లో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు వైద్యులు ఆచంట శ్రీనాథ్ బుధవారం లో తెలిపారు. మండలంలోని గూడవల్లి గ్రామం కళ్యాణ మండపంలో బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ మరియు రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ సౌజన్యంతో నిర్వహించే ఈ వైద్య శిబిరాన్ని చెరుకుపల్లి, చుట్టుప్రక్కల ప్రాంతాల్లోని వారు సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. శిబిరంలోవైద్య పరీక్షలు చేయించుకోవాలనుకునేవారు చెరుకుపల్లి లోని డాక్టర్ పాపారావు హస్పటల్లో లేదా 9866409616 నంబర్ కు ఫోన్ చేసి వివరాలు తెలియపరిచి నమోదు చేయించుకోవాల్సిందిగా తెలిపారు.

## పంట సస్యరక్షణ చర్యలు పట్ల వ్యవసాయ అధికారుల సూచనలు పాటించాలి


చెరుకుపల్లి, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త: రైతులు పండించే పంటల సస్యరక్షణ చర్యల్లో అధికారుల సూచనలు పాటించాలని మండల వ్యవసాయ అధికారి ఫరూక్ అన్నారు. బుధవారం కనగాల రైతు సేవా కేంద్రం పరిధిలో




పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు. నేలను బట్టి ఏ ఏ పంటలు ఏ కాలంలో సాగు చేయాలి, పైరు సాగు పట్ల రైతులు లాభసాటి విధానంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రభుత్వం రైతులకు కల్పిస్తున్న సబ్సిడీలు ,మార్కెటింగ్ సౌకర్యాలను ఆయన వివరించారు. కార్యక్రమంలో ఐ సి ఆర్ పి సిబ్బంది, గ్రామ వ్యవసాయకులు సిహెచ్ సుమ, ఉయ్యూరు వెంకట శివకృష్ణ గ్రామస్తులు ,రైతులు, పలువురు పాల్గొన్నారు.

## దీనదయాళ్ సేవలు చిరస్మరణీయం

రేపల్లె, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త: భారతీయ జనతా పార్టీ ఆవిర్భావంలో ప్రముఖ పా త్ర పోషించిన పండిట్ దీనదయాళ్



ఉపాధ్యాయ సేవలు చిరస్మరణీయమని రేపల్లె బిజెపి పట్టణ అధ్యక్షుడు వాకా శివరాం ప్రసాద్ అన్నారు. బుధవారం పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ వర్ధంతి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ సిద్ధాంతాలను, మానవతా విలువలను పరిరక్షించార న్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి అన్నం సాయి ప్రసాద్, ఎం.సురేష్, పిన్ని సాంబశివరావు, విహెచ్. కిషోర్, బేతపూడి వెంకటేశ్వరరావు, బోయిన ఉయ్యూరు, ఎస్. రాజు, ఎస్. సుందరయ్య పాల్గొన్నారు.

## మహాశివరాత్రికి రామేశ్వరాలయం ఏర్పాట్ల పై అధికారుల సమీక్ష సమావేశం

తెనాలి మున్సిపాటీ, ఫిబ్రవరి11,(ప్రభాతవార్త): రాబోయే మహాశివరాత్రి పండుగ సందర్భంగా, పట్టణంలోని గంగానమ్మపేటలో వేంచేసిన శ్రీ పర్వతైవర్దని సమేత శ్రీ రామేశ్వరస్వామి వారి దేవస్థానం నందు,పండుగ ఏర్పాట్లపై బుధవారం మండల తహసిల్దార్ కెవి.గోపాలకృష్ణ,మున్సిపల్ కమిషనర్ రామ అప్పలనాయుడు ఆలయ కార్యనిర్వహణాధికారి రమణకుమారితో సమీక్షా సమావేశం నిర్వహించారు.



మహాశివరాత్రి పండుగ సందర్భంగా భక్తులకు క్యూలైన్ల ఏర్పాట్ల పై చర్చించారు. ఉత్స వాలవేళ భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. పారిశుద్ధం, తాగునీటి సౌకర్యాలపై ముందస్తుగానే ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మహాశివరాత్రి పర్వదినం మరుసటి రోజు నిర్వహించే రథయాత్ర నిర్వహణ గురించి పలు సూచనలు చేశారు. అధికారులు సమన్వయంతో భక్తుల సౌకర్యాలపై దృష్టిపెట్టి ఆలయరద్దీని క్రమబద్ధీకరించేందుకు, అవసరమైతే వాలంటీర్లను ఉపయోగించుకోవాలని సూచించారు.

## ఘనంగా ఘంటసాల వర్ధంతి

భట్టిప్రోలు(రేపల్లె), ఫిబ్రవరి 11, ప్రభాతవార్త: స్వామి వివేకానంద విగ్రహ కమిటీ ఆధ్వర్యంలో గానగంధర్వుడు, మధుర గాయకుడు, స్వాతంత్ర్య సమర యోధుడు ఘంటసాల వెంకటేశ్వరరావు వర్ధంతిని బుధవారం భట్టిప్రోలు మినీట్యాంక్ బండ్ వద్ద నిర్వహించారు. ఘంటసాల విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఘంటసాల జీవిత విశేషాలను స్మరించుకున్నారు. 3 దశాబ్దాలకు పైగా 10 వేల చలనచిత్ర, భక్తి, లలిత గీతాలను ఆలపించిన గాన గంధర్వుడు ఎప్పటికీ ప్రజల మదిలో నిలిచిపోతారని వక్తలు అభిప్రాయ పడ్డారు. ఈ కార్యక్రమంలో చందులూరి రామ కోటేశ్వరరావు, ఉమావ ఎహేశ్వరరావు, రావూరి సత్యనారాయణ మూర్తి, చిదంబరం, జిలాని, శివప్రసాద్, ఎన్.వెంకటేశ్వరరావు, రాజా పాల్గొన్నారు.

## జీవనోపాధి లక్ష్యాలు నెరవేరాలి

భట్టి ప్రోలు(రేపల్లె), ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:ప్రాజెక్టు ప్రాధాన్యత అంశాలలో భాగంగా ఎస్‌హెచ్‌జి బ్యాంకు రుణాలు, స్త్రీనిధి రుణాలు, ఉన్నతి రుణాలు, సామాజిక పెట్టుబడి నిధి, జీవనోపాధి రుణాల లక్ష్యాలకు అనుగుణంగా పంపిణీ జరగాలని ఎపిఎం శ్రీమన్నారాయణ అన్నారు. బుధవారం జరిగిన భట్టిప్రోలు మండల మహిళల సమాఖ్య కార్యనిర్వాహక సమావేశానికి కార్యదర్శి కట్టా జ్యోతి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా శ్రీమన్నారాయణ మాట్లాడుతూ అక్షర ఆంధ్ర, సంస్థాగత నిర్మాణంలో భాగంగా క్రమం తప్పకుండా చిన్న సంఘాలు, గ్రామ సంఘాల సమావేశాలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిసిలు, మండల సమాఖ్య కార్యనిర్వాహక సభ్యులు, వివోఏలు పాల్గొన్నారు.

## పేద రైతులకు పట్టాదారు పుస్తకాలు పంపిణీ చేయాలి

భట్టిప్రోలు(రేపల్లె), ఫిబ్రవరి 11, ప్రభాతవార్త: రాష్ట్రంలోని పేద రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలను పంపిణీ చేయాలని ఆంధ్రప్రదేశ్ జనతా ఎస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు తాతా సాయిబాబు కోరారు. బుధవారం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ స్పందించి రెవెన్యూ అధికారులతో పట్టాదారు పాసుపుస్తకాలను పంపిణీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. రెవెన్యూ అధికారులు జాప్యం చేయడం విచారకరమని తాతా సాయిబాబు ఆందోళన వ్యక్తం చేశారు.

## వివాహిత ఆత్మహత్య

రేపల్లె, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త: భార్య, భర్తల మధ్య గొడవల కారణంగా విసుగు చెందిన వివాహిత బుధవారం తెల్లవారుజామున ఇంట్లో ఫ్యాన్‌కు చీరతో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఉదంతమిది. రేపల్లె పోలీసుల కథనం ప్రకారం నగరం మండలంలోని వెనిగళ్ళవారిపాలెంకు చెందిన కట్ట సోమమ్మ(38)కు 20 సంవత్సరాల క్రితం వెంకటస్వామితో వివాహం జరిగింది. వీరికి ఇరువురు మగపిల్లలు జన్మించారు. కొంత కాలంగా రేపల్లెలోని జగనన్న కాలనీలో నివసిస్తున్నారు. భార్య భర్తలైన సోమమ్మ, వెంకటస్వామి మధ్య గొడవలు జరుగుతూ వచ్చాయి. ఈ నేపథ్యంలో సోమమ్మ ఆత్మహత్య చేసుకుంది. మృతురాలి తల్లి నాంచారమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు.

12-2Pg 9_12-2Pg5.qxd 11/Feb/26 10:57 PM Page 1





# జనగణమనకు ముందే వందేమాతరం.. ఆలాపన

## కేంద్ర ప్రభుత్వం ఆదేశం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11:** జాతీయ గేయం వందేమాతరంఆలపించే విషయంలో కేంద్ర హోం శాఖ కీలక ఆదేశాలు జారీ చేసింది. ఇకపై ప్రతి పాఠశాలలో తప్పనిసరిగా జాతీయ గేయం వందేమాతరం ఆలపించాలని ఆదేశించింది. జాతీయ గీతం జనగణమన పాడటానికి ముందు వందేమాతరం కూడా పాడాలని ఆదేశించింది. బుధవారం ఉదయం తాజా ఆదేశాలు జారీ చేసింది. ఈ ఆదేశాల ప్రకారం వందేమాతరం ఆలపించేటప్పుడు అందరూ తప్పనిసరిగా నిలబడాలి. గేయంలోని ఆరు చరణాల్ని ఆలపించాల్సిందే. వీటిలో కాంగ్రెస్ 1937లో తొలగించిన నాలుగు చరణాలు కూడా ఉన్నాయి. వాటిని కూడా ఆలపించాలి. గతంలో నెహ్రూ ఆధ్వర్యంలో సెక్యులర్ అంశాలను సాకుగా చూపి, ముస్లిం లీగ్ అభ్యంతరాల మేరకు గేయంలోని నాలుగు చరణాలను తొలగించారు. ఇప్పుడు ఎన్డీయే ప్రభుత్వం వాటిని కూడా తిరిగి చేర్చింది. ఈ అంశంపై గత ఏడాది కాంగ్రెస్, బీజేపీ మధ్య మాటలయుద్ధం నడిచింది. తాజా మార్గదర్శకాల ప్రకారం సినిమా హాళ్లలో వందేమాతరం ప్లే చేయాల్సిన అవసరం లేదు. అలాగే థియేటర్లలో లేదా న్యూస్ రీల్స్‌లో ఈ గేయం ప్లే అవుతుంటే నిలబడాల్సిన అవసరం లేదు. ఇలాంటి చోట్ల ఎక్కువ మంది నిలబడటం వల్ల కార్యక్రమానికి ఆటంకం కలగడం, అలాగే శాంతి భద్రతల సమస్యను దృష్టిలో ఉంచుకుని తాజా ఆదేశాలిచ్చింది. వందేమాతరం ఆలపించడానికి మూడు నిమిషాల 10 సెకండ్ల సమయం పడుతుందని కేంద్రం వెల్లడించింది. ప్రభుత్వ అధికారిక కార్యక్రమాలు అయినటువంటి రాష్ట్ర వేడుకలు, పౌర సన్మానాలు, రాష్ట్రపతి పర్యటన, గవర్నర్లు, లెఫ్టినెంట్ గవర్నర్లు, మంత్రులు పాల్గొనే వేడుకలు, జాతీయ పతాకావిష్కరణ వంటి కార్యక్రమాల సందర్భంగా ఇకపై వందేమాతరం ఆలపించాలి. ఇప్పటికే పద్మ వంటి కేంద్ర అవార్డులు ప్రదానం చేసే వేడుకల్లో ఈ గేయాన్ని ఆలపిస్తున్నారు. ఈ నిబంధనలు అతిక్రమించి జాతీయ గేయాన్ని అవమానిస్తే వారికి గరిష్టంగా మూడేళ్ల వరకు జైలు శిక్ష విధించే అవకాశం ఉంది. వందేమాతరం గేయాన్ని 1875లో బంకించంద్ర ఛటర్జీ రచించారు. తర్వాత దీన్ని ఆయనే తన ఆనంద్ మఠ్ అనే నవలలో భాగం చేశారు. ఈ గేయాన్ని రచించి 150 ఏళ్లు పూర్తైన సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తోంది. దీనిలో భాగంగానే తాజా ఆదేశాలిచ్చింది.

## కెనడా స్కూలులో కాల్పులు

### 10 మంది మృతి, 25 మందికి గాయాలు



**ఒట్టావా, ఫిబ్రవరి 11:** కెనడాలోని బ్రిటీష్ కొలంబియాలో కాల్పుల ఘటన జరిగింది. ఆ కాల్పుల్లో 10 మంది మృతిచెందారు. మరో 25 మంది గాయపడ్డారు. కాల్పులకు తెగించిన వ్యక్తిని ఓ మహిళగా గుర్తించారు. ఆమెకు బ్రౌన్ కలర్ జట్టు ఉన్నట్లు రాయల్ కెనిడియన్ మోంటెడ్ పోలీసులు వెల్లడించారు. కాల్పులు జరిపిన తర్వాత స్కూల్ పరిసరాల్లోనే ఆమె ఆత్మహత్యకు పాల్పడినట్లు పోలీసులు భావిస్తున్నారు. స్కూల్‌లోనే ఆరుగురి మృతదేహాలను గుర్తించారు. ఆస్పత్రికి తీసుకెళ్తున్న సమయంలో ఓ వ్యక్తి మరణించాడు. ఆ స్కూల్ కమ్యూనిటీ వద్ద ఉన్న ఓ ఇంట్లో మరో ఇద్దరి మృతదేహాలను గుర్తించారు. టంబ్లర్ రిడ్జ్ సెకండరీ స్కూల్‌లో కాల్పుల ఘటన జరిగినట్లు పోలీసులు వెల్లడించారు. ఫైరింగ్ ఘటనలో రెండో షూటర్ ఉన్నారేమో అన్న అనుమానాలు పోలీసులు వ్యక్తం చేశారు. బాధితుల సంఖ్య కూడా పెరిగే అవకాశం ఉందన్నారు. టంబ్లర్ బ్రిడ్జ్ పట్టణంలో సుమారు 2500 మంది జనాభా ఉంటారు. అయితే ఈ ఘటన నేపథ్యంలో అక్కడ భద్రతను పెంచారు. స్కూల్‌ను వారం రోజుల పాటు మూసివేస్తున్నట్లు ప్రకటించారు. ఘటన జరిగిన సమయంలో స్కూల్‌లో సుమారు వంది మంది ఉన్నారు. వారిలో విద్యార్థులు, సిబ్బంది ఉన్నారు. అయితే వాళ్లందర్నీ సురక్షిత ప్రదేశానికి తరలించినట్లు పోలీసులు చెప్పారు.

ఏ కారణం చేత ఆ మహిళా షూటర్ ఇంత దారుణానికి పాల్పడిందో అర్థం కావడం లేదని పోలీసులు చెబుతున్నారు. కాల్పులు జరుగుతున్న సమయంలో కొందరు విద్యార్థులు ప్రాణాలు రక్షించుకునే ప్రయత్నం చేశారు. టంబ్లర్ బ్రిడ్జ్‌లో జరిగిన షూటింగ్ ఘటన తమను కలిచివేసినట్లు కెనడా ప్రధాని మార్క్ కార్నే తెలిపారు. టంబ్లర్ రిడ్జ్ సెకండరీ స్కూల్‌లో సుమారు 175 మంది విద్యార్థులు ఉన్నట్లు ప్రభుత్వ వెబ్‌సైట్ ద్వారా తెలిసింది. వారంతా 7 నుంచి 12వ గ్రేడ్ విద్యార్థులు.

## ఆమె మాట్లాడిన తీరు బాగోలేదు.. అందుకే టారిఫ్‌లు పెంచా

### స్విస్ నేతపై యుఎస్ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్



**వాషింగ్టన్, ఫిబ్రవరి 11:** ప్రపంచవ్యాప్తంగా పలు దేశాలపై సుంకాల మోత మోగిస్తోన్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. స్విట్జర్లాండ్‌పై టారిఫ్‌లు పెంచడం వెనక విచిత్రమైన కారణాన్ని చెప్పారు. ఆ దేశానికి చెందిన నేత మాట్లాడిన తీరు తనకు నచ్చలేదని.. అందుకే అదనంగా మరో 9 శాతం పెంచానని చెప్పారు. ఓ మీడియా సంస్థ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. 'స్విట్జర్లాండ్‌పై 30 శాతం టారిఫ్‌లు విధించాను. అసలు ఆ మొత్తం చాలా తక్కువ. సుంకాల విధింపు తర్వాత నాకు ఒక ఎమర్జెన్సీ కాల్ వచ్చింది. ఆ దేశ ప్రధాని కాల్ చేశారని అనుకున్నాను అప్పుడు ఆ నేత మాట్లాడిన తీరు నాకు నచ్చలేదు. 'సర్.. మాది చాలా చిన్నదేశం. ఈ సుంకాలు మేం భరించలేం' అని అన్నారు. మీది చిన్నదేశమే అయినా అమెరికాతో జరుపుతోన్న వాణిజ్యంలో 42 బిలియన్ డాలర్ల మిగులు ఉందని చెప్పాను. అయినా మాది చిన్నదేశం అంటూ ఆమె పదేపదే అదే మాట చెప్పారు. నాకు ఆమె మాట్లాడిన తీరు నచ్చలేదు. అందుకే సుంకాలు తగ్గించడానికి బదులు.. 30 శాతం నుంచి 39 శాతానికి పెంచాను. ఎలాంటి సుంకాలు చెల్లించకుండా మా దేశానికి స్విస్ ఉత్పత్తులను ఎగుమతి చేస్తోంది' అని ట్రంప్ వ్యాఖ్యానించారు. స్విస్ ఫెడరల్ కౌన్సిల్ సభ్యురాలైన కరిన్ కెల్లర్ సట్టర్ నుంచి ఈ ఫోన్ కాల్ వచ్చింది. కొన్ని వారాల క్రితం కూడా దావోస్ వేదికగా ఈ ఐరోపా దేశాన్ని ఉద్దేశించి ట్రంప్ ఇదే తరహా వ్యాఖ్యలు చేశారు.

## డేకేర్ సెంటర్‌లో దుండగుడి కాల్పులు

### 34 మంది మృతి, వారిలో 23 మంది చిన్నారులు

**స్లోంకా, (థాయిలాండ్), ఫిబ్రవరి 11:** థాయ్‌లాండ్‌లో దారుణం చోటుచేసుకుంది. దక్షిణ థాయ్‌లాండ్‌లోని స్లోంకాలో ఓ డేకేర్ సెంటర్‌లో దుండుగులు విచక్షణారహితంగా కాల్పులకు తెగబడి 34 మందిని పొట్టనబెట్టుకున్నారు. మృతుల్లో 23 మంది చిన్నారులు ఉన్నట్టు గుర్తించారు. తుపాకులతో డే కేర్ స్కూల్‌లోకి చొరబడిన ఆగంతకులు కాల్పులకు పాల్పడ్డారు. దీంతో భయపడిపోయిన విద్యార్థులు, సిబ్బంది హాహాకారాలు చేస్తూ బయటకు పరుగులు తీశారు. ఇందుకు సంబంధించిన విజువల్స్ ప్రస్తుతం వైరల్‌గా మారాయి. హట్ యా స్కూల్‌లోకి బుధవారం మధ్యాహ్నం తుపాకితో 18 ఏళ్ల యువకుడు చొరబడి, కాల్పులు జరిపినట్టు పోలీసులు తెలిపారు. ఈ ఘటనలో పిల్లలు, సిబ్బంది సహా పలువురు గాయపడినట్టు తొలుత పోలీసులు ప్రకటించారు. స్థానిక కాలమానం ప్రకారం బుధవారం సాయంత్రం 4.45 గంటల ప్రాంతంలో జరిగినట్టు మీడియా కథనాలు వెలువడ్డాయి. ఎంత మంది చనిపోయారు, ఎందరు గాయపడ్డారనేది అధికారులు ఇప్పటి వరకూ ఎలాంటి ప్రకటన చేయలేదని తెలిపాయి. నిందితుడ్ని ఖేమ్‌గా గుర్తించినట్టు పేర్కొన్నాయి. ఈ ఘటన గురించి సమాచారం అందుకున్న పోలీసులు, భద్రతా సిబ్బంది అక్కడకు చేరుకున్నారు. అయితే, అప్పటికే నిందితుడు ఘటనా స్థలి నుంచి పరారయ్యాడని, దుండగుడు కాల్పులకు వినియోగించిన ఎం4 రైఫిల్.

# భారతమాతను అమ్మేశారు!

- ట్రేడ్‌డీల్‌పై కేంద్రాన్ని నిశితంగా విమర్శించిన రాహుల్ - ఎప్‌స్టీన్ ఫైల్స్‌పై కూడా ప్రతిపక్ష నేత విసుర్లు - బడ్జెట్‌లో కీలక రంగాలను విస్మరించారంటూ విమర్శలు - రాహుల్ ఆరోపణలను ఖండించిన కేంద్రమంత్రి హర్‌దీప్‌సింగ్ - అవగాహన లేకనే రాహుల్ మాటలు: కేంద్ర మంత్రి ప్రహ్లాద్‌జోషి







**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11:** భారత్– అమెరికా వాణిజ్య ఒప్పందంపై ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ తీవ్ర ఆరోపణలు చేశారు. భరతమాతను అమెరికాకు అమ్మేశారని, ఇది మీకు సిగ్గుగా అనిపించడం లేదా? అని ప్రధాని మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో రాహుల్ ధ్వజమెత్తారు. ప్రపంచ క్రమంలో అస్థిరత నెలకున్న వేళ భారత వ్యూహాత్మక ప్రయోజనాల విషయంలో కేంద్ర ప్రభుత్వం రాజీ పడిందని, వాణిజ్య ఒప్పందంతో భారత్‌కు అమెరికాకు అమ్మేసిందని రాహుల్ గాంధీ దుయ్యబట్టారు. బుధవారం లోక్‌సభలో బడ్జెట్‌పై ప్రసంగాన్ని రాహుల్‌గాంధీ ప్రారంభిస్తూ, ట్రేడ్ డీల్ అంశాన్ని ప్రస్తావించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "మీరు భారతదేశాన్ని అమ్మేశారని నేను అంటున్నాను. భరతమాతను అమ్మేయడం మీకు సిగ్గుగా అనిపించడం లేదా? మన తల్లి భారతమాతను అమ్మేశారు... ఆసక్తికరమైన విషయం ఏమిటంటే, సాధారణ పరిస్థితుల్లో దేశాన్ని ప్రధాన మంత్రి అమ్మరని నాకు తెలుసు. ఆయన భారత్‌ను ఎందుకు అమ్మేశారో తెలుసా? ఎందుకంటే వాళ్లు ఆయన గొంతు పిసుకుతున్నారు. ప్రధాని కళ్లలో మనం భయాన్ని చూడొచ్చు... ఇక్కడ రెండు విషయాలు ఉన్నాయి.. మొదటిది ఎప్‌స్టీన్ ఫైల్స్" అని రాహుల్ గాంధీ అన్నారు. "ఎప్‌స్టీన్ ఫైల్స్‌లో వ్యాపారవేత్త అనిల్ అంబానీ పేరుందని, మరి ఆయనను ఎందుకు జైల్లో పెట్టలేదు.. హర్దీప్ పూరిని కూడా నేను అడగాలనుకుంటున్నాను.. అతడ్ని ఎప్‌స్టీన్‌కు ఎవరు పరిచయం చేశారో నాకు తెలుసు" అని రాహుల్ వ్యాఖ్యానించారు.

ఈ సందర్భంగా అధికార పక్ష సభ్యులు లేచి రాహుల్ ప్రసంగాన్ని అడ్డుకున్నారు. ఇటు రాహుల్‌గాంధీకి మద్దతుగా ప్రతిపక్ష సభ్యులు లేచినిలబడి అధికార పక్ష సభ్యులకు దీటుగా నినాదాలు చేశారు. దీంతో కొద్దిసేపు గందరగోళం నెలకొంది. స్పీకర్ ఇరుపక్షాలకు సర్దిచెప్పి, పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. అనంతరం రాహుల్‌గాంధీ తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ, బడ్జెట్‌లో కీలక రంగాలను విస్మరించిందని విమర్శించారు. బడ్జెట్‌లో కేంద్ర బిందువుగా అదానీ కంపెనీ ఉంది. ఆ కంపెనీ చెప్పినట్టుగానే రక్షణ రంగ బడ్జెట్‌ను కూర్చారు అంటూ రాహుల్ గాంధీ ఆరోపణలు గుప్పించారు. ఇక ట్రేడ్ డీల్‌ను మరోమారు ప్రస్తావిస్తూ, ఒకవేళ, ఇండియా కూటమి. వాణిజ్య ఒప్పందంపై డొనాల్డ్ ట్రంప్‌తో చర్చలు జరిపి ఉంటే తమ వైఖరి ఏలా ఉండేదో రాహుల్ వివరించారు. విధా నాలను నిర్ణయించడంలో చంచల స్వభావానికి పేరుగాంచిన ట్రంప్‌తో వ్యవహరించడంలో భారత్ ఆదర్శంగా వ్యవహరిం చాల్సింది ఏంటి అనే దానిపై ఆయన మూడు అంశాలను ప్రధానంగా పేర్కొన్నారు. "ట్రంప్‌తో ఇండియా కూటమి వాణిజ్య ఒప్పందంపై చర్చలు జరిపి ఉంటే.. తాము ఏమి చేసే వాళ్లమో మీకు చెబుతాను.

ఇందులో అతి ముఖ్యమైన విషయం ఏంటంటే.. మీరు (ట్రంప్) మీ డాలర్‌ను రక్షించుకోవాలనుకుంటున్నారు.. మేము మీ స్నేహితులుగా అందుకు మిమ్మల్ని అభినందిస్తు న్నాము. మీ డాలర్‌ను రక్షించుకోవడానికి తాము మీకు సహాయం చేయాలనుకుంటున్నాం.. కానీ మీరు మీ డాలర్‌ను రక్షించుకోవాలనుకుంటే దానిని రక్షించగల అతిపెద్ద ఆస్తి భారతీయ ప్రజల వద్ద ఉందని దయచేసి గుర్తుంచుకోండి. మీరు ఈ డేటాను యాక్సెస్ చేయాలనుకుంటే, దయచేసి మీరు మాతో సమానంగా మాట్లాడాలని అర్థం చేసుకోండి. తాము మీ సేవకులమని అనుకోవద్దు అని చెప్పేవాళ్లమని రాహుల్ వ్యాఖ్యానించారు.

భారత్ అమెరికా మధ్యంతర వాణిజ్య ఒప్పందం ఏకపక్షంగా ఉందని, దీనివల్ల భారత రైతుల ప్రయోజనాలు దెబ్బతింటాయన్నారు. ఈ ట్రేడ్ డీల్ అమల్లోకి వస్తే, భారత మార్కెట్‌లోకి అమెరికా వ్యవసాయ ఉత్పత్తుల ప్రవాహం భారీగా పెరుగుతుందని రాహుల్ తెలిపారు.

### రాహుల్ ఆరోపణలు ఖండించిన కేంద్ర మంత్రి హర్దీప్ సింగ్ పూరీ

వివాదాస్పద అమెరికన్ వ్యాపారవేత్త జెఫ్రీ ఎప్‌స్టీన్‌తో సంబంధాలు ఉన్నాయంటూ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ చేసిన ఆరోపణలపై కేంద్ర మంత్రి హర్దీప్ సింగ్ పూరీ ఘాటుగా స్పందించారు. ఎప్‌స్టీన్ ఫైల్స్‌కు సంబంధించి తనపై వచ్చిన వార్తలపై ఆయన పార్లమెంటు వెలువల క్లారిటీ ఇచ్చారు. రాహుల్ గాంధీకి ఆరోపిణలు చేయడం అలవాటుగా మారిందని.. ఆయన కామెంట్స్ కేవలం వినోదం కోసం మాత్రమేనని ఎద్దేవా చేశారు. ఎప్‌స్టీన్‌తో భేటీ వెనుక అసలు నిజం ఎప్‌స్టీన్‌ను తాను కలిసిన మాట వాస్తవమేనని.. అయితే అది పూర్తిగా అధికారిక, అంతర్జాతీయ ప్రతినిధి బృందంలో భాగంగా జరిగిందని కేంద్ర మంత్రి హర్దీప్ సింగ్ పూరీ వివరించారు. రాహుల్ గాంధీ పార్లమెంటులో తన ప్రసంగం ముగియగానే వెళ్లిపోతారని, ఇతరుల మాటలు వినే ఓపిక ఆయనకు లేదని పూరీ విమర్శించారు. రాహుల్‌కు అవగాహన లేదు.. అందుకే ఇలా మాట్లాడుతున్నారు: కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషి లోక్‌సభలో కేంద్ర బడ్జెట్‌పై చర్చ సందర్భంగా ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలను కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి ఖండించారు. రాహుల్‌కు రాజ్యాంగ నియమాల గురించి తెలియదని.. ఏదైనా ఆరోపణలు చేసే ముందు వాటికి సంబంధించిన పూర్తి ఆధారాలను దగ్గరపెట్టుకొని మాట్లాడాలన్నారు. కేవలం రాజకీయ లబ్ధి కోసమే రాహుల్ బడ్జెట్ గురించి కాకుండా మిగతా విషయాల గురించి మాట్లాడుతున్నారని మండిపడ్డారు. కేవలం రాజకీయ లాభాల కోసం మాత్రమే సభలో రాహుల్ మాట్లాడారని.. అందుకే బడ్జెట్ గురించి తప్ప మిగతా అన్నింటిపై మాట్లాడారని చెప్పుకొచ్చారు.

## భారత్ ఆకాంక్షలను గౌరవిస్తాం..

### యుఎన్‌ఎస్‌సిలో శాశ్వత సభ్యత్వంపై చైనా సంచలన నిర్ణయం!



**బీజింగ్, ఫిబ్రవరి 11:** సుదీర్ఘ కాలంగా సరిహద్దు వివాదాలతో అట్టుడుకుతున్న భారత్–చైనా సంబంధాల్లో సానుకూల మార్పు కనిపిస్తోంది. ఐక్యరాజ్య సమితి భద్రతా మండలిలో శాశ్వత సభ్యత్వం పొందాలన్న భారత్ ఆకాంక్షలను తాము అర్థం చేసుకుంటామని, అలాగే గౌరవిస్తామని చైనా అధికారికంగా ప్రకటించింది. భారత్ పర్యటనకు వచ్చిన చైనా కార్యనిర్వాహక ఉప విదేశాంగ మంత్రి మా జావోక్సు, భారత విదేశాంగ కార్యదర్శి విక్రమ్‌మిస్రీ మధ్య జరిగిన ఉన్నతస్థాయి సమావేశంలో ఈ కీలక పరిణామం చోటుచేసుకుంది.

**శాశ్వత సభ్యత్వంపై మారిన స్వరం..**

సాధారణంగా ఐరాస భద్రతా మండలిలో భారత శాశ్వత సభ్యత్వాన్ని చైనా ఎప్పుడూ బహిరంగంగా సమర్థించలేదు. ఇతర అగ్రరాజ్యాలు భారత్‌కు నేరుగా మద్దతు ఇచ్చినప్పటికీ.. చైనా మాత్రం భారత్ ఐరాసలో కీలక పాత్రం పోషించాలని కోరుకుంటున్నాం అంటూ దాటవేసే ధోరణిని అవలంబించేది. అయితే తాజా భేటీలో భారత్ ఆకాంక్షలను గౌరవిస్తాం అని చైనా పేర్కొనడం గమనార్హం. ఇటీవల సరిహద్దుల్లో బలగాల ఉపసంహరణ తర్వాత చైనా నుంచి వచ్చిన మొదటి ప్రధాన సానుకూల సంకేతం ఇదే. కాగా అంతా హర్షం వ్యక్తం చేస్తున్నారు. అలాగే ఇది భారత్‌కు పూర్తి స్థాయిలో మద్దతు ఇవ్వడమేనా? లేక దౌత్యపరమైన మౌనమా? అని కూడా నిపుణులు ఆలోచిస్తున్నారు.

**సరిహద్దుల్లో శాంతి.. వాణిజ్య పురోగతి**

సరిహద్దుల్లో శాంతి, సుస్థిరత నెలకొంటేనే ద్వైపాక్షిక సంబంధాలు మెరుగుపడతాయని విక్రమ్‌మిస్రీ ఈ భేటీలో స్పష్టం చేశారు. ఇరు దేశాల మధ్య ఉన్న సమస్యలను రాజకీయ, వ్యూహాత్మక కోణంలో పరిష్కరించుకోవాలని ఇరువురు నేతలు అభిప్రాయపడ్డారు. వాణిజ్య రంగంలో ఎదురవుతున్న అడ్డంకులను తొలగించి, ఆర్థిక బంధాన్ని బలోపేతం చేసుకోవడంపై దృష్టి సారించారు. ఇటీవల ప్రారంభమైన కైలాష్ మానస సరోవర్ యాత్ర గురించి మిస్రీ ప్రస్తావిస్తూ.. యాత్రను మరింత విస్తరించాలని ఆకాంక్షించారు. 8 నుంచి 10 వకు జరిగిన బ్రిక్స్ షెర్పా సమావేశాల్లో భాగంగా.. ఇరు నేతలూ భేటీ అయ్యారు. ఈ క్రమంలోనే కేవలం రాజకీయ అంశాలే కాకుండా.. ప్రజల మధ్య సంబంధాలను పెంపొందించుకోవడానికి ఇరు దేశాలు మొగ్గు చూపాయి. వీసా నిబంధనలను సరళతరం చేయడం ద్వారా పర్యాటకం, విద్యా రంగాల్లో పరస్పర సహకారాన్ని పెంచుకోవాలని నిర్ణయించారు.

## అమెరికా మమ్మల్ని టాయిలెట్‌పేపర్‌కంటే హీనంగాచూసింది

### పాక్ పార్లమెంటులో రక్షణ మంత్రి ఖ్వాజా ఆసిఫ్



**ఇస్లామాబాద్, ఫిబ్రవరి 11:** గతంలో అమెరికాతో జతకట్టి తప్పు చేశామని పాకిస్థాన్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్‌అన్నారు. ఆఫ్ఘన్ యుద్ధం సమయంలో ఆ నష్టం భారీగా జరిగిందన్నారు. పాకిస్థాన్ పార్లమెంట్‌లో ఆయన ప్రసంగించారు. వ్యూహాత్మక అవసరాల కోసం అమెరికా తమను వాడుకున్నదని, లక్ష్యాలు నెరవేరిన తర్వాత తమను వదిలేసిందన్నారు. టాయిలెట్ పేపర్ కన్నా హీనంగా తమను అమెరికా చూసిందని మంత్రి ఖవాజా అన్నారు. గతంలో మిలిటెంట్లకు సపోర్టు చేసి తప్పు చేశామని ఆసిఫ్ అంగీకరించారు. దీన్ని వ్యతిరేకించడం వల్ల తమకు దీర్ఘకాలిక నష్టం జరిగిందన్నారు. గతంలో మిలిటరీ పాలకులు చేసిన తప్పిదాల వల్ల పాకిస్థాన్‌లో ఉగ్రవాదం పెరిగినట్లు మంత్రి ఆసిఫ్ చెప్పారు. రెండు ఆఫ్ఘన్ యుద్ధాల్లో పాకిస్థాన్ పాలుపంచుకోవడం తప్పిదమే అని వెల్లడించారు. సెప్టెంబర్ లెవన్ దాడుల తర్వాత అమెరికాతో తాము సన్నిహితంగా ఉన్నామని, తాలిబాన్‌ను వ్యతిరేకించామన్నారు. ఆఫ్ఘన్ నుంచి అమెరికా సేనలను ఉపసంహరించిన తర్వాత పాకిస్థాన్ ఒంటరి అయిందన్నారు. దీని వల్ల హింసా, విప్లవం, ఆర్థిక సమస్యలు ఉత్పన్నమైనట్లు చెప్పారు. ఆఫ్ఘన్ యుద్ధాల్లో పాకిస్థాన్ కలిసినట్లు వస్తున్న ఆరోపణలను మంత్రి ఖండించారు.

## ఎస్సీఎస్టీ రిజర్వేషన్లలో క్రీమీ లేయర్ - కేంద్రానికి సుప్రీంకోర్టు నోటీసులు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11:** ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్ల ప్రయోజనాలు నిజమైన లబ్ధిదారులకు అందేలా చూడాలని, క్రీమీ లేయర్‌ను మినహాయించాలని కోరుతూ దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. నిర్ణీత సమయంలోపు సమగ్ర నివేదిక సమర్పించాలని కేంద్ర ప్రభుత్వానికి ధర్మాసనం నోటీసులు జారీ చేసింది. జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్ మాల్యా బాగ్చీ, జస్టిస్ ఎన్వీ అంజారియాలతో కూడిన త్రిసభ్య ధర్మాసనం ఈ కేసును విచారించింది. 2024లో ఏడుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లను ఉపవర్గాలుగా విభజించేందుకు (కోటాలో కోటా) అనుమతినిస్తూ చారిత్రాత్మక తీర్పునిచ్చింది. ఆ తీర్పు వెలువడిన తర్వాత కేంద్ర ప్రభుత్వం క్రీమీ లేయర్ అమలుపై లేదా వర్గీకరణపై తీసుకున్న చర్యలు ఏమిటని సుప్రీంకోర్టు ప్రశ్నించింది. రిజర్వేషన్ల ఫలాలు కేవలం ఒకే వర్గానికి లేదా ఆ వర్గాల్లోని సంపన్నులకే పరిమితం కాకుండా అత్యంత వెనుకబడిన ఉపకులాలకు చేరాలని పిటిషనర్ల తరఫు న్యాయవాదులు వాదించారు. ఇందుకోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సర్వీసుల్లో వివిధ ఉపకులాల ప్రాతినిధ్యంపై స్పష్టమైన డేటాను సేకరించాలని, అలాగే క్రీమీ లేయర్‌ను గుర్తించేందుకు అవసరమైన ప్రమాణాలను నిర్ణయించాలని పిటిషనర్లు కోర్టును కోరారు. వర్గీకరణపై స్పష్టమైన నిబంధనలు ఆగస్టు 2024 నాటి తీర్పులో సుప్రీంకోర్టు రాష్ట్ర ప్రభుత్వాలకు ఎస్సీ, ఎస్టీలను వర్గీకరించే అధికారం ఇచ్చింది. అయితే ఈ ప్రక్రియ ఏకపక్షంగా ఉండకూడదని, రాజకీయ ప్రయోజనాల కోసం కాకుండా శాస్త్రీయ ఆధారం, తగిన డేటా ఆధారంగానే వర్గీకరణ జరగాలని స్పష్టం చేసింది.

అంతేకాకుండా ఓబిసి తరహాలోనే ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లలో కూడా క్రీమీ లేయర్ అమలును పరిశీలించాల్సిన అవసరం ఉందని అప్పట్లోనే అత్యున్నత న్యాయస్థానం అభిప్రాయపడింది. ప్రస్తుతానికి కేంద్ర ప్రభుత్వం ఈ అంశంపై తన వివరణ ఇవ్వాలని ఆదేశించిన సుప్రీంకోర్టు.. తదుపరి విచారణను వాయిదా వేసింది. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే సమాధానం, గణాంకాల ఆధారంగానే ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లలో క్రీమీ లేయర్ అమలుపై ఒక తుది నిర్ణయం వచ్చే అవకాశం ఉంది.

## 330 గ్యాలన్ల సల్ఫ్యూరిక్ యాసిడ్ కొనుగోలు చేసిన ఎప్‌స్టీన్?



**వాషింగ్టన్, ఫిబ్రవరి 11:** ప్రపంచవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఎప్‌స్టీన్ సెక్స్ కుంభకోణం దర్యాప్తునకు సంబంధించి అమెరికా న్యాయ శాఖ మరిన్ని పత్రాలను (ఎప్‌స్టీన్ ఫైల్స్) విడుదల చేసింది. ఇందులో విస్తుపోయే అనేక విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఈ కేసుపై 2018లో ఎఫ్‌బిఐ దర్యాప్తు మొదలుపెట్టిన రోజున ఎప్‌స్టీన్ 330 గ్యాలన్ల సల్ఫ్యూరిక్ యాసిడ్ కొనుగోలు చేసినట్లు తెలుస్తోంది. ఈ మేర కు ఫైళ్లలో ఆధారాలు లభ్యమయ్యాయి. 55 గ్యాలన్ల సల్ఫ్యూరిక్ యాసి డ్ డ్రమ్‌ను 2018, జూన్ 12న ఎప్‌స్టీన్ లిటిల్ సెయింట్ జేమ్స్ ద్వీపంలో డెలివరీ చేసినట్లు అతడి మెయిల్స్‌లో రసీదు ఉంది. దర్యాప్తు అధికారులు ఆధారాలు దొరకకుండా జాగ్రత్త పడేందుకు ఎప్‌స్టీన్ సల్ఫ్యూరిక్ యాసిడ్‌ను కొనుగోలు చేసి ఉంటాడని పలు ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఆ యాసిడ్‌తో సాక్ష్యాలు, మానవ అవశేషాలను నాశనం చేసి ఉండొచ్చని పలు నివేదికలు అనుమానం వ్యక్తం చేస్తున్నాయి. మరోవైపు తన ద్వీపంలోని ఆర్వో నీటి శుద్ధీ కరణ వ్యవస్థ నిర్వహణ కోసం ఎప్‌స్టీన్ సల్ఫ్యూరిక్ ఆమ్లాన్ని వినయోగించే వాడని అతడి ఫైల్స్‌లో ఉన్న వివరాల ద్వారా తెలుస్తోంది. ఆర్వో ప్లాంట్ నిర్వహణ కోసమే అయితే, ఇంత పెద్ద మొత్తంలో యాసిడ్‌ను కొనుగోలు చేయాల్సిన అవసరం లేదట. దీంతో యాసిడ్ కొనుగోళ్ల వెనుక ఉన్న అసలు విషయంపై అస్పష్టత నెలకొంది.

## సంక్షిప్తంగా..

### ముంబయి మేయర్‌గా రీతూతావ్డే, డిప్యూటీ మేయర్‌గా సంజయ్‌ఘాడీ



**ముంబయి, ఫిబ్రవరి 11:** ముంబై మేయర్ పీఠం విషయంలో కొనసాగిన సస్పెన్స్‌కు తెరపడింది. బృహన్ ముంబై కార్పొరేషన్ మేయర్‌గా బీజేపీకి చెందిన రీతూ తావ్డే, డిప్యూటీ మేయర్‌గా శివసేన (షిండే) వర్గానికి చెందిన సంజయ్ ఘాడీ ఎన్నికయ్యారు. బుధవారం ఎన్నిక జరగాల్సి ఉంది. ఏకగ్రీవంగా ఇద్దరినీ ఎన్నుకున్నారు. దీంతో 25 ఏళ్లపాటు థాక్రే ఆధ్వర్యంలోని శివసేన చేతిలో ఉన్న ముంబై మేయర్ పదవి ఇప్పుడు బిజెపి పరమైంది. రితూ తావ్డే మూడుసార్లు కార్పొరేటర్‌గా గెలిచారు. ఆమె ఘట్‌కోపర్ (132వ వార్డు) స్థానం నుంచి ఇటీవల గెలిచారు. గతంలో బీఎంసీకి చెందిన ఎడ్యుకేషన్ కమిటీ చైర్‌పర్సన్‌గా పని చేశారు. గతంలో కాంగ్రెస్ పార్టీలో ఉండేవారు. తర్వాత 2012లో బీజేపీలో చేరారు. బీఎంసీలో జరిగిన మేయర్, డిప్యూటీ మేయర్ ఎన్నికకు మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్, డిప్యూటీ సీఎం ఏక్‌నాథ్ షిండే హాజరయ్యారు.

### నరవణే బుక్‌పై పెంగ్విన్‌కు ఢిల్లీ పోలీసుల నోటీసులు



**న్యూఢిల్లీ:** భారత ఆర్మీ మాజీ చీఫ్ మనోజ్ ముకుందే నరవణే రచించిన ఫోర్ స్టార్స్ ఆఫ్ డెస్టినీ పుస్తకం విడుదలకు ముందే సామాజిక మాధ్యమాల్లో సర్క్యులేట్ అవుతుండటం వివాదాస్పదమవుతోంది. దీనిపై ఇప్పటికే ఎఫ్ఐఆర్ నమోదు చేసిన ఢిల్లీ పోలీసులు తాజాగా పుస్తక ప్రచురణ సంస్థ పెంగ్విన్ ర్యాండమ్ హౌజ్ ఇండియా కు నోటీసులు పంపారు. ప్రచురితం కాని పుస్తకానికి సంబంధించి పలు ప్రశ్నలు సంధిస్తూ వాటికి వివరణ ఇవ్వాలని ఆ నోటీసులో పేర్కొన్నారు. నరవణే పుస్తకం చుట్టూ నెలకొన్న వివాదంపై పెంగ్విన్ సంస్థ 24 గంటల్లో రెండుసార్లు సామాజిక మాధ్యమాల్లో వివరణ ఇచ్చింది. ఈ పుస్తకం ఇంకా ప్రచురితం కాలేదని తొలుత పేర్కొంది. విడుదల కాబోతోన్న పుస్తకం, ప్రీ ఆర్డర్‌కు అందుబాటులో ఉన్న పుస్తకం, పబ్లిష్డ్ పుస్తకం ఒకటి కాదని మార్కెట్లో అన్ని చోట్ల అందుబాటులోకి వచ్చినప్పుడే పబ్లిష్డ్‌గా పరిగణించాలని రెండోసారి వివరణలో పేర్కొంది.

### అమెరికాతో ట్రేడ్‌డీల్లో స్పష్టమైన చర్చలు జరిపాం: రాజేశ్ అగర్వాల్



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11:** వాణిజ్య ఒప్పందాలలో, సున్నిత రంగాలపై భారతదేశం ఎల్లప్పుడూ స్పష్టమైన వైఖరితో చర్చలు జరిపిందని, అమెరికాతో వాణిజ్య ఒప్పందం విషయంలోనూ వ్యవసాయం సహా కీలక రంగాల ప్రయోజనాలను కాపాడేలా ముందుకు వెళ్లామని భారత వాణిజ్య శాఖ కార్యదర్శి రాజేష్ అగర్వాల్ వెల్లడించారు.

అమెరికాతో వాణిజ్య ఒప్పందంపై ప్రతిపక్ష పార్టీలు విమర్శలు చేస్తున్న నేపథ్యంలో ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు.

దేశానికి అత్యంత కీలకమైన రంగాలను దృష్టిలో ఉంచుకుని స్పష్టమైన వైఖరితోనే వాణిజ్య చర్చలు జరిపినట్లు తెలిపారు. అన్ని ఒప్పందాల విషయంలో ఇలా స్పష్టమైన వైఖరితోనే ఉన్నామని అన్నారు. మన రైతులు, మత్స్యకారులు, పాడిపరిశ్రమ సహా ప్రభావితమవుతాయని భావించిన రంగాలను దృష్టిలో ఉంచుకుని, వాటిని రక్షించేలా చర్యలు తీసుకున్నామని అన్నారు.

### క్షమాపణ చెప్పిన ఇరాన్ అధ్యక్షుడు

**టెహ్రాన్, ఫిబ్రవరి 11:** ఇరాన్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజలు తీవ్ర ఆందోళనలు చేపట్టిన విషయం తెలిసిందే. ఆందోళనకారులను అడ్డు కోవడానికి భద్రతా బలగాలు వారిపై ఉక్కుపాదం మోపి, హింసాత్మకంగా అణచి వేశాయి. దీనిపై ఇరాన్ అధ్యక్షుడు మసౌద్ పెజెష్కియాన్ తాజాగా మీడియాతో మాట్లాడుతూ.. దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పారు. ఆ సమయంలో భద్రతా బలగాల అణచివేతలో కుటుంబ సభ్యులను కోల్పోయిన, గాయపడిన వారు అనుభవించిన బాధ తనకు తెలుసని అన్నారు. దేశంలో నెలకొన్న ఆర్థిక సంక్షోభాన్ని కట్టడి చేయలేకపోయినందుకు ప్రభుత్వం సిగ్గుపడుతోందన్నారు.

# సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను సాధించాలి : గుంటూరుజిల్లా కలెక్టర్



**గుంటూరు,ఫిబ్రవరి 11, ప్రభాతవార్త ప్రతినిధి :** స్వర్ణ ఆంధ్ర 2047లో భాగంగా సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను సాధించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా అన్నారు. కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్స్ (కెపిఐ) పై వివిధ శాఖల అధికారులకు కలెక్టర్ కార్యాలయంలో బుధవారం శిక్షణా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ కీలక పనితీరు సూచికలను సాంకేతికత ఆధారంగా పర్యవేక్షణ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ వ్యవస్థ సేవా, జవాబుదారీతనం, ఆర్థిక వృద్ధిని పెంచడానికి కీలకంగా మారిందన్నారు. స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్స్ కోసం ప్రతీ శాఖ ఉత్తమ పనితీరును కనబరచాలని అన్నారు. డిజిటల్ ట్రాకింగ్ పెంచాలని, వ్యవసాయ ఇన్‌పుట్ ఖర్చులను తగ్గించి కీలక పనితీరు సూచికలను మెరుగు పరచాలని, గుంటూరు జిల్లాను అగ్రస్థానంలో నిలపాలని పిలుపునిచ్చారు.

# నగదు చెక్కులను అందజేసిన ఎస్పీ

**గుంటూరు క్రైమ్, ఫిబ్రవరి11,ప్రభాతవార్త:** గుంటూరు జిల్లా పోలీస్ కార్యాలయంలో బుధవారం ఉద్యోగ విరమణ పొందిన ఇద్దరు హోం గార్డులకు గౌరవ జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ నగదు





చెక్కులను అందజేశారు. జిల్లాలో విధులు నిర్వహిస్తున్న హోం గార్డులు తమ ఒక రోజు వేతనాన్ని స్వచ్ఛందంగా విరాళంగా సమకూర్చి, రిటైర్ అవుతున్న సహచర హోం గార్డులకు ఆర్థిక సహాయంగా అందజేయడం జరిగింది. ఈ ఐక్యతాభావాన్ని ఎస్పీ అభినందించారు. రిటైర్ అయిన హోం గార్డుల వివరాలు హెచ్‌జీ-36 జంగం చిట్టిబాబు ది. 30.07.1985 తేదీన గుంటూరు జిల్లాలో హోం గార్డుగా సేవలో చేరి, జిల్లాలోని పలు పోలీస్ స్టేషన్లలో సుమారు 44 సంవత్సరాలు విశేష సేవలు అందించారు. ప్రస్తుతం తిశిదిశిదీదిలి శాఖలో డెప్యుటేషన్‌పై విధులు నిర్వహిస్తూ ఉద్యోగ విరమణ పొందారు. జిల్లాలోని హోం గార్డులు తమ ఒక రోజు వేతనంగా సమకూర్చిన రూ. 2,31,480/ మొత్తాన్ని ఎస్పీ చేతుల మీదుగా అందజేశారు. మహిళా హోం గార్డు-21 మంచాల మేరీ 30.11.1983 తేదీన గుంటూరు జిల్లా పోలీస్ శాఖలో చేరి, జిల్లాలోని పలు పోలీస్ స్టేషన్లలో సుమారు 40 సంవత్సరాల సుదీర్ఘ సేవలు అందించారు. ప్రస్తుతం గుంటూరు ట్రాఫిక్ డీఎస్పీ కార్యాలయంలో విధులు నిర్వహిస్తూ ఉద్యోగ విరమణ పొందారు. జిల్లాలోని హోం గార్డులు తమ ఒక రోజు వేతనంగా సమకూర్చిన రూ. 2,21, 520/ మొత్తాన్ని ఎస్పీ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ "హోం గార్డులు తమ సహచరులకు అండగా నిలిచి ఒక రోజు వేతనాన్ని విరాళంగా అందించడం వారి ఐక్యతకు, సేవాభావానికి నిదర్శనం" అని కొనియాడారు. ఉద్యోగ విరమణ పొందిన హోం గార్డులకు ఆయురారోగ్యాలతో కూడిన దీర్ఘాయుష్షు కలగాలని ఆకాంక్షిస్తూ, ఎస్పీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా హోం గార్డుల విభాగం రిజర్వ్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ రెడ్డి పాల్గొన్నారు.

# నగదు సంచిని బాధితునికి అప్పగించిన పోలీసులు

**గుంటూరు క్రైమ్, ఫిబ్రవరి11,ప్రభాతవార్త:** పల్నాడు జిల్లా, కారంపూడి మండలం, పేట సన్నిగండ్ల గ్రామానికి చెందిన పోట్ల లక్ష్మీనారాయణ గారు అంధుడైన ప్రభుత్వ ఉపాధ్యాయుడు (వీవిగి). ఈ నెల10వ తేదీన తన తండ్రి వైద్య చికిత్స నిమిత్తం నరసరావుపేట నుండి గుంటూరుకు కారులో వచ్చారు. సాయంత్రం సుమారు 4:00 గంటల సమయంలో గుంటూరు వారి తోట 7వ లైన్ వద్ద కారులో దిగి ఆసుపత్రికి వెళ్లిన సమయంలో, తనతో తీసుకొచ్చిన రూ. 2,00,000/ నగదు సంచిని కారులోనే మర్చిపోయారు. నగదు కనిపించకపోవడంతో తీవ్ర ఆందోళనకు గురైన ఆయన, కొత్తపేట పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించారు. కొత్తపేట సీఐ వీరయ్య చౌదరి ఆదేశాల మేరకు, క్రైమ్ కానిస్టేబుళ్లు జనీభాష, దేగల కోటేశ్వరరావు, చుట్ల శ్రీనివాసరావు వెంటనే స్పందించారు. ఘటనాస్థల పరిసర ప్రాంతాల్లోని సీసీ కెమెరాలను సుమారు 5 గంటల పాటు నిశితంగా పరిశీలించి, బాధితుడు దిగిన సమయాన్ని ఆధారంగా తీసుకుని వాహనాన్ని గుర్తించారు. కారు నంబర్, డ్రైవర్ వివరాలు లేని పరిస్థితుల్లోనూ, పోలీసులు డ్రైవర్‌ను గుర్తించి రూ. 2 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నారు. బుధవారం కొత్తపేట సీఐ వీరయ్య చౌదరి ఆదేశాల మేరకు, ఎస్సై హనుమంతురావు చేతుల మీదుగా బాధిత ఉపాధ్యాయునికి నగదును అందజేశారు. సకాలంలో స్పందించి నగదును వెతికి అందించిన కొత్తపేట పోలీసులకు బాధితుడు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గతంలో కూడా ఆటోలో మర్చిపోయిన రూ. 5 లక్షల విలువైన బంగారు ఆభరణాల సంచిను వెతికి అందించడం, చైన్ స్నాచింగ్ కేసులను ఛేదించి బాధితులకు బంగారు చైన్లు అందించడం వంటి చర్యల ద్వారా ప్రజల విశ్వాసాన్ని పొందిన కొత్తపేట పోలీసులు. సీఐ వీరయ్య చౌదరి నాయకత్వంలో కొత్తపేట పోలీస్ స్టేషన్ ప్రజలకు ఉత్తమ పోలీస్ సేవలు అందిస్తూ విశేషంగా నిలుస్తోంది.

# రహదారుల అభివృద్ధికి భారీగా నిధులు కేటాయింపు


**వట్టిచెరుకూరు, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:** మండలంలోని రహదారుల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం భారీగా నిధులు కేటాయించిందని తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఆనందం వ్యక్తం చేస్తూ స్థానిక ఎమ్మెల్యేకు అభినందనలు తెలుపుతున్నారు. దీనికి సంబంధించి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మర్రి సాంబశివరావు ఆధ్వర్యంలో మండల కేంద్రంలో బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ



సమావేశంలో సాంబశివరావు మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం గ్రామీణ రహదారుల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం, పిపిపి నిధులు కేటాయించి రహదారి అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. గత వైసిపి పాలనలో రహదారి బాగోగులు పూర్తిగా నిర్వీర్యం అయిన సంగతి తెలిసిందే అన్నారు, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే గ్రామాల అభివృద్ధి కొరకు ఎన్నో నిధులు కేటాయించి అభివృద్ధి చేస్తుందని వివరించారు. దీనితో మండలంలోని ప్రజానీకం స్థానిక ఎమ్మెల్యేకు, ప్రభుత్వానికి అభినందనలు తెలియజేస్తున్నారు. కొర్నెపాడు నుండి దొనచుండూరు 2కి.మీ పొడవున్న రహదారికి కోటి రూపాయలు, చమళ్ళమూడి నుండి అనంతవరప్పాడు మధ్యనున్న 4.50 కి.మీ పొడవునున్న రహదారి నిర్మాణానికి రూ. 3.40 కోట్లు, చేబ్రోలు నుండి ముట్లూరు 5.50 కి. మీ ఆర్ బి రహదారి నిర్మాణానికి రూ. 3.5 కోట్లు, ముట్లూరులోని ఆర్ అండ్ బి రహదారిని సిసి రోడ్ గా నిర్మించేందుకు రూ. 2.40 కోట్లు నిధులు కేటాయించడం జరిగిందన్నారు. త్వరలోనే పనులు ప్రారంభించడం జరుగుతుందని వివరించారు. ఇప్పటికే స్థానిక ఎమ్మెల్యే చొరవతో మండలంలోని ముట్లూరు, అనంతవరప్పాడు, లేమల్లెపాడు, పల్లపాడు, కొర్నెపాడు, వింజనంపాడు, చమళ్ళమూడి, కాట్రపాడు, కోవెలమూడి, కారంపూడిపాడు, వట్టిచెరుకూరు, తదితర గ్రామాల్లో రూ. 2.92కోట్ల నిధులతో సిసి రోడ్ల నిర్మాణం పూర్తిచేయటం జరిగిందన్నారు. కార్యక్రమంలో ప్రతిపాడు మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ నార్నె బాబు, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు నాగిశెట్టి నాగరాజు, వట్టిచెరుకూరు, సొపాడు, చమళ్ళమూడి గ్రామ పార్టీ అధ్యక్షులు ఏదుపాటి శివయ్య, వెంకటప్పయ్య, ఎడ్లపల్లి లెనిన్, క్లస్టర్ ఫైవ్ ఇంచార్జ్ అరికపూడి మురళి, టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి వీరిశెట్టి జగన్మోహన్రావు, వట్టిచెరుకూరు గ్రామ వైస్ ప్రెసిడెంట్ ఎడ్లపల్లి సత్యనారాయణ, టిడిపి నేతలు తాటి వీరయ్య, కొల్లా రామకృష్ణ, వీరిశెట్టి సాంబయ్య, తదితరులు పాల్గొన్నారు..

# ఘంటసాల స్వరం తెలుగువారికి వరం

**గుంటూరు కల్చరల్,ఫిబ్రవరి 11,ప్రభాతవార్త :** చలనచిత్ర రంగంలో మూడు దశాద్ధాల పాటు 13వేలకు పైగా పాటలుపాడి సంగీతాభిమానులను ఓలలాడించిన ఘంటసాల స్వరం తెలుగువారికి ఒక వరమని ఆయన గీతాలు అజరామరమని అవగాహన మనమూ పాడుదాం రండి బృంద సభ్యులు నివాళులర్పించారు. సంస్థ కార్యాలయంలో అమరగాయకుడు ఘంటసాల వర్థంతి కార్యక్రమం తెలుగు పండితులు రాజన్న మాస్టారు అధ్యక్షతన



జరిగింది. కార్యక్రమంలో రంగస్థల నటుడు, గాయకులు పి. ఘనశ్యామాచార్యులు మాట్లాడుతూ ఘంటసాల భక్తిగీతాలు, విషాదగీతాలు శృంగార రసభరిత గీతాలు దేవదాసులో అక్కినేనికి ఆయన పాడిన పాటలు సగటు తెలుగు ప్రేక్షకుని చెవుల్లో నేటికీ మారుమ్రోగుతూనే ఉంటాయన్నారు. అవగాహన సాంస్కృతిక కార్యక్రమాల కోఆర్డినేటర్ బిళ్ళా అశోక్ మాట్లాడుతూ తెలుగు లలిత సంగీతం ఘంటసాల బాణితో సుసంపన్నమయిందని ఎన్నో సాధారణ రాగాలు ఆయన గొంతులో కొత్త సొగసులు సంతరించుకునేవన్నారు. కార్యక్రమంలో సినీ రంగ విశ్లేషకులు ఎ. అమరాచారి, సీనియర్ గాయకులు సాయిబాబు, జగన్మోహనరావు, రాజేశ్వరీ, భాగ్యలక్ష్మీ, పరమేశ్వరి, తదితరులు ఘంటసాల పాటలను ఆలాపించారు.

# యూజర్ చార్జీలను తక్షణమే చెల్లించండి

## నగర కమిషనర్ కే మయూర్ అశోక్


**గుంటూరు కార్పొరేషన్,ఫిబ్రవరి 11, (ప్రభాతవార్త) :** గుంటూరు నగర కార్పొరేషన్ పరిధిలో ఉన్న వివిధ కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలకు సంబంధించి కార్పొరేషన్ కు చెల్లించాల్సిన యూజర్ చార్జీల బకాయిలను తక్షణమే చెల్లించాలని నగర కమిషనర్ కే మయూర్ అశోక్ కోరారు. కార్పొరేషన్ లోని తన చాంబర్లో బుధవారం కమిషనర్ అశోక్ జీఎంసి అదనపు



కమిషనర్ చల్లా ఓబులేసు తో కలిసి వివిధ కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలకు సంబంధించిన అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. కమిషనర్ మాట్లాడుతూ సౌత్ సెంట్రల్ రైల్వే, పోస్టల్, సెంట్రల్ ఎక్సైజ్, ఇన్కమ్ టాక్స్, మిలటరీ, నెహ్రూ యువ కేంద్రం, స్పైసెస్ బోర్డు, సి టి ఆర్ ఐ స్టేషన్ వంటి వివిధ మొత్తం 146 కేంద్ర ప్రభుత్వ సంస్థల అసెస్మెంట్లకు సంబంధించి సుమారు రూ. 37 కోట్ల రూపాయలు బకాయిలు చెల్లించాల్సి ఉందని తెలిపారు. బకాయిల చెల్లింపుల సమన్వయం కోసం డిప్యూటీ కమిషనర్లు, రెవెన్యూ అధికారులను డిపార్ట్మెంట్ల వారీగా కేటాయించాలని అదనపు కమిషనర్ ని ఆదేశించారు. ఆయా కేంద్ర ప్రభుత్వ సంస్థలకు ఇప్పటికే డిమాండ్ నోటీసులు పంపించడం జరిగిందని, ఎటువంటి సందేహాలు ఉన్న రెవిన్యూ అధికారులతో సమన్వయం చేసుకోవాలని, అవసరమైన వాటిని రీ అసెస్ చేయటానికి చర్యలు తీసుకుంటామని సూచించారు. ఈ సమావేశంలో జీఎంసి రెవెన్యూ విభాగం అధికారులతో పాటు వివిధ కేంద్ర ప్రభుత్వాలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

# పాఠశాలను తనిఖీ చేసిన ఎంఈఓ

**కాకుమాను ఫిబ్రవరి 11(ప్రభాతవార్త):** మండల పరిధి ప్పాడ్రపాడు గ్రామంలోనీ ప్రాథమికోన్నత పాఠశాలను మండల విద్యాశాఖ అధికారి కెఎఫ్ కెనడీ బుధవారం తనిఖీ చేశారు . పాఠశాలలో జరుగుతున్న 3,4,5 మరియు 8 తరగతుల ఎఫ్ఏ 4 పరీక్షలను, అసెస్మెంట్



పుస్తకాలను పరిశీలించి తగు సూచనలు చేయుట జరిగినది .అలాగే జి ఎఫ్ ఎల్ ఎన్ కార్యక్రమాన్ని కూడా పరిశీలించి విద్యార్థులను ప్రశ్నించి అనేక సమాధానాలను రాబట్టి సంతృప్తి వ్యక్తపరిచారు. స్వయంగా విద్యార్థులతో కలిసి కూర్చొని మధ్యాహ్నం భోజనాన్ని భుజించి సంతృప్తివ్యక్తపరిచారు. అలాగే 75 హాజరు కన్నా తక్కువ ఉన్నటువంటి విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో మాట్లాడి ప్రతిరోజు విద్యార్థులను పాఠశాలకు పంపించవలసని కోరారు. హాజరు తక్కువ ఉన్న విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, వచ్చే విద్యా సంవత్సరానికి విద్యార్థుల సంఖ్యను పెంచి ఉన్నత పాఠశాలగా రూపొందే విధంగా కృషి చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానఉపాధ్యాయులు వి శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు శ్రీకాంత్ శర్మ, కోటేశ్వరరావు పాల్గొన్నారు.

# అక్రమ మద్యం విక్రయిస్తున్న మహిళ అరెస్టు

**కాకుమాను ఫిబ్రవరి 11,(ప్రభాతవార్త ) :** మండల పరిధి అప్పాపురం గ్రామంలో అక్రమంగా మధ్య అమ్ముతున్నారని వచ్చిన సమాచారం మేరకు రైడ్ చేయగా అప్పాపురం సెంటర్లో ఒక బడ్డీ షాపు వద్ద ఒక ఆడమనిషి అనుమానస్పదంగా ఉండగా అంతట ఆమెను విచారించగా ఆమె పేరు సాగిరి విజయలక్ష్మి అని తన కొట్టులో అక్రమంగా మద్యం అమ్ముతున్నారని అంగీకరించిందిని ఎస్ ఐ పృధ్వి ఏక్ నాథ్ బుధవారం తెలిపారు . అంతటా సదరు బడ్డీ కొట్టులో చూడగా మొత్తం 13 క్వార్టర్ బాటిల్స్ ఉన్నవి. అంతటా సదరు సాగిరి విజయలక్ష్మి అను ఆమెపై కేసు నమోదు చేసి తదుపరి దర్యాప్తు నిమిత్తం సదరు 13 క్వార్టర్ బాటిల్స్‌ని సీజ్ చేయడమైనదని ఎస్ఐ తెలిపారు .

# ఈ నెల 20 లోగా పంట నమోదు చేసుకోవాలి

**కాకుమాను ఫిబ్రవరి 11(ప్రభాతవార్త) :** మండల పరిధి బీకే పాలెం మరియు గరికపాడు గ్రామాల్లో పొన్నూరు సహాయ వ్యవసాయ సంచాలకులు వి. రామకోటేశ్వరి ఇపంట నమోదు ప్రక్రియ ను బుధవారం పరిశీలించటం జరిగినది. రబీ 2025సీజన్లో ప్రధాన పంట వేసిన ప్రతి రైతు తప్పనిసరిగా ఈ నెల 20 లోపు పంట నమోదు చేసుకోవాలి అని తెలియజేసినారు. ప్రతి రైతు 11 అంకెల ఫార్మర్ ఐడి తప్పనిసరిగా చేయించుకోవాలి అని తెలియజేసినారు.

# నిర్దేశిత చార్జీలనే వసూలు చేయాలి : బాపట్ల కలెక్టర్ వినోద్ కుమార్

**బాపట్ల. ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:** ప్రైవేట్ అంబులెన్స్‌ల పేరుతో సామాన్యుల నడ్డి విరిస్తే సహించేది లేదని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ హెచ్చరించారు. ప్రభుత్వం నిర్ణయించిన రవాణా చార్జీల మేరకే ఫీజులు వసూలు చేయాలని, అంతకంటే ఒక్క రూపాయి అదనంగా అడిగినా కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. బుధవారం కలెక్టరేట్‌లోని న్యూ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా ఎస్పీ ఉమా మహేశ్వరరావుతో కలిసి ఆయన అంబులెన్స్ యజమానులు, అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతూ ఎవరైనా మృతి చెందితే, వారి మృతదేహాలను గౌరవప్రదంగా గమ్యస్థానాలకు చేర్చాల్సిన బాధ్యత ఆయా ఆసుపత్రి




సూపరింటెండెంట్‌లు, మెడికల్ ఆఫీసర్లదేనని కలెక్టర్ తెలిపారు. అంబులెన్స్‌ల నిర్వాహకులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తే లైసెన్సులు రద్దు చేస్తామన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన ధరల పట్టికను ప్రతి అంబులెన్స్‌లోనూ ప్రదర్శించాలని ఆదేశించారు. ఫిర్యాదులకు కంట్రోల్ రూమ్, అంబులెన్స్ సేవల విషయంలో ఎవరైనా ఇబ్బంది పెడితే బాధితులు వెంటనే కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ నంబర్లు 1967 లేదా 7702806804 కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు.

**సోషల్ మీడియాలో అసత్యాలు వద్దు : ఎస్పీ**

సోషల్ మీడియా వేదికగా అసత్య ప్రచారాలు చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్పీ ఉమామహేశ్వరరావు హెచ్చరించారు. నిజానిజాలు తెలుసుకోకుండా తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేయడం నేరం. ఏదైనా ప్రభుత్వ నిర్ణయంపై సమాచారం ఇచ్చే ముందు సంబంధిత అధికారుల వివరణ తీసుకోవాలి. ప్రజలను గందరగోళానికి గురిచేసే పోస్టులు పెడితే కఠినంగా వ్యవహరిస్తాంఅని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో డీఎంహెచ్‌వో డాక్టర్ విజయమ్మ, డీసీహెచ్ డాక్టర్ పద్మావతి తదితర అధికారులు పాల్గొన్నారు.

# మంత్రి నారా లోకేష్ సహకారంతో మహిళలకు ఉచితంగా కుట్టుమిషన్లు పంపిణీ


**మంగళగిరి, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:** మానవవనరులు, ఐటీ, ఎలక్ట్రానిక్స్, ఆర్టీజీఎస్ శాఖల మంత్రి నారా లోకేశ్ ఆర్థిక సహకారంతో నిర్వహిస్తున్న స్త్రీశక్తి కార్యక్రమం ద్వారా దుగ్గిరాల



మండలంలో కుట్టు మిషన్ శిక్షణ పూర్తి చేసుకున్న 30 మంది మహిళలకు బుధవారం ఉచితంగా కుట్టుమిషన్లు, సర్టిఫికేట్స్ పంపిణీ చేశారు. 77వ బ్యాచ్‌లో 60 రోజుల పాటు శిక్షణ పొందిన మహిళలకు టీడీపీ కార్యాలయం ఎమ్మెస్సెస్ భవన్‌లో నియోజకవర్గ తెలుగు మహిళలు కుట్టుమిషన్లు అందజేశారు. కుట్టు మిషన్లు అందుకున్న మహిళలు మంత్రి నారా లోకేష్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా టీటీడీ పాలకమండలి సభ్యురాలు తమ్మిశెట్టి జానకీదేవి మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు కుట్టు మిషన్లు ఎంతగానో దోహదపడతాయన్నారు. ప్రతి మహిళ కుట్టులో వృత్తి నైపుణ్యం పెంచుకుంటే మరింత ఉపాధి పొందవచ్చన్నారు. మహిళలకు ఆర్థికంగా అండగా నిలిచేందుకు కూటమి ప్రభుత్వం తగిన ప్రణాళికతో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ ఆరుద్ర భూలక్ష్మి, దుగ్గిరాల మండల పార్టీ అధ్యక్షురాలు కేసంనేని శ్రీ అనిత, రాష్ట్ర తెలుగు మహిళా కార్యదర్శి, వింజమూరి ఆషాబాల, మంగళగిరి నియోజకవర్గం తెలుగు మహిళా ఉపాధ్యక్షురాలు రావుల శిరీష రెడ్డి, అంగన్వాడి సెల్ నియోజకవర్గ కమిటీ సభ్యులు టి శివకోటేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# పెద్దవడ్లపూడి గ్రామంలో సీఎం రిలీఫ్ ఫండ్ ఎల్ఓసి చెక్కు పంపిణీ

**మంగళగిరి, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త :** మంగళగిరి మండలం పెద్దవడ్లపూడి గ్రామంలో బుధవారం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన ఎల్ఓసి చెక్కును మంత్రి నారా లోకేష్ చొరవతో టీడీపీ నాయకులు పంపిణీ చేశారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాల్లో భాగంగా ఈ సహాయం అందిస్తున్నట్లు టిడిపి నాయకులు తెలిపారు. వైద్య చికిత్సలు, ప్రమాదాలు, అనారోగ్య కారణాలతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలిచి ఈ సహాయాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన ఎల్వోసీ చెక్కును బొక్క నాగరాజు కి రూ 2,50,403/ చెక్కును అందజేశారు.. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా అందుతున్న ఈ ఆర్థిక సహాయం పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఎంతో ఉపయోగ



పడుతోందని టీడీపీ నాయకులు తెలిపారు. చెక్కులు అందుకున్న బాధిత కుటుంబం సభ్యులు మంత్రి నారా లోకేష్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. చెక్కును అందజేసినవారి లో మంగళగిరి మార్కెట్ యార్డ్ చైర్మన్ జవ్వాది కిరణ్ చంద్, యేళ్ళ శివరామయ్య, మాదల రమేష్ బాబు, కొడవలి ఆనంద్, పత్రా శ్రీనివాసరావు, జాలాది సందీప్, కాకర్లమూడి సారంగపాణి, జవ్వాది శ్రీను, అందుగుల అబ్రహాం, మందపాటి బాబూరావు, కొమ్ము శివయ్య, తదితరులు పాల్గొన్నారు.

# సమర్పణ్ దివస్‌గా పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ వర్ధంతి

**మంగళగిరి, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:** పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ వర్ధంతిని "సమర్పణ్ దివస్‌"గా మంగళగిరిలో ఘనంగా నిర్వహించారు. మంగళగిరి భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఏకాత్మ మానవవాదం, అంత్యోదయ సిద్ధాంతాల ద్వారా సమాజంలోని చిట్టచివరి వ్యక్తి అభ్యున్నతే లక్ష్యంగా




ఆయన చేసిన సేవలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ భారత రాజకీయ తత్వశాస్త్రంలో "ఏకాత్మ మానవవాదం" సిద్ధాంతాన్ని ప్రతిపాదించి, భారతీయ జనసంఘ్‌కు మేధావి మార్గదర్శకుడిగా గుర్తింపు పొందారు. సమాజంలోని చిట్టచివరి వ్యక్తి అభ్యున్నతే లక్ష్యంగా "అంత్యోదయ" భావనను ఆచరణలోకి తీసుకువచ్చిన త్యాగశీలి నాయకుడిగా దేశవ్యాప్తంగా ఆదరణ పొందారు. ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా భాజపా కార్యదర్శి పంచమర్తి ప్రసాద్, మంగళగిరి పట్టణ అధ్యక్షులు మునగాల నాగేశ్వరరావు, రాష్ట్ర వీవర్ సెల్ అధ్యక్షులు జగ్గారపు శ్రీనివాసరావు, జిల్లా ఓబీసీ మోర్చా కార్యదర్శి పడమటి రాధాకృష్ణ, పట్టణ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వారాహి అమ్మవారికి వైభవంగా కోటి కుంకుమార్చన పూజలు

**కొల్లిపర, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:** మండలంలోని కుంచవరంలో శ్రీ వారాహి అమ్మవారి దేవాలయంలో బుధవారం కోటి కుంకుమార్చన పూజలను అమరావతి సిద్ధాంతి, ప్రముఖ టివి ప్రవచన కర్త డాక్టర్ మాచిరాజు వేణుగోపాల్, పెనుగొండ పీఠాధిపతి ప్రజ్ఞానంద సరస్వతిబాల స్వామీజీ పర్యవేక్షణలో ఘనంగా నిర్వహించారు. ఉచిత కోటి కుంకు మార్చన పూజా కార్యక్రమాలలో చీరాల, గుంటూరు, విజయవాడ పరిసర ప్రాంతాల నుంచి మహిళలు



అధిక సంఖ్యలో పాల్గొని భక్తి శ్రద్ధలతో పూజలు చేశారు. ఈ సందర్భంగా ప్రముఖ టివి ప్రవచనకర్త డాక్టర్ మాచిరాజు వేణుగోపాల్ మాట్లాడుతూ శ్రీ వారాహి అమ్మవారికి కుంకుమార్చన పూజలు చేయడం వలన అమ్మవారి అనుగ్రహం లభిస్తుందని భక్తులకు వివరించారు.

# నూరు శాతం ఇంటి పన్ను వసూలు చేసిన పద్మావతిదేవికి సన్మానం

**కొల్లిపర, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:** ఇంటి పన్నులను వంద శాతం వసూలు చేయాలని ఎంపిడివో విజయలక్ష్మి చెప్పారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నూటికి నూరు శాతం ఇంటి పన్నులు వసూలు చేసిన పంచాయతీ కార్యదర్శి పద్మావతిదేవిని ఎంపిపి భీమవరపు



పద్మావతి, పరిపాలనాధికారి కిషోర్‌కుమార్, డిప్యూటీ ఎంపిడివో దానయ్యలతో కలిసి సత్కరించారు. ఈ సందర్భంగా ఎంపిడివో విజయలక్ష్మి మాట్లాడుతూ కొల్లిపర మండలంలోని 20 గ్రామాలలో కోటి 66 లక్షల రూపాయల ఇంటి పన్నులను వసూలు చేయాల్సి ఉండగా ఇప్పటి వరకు 60 శాతం వసూలైనట్లు చెప్పారు. ఫిబ్రవరి నెలాఖరుకు అత్తలూరివారిపాలెం పంచాయతీ కార్యదర్శి పద్మావతిదేవిని ఆదర్శవంతంగా తీసుకుని ప్రతి ఒక్కరూ నూరుశాతం ఇంటి పన్నులను వసూలు చేయడానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసమూర్తి, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# డిఎస్‌పి ఓంకార వెంకట నాగేశ్వరరావుకు సత్కారం

**కొల్లిపర, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:** మండలంలోని అత్తోట గ్రామ పంచాయతీ కార్యాలయం ఇన్‌ఛార్జి సెక్రటరీగా కుంచవరం



పంచాయతీ కార్యాలయం కార్యదర్శిగా విధులను నిర్వర్తిస్తున్న అడపాల ఓంకార వెంకట నాగేశ్వర రావు ఇటీవల జరిగిన గ్రూప్-1 పరీక్షలలో డిఎస్పీగా ఎంపికైన నేపథ్యంలో బుధవారం కొల్లిపర మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి భీమవరపు పద్మావతి, ఎంపిడివో విజయలక్ష్మి, పరిపాలనాధికారి కిషోర్‌కుమార్, డిప్యూటీ ఎంపిడివో దానయ్య, తోటి పంచాయతీ కార్య దర్శులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపిపి పద్మావతి మాట్లాడుతూ కొల్లిపర మండలంలో సెక్రటరీగా పనిచేస్తూ పట్టుదలతో చదివి గ్రూప్-1 పరీక్షలలో డిఎస్పీ పోస్టుకు ఎంపికైన ఓంకార వెంకట నాగేశ్వరరావు అభినందనీయుడని కొనియాడారు.

# బీసీ విద్యార్థుల ఉపకార వేతనాల విడుదల పై హర్షం

**మంగళగిరి, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త :** రాష్ట్రంలోని వెనుకబడిన తరగతులకు చెందిన బీసీ విద్యార్థులకు ఊరట నిచ్చేలా, 202425 విద్యా సంవత్సరానికి గాను పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్స్ క్రింద రూ:258.23 కోట్ల నిధులను విడుదల చేసేలా ప్రభుత్వం నిన్న ఉత్తర్వులనీయడాన్ని, ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం హర్షిస్తుందని



రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు అన్నారు. బుధవారం సచివాలయంలో బీసీ సంక్షేమ శాఖామంత్రి ఎస్. సవితను సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అన్నవరపు నాగమల్లేశ్వరరావు తో కలిసి, ఆ మేరకు రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదములు కృతజ్ఞతాభి వందనాలు తెలియజేశారు. ఈ సందర్భంగా సచివాలయ మీడియాతో కేసన మాట్లాడుతూ ఏడాది 202526 విద్యా సంవత్సర ఉపకార వేతనాలను ఈ ఏడాది బడ్జెట్ నుండి కేటాయించి, బీసీ విద్యార్థులకు ముందుగా చెల్లింపులు జరపాలన్నారు. అందువలన కొన్ని కళాశాలల యాజమాన్యాల వేధింపులకు గురి కాకుండాబీసీ విద్యార్థులు మానసికంగా హింసించ "బడకుండా కాపాడిన వారవుతారన్నారు. ఇకపై బీసీ విద్యార్థులకు విద్యా సంవత్సర తొలి త్రైమాసికం లోపు గానే ఆ సంవత్సర ఉపకార వేతనాలు అందేలా విద్యాశాఖ బీసీ సంక్షేమ శాఖలు సమన్వయంతో బడ్జెట్లో తగినన్ని నిధులు విడుదలయ్యేలా చర్యలు గైకొనాలని సంబంధిత మంత్రులు ఉన్నతాధికారులకు శంకరరావు విజ్ఞప్తి చేశారు.

# ఘనంగా చిల్లపల్లి శ్రీనివాసరావు జన్మదినోత్సవ వేడుకలు


**మంగళగిరి, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ మెడికల్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ జనసేన పార్టీ మంగళగిరి నియోజకవర్గ ఇంచార్జ్ చిల్లపల్లి శ్రీనివాసరావు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని, బుధవారం మంగళగిరిలోని ఆయన కార్యాలయంలో పలువురు నాయకులు, అభిమానులు పెద్ద సంఖ్యలో చిలపల్లికి జన్మదినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఇందులో



భాగంగా జనసేన పార్టీ మంగళగిరి నియోజకవర్గ సీనియర్ నాయకులు కంకణాల శంకర్ చిల్లపల్లి శ్రీనివాసరావును కలిశారు. పూల బొకే అందజేసి జన్మదినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. కంకణాల శంకర్ మాట్లాడుతూ, చిల్లపల్లి శ్రీనివాసరావు ఇటువంటి పుట్టిన రోజులు మరిన్ని జరుపుకోవాలని మనసారా కోరుకుంటున్నట్లు చెప్పారు. ఆయనకు భగవంతుడు ఆయురారోగ్యాలు అనుగ్రహించాలని మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరుకుంటున్నట్లు ఈ సందర్భంగా కంకణాల పేర్కొన్నారు.

# సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

**తుళ్ళూరు, ఫిబ్రవరి11, ప్రభాతవార్త :** గురువారం దేశవ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని రాజధాని డివిజన్ సిఐటియు నాయకులు ఎం. రవి పిలుపునిచ్చారు. సమ్మెను జయప్రదం చేసే కార్యక్రమంలో భాగంగా రాజధాని ప్రాంతంలోని మల్కాపురం, రాయపూడి, నెక్కళ్ళు, దొండపాడు, అనంతవరంలో బుధవారం కార్మికుల సమావేశాలు జరిగాయి. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ కార్మికులను కట్టు బానిసలుగా మార్చే లేబర్ కోడ్‌లను రద్దుచేయాలని, కనీస




వేతనం రూ. 26వేలు ఇవ్వాలని ,పెంచిన పని గంటలు తగ్గించాలని రవి డిమాండ్ చేశారు. లేబర్ కోడ్‌లు అమల్లోకి వస్తే కార్మికులు యజమానులకు కట్టు బానిసలుగా మారతారని అన్నారు. కేంద్రప్రభుత్వం తీసుకువస్తున్న 2020 పారిశ్రామిక సంబంధాల కోడ్ అమల్లోకి వస్తే, 1926 ట్రేడ్ యూనియన్ చట్టం, 1947 పారిశ్రామిక వివాదాల చట్టం, 1946స్టాండింగ్ ఆర్డర్ చట్టం రద్దు అవుతాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పెంచిన పనిగంటలను ఉపసంహరించుకోవాలని కోరారు. రాత్రిపూట నిర్బంధంగా మహిళలతో పనిచేయిస్తే పని ప్రదేశాల్లో వారికి రక్షణ ఎలా కల్పిస్తారని ప్రశ్నించారు. కార్యక్రమంలో సిఐటియు యూనియన్ నాయకులు గ్రేస్, చిన్ని, లూర్దు మేరీ, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## పూతలో పురుగు నివారణ పై రైతులు దృష్టి పెట్టాలి

### -వ్యవసాయ విస్తరణాధికారి శ్రీకాంత్

**పొన్నూరు, ఫిబ్రవరి 11,ప్రభాతవార్త:** ప్రస్తుతం మినుము, పెసర పైర్లు పూత దశలో ఉన్నాయని, ఈ పైరులో మారుగా మచ్చల పురుగు(పూతలో పురుగు) ఉధృతిని గమనించి సస్యరక్షణ చర్యలు చేపట్టాలని మండల వ్యవసాయ వివస్తరణాధికారి ఐ.శ్రీకాంత్ రైతులకు సూచించారు. మండల పరిధిలోని పొన్నూరు పట్టణం, నిడుబ్రోలు గ్రామాల్లో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ పూతలో పురుగు నివారణకు తొలి దశలో




నోవాల్యూరాన్(రిమాన్) ఎకరాకు 200మి.లీ ., ఎమామెక్టిన్ బెంజోయెట్ ఎకరాకు 60గ్రాములు, కొరాజాన్ ఎకరాకు 80ఎం.ఎల్ పిచికారి చేయాలన్నారు. రైతులు డ్రోన్లను వినియోగించుకోవాలని కోరారు. ప్రతి రైతు ఈ పంట నమోదు చేయించుకోవాలన్నారు. రైతు సేవా కేంద్రాలలో వ్యవసాయ సహాయకులను కలిసి వివరాలను అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎఈఓ టి.దివ్యశ్రీ, ఎంపీఈఓ షేక్ రేష్మ, సింహాద్రి సురేష్‌బాబు, రైతులు హాజరయ్యారు.

## డీవీసి హాస్పటల్‌కు డయాలసిస్ యంత్రం అందజేత

**చేబ్రోలు(పొన్నూరు), ఫిబ్రవరి 11,ప్రభాతవార్త:** చేబ్రోలు మండలం, వడ్లమూడి డీవీసి హాస్పటల్‌కు జనస్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ సీఎస్ఆర్ ద్వారా



రూ.20లక్షలు విలువైన బి.బ్రౌన్ హెచ్‌డిఎఫ్ దయాలసిస్ యంత్రాన్ని అందజేసిందని హాస్పటల్ వర్గాలు తెలిపారు. సామాజిక బాధ్యత కార్యక్రమంలో భాగంగా ఈ యంత్రాన్ని అందజేసినట్లు బ్యాంక్ సీనియర్ అధ్యక్షుడు సి.ప్రేమానంద్ కృష్ణన్, రీజనల్ హెడ్ అమర్నాథ్ చల్లగుండ్ల తెలిపారు. ఈ సందర్భంగా బ్యాంకు ప్రతినిధులు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడం తమ బ్యాంకు లక్ష్యమని, డీవీసి హాస్పిటల్ చేస్తున్న సేవలు అభినంద నీయమన్నారు. ఆరోగ్య రంగంలో భాగస్వామ్యం ద్వారా సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలు కొనసాగిస్తామని చెప్పారు. డాక్టర్ నవీన్ కరణం మాట్లాడుతూ ఈ కొత్త హెచ్‌డిఎఫ్ దయాలసిస్ మెషిన్ ద్వారా కిడ్నీ వ్యాధులతో బాధపడుతున్న రోగులకు అత్యాధునిక, నాణ్యమైన చికిత్స అందించగలుగు తామన్నారు. గ్రామీణ ప్రజలకు ఉత్తమ నెఫ్రాలజీ సేవలు అందుబాటులోకి వచ్చాయని చెప్పారు.

## విజ్ఞాన్స్ యూనివర్సిటీ పరిశోధకునికి పీహెచ్‌డీ పట్టా

**పొన్నూరు, ఫిబ్రవరి 11,ప్రభాతవార్త:** చేబ్రోలు మండలం, వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని స్కూల్ ఆఫ్ అప్లైడ్ సైన్స్ అండ్ హ్యూమానిటీస్ విభాగంలోని మేథమ్యాటిక్స్ అండ్ స్టాటిస్టిక్స్ డిపార్టుమెంట్‌లో పరిశోధన చేస్తున్న గోపిశెట్టి యలమందబాబుకు విజ్ఞాన్స్ యూనివర్సిటీ పీహెచ్‌డీ పట్టాను ప్రదానం చేసిందని వర్సిటీ ఇంచార్జి వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ కేవీ క్రిష్ణకిషోర్ తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఇన్నోవేటివ్ వెయిటింగ్ అండ్ ర్యాంకింగ్ మేథడ్స్ ఫర్ మల్టీ క్రైటీరియా డెసిషన్ మేకింగ్ యూజింగ్ స్టాటిస్టికల్ టెక్నిక్స్ టు ఎన్‌హాన్స్ డెసిషన్ మేకింగ్ అనే అంశంపై గోపిశెట్టి యలమందబాబు పరిశోధన చేపట్టారని తెలిపారు. ఈ పరిశోధన బహుళ ప్రమాణాల ఆధారంగా నిర్ణయాలు తీసుకునే ప్రక్రియలో గణాంగ పద్ధతుల వినియోగాన్ని మరింత సమర్ధవంతంగా మార్చే దిశగా కీలకంగా ఉపయోగపడుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ పరిశోధనకు విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని



మేథమ్యాటిక్స్ అండ్ స్టాటిస్టిక్స్ విభాగానికి చెందిన అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎస్.హనుమంతరావు గైడ్‌గా వ్యవహరించారని తెలిపారు. అకడమిక్ పరిశోధనలో నాణ్యత, వినూత్న ఆలోచనలను, విశ్లేషణాత్మక దృక్పథం కలయికతో ఈ పరిశోధన సాగిందని వైస్ చాన్స్లర్ ప్రశంసించారు. డాక్టరేట్ పట్టా సాధించిన గోపిశెట్టి యలమందబాబును విజ్ఞాన్స్ విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, రిజిస్ట్రార్ పీఎంవీరావు, ఆయా విభాగాల డీన్లు, విభాగాధిపతులు, అధ్యాపకులు అభినందించారు.

## ఈ నెల 20లోపు ఈ పంట నమోదు చేయించుకోవాలి

### -మండల వ్యవసాయాధికారి ప్రియదర్శిని

**చేబ్రోలు(పొన్నూరు), ఫిబ్రవరి 11,ప్రభాతవార్త:** ప్రతి రైతు తాము వేసిన పంటలను ఈ పంట నమోదు చేయించుకోవాలని మండల వ్యవసాయాధికారి పి.ప్రియదర్శిని సూచించారు.



చేబ్రోలు మండల పరిధిలోని శేకూరు, వివిఎన్‌పాలెం గ్రామాల్లో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయాధికారి ప్రియదర్శిని మాట్లాడుతూ మొక్కజొన్న, జొన్న, అపరాల పంటలలో తీసుకోవాల్సిన సస్యరక్షణ చర్యల గురించి రైతులకు వివరించారు. సాగుచేసిన ప్రతి భూ కమతాన్ని ఈ నెల 20వ తేదీ లోపు బుకింగ్ చేయించుకోవాలన్నారు. రైతులు తమ దగ్గర్లోని రైతు సేవా కేంద్రానికి వెళ్ళి వ్యవసాయ సహాయకులను కలిసి వివరాలను అందజేయాలని సూచించారు. పిఎం కిసాన్ 19వ విడత నగదు పొంది, వ్యవసాయశాఖ ద్వారా ఇచ్చే 11అంకెల ఫార్మర్ యునిక్ ఐడి పెండింగ్ ఉన్నటువంటి 1443రైతులు వారి వివరాలను సంబంధిత రైతు సేవా కేంద్రంలో అందుబాటులో ఉందని, అటువంటి రైతు సోదరులు రైతు సేవా కేంద్రం సిబ్బంది ద్వారా నమోదు చేయాలని కోరారు.

## విద్యాశాఖ బలోపేతంపై మంత్రి లోకేష్ ప్రత్యేక దృష్టి

### -జీడీసీఎమ్మెస్ ఛైర్మన్ వడ్రాణం హరిబాబు

**పొన్నూరు, ఫిబ్రవరి 11,ప్రభాతవార్త:** విద్యాశాఖను బలోపేతం చేసి పేద విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించేందుకు విద్యాశాఖామంత్రి నారా లోకేష్ ప్రత్యేక శ్రద్ధ పెట్టారని జీడీసి ఎమ్మెస్ ఛైర్మన్ వడ్రాణం హరిబాబు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అందులో భాగంగానే ఫీజు రీఎంబర్స్‌మెంట్ బకాయిలు రూ.12వందల కోట్లు విడుదల చేసి విద్యకు ప్రాధాన్యత ఇస్తున్నామని రుజువు చేశారన్నారు. విద్యాశాఖామంత్రి నారా లోకేష్ నిర్ణయం పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు హర్షాన్ని వ్యక్తం చేస్తున్నట్లు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నా, పేద విద్యార్థుల బాధలను గుర్తించిన లోకేష్ నిధులు విడుదలపై ప్రత్యేక చొరవ తీసుకున్నారన్నారు. విద్యా రంగానికి ప్రాధాన్యత ఇస్తున్న ఘనత టిడిపి ప్రభుత్వానికే దక్కుతుంద న్నారు.



విద్యార్థులు ఉజ్వల భవిష్యత్తు కోసం మంత్రి లోకేష్ కట్టుబడి పనిచేస్తున్నార న్నారు. రానున్న కాలంలో విద్యాశాఖను మరింత బలోపేతం చేస్తారని విద్యార్థుల తల్లిదండ్రులు నమ్ముతున్నారన్నారు. ప్రజలు కూడా మంచి ప్రభుత్వానికే పట్టం కట్టాలన్న విషయాన్ని ఆలోచన చేయాలన్నారు.

## వరికూటిని వరించిన మల్లేశ్వరస్వామి దేవాలయం డైరెక్టర్ పదవి

**పొన్నూరు, ఫిబ్రవరి 11,ప్రభాతవార్త:** భారతీయ జనతాపార్టీ అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ వరికూటి వీర సుధాకరరావును పెదకాకాని శ్రీ దుర్గామల్లేశ్వరస్వామి దేవాలయం ధర్మకర్తల మండలి డైరెక్టర్ పదవి వరించింది.ప్రముఖ న్యాయవాదిగా, బిజెపి నాయకుడిగా గుర్తింపు పొందడంతో కూటమి కోటా కింద సుధాకరరావు ఎంపికకు కారణమైంది. ఈ సందర్భంగా వరికూటి మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వరికూటిని బిజెపి నాయకులు పరాశరం రంగవల్లి, కలపాల శ్రీనివాసరావు, కలపాల విజయలక్ష్మి, గోవాడ వెంకట కృష్ణారావు, పూల సుబ్రహ్మణ్యం, గండు శ్రీనివాసరావు తదితరులు అభినందించారు.



## బిజెపి ఓబీసీ మోర్చా పల్నాడు జిల్లా ఇన్చార్జిగా మోతే శేషగిరిరావు నియామకం

**గుంటూరు విద్య ఫిబ్రవరి 11 ప్రభాతవార్త :** భారతీయ జనతా పార్టీలో 13 సంవత్సరములుగా క్రియాశీలకంగా గుంటూరు జిల్లా పరిధిలో మోతే వెంకట శేషగిరిరావు వివిధ కీలక బాధ్యతలను నిర్వహించారు. నాగార్జున యూనివర్శిటీలో యం.బి.ఏ. చేశారు. ప్రస్తుతం. బిజెపి ఓబిసి మోర్చా పల్నాడు జిల్లా ఇంఛార్జిగా నియమితులైనారు.నమ్మకం వుంచి నియమించిన రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ గారికి, ఒబిసి మోర్చా రాష్ట్ర అధ్యక్షులు రొంగల గోపీ శ్రీనివాస్ గారికి, గుంటూరు జిల్లా అధ్యక్షులు చెరుకూరి తిరుపతిరావు గారికి మరియు నియామకమునకు సహకరించిన సీనియర్లకు, శ్రేయోభిలాషులకు ధన్యవాదాలు తెలియజేశారు.ఈ సందర్భంగా హర్షం వ్యక్తం చేస్తూ అప్పగించిన పనిని శక్తి వంచన లేకుండా పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలియజేశారు.



## రోటరీక్లబ్ ఆధ్వర్యంలో టెన్త్ విద్యార్థులకు

# పరీక్ష సమాగ్రి అందజేత

**తెనాలి టౌన్ ఫిబ్రవరి11(ప్రభాతవార్త):** రోటరీ క్లబ్ ఆఫ్ తెనాలి వైకుంఠపురం ఆధ్వర్యంలో, బుధవారం నన్నపనేని సీతారామయ్య సరస్వతమ్మ మున్సిపల్ హైస్కూల్ నందు పదో తరగతి పరీక్షలు రాయబోతున్న విద్యార్థినీ విద్యార్థులకు అవసరమైన పరీక్షకు సంబంధించిన సామాగ్రి బహుకరించారు. పరీక్షా సామాగ్రికి వెంకటనారాయణ,ఫాస్ట్ ప్రెసిడెంట్ ఈదర శ్రీనివాసరావు,ప్రెసిడెంట్, ఎలెక్ట్ గుమ్మడి సరోజ్ బాబు ప్రసాద్,సెక్రటరీ ఎలెక్ట్ మల్లాది అర్జున్, రీజనల్ సెక్రటరీ గుత్తా వెంకటరత్నం, ఆలపాటి వెంకట్రామయ్య తదితరులు పాల్గొన్నారు.టెన్త్ క్లాస్ లో జిల్లా ఫస్ట్ వచ్చిన విద్యార్థికి అసిస్టెంట్ గవర్నర్ ఈదర వెంకట పూర్ణచంద్ ట్యాబ్ బహుమతిగా




కావలసిన మొత్తము అసిస్టెంట్ గవర్నర్ ఈదర వెంకట పూర్ణచంద్ సమకూర్చారు.స్కూలు ప్రధానోపాధ్యాయిని శాఖమూరి రాజ్యలక్ష్మి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో అధ్యక్ష కార్యదర్శులు నల్లూరి వెంకటేశ్వరరావు,గుమ్మడి ఇస్తానని,టౌన్ ఫస్ట్ వస్తే 5000/ రూపాయలు బహుమతిగా ఇచ్చేం దుకు రీజనల్ సెక్రటరీ గుత్తా వెంకటరత్నంలు ముందుకు వచ్చారు. ఈకార్యక్రమంలో రోటరీ ప్రతి నిధులు, పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కత్తెరపురుగు నివారణకు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి : ఏడిఏ విజయబాబు



**తెనాలి టౌన్ ఫిబ్రవరి11(ప్రభాతవార్త):** జొన్న,మొక్కజొన్న పంటలకు ఆశించే కత్తెరపురుగు నివారణకు రైతులు అప్రమత్తంగా ఉండి ముందస్తుగా జాగ్రత్తలు తీసుకోవాలని,తెనాలి డివిజన్ వ్యవసాయశాఖ ఏడిఏ విజయబాబు సూచించారు.బుధవారం రూరల్ గ్రామం పెదరావురులోని పంటపొలాలు సందర్శించి అక్కడి రైతులతో మాట్లాడుతూ,జొన్న, మొక్కజొన్న పంటలకు ఆశించే పురుగును లార్వా దశలోనే గుర్తించి నివారణచర్యలు చేపట్టడం ద్వారా పంట నష్టాన్ని తగ్గించుకోవచ్చన్నారు. పొలాల్లో కలుపు తీయాలని,మట్టిలోనే పురుగులను నాశనం చేయాలన్నారు.ఒకవేళ పురుగువ్యాప్తి చెందుట కన్పిస్తే వ్యవసాయ అధికారుల్ని సంప్రదించాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. ఏడిఏ వెంట తెనాలి మండల వ్యవసాయాధికారి సుధీర్ బాబు,పలువురు రైతులు పాల్గొన్నారు.

## జంగిల్ ప్రభుత్వమంటే వైసిపి దే : తెదేపా నేతలు ఏద్దేవా

**తెనాలి మున్సిపాలిటీ ఫిబ్రవరి 11(ప్రభాతవార్త):** జంగిల్ ప్రభుత్వమంటే గత ఐదేళ్లలో జగన్ సారధ్యంలో ఉన్నదేనని పట్టణ టీడీపీ అధ్యక్షులు మహమ్మద్ ఖుద్దూస్ ఎద్దేవా చేశారు.బుధవారం



స్థానిక టీడీపీ కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఖుద్దూస్ మాట్లాడుతూ,జగన్ మాట్లాడితే నాకు ప్రతిపక్ష హోదా ఇవ్వండి అని చిన్నపిల్లలు చాక్లెట్ కోసం ఏడ్చినట్టు,ప్రతీసారి అడగడం సిగ్గుచేటని,ఒక మాజీ ముఖ్యమంత్రికి,ఒక పార్టీ అధ్యక్షుడికి ప్రతిపక్ష హోదా ఎప్పుడూ వస్తుందో కూడా తెలియక పోవడం అవివేకమని అన్నారు. సభాపతి ఏఐ ఆధారిత హాజరు పెట్టారు కాబట్టి ఈ రోజు 11 మందితో శాసన సభకు వచ్చారని లేకుంటే గతంలో లాగా సంతకాలు పెట్టీ వెళ్లిపోయేవారని అంటూ ప్రతిపక్ష హోదా ఉంటేనే ప్రజా సమస్యలు మాట్లాడతారా లేకుంటే మాట్లాడారా అని ప్రశ్నించారు.రాష్ట్ర పద్మశాలి వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్ జొన్నాదుల మహేష్ మాట్లాడుతూ, ప్రజాసమస్యలు పట్టని జగన్ అభివృద్ధి గురించి,సంక్షేమం గురించి మాట్లాడడం విడ్డూరమని చిత్తశుద్ధి ఉంటే సభలో ప్రజాసమస్యలు లేవనెత్తి ప్రజలకు మేలు జరిగేలా వ్యవహరించాలని హితవు పలికారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర పౌర సరఫరాల కార్పొరేషన్ డైరెక్టర్ కేసన కోటేశ్వరరావు,పట్టణ తెదేపా ప్రధాన కార్యదర్శి వసంతం అశోక్ వర్ధన్,తెనాలి మండల పార్టీ అధ్యక్షులు నాగేశ్వరరావు, డా.వేమూరి శేషగిరిరావు,మల్లవరపు విజయ్, కన్నయ్య,ముళ్ళపూడి వెంకట్,సురేష్, అజీజ్, కటేవరం గిరి,శ్రీను పాల్గొన్నారు.

## కార్మికసమ్మెను జయప్రదం చేయండి : సీఐటీయూ పిలుపు

**తెనాలి మున్సిపాలిటీ ఫిబ్రవరి 11(ప్రభాతవార్త):** ఫిబ్రవరి12న జరిగే దేశవ్యాప్త కార్మికసమ్మె కు మద్దతు పలికి జయప్రదం చేయాలని సీఐటీయూ ప్రజాసంఘాల నాయకులు పేర్కొన్నారు. బుధవారం,పట్టణంలోని పిన పాడు వద్దగల పౌరసరఫరాలశాఖ డిపో గోడౌన్ కి చెందిన గిడ్డంగి ముఠాకార్మికులను కలిసి మద్దతు కోరారు.ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా వైస్ ప్రెసిడెంట్,కె.బాబూ ప్రసాద్ మాట్లాడుతూ, ఫిబ్రవరి12



గురువారం ఉదయం 9.30 గంటలకు, పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం వద్ద నుండి ప్రారంభం కానున్న కార్మిక ర్యాలీలో కుటుంబ సభ్యుల తో కలిసి పాల్గొనాలని కార్మికులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు,షేక్.హుస్సేన్ వలి,ముఠా కార్మికులు జీ.నాగేశ్వరరావు, పోతురాజు,బుజ్జి బాబు యలమంద తదితరులు పాల్గొన్నారు.

# నాయీబ్రాహ్మణులకు అండగా నిలవాలి

**తెనాలి టౌన్, ఫిబ్రవరి11,(ప్రభాతవార్త):** రాష్ట్రంలో నాయిబ్రాహ్మణుల సెలున్లకు 200యూనిట్లు విద్యుత్ సబ్సిడీగా పొందాలంటే ప్రభుత్వం పెట్టిన నిబంధనలను సడలించాలని రాష్ట్ర నాయిబ్రాహ్మణ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ప్రభుత్వాన్ని కోరింది.రాష్ట్రంలో ఉన్న నాయీ బ్రాహ్మణుల సెలూన్ షాపులకు 200యూనిట్ల కంటే తక్కువ విద్యుత్ వాడుకున్నవారు ఉచిత కరెంట్ పొందాలంటే దృష్టికి తీసుకెళ్లాల్సిందిగా మేనేజింగ్ డైరెక్టర్ ను సమావేశం కోరింది.అంతేకాకుండా రాజధాని అమరావతిలో నాయిబ్రాహ్మణ కమిటీ హాల్ నిర్మించాలని,సంగీత కళాశాలను కూడా ఏర్పాటు చేయాలని ,నాయిబ్రాహ్మణ వృత్తిదారులకు ఆధునిక నైపుణ్యాన్ని పొందేందుకు స్కిల్ డెవలప్మెంట్ కింద ట్రైనింగ్ ఇప్పించవలసిందిగా ప్రభుత్వానికి కోరారు. నాయి బ్రాహ్మణుల మనోభావాలు దెబ్బతినే విధంగా వారిని



సంవత్సరంఆదాయ పట్టణాల్లో 75 వేలు రూపాయలు,గ్రామాలలో 60వేల రూపాయలు ఉన్నట్లు తహసీల్దార్ నుండి సర్టిఫికెట్ తీసుకొని విద్యుత్ అధికారులకు అందచేయాలని విద్యుత్ అధికారులు కోరుతున్నారు. ఈ విషయంపై ప్రభుత్వం తెల్ల రేషన్ కార్డు ప్రామాణికంగా తీసుకొని విద్యుత్ సబ్సిడీ ఇవ్వవల్సిందిగా కోరుతూ ఆంధ్రప్రదేశ్ నాయి బ్రాహ్మణ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ కార్యవర్గ మంగళవారం విజయవాడ లో సమావేశం తీర్మానం చేసిందనీ రాష్ట్ర నాయి బ్రాహ్మణ వెల్ఫేర్ అండి డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కురగంటి రఘురామయ్య తెలియజేశారు. విజయవాడ గొల్లపూడి బీసీ భవన్ లో జరిగిన ఏపీ నాయిబ్రాహ్మణ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ కార్యవర్గ సమావేశానికి ఛైర్మన్ సదాశివం అధ్యక్షతన వహించగా,ఏపీ బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ జాయింట్ మేనేజర్ డైరెక్టర్ ఉమాదేవి పాల్గొన్నారు. విషయాన్ని ప్రభుత్వం కులంపేరుతో దూషిస్తూ సామెతల పేరుతో అవమానిస్తున్నారని దీనిపై కఠిన చర్యలు తీసుకునేందుకు ఎస్సీ ఎస్టీలకు వర్తిస్తున్న రక్షణ చట్టం లాంటిది ఏర్పాటు చేయవలసిందిగా ప్రభుత్వాన్ని కోరారు .రాష్ట్రంలో వాయిద్య కళాకారులకు ఐడెంటిటీ కార్డులు కూడా మంజూరు చేయాల్సిందిగా ప్రభుత్వానికి విన్నవించారు.రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ కు విద్యుత్ సబ్సిడీ విషయంలో ఉన్న షరతులు తెలియజేసి, తెల్లరేషన్ కార్డు ప్రామాణికంగా తీసుకునే విధంగా మార్పించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ అసెంబ్లీ సమావేశాల్లో ప్రస్తావించాలని కార్పొరేషన్ కార్యవర్గ సమావేశంలో సభ్యులు కోరుతూ వినతి పత్రంలో సంతకాలు చేసి డైరెక్టర్ రఘురామయ్య ద్వారా అందించడం జరిగింది.సంతకం చేసిన వారిలో కార్పొరేషన్ చైర్మన్ సదాశివం తోపాటు డైరెక్టర్లు ఉన్నారు.

# ఘన సత్కారం

**వట్టిచెరుకూరు, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త :** మండలంలోని విింజనంపాడు గ్రామం వద్ద నున్న కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో బిటెక్ మూడవ సంవత్సర చదువుతున్న విద్యార్థి సీనియర్ అండర్ ఆఫీసర్ (ఎస్ యు వో) షేక్ సమీర్ ను కళాశాల ప్రాంగణంలో బుధవారం కళాశాల యాజమాన్యం ఘనంగా సత్కరించింది. ఈ సందర్భంగా కళాశాల ఛైర్మన్ డాక్టర్ కోయి సుబ్బారావు మాట్లాడుతూ.. గత మాసం 26వ తేదీ రిపబ్లిక్ డే సందర్భంగా మా కళాశాల నుండి దేశ రాజధాని ఢిల్లీలో జరిగిన 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల పెరేడ్ లో 25(ఎ) బిఎన్ ఎన్.సి.సి గ్రూప్ నుండి షేక్ సమీర్ పాల్గొన్నారని తెలిపారు. తమ కళాశాల విద్యార్థి ఇంతటి ఘనత సాధించినందుకు ఆనందం వ్యక్తంచేశారు. భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాల్లో పాల్గొని మంచి అభివృద్ధిని సాధించాలని ఆకాంక్షించారు. క్రమశిక్షణ, దేశభక్తి, దేహదారుఢ్యం ఎలాంటి కార్యక్రమాల వల్ల అలబడుతాయని చెప్పారు. ఇలాంటి విద్యార్థిని తోట విద్యార్థులు ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని కోరారు.ఈలాంటి కార్యక్రమంలో



పాల్గొనటానికి కళాశాల యాజమాన్యం చాలా ప్రోత్సాహం అందించిందని సమీర్ తెలిపాడు. ఈ సందర్భంగా గ్రూప్ కమాండర్, 25(ఎ) బిఎన్ ఎన్సిసి కమాండింగ్ ఆఫీసర్ సమీర్ ను ప్రత్యేకంగా అభినందించారు. కళాశాల సెక్రటరీ కోయి శేఖర్, ప్రిన్సిపాల్ డా.పి.బాబు, అకడమిక్ డైరెక్టర్ డా.కె.హరిబాబు, కళాశాల ఏఎన్వో నవీన్ సమీర్ ను పూలమాలలు, శాలువాతో ఘనంగా సత్కరించి అభినందించారు.

## స్టెమ్ స్కూల్ విద్యార్థుల కరాటే పోటీల్లో ప్రతిభ

**గుంటూరు విద్య ఫిబ్రవరి 11 ప్రభాతవార్త :** సరూర్ నగర్ ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన 5వ ఇంటర్నేషనల్ ఓపెన్ టు ఆల్ స్టైల్స్ , తైక్వాండో చాంపియన్ షిప్2026లో స్టెమ్ స్కూల్ విద్యార్థులు ప్రతిభకనబరిచి పలు పతకాలు సాధించారు. ఈ పోటీలను న్యూ డ్రాగన్ ఫైటర్ మార్షల్ ఆర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ పోటీల్లో స్టెమ్ స్కూల్కు చెందిన టి. సామియా పాల్ (2వ తరగతి), జి. సమన్వి (5వ తరగతి), ఎం. హేమన్యా (7వ తరగతి),



వి. వేణుగోపాల్ (5వ తరగతి) గోల్డ్ మెడల్స్ సాధించారు. వి. విక్రమ్ ఆదిత్య (1వ తరగతి) బ్రాంజ్ మెడల్ గెలుచుకున్నారు. వై. దేవాన్ష్ (5వ తరగతి) మరియు యుక్తేశ్వర్(3వ తరగతి)బ్రాంజ్ మెడల్ గెలుచుకున్నారు. విజేతలను స్టెమ్ స్కూల్ ప్రిన్సిపల్ అండ్ కరస్పాండెంట్ రెవరెండ్ ఫాదర్ జ్యోతి రాజు , వైస్ ప్రిన్సిపల్ అనుపమ మేడం , కోచ్ లు కాసి, సాయి అభినందిస్తూ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## అసెంబ్లీ సమావేశాల్లో సినీపరిశ్రమ అభివృద్ధి బిల్లు పెట్టరూ !

### మాఎపి దిలీప్ రాజా

**గుంటూరు విద్య, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త :** ప్రస్తుత శాసనసభ సమావేశాల్లో ఆంధ్ర ప్రదేశ్ లో సినీపరిశ్రమ అభివృద్ధిపై సంబంధిత బిల్లును పెట్టవలసిందిగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడుకు మూవీ ఆర్టిస్టు అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ 24 విభాగాల యూనియన్ (మా ఎపి)వ్యవస్థాపకులు, సినీదర్శకుడు దిలీప్ రాజా మనవి చేశారు. అరండల్ పేటలో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ దీనికి తగిన నిధులను రాష్ట్ర వార్షిక బడ్జెట్లో పొందుపరచవలస్నిదిగా ఆయన ప్రభుత్వాన్ని కోరారు.రాజధాని అమరావతి లోనే వంద ఎకరాల్లో ఖిఖి ఎన్టీఆర్ ఫిల్మ్ సిటీ ఖిఖిని ఏర్పాటు చేస్తే రాష్ట్రంలో సినిమా షూటింగ్‌లు నిర్విఘ్నంగా జరిగే అవకాశాలున్నాయని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు.దీనివలన రాష్ట్రానికి నిర్మాతల నుండి ఆదాయంకూడా వస్తుందన్నారు. తిరుపతి, విశాఖపట్నంలో ముందుకొచ్చిన ఔత్సాహికులకు మినీ స్టూడియోలు నిర్మాణ చేసుకున్నేదుకు ప్రభున్వత్వ తగిన చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. అలాగే ఆంధ్రాలో సినిమాలు తీసే నిర్మాణ సంస్థలకు సబ్సిడి రూ 10 లక్షల నుండి రాష్ట్ర ఆర్థిక సౌలభ్యం మేరకు పెంచవలసిందిగా దిలీప్ రాజా పేర్కొన్నారు. కొన్ని రాష్ట్రాల్లో కోటి రూపాల సబ్సీడి ఇస్తున్నారని ఆయన తెలిపారు. సెన్సారు పూర్తిచేసుకున్న ప్రతి చిన్న సినిమా విడుదలకు విధి విధానాలను సినిమాటోగ్రఫీ మంత్రిత్వ శాఖ రూపొందించవలసి ఉందన్నారు.రాష్ట్రవిభజనచట్టం మేరకు ఆంధ్రాలో సినిమా షూటింగ్‌లకు కావాల్సిన మౌలిక సదుపాయలను ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన కల్పించవలసి ఉందని దిలీప్ రాజా చెప్పారు.సదస్సులో అసిస్టెంట్ డైరెక్టర్లు నరేష్ దోనె,గాజులపల్లి రాముడు,నటుడు మిలటరీ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## గుంటూరు టైగర్స్ క్రికెట్ టీం సభ్యులకు ఘన సన్మానం

**గుంటూరు విద్య ఫిబ్రవరి 11 ప్రభాతవార్త :** గుంటూరు జిల్లాలో ప్రథమ స్థానంలో నిలిచి రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలకు ప్రాతినిధ్యం వహించి, మొదటి మ్యాచ్లో ఫ్లడ్ లైట్ ల కాంతిలో రాత్రి గం 1200 లకు కృష్ణాజిల్లా జట్టుపై



విజయం సాధించి, మరుసటి ఉదయం గంటలు 9:30 కు పార్వతీపురం జట్టుపై అనివార్య పరిస్థితులలో ఆడి ఓటమి చూచిన, గుంటూరు టైగర్స్ క్రికెట్ టీం లోని, తెనాలి క్రికెట్ సభ్యులకు ఈరోజు స్థానిక గంగానమ్మపేటలోని శ్రీ తోటకూర సుబ్బారావు మున్సిపల్ ఉన్నత పాఠశాల నందు స్టాఫ్ అసోసియేషన్ వారు ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ప్రధానోపాధ్యాయిని శ్రీమతి ఆర్ మల్లేశ్వరి తన ప్రారంభ ఉపన్యాసంలో వచ్చే సంవత్సరం కప్పు గెలవాలని ఆకాంక్షించారు. సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన విశ్రాంత ప్రధానోపాధ్యాయులు శ్రీ ఎన్ శ్రీనివాసరావు తన సందేశంలో, ఉదయం అల్పాహారం సేవించకపోయిన, త్రాగడానికి మంచినీరు లేకపోయినా సమయానికి ఆటలో పాల్గొని చక్కని క్రీడ స్ఫూర్తి ప్రదర్శించిన ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న క్రికెట్ సభ్యులు వైస్ కెప్టెన్ మన్నెం శ్రీనివాసరావు, సోమరౌతు శ్రీనివాసరావు, దాసరి రాయన్న, తురిమెళ్ళ సత్యనారాయణ, ఆంజనేయ శర్మ, మిథున్ చక్రవర్తి, జయ ప్రకాష్, రామరాజు, కొండలు, హనుమాన్ నాయక్ తదితరులు హాజరై సన్మానాన్ని స్వీకరించారు. తమను ఆదరించి సత్కరించిన ఉపాధ్యాయ బృందానికి సోమరౌతు శ్రీనివాసరావు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

## మున్సిపల్ ఉపాధ్యాయులకు ప్రభుత్వం వెంటనే పిఎఫ్ సౌకర్యం కల్పించాలి

**గుంటూరు విద్య ఫిబ్రవరి 11 ప్రభాతవార్త : .** గుంటూరు జిల్లా విద్యాశాఖ అధికారి షేక్ సలీం బాషా ని కలిసి మున్సిపల్ ఉపాధ్యాయులకు 2022 నుండి పీఎఫ్ సౌకర్యం లేకుండా పోయిందని, వెంటనే పిఎఫ్ అకౌంట్ లు ఓపెన్ చేసి పీఎఫ్ సౌకర్యం కల్పించాలని ప్రభుత్వానికి తమ ద్వారా ప్రతిపాదనలు పంపాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో నోబుల్ టీచర్స్



అసోసియేషన్ గుంటూరు జిల్లా అధ్యక్షులు పి సాయి విశ్వనాథ్, రాష్ట్ర మున్సిపల్ ఉపాధ్యాయుల కన్వీనర్ పి లలిత బాబు, రాష్ట్ర కార్యదర్శి షేక్ అబ్దుల్ ఖలీల్, గుంటూరు నగర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కె.వి.రాఘవులు, టి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు టి రవి, వెంకటేశ్వర్లు నాయక్, జలగం రామారావు మున్సిపల్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు ఎస్. వేణుగోపాల్ , ఎస్ బి ఎన్ ఆర్ మున్సిపల్ హై స్కూల్ ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు కె. పూర్ణచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

## ధర్మనిధి సేకరణలో భాగస్వాములు కావాలి

### బ్రాహ్మణ సేవా సంఘ అధ్యక్షులు రావూరి ఆంజనేయులు

**చెరుకుపల్లి, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త :** భారతదేశ సనాతన ధర్మ పరిరక్షణ కోసం చేపట్టిన ధర్మ నిధి సేకరణలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు రావూరి ఆంజనేయులు అన్నారు. జిల్లా దేవాలయాల ప్రముఖ్ పొన్నపల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన ధర్మనిధి సేకరణలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా తనవంతుగా 5116/ రూపాయలు సభ్యులకు అందజేసి ధర్మనిధి సేకరణ ప్రాముఖ్యతను స్థానికులకు తెలియపరిచారు. కార్యక్రమంలో రేపల్లె సబ్ డివిజన్ ధర్మ ప్రచారక్ చింతల మురళీకృష్ణ, ధర్మనిధి సభ్యులు ,స్థానికులు, పలువురు పాల్గొన్నారు.



12-2pg 12 GNT_12-2pg10.qxd 11/Feb/26 10:59 PM Page 1



# మెంటల్ మాస్ మ్యాచ్

## 2 సూపర్ ఓవర్లు.. అఫ్ఘాన్- దక్షిణాఫ్రికా మధ్య ఉత్కంఠపోరు



**న్యూఢిల్లీ:** అసలు సిసలు టీ20 మజా చూపిన మ్యాచ్ దక్షిణాఫ్రికా ఆఫ్ఘనిస్తాన్ మధ్య సాగిన రెండు సూపర్ ఓవర్ల పోరు. బుధవారం జరిగిన ఈ మ్యాచ్‌లో 187 పరుగుల వద్ద స్కోర్ సమం కాగా సూపర్ ఓవర్‌కు దారి తీసింది. అక్కడా స్కోర్ సమమే అయింది. దీంతో రెండో సూపర్ ఓవర్ ఆడాల్సొచ్చింది. తొలుత బ్యాటింగ్‌కు దిగిన దక్షిణాఫ్రికా నిర్ణీత 20 ఓవర్లల్లో 6 వికెట్ల నష్టానికి 187 పరుగులు చేసింది. స్కోరు 12 పరుగుల వద్ద ఉన్నప్పుడు ఓపెనర్ ఎయిడెన్ మార్క్ రమ్ అవుట్ అయ్యాడు. మరో ఓపెనర్ క్వింటన్ డికాక్, టాప్ ఆర్డర్ బ్యాటర్ రియాని రికెల్టన్ (59), (61) చెలరేగారు. వీరిద్దరూ అవుట్ అయ్యాక డెవాల్డ్ బ్రెవిస్ 23, డేవిడ్ మిల్లర్ 20 (నాటౌట్), ట్రిస్టన్ స్టబ్స్ 1, మార్కొ జెన్ 16 పరుగుల చేశారు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన ఆఫ్ఘనిస్తాన్ కూడా తడబడింది. ఓపెనర్ రహ్మతుల్లా గుర్బాజ్ ఒక్కడే (84)పోరాడాడు. దార్విష్ రసూలీ 15, అజ్మతుల్లా ఒమర్జాయ్ 22, మహ్మద్ నబీ 5, రషీద్ ఖాన్ 20, నూర్ అహ్మద్ 15 పరుగులు చేశారు. చివరి ఓవర్‌లో గెలవడానికి 13 పరుగులు చేయాల్సిన దశలో ఆఫ్ఘన్ గెలుపు ఖాయమనుకుంటుండగా, రబడ మెరుపు వేగంతో చేసిన రనౌట్‌కు నూర్ అహ్మద్ రనౌట్‌తో స్కోర్ సమమైంది. ఇది సూపర్ ఓవర్‌కు దారి తీసింది. సూపర్‌ఓవర్ లో ఆఫ్ఘనిస్తాన్‌కు 17 పరుగులు లభించాయి. గెలవడానికి 18 పరుగులు చేయాల్సిన దశలో 17 పరుగులొచ్చాయి. స్కోర్ మళ్లీ సమమైంది. దీంతో మరో సూపర్ ఓవర్ వేయాల్సి వచ్చింది. ఈ సారి దక్షిణాఫ్రికా బ్యాటింగ్‌కు దిగింది. ఆఫ్ఘనిస్తాన్ గెవడానికి 24 పరుగులు అవసరం అయ్యాయి. అయితే ఆఫ్ఘన్ ఇన్నింగ్ కు 19 పరుగుల వద్ద తెరపడింది.

# టి20 వరల్డ్ కప్‌లో ఆస్ట్రేలియా ఘన విజయం

## 67 రన్స్ తేడాతో ఐర్లాండ్ ఓటమి




**న్యూఢిల్లీ:** టీ20 వరల్డ్‌కప్‌లో భాగంగా ఐర్లాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో ఆస్ట్రేలియా శుభారంభం చేసింది. 67 పరుగుల తేడాతో ఐర్లాండ్ పై విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచి ముందుగా బ్యాటింగ్ ఎంచుకున్న ఆస్ట్రేలియా నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 182 పరుగులు చేసింది. లక్ష్య ఛేదనలో ఐర్లాండ్ 16.5 ఓవర్లలో 115 పరుగులకే ఆలౌట్ అయింది. ఓపెనర్ జోష్ ఇంగ్లిస్ (17 బంతుల్లో 37), మార్కస్ స్టోయినిస్ (29 బంతుల్లో 45), మాట్ రెన్‌షా (33 బంతుల్లో 37) కీలక ఇన్నింగ్స్‌లు ఆడారు. దూకుడుగా ఆడిన కామెరూన్ గ్రీన్ (21, 11 బంతుల్లో 1 ఫోర్, 2 సిక్స్‌లు) ఎక్కువ సేపు క్రీజులో నిలవలేదు. ట్రావిస్ హెడ్ (6), గ్లెన్ మాక్స్‌వెల్ (9) విఫలమయ్యారు. కూపర్ కొన్నోలీ (11), బార్ట్‌లెట్ (11) పరుగులు చేశారు. దీంతో ఆస్ట్రేలియా, ఐర్లాండ్ ముందు 183 పరుగుల భారీ లక్ష్యాన్ని నిర్దేశించింది. ఐర్లాండ్ బౌలర్లలో మార్క్ అడైర్ రెండు వికెట్లు, మాథ్యూ హంఫ్రీస్, జార్జ్ డాక్రెల్, హ్యారీ టెక్టర్ తలో వికెట్ తీశారు. 183 పరుగుల లక్ష్య ఛేదనలో ఐర్లాండ్ ఏ దశలోనూ పోటీ ఇవ్వలేకపోయింది. ఆస్ట్రేలియా బౌలర్ల ధాటికి ఐరిష్ బ్యాటర్లు వరుసగా పెవిలియన్‌కు క్యూ కట్టారు. ఆ జట్టు 16.5 ఓవర్లలో 115 పరుగులకే ఆలౌట్ అయింది. జార్జ్ డాక్రెల్ (41) ఒక్కడే కాస్త పోరాటపటిమ చూపాడు. ఆస్ట్రేలియా బౌలర్లలో స్పిన్నర్ ఆడమ్ జంపా, పేసర్ నాథన్ ఎల్లిస్ చెరో 4 వికెట్లు తీసి ఐర్లాండ్ బ్యాటింగ్ ఆర్డర్‌ను కుప్పకూల్చారు. వీరిద్దరూ కలిసి కేవలం 35 పరుగులిచ్చి 8 వికెట్లు పంచుకుని ఆస్ట్రేలియాకు సునాయాస విజయాన్ని అందించారు.

## దుబాయ్ పారా అథ్లెటిక్స్‌లో

# సుమిత్, రింకూ, భాగ్యశ్రీలకు స్వర్ణాలు

**న్యూఢిల్లీ:** దుబాయ్ పారా అథ్లెటిక్స్-2026, గ్రాండ్ ప్రిక్స్‌లో భారత్ అథ్లెట్లు సుమిత్ అంటిల్, రింకూ హుడా, భాగ్యశ్రీ జాదవ్ వేర్వేరు విభాగాల్లో స్వర్ణ పతకాలను సాధించారు. ఈ గ్రాండ్ ప్రిక్స్‌లో పురుషుల ఎఫ్42/44/64 జావెలిన్ త్రోలో భారతదేశానికి రెండుసార్లు పారాలింపిక్ ఛాంపియన్ సుమిత్ అంటిల్ బంగారు పతకాన్ని సాధించాడు. ఆంటిల్ తన మూడవ ప్రయత్నంలో 68.26 మీటర్లు దూకి రెండవ స్థానంలో నిలిచిన సక్కప్పన్ గురుబాస్కరసే (53.66 మీ) కంటే ముందు 14.6 మీటర్లు పూర్తి చేసి తన అత్యుత్తమ ప్రయత్నాన్ని నమోదు చేశాడు. ఈ ఈవెంట్‌లో రామ్ పూన్మా




50.48 మీటర్లతో కాంస్యం గెలుచుకుని భారత్ తరపున పోడియం స్వీప్ చేశాడు. అలాగే రింకు హుడా పురుషుల జావెలిన్ ఎఫ్46 బంగారు పతకాన్ని 59.46 ఉత్తమ త్రోతో గెలుచుకున్నాడు. ఇదే ఈవెంట్‌లో భారత్‌కు చెందిన రంజిత్ చందా 52.72 మీటర్లతో కాంస్య పతకాన్ని గెలుచుకున్నాడు. మరో చోట, భాగ్యశ్రీ జాదవ్ మహిళల జావెలిన్ ఎఫ్33/34లో 14.13 మీటర్లతో బంగారు పతకాన్ని గెలుచుకుంది. మహిళల డిస్కస్ త్రో ఎఫ్57లో షర్మిల 21.75 మీటర్లతో కాంస్యం గెలుచుకోగా, మహిళల జావెలిన్ ఎఫ్54/55/56లో ఫాతిమా ఖాటూ 15.94 మీటర్లతో కాంస్యం గెలుచుకుంది. పురుషుల జావెలిన్ ఎఫ్5357 విభాగంలో దీపేష్ కుమార్ 28.53 మీటర్ల దూరం విసిరి కాంస్య పతకం సాధించి భారత్ ఖాతాలో చేరాడు.




## టి20 వరల్డ్ కప్ 24 గంటల్లో..

# నలుగురు స్టార్స్ ఔట్

### టీమిండియా నుండి అభిషేక్

### వివిధ జట్లకు షాక్

**న్యూఢిల్లీ:** టీ20 వరల్డ్ కప్ 2026 రసవత్తరంగా సాగుతున్న వేళ, వివిధ జట్లకు ఆటగాళ్ల గాయాల బెడద కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది. ప్రస్తుతం వరల్డ్ కప్, రౌండ్1 పోటీలు ముగుస్తున్న తరుణంలో జట్లకు ఊహించని ఎదురుదెబ్బలు తగిలాయి. కేవలం 24 గంటల వ్యవధిలోనే నలుగురు స్టార్ ఆటగాళ్లు టోర్నీ నుంచి నిష్క్రమించడం క్రికెట్ వర్గాల్లో చర్చనీయాంశమైంది. కివీస్ స్టార్ మైకేల్ బ్రేస్‌వెల్ మొదలుకొని, శ్రీలంక స్పిన్ మాంత్రికుడు వానిందు హసరంగ వరకు వరుస గాయాలతో జట్లుకు షాక్ ఇచ్చాయి.

న్యూజిలాండ్ స్టార్ ఆల్‌రౌండర్ మైకేల్ బ్రేస్‌వెల్ గాయంతో టోర్నీ మొత్తానికి దూరమయ్యాడు. ఆఫ్ఘనిస్తాన్‌తో మ్యాచ్‌కు ముందు ఆయనకు ఈ గాయమైంది. ఆయన స్థానంలో కోల్ మెక్‌కాన్చీని జట్టులోకి తీసుకున్నారు. శ్రీలంక స్పిన్ మాంత్రికుడు వానిందు హసరంగకు హ్యామ్‌స్ట్రింగ్ గాయమైంది. ఐర్లాండ్‌తో జరిగిన తొలి మ్యాచ్‌లో కీలక పాత్ర పోషించిన హసరంగ, ఆ తర్వాత గాయం కారణంగా తప్పుకోవాల్సి వచ్చింది. ఆయన స్థానంలో దుషన్ హేమంత జట్టులోకి వచ్చారు. అలాగే అమెరికా ఫాస్ట్ బౌలర్ జస్‌దీప్ సింగ్ మ్యాచ్‌లో డైవింగ్ క్యాచ్ పట్టబోయి భుజానికి తీవ్ర గాయం చేసుకున్నాడు. దీంతో ఆయన కూడా వరల్డ్ కప్ నుంచి నిష్క్రమించారు. ఆయన స్థానంలో పాక్ మాజీ బౌలర్ ఎహ్సాన్ ఆదిల్ యూఎస్ఏ జట్టులో చేరారు. యుఎఇ జట్టులో మహమ్మద్ జోహైబ్ క్రమశిక్షణా రాహిత్యం వల్ల టోర్నీ నుంచి తప్పుకోవాల్సి వచ్చింది. యూఏఈ క్రికెట్ బోర్డు ఈయనను తక్షణమే ఇంటికి పంపేసింది. న్యూజిలాండ్, శ్రీలంక జట్లకు గట్టి దెబ్బన్యూజిలాండ్ ఇప్పటికే రెండు విజయాలతో దూసుకుపోతున్నా, బ్రేస్‌వెల్ వంటి అనుభవజ్ఞుడైన ఆల్‌రౌండర్ లేకపోవడం ఆ జట్టుకు లోటే. 2023 వన్డే వరల్డ్ కప్ సమయంలోనూ బ్రేస్‌వెల్ గాయంతో దూరమవ్వడం గమనార్హం. మరోవైపు, శ్రీలంకకు హసరంగ మెయిన్ వెపన్. ఆయన లేకపోతే స్పిన్ విభాగం బలహీనపడే అవకాశం ఉంది. ఇక భారత్ జట్టులో కీలక ప్లేయర్ పరిస్థితి టీ 20కి దూరమయ్యాడు. టీమిండియా ఓపెనర్ అభిషేక్ శర్మ పెట్ ఇన్ఫెక్షన్‌తో ఆస్పత్రి పాలవ్వడం క్రికెట్ వర్గాలను ఆందోళనకు గురిచేస్తోంది.

## షూటింగ్ ఛాంపియన్‌షిప్..

# స్వర్ణంతో మెరిసిన ప్రాచీ

**న్యూఢిల్లీ:** ఆసియా షూటింగ్ చాంపియన్‌షిప్, జూనియర్ మహిళల 50 మీటర్ల రైఫిల్ 3 పొజిషన్ ఈవెంట్‌లో భారత క్రీడాకారిణి ప్రాచి గైక్వాడ్ స్వర్ణం సాధించింది. అర్హత రౌండ్‌లో 586 స్కోరుతో అగ్రస్థానంలో నిలిచిన గైక్వాడ్, ఫైనల్‌లో కూడా అదే జోరును కొనసాగించి 353.3 స్కోరుతో స్వర్ణ పతకాన్ని కైవసం చేసుకుంది. అనుష్క థోకూర్ 341.1 పాయింట్లు సాధించి కాంస్య పతకాన్ని గెలుచుకుంది. భారత్ తరపున ఆమె డబుల్ పోడియంను సాధించింది. అలాగే మహిళల 50 మీటర్ల రైఫిల్ 3 పొజిషన్స్ లో ప్రముఖ క్రీడాకారిణి అంజుమ్ మోద్గిల్‌ను ఓడించిన ఆకృతి దహియా రజత పతకాన్ని గెలుచుకుంది. దహియా ఫైనల్‌లో



మొత్తం 354.2 పాయింట్లు సాధించి తన తొలిఅంతర్జాతీయ పత కాన్ని, మోద్గిల్ 340.4 పాయింట్లు సాధించి కాంస్యం గెలుచుకుంది మరియు ఆతిథ్య జట్టుకు డబుల్ పోడియంను పూర్తిచేసింది. అదే సమయంలో, కజకిస్తా న్‌కు చెందిన సోఫియా షుల్జెంకో ప్రపంచ రికార్డు స్కోరు 358.2తో బంగారు పతకాన్ని గెలుచుకుంది. ఫైనల్‌లో మరో భారతీయురాలు ఆషి చౌక్సే 330.9 తో నాల్గవ స్థానంలో నిలిచింది. అంతకుముందు మహిళల 50 మీటర్ల రైఫిల్ 3 పొజిషన్స్ క్వాలిఫికే షన్ రౌండ్‌లో మోద్గిల్ 587 స్కోరుతో అత్యధిక ర్యాంక్ పొందిన భారతీయురాలిగా నిలిచింది.

## గూగుల్ మాతృసంస్థ 100యేళ్ల బాండ్ల జారీ


# 24 గంటల్లోనే రూ.2.6 లక్షలకోట్లు సమీకరణ




**వాషింగ్టన్, ఫిబ్రవరి 11:** గూగుల్ మాతృ సంస్థ ఆల్ఫాబెట్ ఇంక్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) రంగంలో తన ఆధిపత్యాన్ని నిలబెటుకునేందుకు భారీ ప్రణాళికతో ముందుకొచ్చింది. సుమారు 32 బిలియన్ డాలర్ల (భారత కరెన్సీలో సుమారు రూ. 2.6 లక్షల కోట్లు) నిధులను కేవలం 24 గంటల్లోనే బాండ్ల రూపంలో సమీకరించింది. ఇందులో భాగంగా 100 ఏళ్ల కాలపరిమితితో సెంచరీ బాండ్ జారీ చేయడం టెక్ ప్రపంచంలో సంచలనంగా మారింది. ఈనెల 9, 10 తేదీల్లో ఆల్ఫాబెట్ ఈ భారీ రుణ సమీకరణను పూర్తి చేసింది. అమెరికా మార్కెట్లో 20 బిలియన్ డాలర్లు, బ్రిటన్ మార్కెట్లో 5.5 బిలియన్ పౌండ్లు (సుమారు 7.53 బిలియన్ డాలర్లు), స్విస్ మార్కెట్లో 3.055 బిలియన్ ఫ్రాంకుల రూపంలో బాండ్లను విక్రయించింది. ముఖ్యంగా, బ్రిటన్‌లో జారీ చేసిన బాండ్లలో ఒక బిలియన్ పౌండ్ల విలువైన 100 ఏళ్ల సెంచరీ బాండ్ కూడా ఉంది. 1990ల తర్వాత ఒక పెద్ద టెక్ కంపెనీ ఇలాంటి సుదీర్ఘకాలిక బాండ్‌ను జారీ చేయడం ఇదే తొలిసారి కావడం విశేషం. ఏఐ రంగంలో పెరుగుతున్న పోటీని తట్టుకుని, తన జెమినీ మోడల్, క్లౌడ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను మరింత విస్తరించడమే లక్ష్యంగా ఆల్ఫాబెట్ ఈ నిధులను సమీకరించింది. 2026 సంవత్సరంలో సుమారు 185 బిలియన్ డాలర్ల మూలధన వ్యయం (క్యాపెక్స్) చేయాలని కంపెనీ అంచనా వేస్తోంది. ఈ నిధులను ప్రధానంగా ఏఐ సామర్థ్యాలను పెంచేందుకు, కొత్త డేటా సెంటర్ల నిర్మాణానికి ఉపయోగించనుంది. ఆల్ఫాబెట్ బాండ్లకు ఇన్వెస్టర్ల నుంచి అనూహ్యమైన స్పందన లభించింది.

అమెరికా డాలర్ బాండ్ల కోసం ఏకంగా 100 బిలియన్ డాలర్లకు పైగా ఆర్డర్లు రాగా, 100 ఏళ్ల బాండ్‌కు కూడా దాదాపు 10 రెట్ల డిమాండ్ కనిపించింది. సాధారణంగా ప్రభుత్వాలు లేదా స్థిరమైన ఆదాయం ఉండే యుటిలిటీ కంపెనీలు మాత్రమే వందేళ్ల బాండ్లను జారీ చేస్తాయి. ఇప్పుడు టెక్ కంపెనీకి కూడా ఇన్వెస్టర్లు అంతటి విశ్వాసాన్ని చూపడం ఏఐపై వారికున్న దీర్ఘకాలిక నమ్మకాన్ని సూచిస్తోంది. ఈ భారీ రుణ సమీకరణతో ఆల్ఫాబెట్ తన భవిష్యత్తును పూర్తిగా ఏఐపైనే పందెం కాస్తోందన్న బలమైన సంకేతాన్ని మార్కెట్లకు పంపింది.

# అశోక్ లేలాండ్ నికరలాభం రూ.862.24కోట్లు




**ముంబయి, ఫిబ్రవరి 11:** వాణిజ్యవాహన తయారీ సంస్థ అశోక్ లేల్యాండ్ బుధవారం తన మూడోత్రైమాసిక ఫలితాల్లో నికరలాభం 5.19శాతం పెరిగినట్లు ప్రకటించింది. నికరలాభం రూ.862.24 కోట్లు ఆర్జించినట్లు వెల్లడించింది.గత ఏడాది ఇదే కాలంలో 819.67 కోట్లు ఆర్జించిన కంపెనీ ఈసారి పెంచు కోగలిగింది. కార్యకలాపాల ద్వారా రాబడులు మూడోత్రైమాసికంలో రూ.14,830.24 కోట్లుగా ఉంది. అదే గత ఏడాది ఇదేకాలంలో రూ.11,995.21 కోట్లు ఆర్జించినట్లు కంపెని వివరించింది. మొత్తం ఈ త్రైమాసికంలో ఖర్చులు కొంతమేర పెరిగాయి. 10,937.89 కోట్లనుంచి రూ.13,490.15 కోట్లకు పెరిగాయి. మధ్య తరహా హెవీవాణిజ్య వాహనాలు 32,929 విక్రయించినట్లు తెలిపింది. తేలికపాటి వాణిజ్యవాహనాల్లో కూడా 20,518యూనిట్లు విక్రయించామని,అదే గతఏడాది ఇదేకాలంలో 15,754 మాత్రమే విక్ర యించినట్లు తెలిపింది. ఎగుమతులు కూడా 4151యూనిట్లనుంచవ 4965యూనిట్లకు పెరిగాయి. అం టే 20శాతం పెరిగినట్లు తేలింది.కంపెనీ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ ధీరజ్ హిందూజా మాట్లాడుతూ మా ఉత్పత్తివృద్ధికి సమాంతరంగానే అమ్మకాలుకూడా పెరిగాయని, లాభదాయకతతోపాటు పోటీతత్వాన్ని అధిగమించగలిగామని అన్నారు. కస్టమర్ విలువలకు అత్యంత ప్రాధాన్య తనిస్తామని ఆయన అన్నారు. ఎంహెచ్‌సివి, ఎల్సీవీ కేటగిరీల్లోను, డిఫెన్స్ కేటగిరీలోను సుస్థిరవృద్ధిని నమోదు చేస్తున్నట్లు తెలిపారు.

# మహీంద్ర అండ్ మహీంద్ర నికరలాభం 47% పెరుగుదల




**ముంబయి, ఫిబ్రవరి 11:** మహీంద్ర అండ్ మహీం ద్ర కంపెనీ మూడో త్రైమాసికంలో నికరలాభాల్లో 47శాతం పెంచుకోగలిగింది. రూ.4675కోట్లు ఆర్జించినట్లు తెలిపింది. రాబడులు కూడా రూ.52,100 కోట్లకు పెరిగి 26శాతం వృద్ధిని నమోదుచేసాయి. కొత్త లేబర్‌కోడ్‌ల వల్ల వచ్చిన ప్రభావంతో 565కోట్లు భారంపడింది. ఈ మొత్తం మినహాయిస్తే నికరలాభం 54శాతం పెరిగినట్లు కంపెనీ వెల్లడించింది. ఎస్‌యువిల్లో నంబర్‌వన్‌గా మార్కెట్ వాటాతో ఉనన మహీంద్ర 24.1శాతం వృద్ధితో ఉంది. తేలికపాటి వాణిజ్య వాహనాల్లో అంటే 3.5 టన్నుల లోపు ఉన్నవాటి మార్కెట్ వాటా 51.9శాతంగా ఉంది. ట్రాక్టర్లలో మొత్తం మార్కెట్‌లో 44శాతం వాటాతో ఉన్నట్లు వెల్లడించింది. త్రీవీలర్లలోకూడా మహీంద్ర 38.,6శాతం మార్కెట్‌షేరు సాధించింది. ఇక ఎంఅండ్ఎం ఫైనాన్షియల్ సర్వీసెస్ నికరలాభం 97శాతంగా ఉంది. టెక్ మహీంద్ర రాబడులు ఎబిటా ప్రకారంచూస్తే 13.1శాతంగా ఉంది. మహీంద్ర లాజిస్టిక్స్‌కు మొట్టమొదటి లాభదాయకమైన త్రైమాసికంగా నిలిచింది. 11 త్రైమాసికాల్లో మహీంద్ర లైఫ్ స్పేసెస్ పరంగా ఐదురెట్లు నికరలాభం వృద్ధిచెందింది. ఈ ఏడాది ఎస్‌యువిలు, ఎస్వీఈల్లో కొత్త అంతర్ కంబస్టన్ ఇంజిన్ వాహనాలు తెస్తున్నట్లు కంపెనీ తెలిపింది. ఈ త్రైమాసికంలో కంపెనీ వాహనాలు 3.02 లక్షలయూనిట్లుగా ఉన్నాయి. ఆటో విభాగంలోకూడా 30శాతంపెరిగి 30,370 కోట్లు ఆర్జించింది. నికరలాభం 42శాతంపెరిగి 1993 కోట్లుగా ఉంది. బ్యాటరీ ఈవీ బిజినెస్‌లలో కూడా ఆరుశాతం రాబడులున్నాయి. ఎబిడిటా ఈ త్రైమాసికంలో 102 కోట్లు తగ్గిందని తెలిపింది. వ్యవసాయం పరంగా 23శాతం పెరిగి 1.50 లక్షల యూనిట్లు ట్రాక్టర్లు విక్రయించింది. రాబడులు 11,510రాబడులతోపాటు నికరలాభం 1044కోట్లుగా ఉంది.

# మూడోరోజూ లాభాల్లోనే ముగిసిన సెన్సెక్స్, నిఫ్టీ

### స్మాల్, మిడ్‌క్యాప్ షేర్ల రాణింపు




**ముంబయి, ఫిబ్రవరి 11:** దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా మూడో రోజు కూడా లాభాలతో ముగిశాయి. మంగళవారం నాటి ట్రేడింగ్‌లో కొన్ని కంపెనీల మూడో త్రైమాసిక ఫలితాలు ప్రోత్సాహకరంగా ఉండటంతో సూచీలు లాభపడ్డాయి. ట్రేడింగ్ ముగిసే సమయానికి, సెన్సెక్స్ 208 పాయింట్లు లాభపడి 84,065 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 67 పాయింట్లు పెరిగి 25,935 వద్ద ముగిసింది. ప్రధాన సూచీలతో పోలిస్తే స్మాల్ మిడ్‌క్యాప్ మార్కెట్లు మెరుగ్గా రాణించాయి. నిఫ్టీ మిడ్‌క్యాప్ 100 సూచీ 0.49 శాతం, ఎన్ఎస్ఈ స్మాల్‌క్యాప్ 100 సూచీ 0.38 శాతం చొప్పున లాభపడ్డాయి. ముఖ్యంగా, మైక్రోక్యాప్ కంపెనీల షేర్లకు మంచి డిమాండ్ కనిపించింది. డిసెంబర్ త్రైమాసికంలో బలమైన ఫలితాల నేపథ్యంలో నిఫ్టీ మైక్రోక్యాప్ 250 సూచీ ఏకంగా 1 శాతం పెరిగింది. విదేశీ సంస్థాగత మదుపర్లు కొనుగోళ్లు కొనసాగించడం, సానుకూల అంతర్జాతీయ సంకేతాలు, భారత్‌అమెరికా వాణిజ్య ఒప్పందంపై నెలకొన్న ఆశలు మార్కెట్ సెంటిమెంట్‌కు మద్దతు నిచ్చాయి.

ఫార్మా, పీఎస్‌యూ బ్యాంక్ మినహా అన్ని రంగాల సూచీలు లాభాల్లోనే ట్రేడ్ అయ్యాయి. నిఫ్టీ మీడియా 2.40 శాతంతో అత్యధికంగా లాభపడగా, నిఫ్టీ ఆటో 1.37 శాతం పెరిగింది. మంగళవారం డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ 0.23 శాతం బలపడి 90.52 వద్ద ముగిసింది. అయితే, నిఫ్టీ బ్యాంక్ సూచీ మాత్రం 42.95 పాయింట్లు స్వల్పంగా నష్టపోయి 60,626.40 వద్ద స్థిరపడింది. కమోడిటీ మార్కెట్‌లోబ్రెంట్ ముడి చమురు ఏప్రిల్ సెటిల్‌మెంట్‌నాటికి 93 సెంట్లు పెరిగి బ్యారెల్‌కు 69.73 డాలర్లుగా నిలిచింది. బిఎస్ఇలో 1913 షేర్లుపెరిగితే 2316 కంపెనీలు క్షీణించాయి. 162 కంపెనీలు స్థిరంగా కొనసాగాయి. టిసిఎస్ 2.51శాతం క్షీణించింది. ఇన్ఫోసిస్ 1.75శాతం హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు 0.54శాతం వంటివి క్షీణించి నిఫ్టీపై ఒత్తిడిని పెంచాయి.

# డాలర్ వర్సెస్ రూపాయి 90.70



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11:** డాలరుతో రూపాయి మారకం విలువలు 14 పైసలు క్షీణించి 90.70 వద్ద చెలామణి అయింది. దిగుమతి దారుల నుంచి డాలర డిమాండ్, భౌగోళిక ఉద్రిక్తతలు కూడా ఇందుకు కారణం అయినట్లు ఫొరెక్స్ ట్రేడర్లు చెపుతున్నారు. ముడిచమురు ధరలు పెరుగుదలకూడా పెరగడంతో చెల్లింపులన్నింటికీ డాలర్ ప్రామాణికం కావడంతో డాలర్ బలపడి రూపాయి క్షీణించింది. అయితే ఎఫ్‌పిఐ నిధుల రాక కొతమేర రూపీ క్షీణతను కట్టడిచేసిందనే చెప్పాలి. ఇంటర్‌బ్యాంకు ఫారిన్ ఎక్స్ఛేంజి మార్కెట్‌లో రూపాయి మారకం 90.56వద్ద ప్రారంభం అయింది. కనిష్టంగా 90.75వరకూ కూడా వెళ్లింది. గరిష్టంగా 90.46గా ట్రేడ్ అయింది. చివరకు రూ.90.70వద్ద మారకం ట్రేడింగ్‌ముగిసింది. అమెరికా మార్కెట్‌లోని రిటైల్‌సేల్స్ డేటా, వ్యవసాయేతర ఉపాధి గణాంకాలు దెబ్బతినడంతో డాలర్ కొంతమేర క్షీణించింది. ఫోరెక్స్ ట్రేడర్ల వివరాలనుచూస్తే ఇండో యుఎస్ ట్రేడ్‌డీల్ స్వాగతించదగినదని, శ్వేతసౌధం ఫ్యాక్ట్‌షీట్ విడుదలచేసిన తర్వాతనే మళ్లీ ఆందోళనలు పెరగడంతో డాలర్ కొంతమేర క్షీణించిందన్నారు. బ్రెంట్‌ముడిచమురు కూడా బ్యారెల్‌కు 69.78గా ట్రేడ్ అయింది. విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లు ఈక్విటీల్లో రూ.69.45 కోట్లు పెట్టుబడులుపెట్టారు.




# పెండింగ్‌లో 24.64 లక్షల ఐటీఆర్‌లు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11:** ఆదాయపు పన్ను రిటర్నులు దాఖలుచేసి రీఫండ్‌కోరుతున్న ఐటిఆర్‌లు 90 రోజులు దాటి పెండింగ్‌లో ఉన్నాయని, ఇటువంటివి 24.64లక్షల వరకూ ఉన్నట్లు పార్లమెంటుకు ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చైదరి వివరించారు. 8.80 కోట్ల రిటర్నులు దాఖలయ్యాయని వీటిలో 24,64,044 రిటర్నులు ప్రాసెస్ కావాల్సి ఉందని, మూడునెలలకుపైగా పెండింగ్ ఉన్నట్లు తెలిపారు. జాప్యం జరిగినంతమాత్రాన వ్యక్తులు, సంస్థల ఐటిఆర్‌లలో లోపాలున్నట్లు కాదని, ప్రాసెసింగ్ కాలవ్యవధి ఆయా రిటర్నుల పరిధిని బట్టి మారుతుంటుందని మంత్రి తెలిపారు. పన్నులశాఖలో వర్కులోడు పెరగడం వంటివి కీలకంఅవుతాయన్నారు. అత్యధికశాతం పన్ను చెల్లింపుదారులు తమ ఐటిఆర్‌లను మార్పులు,చేర్పులు, సవరణలుచేసి పంపించడం వల్లకూడా రీఫండ్ జాప్యానికి కారణం అవుతుంది.ఇప్పటివరకూ 1.11 కోట్ల రివైజ్‌చేసిన రిటర్నులు దాఖలయ్యాయని, అదనపు పన్నులు రూపంలో రూ.6976.5కోట్లు చెల్లించినట్లు తెలిపారు. మొత్తం రాబడులు 8810.59 కోట్లుగా ఉందన్నారు. పన్నుచెల్లింపుదారులు తమస్థాయిని వెబ్‌సైట్‌లో చెక్‌చేసుకోవాలని, నోటీసులు, ఇతర సందేశాలకు తక్షణమే స్పందించాలని,బ్యాంకువివరాలు కరెక్టుగా ఉండాలని ఆదాయపు పన్నుశాఖ చెపుతోంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14